సుగ్రీవుఁడు దూరదృష్టి కలవాఁడు. కనుక తనమనసులో నిట్లూహించుకొనియుండును: 'నేను రావణునివృత్తాంతము నెఱుఁగుదునంటినా, అప్పుడే భార్యావియోగవ్యసనకర్శితుఁ డగు రాముఁడు మొదట సీతాన్వేషణమునఁ బ్రవర్తింపఁజేయును; అది న్యాయము కాదు. వానరు లందఱు వాలివశంవదులై యుండుటవలన రామకార్యసాధనమున వారు నాకు లొంగరు. ఎట్లో శ్రమించి కొందఱిని లోఁబఱచుకొన్నను రావణునితోఁ జెలిమిఁగొన్న వాలి, మన కోరిక కనుకూలమగు కార్యప్రవృత్తి నెట్లు సహించును? అందుచే నిర్వురకార్యములకు భంగము కలుగును' అని బుద్ధిమంతుఁ డగు సుగ్రీవుఁడు (వాలివధ ప్రథమకార్యముగాఁ బెట్టుకొని) ఏమియుఁ దెలియనివానివలె నభినయించెను.

ఇట్లైనను, వానరులను (సీతాన్వేషణమునకై) పంపుసమయమున సుగ్రీవుఁడు దెల్పిన (సర్వప్రపంచ)చరిత్రమునుబట్టి యైన రాముఁ డేల శంకింపలేదు? అనఁదగదు. తార చెప్పెనని లక్ష్మణుఁడు పల్కిన మాటలను వినుటచే శ్రీరామున కట్టిశంక కలుగుట కవకాశము లేదు. ముందు సుగ్రీవుఁడుకూడ నెఱుఁగఁడు. తరువాత తార చెప్పిన మాటలనుబట్టి సుగ్రీవుఁడు (ఆ సీతను గొంపోయినవాఁడు రావణుఁ డన్న వృత్తాంతమును) దెలిసికొనఁగలిగెనని రామునకును నమ్మకము కలిగియుండును. లక్ష్మణునితోఁ దార యిట్లు పలికెను. ఒక లక్షకోటిపై ముప్పదియాఱయుతములును, పైన ముప్పదియాఱు లక్షలు నగు రాక్షసులు గలరు. దుర్ధర్షులగు వారిం జంపక సీతను హరించిన రావణుం జంపుట శక్యము కాదు, అనునది మొదలుగ లోకాలోకపర్యంతము పర్యటనము చేసిన సుగ్రీవునకిది తెలియకపోవుట యెట్లు? అందువలననే రామబలమును బరీక్షించు సమయమున దుందుభి మొదలగువారి భయపెట్టు నంశము చెప్పు సందర్భమునఁ జెప్పఁదగిన రావణజయవృత్తాంతమును జెప్పలేదు.

సత్యం తే ప్రతిజానామి త్యజ శోక మరిందమ. ౧౪
కరిష్యామి తథా యత్నం యథా ప్రాప్స్యసి మైథిలీమ్,
మయాపి వ్యసనం ప్రాప్తం భార్యాహరణజం మహత్. ౧౫

[1]అద్యప్రభృతి రాజేంద్ర త్వం మే స్వామీ న సంశయః,
అహం తు తవ భృత్యశ్చ వానరై స్సహితః ప్రభో. ౧౬

త్వచ్ఛత్రు రస్మమ శత్రుస్స్యా దద్యప్రభృతి రాఘవ,
త్వత్ప్రీతి రేవ మత్ప్రీతి రిత్యుక్త్వా పున రాహ తమ్. ౧౭

నాహం తా మనుశోచామి ప్రాకృతో వానరోఽపి సన్,
మహాత్మా చ వినీతశ్చ కింపున ర్ధృతిమా న్భవాన్. ౧౮

ప్రకృతిస్థ స్తు కాకుత్స్థ స్సుగ్రీవ మిద మబ్రవీత్,
దుర్లభో హీదృశో బంధు రస్మి న్కాలే విశేషతః. ౧౯
కిం తు యత్న స్త్వయా కార్యో మైథిల్యాః పరిమార్గణే,
మయా చ యదనుష్ఠేయం విస్రబ్ధేన తదుచ్యతామ్. ౨౦

పరవశేన సుగ్రీవేణ తారయా సహ రామకార్యపర్యాలోచనా ప్రసక్తేః. యదిచ సుగ్రీవః సర్వథా న జానీయాత్ తదా సీతాక్రోశాదినా స్ఫుట మవగతాం దిశం వదేదేవేతిద్యోత్యతే.

1 నృసిం. పు: 48.

౧౪-౧౫. రిపునాశకా! రామా! నిజముగాఁ బ్రతిజ్ఞసేయుచున్నాను. శోకమును వీడుము. జానకి నెట్లు పొందఁగలుగుదువో, అట్లు యత్నమునొనర్చుచున్నాను. నాభార్యనుగూడ మఱొకఁడు హరించుటవలన గొప్పదుఃఖమును నేనును బొందియున్నాను.

౧౬-౧౭. ఓరాజేంద్రా! ఇది మొదలుకొని నీవు నాకుఁ బ్రభువవు. సంశయము లేదు. వానరులందఱితోఁగూడి నేను నీకు దాసుఁడను. రాఘవా! ఇంతటినుండి నీశత్రువు నాశత్రువే యగును. నీ ప్రీతియే నాప్రీతి. ఇట్లని వెండియు సుగ్రీవుఁ డిట్లు పలికెను.

౧౮. సామాన్యవానరుఁడ నయ్యు నేను నాప్రియురాలికొఱ కిట్లు దుఃఖించుటలేదు. ఇంద్రియజయము కలిగి, ధైర్యవంతులైన తమవంటిమహాత్ములమాట యికేమి చెప్పవలెను?

౧౯-౨౦. (నావిని) శ్రీరాముఁడు కలఁకదేరి సుగ్రీవునితో నిట్లనియె. ఇట్టి బంధువు విశేషముగా నిట్టి సమయములో దుర్లభుఁడుకదా! ఇఁక సీత నన్వేషించుటలో యత్నము చేయఁదగును. నేను గూడ చేయవలసిన కార్యమేమో విశ్వాస ముంచి చెప్పుము.

ఇట్లైన, నిపుడు సుగ్రీవుఁడు పరమార్థముగా నెఱుంగఁడు. పిమ్మటఁ దారచే సర్వము నెఱింగెనను నంశమునకు బాధ యేమియు లేకుండవలెఁ గదా? అప్పుడు మఱల సీతాన్వేషణాదికమునుగూర్చి సందిగ్ధవచనపర్యాయములుఁ డెట్లయ్యెను? అని శంకించుచో నది సరి కాదు. తారాదర్శనము మొదలుగఁ గామపరవశుఁ డగుసుగ్రీవుఁడు, తారతోఁ గూడ రామకార్య పర్యాలోచనమునకుఁ బ్రసక్తియే లేక పోవుటవలన సుగ్రీవుఁ డన్నివిధముల నెఱింగెనా, అప్పుడు సీతాక్రోశనము మొదలగువానిచే స్పష్టపడిన దిక్కును జెప్పియే యుండు నని తోఁచెడిని.

అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన,
ఏతత్తే ప్రతిజానామి సత్యేనైవ చ తే శపే. ౨౧

1 తతోఽగ్నిం దీప్యమానం తౌ చక్రతుశ్చ ప్రదక్షిణం,
సుగ్రీవో రాఘవశ్చైవ వయస్యత్వ ముపాగతౌ. ౨౨

తత స్సుప్రీతమనసౌ తా వుభౌ హరిరాఘవౌ,
అన్యోన్య మభివీక్షంతౌ న తృప్తి ముపజగ్మతుః. ౨౩

*సీతాకపీంద్రక్షణదాచరాణాం
రాజీవహేమజ్వలనోపమాని
సుగ్రీవరామప్రణయప్రసంగే
వామాని నేత్రాణి సమం స్ఫురంతి. ౨౪

---

*వ్యా:—సీతేతి. సీతానేత్రంరాజీవోపమం; వాలినేత్రం హేమోపమం, పింగాక్షత్వాత్. క్షణదాచరో రావణః, తస్య నేత్రాణి జ్వలనోపమాని. పురుషస్య వామనేత్రస్ఫురణమనర్థకరం, స్త్రియాస్తు శోభన మితి నిమిత్తశాస్త్రవిదః.

---

1 వాల్మీకి రా: ౫ స.

౨౧. ఇదివరకెన్నఁడు నసత్యము పలికియెఱుంగను. ముందెన్నఁడును పలుకను. ఈ యంశమును మీ కడ ప్రతిజ్ఞ చేయుచున్నాను. సత్యమే తోడుగా ననుచున్నాను.

౨౨. పిమ్మట వా రిద్దరు బ్రజ్వలించు నగ్నికిఁ బ్రదక్షిణ మాచరించిరి. సుగ్రీవుఁడు రాముఁడును మిత్రభావమును బొందిరి.

౨౩. మఱియు నా వానరుఁడును శ్రీరామచంద్రుఁడును మిగుల బ్రీతితోఁ గూడిన మనస్సులు కలవారై యొకరి నొకరు చూచుకొనుచు నెంతకును దృప్తిని బొందకుండిరి.

౨౪. రామసుగ్రీవుల స్నేహప్రసంగము జరుగుచుండగా; సీత, కపిరాజు, (వాలి) రాక్షసరాజు (రావణుఁడు) * వీరియొక్క యెడమనేత్రములు వరుసగాఁ బద్మము, బంగారము, అగ్ని వీనిని బోలినవి యదరినవి. స్త్రీలకు వామనేత్రము లదరుట శుభసూచనము గనుక సీతాదేవి యెడమనేత్రము లదరుట రావణసంహారము కాఁగా ఆమెకు శ్రీరామునితోడి సమాగమము సూచితమయ్యెను. పురుషుల కెడమకన్నదరుట యశుభసూచము గనుక వాలి రావణులకు వినాశకాలము సూచిత మయినది.

---

* సీతానేత్రము పద్మమువంటిది. వాలినేత్రము బంగారము వంటిది; పింగాక్షుఁ డగుటవలన. క్షణదాచరుఁడు రావణుఁడు. వాని నేత్రము లగ్నిసదృశములు. పురుషున కెడమకన్నదరుట యనర్థమును సూచించును. స్త్రీయొక్క యెడమకన్నదరుట శుభము అని శాస్త్రవేత్తలు.

సుగ్రీవో రాఘవం వాక్య మిత్యువాచ ప్రహృష్టవత్,
[1]త్వం వయస్యోఽసి మే హృద్యో హ్యేకం దుఃఖం సుఖం చ నౌ. ౨౫

అహం వినికృతో రామ చరామీహ భయార్దితః,
హృతభార్యో వనే త్రస్తో దుర్గ మేత దుపాశ్రితః. ౨౬

వాలినో మే మహాభాగ భయార్తస్యాభయం కురు,
న తు వక్తుం సమర్థోఽహం స్వయ మాత్మగతాన్ గుణాన్. ౨౭

ఆఢ్యో వాపి దరిద్రో వా దుఃఖిత స్సుఖితోఽపి వా,
నిర్దోషో వా సదోషో వా వయస్యః పరమా గతిః. ౨౮

మమాపి త్వ మనాథస్య ప్రసాదం కర్తు మర్హసి,
శ్రుత్వైత ద్వచనం రామ స్సుగ్రీవ మిద మబ్రవీత్. ౨౯

కింనిమిత్త మభూ ద్వైరం శ్రోతు మిచ్ఛామి తత్త్వతః,
సుఖం హి కారణం శ్రుత్వా వైరస్య తవ వానర. 30
ఆనంతర్యం విధాస్యామి సంప్రధార్య బలాబలం. 30½

తతః ప్రహృష్టవదన స్సుగ్రీవో లక్ష్మణాగ్రజే
వైరస్య కారణం తత్త్వ మాఖ్యాతు ముపచక్రమే. 30½

1 వాల్మీకి రా: ౫ సర్గ.

౨౫. సుగ్రీవుఁ డప్పుడు శ్రీరామచంద్రునిఁ జూచి, ప్రహృష్టుఁడై యిట్లనియె. రామచంద్రా! నీవు నా కిప్పుడు మనసున కింపుగూర్చు స్నేహితుఁడ వైతివి. మనయిర్వురకు సుఖదుఃఖములు నొక్కటే.

౨౬. రామా! నేను వాలిచే నపకారము బొంది, భయపీడితుఁడనై యిటఁ దిరుగుచున్నాను. నాభార్య హరింపఁబడగా నీయడవిలో నాయన్నకు బెదరుచు నీదుర్గము నాశ్రయించియున్నాను.

౨౭. ఓమహాత్మా! వాలివలన భయము నొంది యార్తుఁడనైయున్న నాకభయ మనుగ్రహింపుము. నాగుణములను నేనే స్వయముగాఁ జెప్పుటకు సమర్థుఁడను గాను.

౨౮. కలవాఁడైనను లేనివాఁడైనను, దుఃఖించుచున్నను సుఖించుచున్నను, దోషియైనను గాకున్నను మిత్రుఁడు ముఖ్యమైన దిక్కు.

౨౯. దిక్కు లేకయున్న నా యెడ ననుగ్రహముంచుము. నా విని రామచంద్రుఁడు సుగ్రీవునితో నిట్లనియె.

30-30½. ఓ వానరా! నీకు మీ యన్నకును వైర మెందుకొఱకు గలిగెను? యథార్థమును వినఁగోరెదను. మీ వైరకారణమును విని బలాబలమును నిర్ణయించి తరువాత నీకు సుఖముఁ జేకూర్చెదను. (ఇట బలాబలముల నిర్ణయించి సుఖము కలుగఁజేయుట యనఁగా కొద్దినేరమునకు బెద్దవైరమును సాధింపఁజూచెనా అప్పుడు నా శత్రువును సంహరించుటయు, స్వల్పాపరాధమునకు స్వల్పవైరమే నీ యెడనున్నచో సమాధానపరచుటయుఁ జేసి నీకు సుఖము కలుగజేయుదననుట.)

30½. పిమ్మట సుగ్రీవుఁడు హర్షవికసితముఖుఁడై శ్రీరామచంద్రునితో వైరకారణము స్పష్టముగాఁ జెప్పఁ బ్రారంభించెను.

[1]వాలీ నామ మమ భ్రాతా జ్యేష్ఠ శ్శత్రునిషూదనః
పితు ర్బహుమతో నిత్యం మమాపి చ తథా పురా. ౩౨½

[2]మయపుత్రోఽథ మాయావీ నామ్నా పరమదుర్మదః,
కిష్కింధాం సముపాగత్య వాలినం సముపాహ్వయత్. ౩౩½
సింహనాదేన మహతా వాలీ తు తదమర్షణః,
నిర్యయౌ క్రోధతామ్రాక్షో జఘాన దృఢముష్టినా. ౩౪½

[3]తతోఽహ మపి సౌహార్దా న్నిస్సృతో వాలినా సహ.
స తు మే భ్రాతరం దృష్ట్వా మాం చ దూరా దవస్థితం. ౩౫½
తస్మిన్ ద్రవతి సంత్రస్తే హ్యావాం ద్రుతతరం గతౌ. ౩౬

స తృణై రావృతం దుర్గం ధరణ్యాం వివరం మహత్,
ప్రవివేశాసురో వేగా దావా మాసాద్య నిష్ఠితౌ. ౩౭

మా ముపాచ తదా వాలీ వచనం క్షుభితేంద్రియః,
ఇహ త్వం తిష్ఠ సుగ్రీవ బిలద్వారి సమాహితః. ౩౮
యావ త్తత్ర ప్రవిశ్యాహం నిహన్మి సహసా రిపుం. ౩౮½

శాపయిత్వా తు మాం పద్భ్యాం ప్రవివేశ బిలం మహత్,
తస్య ప్రవిష్టస్య బిలం సాగ్ర స్సంవత్సరో గతః. ౩౯½

1 వాల్మీకి రా. ౯ స. 2 అధ్యాత్మ: ౧ సర్గ. 3 వాల్మీకి: సర్గ ౯

౩౨½. శ్రీరామచంద్రా! నా యన్న వాలి యనువాఁడు శత్రుసంహారకుఁడు. తండ్రికిఁ జాల యిష్టుఁడయి నా యందును మున్నట్లనే యుండువాఁడు.

౩౩½-౩౪½. అట్లుండ మయుని కుమారుఁడును మిగుల మదించి యున్నవాఁడు నగు మాయావి యను రాక్షసుఁడు కిష్కింధానగరమునకు వచ్చి సింహమువలెఁ బెద్దగా గర్జించుచు వాలిని (యుద్ధమునకు) రమ్మని పిలిచెను. వాలి సహింపఁజాలక కోపముచే గుడ్లెర్రచేసికొని గట్టి పిడికిటితో వానిని బొడిచెను.

౩౫½-౩౬. పిమ్మట నేనును నా యన్నయెడలఁ గల ప్రేమచే నాతనితోఁ గూడ యచటకు బయలుదేరితిని. ఆ మాయావి మా యన్నను, దూరముగా నున్న నన్నునుఁ జూచి భయభ్రాంతుఁడై వేవేగఁ బారిపోయెను. భయపడి వాఁడు పారిపోవుచుండఁగా మేమును వెంటాడితిమి.

౩౭. వాఁడు గడ్డిచేఁ గప్పబడి చొరరాక యున్న గొప్ప భూబిలములోఁ బ్రవేశించెను. మే మిరువురము నా సొరంగము దగ్గఱకుఁ బోయి నిలిచితిమి.

౩౮-౩౮½. అప్పుడు వాలి కోపంబుచే క్షోభించిన యింద్రియములు గలవాఁడై నన్నుఁ జూచి యిట్లనియె. సుగ్రీవా! నే నిందుఁ బ్రవేశించి శత్రువును సంహరించి వచ్చునందాఁక నీ వీ బిలద్వారముకడ శ్రద్ధగాఁ గనిపెట్టుకొని యుండుము.

౩౯½. తనపాదములు తోడుగా (నట్లే చేసెదనని నాచే) ననిపించుకొని యా బిలములోఁ బ్రవేశించెను. అటుపై నొక సంవత్సరము పూర్తిగా గడచెను.

అథ దీర్ఘస్య కాలస్య బిలా త్తస్మా ద్వినిస్సృతమ్,
సఫేనం రుధిరం ర క్త మహం దృష్ట్వా సుదుఃఖితః. ౪౦½

నర్దతా మసురాణాం చ ధ్వని ర్మే శ్రోత్ర మాగతః,
నిర స్తస్య చ సంగ్రామే క్రోశతో నిస్వనో గురోః. ౪౧½

అహం త్వవగతో బుద్ధ్యా చిహ్నై స్తై ర్భ్రాతరం హతం,
పిధాయ చ బిలద్వారం శిలయా గిరిమాత్రయా. ౪౨½

శోకా ర్త శ్చోదకం దత్త్వా కిష్కింధా మాగత స్సఖే. ౪౩

గూహమానస్య మే తత్త్వం యత్నతో మంత్రిభి శ్శ్రుతం,
తతోఽహం తై స్సమాగమ్య సమ్మతై రభి షేచితః. ౪౪

రాజ్యం ప్రశాసత స్తస్య న్యాయతో మమ రాఘవ,
[1]తత స్సమాగతో వాలీ మా మాహ పరుషం రుషా, ౪౫

బహుధా భ ర్త్సయిత్వా మాం నిజఘాన చ ముష్టినా. ౪౫½

[2]ప్రకృతీశ్చ సమానీయ మంత్రిణ శ్చైవ సంమతాన్,
మా మాహ సుహృదాం మధ్యే వాక్యం పరమగర్హితం. ౪౬½

విదితవో యథా రాత్రౌ మాయావీ స మహాసురః,
తం చ మే మార్గమాణస్య గత స్సంవత్సర స్తదా. ౪౭½

నిహత శ్చ మయా తత్ర సోఽసురో బంధుభి స్సహ, ౪౮

1 అధ్యా. రా: సర్గ ౧. 2 వాల్మీకి రా: సర్గ. ౧౦

౪౦½. అటుపైఁ జాలకాలమున కా బిలమునుండి వెడలిన నురుగుతోఁ గూడిన రక్తమును నేఁ జూచి యెంతో దుఃఖించితిని.

౪౧½. మరియు రాక్షసుల యార్పులు నాచెవిం బడెను. యుద్ధమున నపజయము పొంది యార్చుచుండెనేమో యనుకొనునట్లు మా యన్న యార్పును వినఁబడెను.

౪౨½-౪౩. నా బుద్ధిచే నాగుర్తులఁ బట్టి నా యన్న చంపఁబడెనని యవగాహనముఁ జేసికొని పర్వతమువంటి ఱాతిచే బిలద్వారమును గప్పి శోకముచేఁ దపించుచు మా యన్నకు నీళ్లు వదలి కిష్కింధకు వచ్చితిని.

౪౪. నిజమును నేను గప్పిపుచ్చినను మంత్రులు ప్రయత్నించి సర్వముం దెలిసికొనిరి. పిమ్మట నే నిష్టులగు నా మంత్రు లందఱిచే నీ కపిరాజ్యమున కభిషిక్తుఁడ నైతిని.

౪౫-౪౫½. శ్రీరామచంద్రా! న్యాయముగా నేనాతని రాజ్యమును బరిపాలించుచుండు నంతట, వాలి వచ్చి రోషముతోఁ గఠినముగా నన్ను దూషించెను. మరియు ననేకవిధముల నన్ను భయపెట్టి పిడికిటం బొడిచెను.

౪౬½. మంత్రులను సప్తప్రకృతులను, నిష్టులను బిలిచి స్నేహితులమధ్య నన్నుఁ గూర్చి చాల నీచమైన ప్రసంగము నిట్లు గావించెను.

౪౭½. సభ్యులారా! ఆ రాత్రి మాయావి యను నా ఘోరరాక్షసుఁడు వచ్చుట మీ రెఱుఁగుదురు. వానిని వెదకుచుఁ బోఁగా నా కొక్క సంవత్సరము పట్టెను.

౪౮. (ఆ బిలమున) బంధువులతోఁ గూడ వాఁడు నాచేఁ గూల్పఁబడెను.

తస్యాస్యాత్తు ప్రవృత్తేన రుధిరౌఘేణ తద్బిలం,
పూర్ణ మాసీ ద్దురాక్రామం స్తనత స్తస్య భూతలే. ౪౯
అత్రానే నాస్మి సంరుద్ధో రాజ్యం ప్రార్థయతాఽఽత్మనః. ౪౯½

అహం ప్రసాదయాంచక్రే భ్రాతరం ప్రియకామ్యయా,
దృష్ట్వాఽహం శోణితం ద్వారి బిలా చ్చాపి సముత్థితమ్. ౫౦½
తస్మాద్దేశా దపక్రమ్య కిష్కింధాం ప్రావిశం పునః,
బలా దస్మి సమాగమ్య మంత్రిభిః పురవాసిభిః.. ౫౧½
రాజభావే నియుక్తోఽహం శూన్యదేశజిగీషయా ౫౨

త్వ మేవ రాజా మానార్హ స్సదా చాహం యథా పురమ్. ౫౨½
స్నిగ్ధ మేవం బ్రువాణం మాం స తు నిర్భర్త్స్య వానరః
తేనాహ మపవిద్ధశ్చ హృతదారశ్చ రాఘవ. ౫౩½

తద్భయాచ్చ మహీ కృత్స్నా క్రాంతేయం సవనార్ణవా.
[1]లోకా న్సర్వా న్పరిక్రమ్య ఋశ్యమూకం సమాశ్రితః. ౫౪½
ఋషే శ్శాపభయా త్సోఽపి నాయాతీమం గిరిం ప్రభో.
వసామ్యద్య భవత్పాదసంస్పర్శా త్సుఖితోఽస్మ్యహం. ౫౫½

---

[1] అధ్యాత్మ రా: సర్గ. ౧.

౪౯-౪౯½. వానిముఖమునుండిబయలువెడలినరక్తప్రవాహముచే నా సారంగము నిండి వాని పెడబొబ్బలచేఁ జొరరాని దయ్యెను. ఈ సందర్భములో రాజ్యకాంక్షతో నా తమ్మునిచే నా బిలమునందే యరికట్టఁబడితిని.

౫౦½. ఇట్లు పలికి మా యన్న యదరు బెదరులేక యొంటిబట్టతో నన్ను రాజ్యమునుండి వెడలఁ గొట్టెను.

౫౧½-౫౨-౫౩. మా యన్నప్రియము నేఁ గోరువాఁడనగుటచే నే నెన్నో విధముల ననుగ్రహింపుమని వేడితిని. మరియు నే నా బిలమునుండి బయలువెడలిన రక్తమును జూచి ఆ ప్రదేశమునుండి మరలి కిష్కింధానగరమును బ్రవేశించితిని. అచట మంత్రుల చేతను నగరవాసుల చేతను బలాత్కారముగా రాజశూన్యములగు ప్రదేశములను లోఁబరచుకొను కోరికచే రాజభావమున నియోగింపఁబడితిని.

౫౩½. నీవే గౌరవార్హుఁడవగు రాజవు. నే నెప్పటియట్ల నీ దాసుఁడను.

౫౪½. ఇట్లు మృదువుగా మాట్లాడు నన్ను మా యన్న వాలి మిక్కిలి భయపెట్టెను. మరియు నన్ను వెడలఁగొట్టెను. రామచంద్ర! నా భార్యను గూడ హరించెను.

౫౫½-౫౬½ వానివలని భయముచేఁ బాఱిపోయి యరణ్యములు సముద్రములతోఁ గూడిన యీ భూమి నంతను జుట్టి వచ్చితిని. అన్నిలోకములు గూడ తిరిగి తుదకు ఋశ్యమూకమును జేరితిని. మతంగ ఋషిశాపమువలని భయముచే నీ పర్వతముదగ్గరకు వాలి రానేరఁడు. అందుచే నే నిట నున్నాఁడను. నీపాదములకు మ్రొక్కుటచే సుఖింపఁగంటిని.

మిత్రదుఃఖేన సంతప్తో రామో రాజీవలోచనః,
హనిష్యామి తవ ద్వేష్యం శీఘ్రం భార్యాపహారిణమ్. ౫౬½
ఇతి ప్రతిజ్ఞా మకరో త్సుగ్రీవస్య పుర స్తదా. ౫౭

సుగ్రీవోఽప్యాహ రాజేంద్ర! వాలీ బలవతాం బలీ,
కథం హనిష్యతి భవా న్దైవైరపి దురాసదమ్. ౫౮

[1] యః ప్రాగ్దక్షిణపశ్చిమేషు జలధి ష్వప్యేకమాత్రేక్షణే
సంస్పర్శ న్వితనోతి చండరుచయే సాంధ్యం త దర్ఘ్యత్రయం
హత్వా దుందుభి మాహవే గిరినిభం దోర్భ్యాం క్షిపద్యోజనే
నైతస్యాస్తి సమో బలీతి నిఖిలై ర్భూతైః స్తుత శ్చాజని. ౫౯

[2] రామ పశ్య శిర స్తస్య దుందుభేః పర్వతోపమం,
ఏతే సాలా మహాసారా స్సప్త పశ్య రఘూత్తమ, ౬౦
ఏకైకం చాలయిత్వాఽసౌ నిష్పత్రా న్కురుతేఽ ఞ్జసా. ౬౦½

[3] కథం తం వాలినం హంతుం సమరే శక్ష్యసే నృప. ౬౧

తథా బ్రువాణం సుగ్రీవం ప్రహస న్లక్ష్మణోఽబ్రవీత్. ౬౧½

కస్మి న్కర్మణి నిర్వృత్తే శ్రద్దధ్యా వాలినో వధమ్. ౬౨

---

1 దుర్వాస రా: 2 అధ్యాత్మ రా: సర్గ ౧.
3 వాల్మీకి. ౧౧ స.

౫౬½-౫౭ (నా విని) తామరపూవులవంటి నేత్రములు గల శ్రీరామచంద్రుఁడు మిత్రుని దుఃఖమునకు మిగులఁ దపించి 'నీ భార్యను హరించిన నీ శత్రువును సంహరింపఁగలను' అని సుగ్రీవుని యెదుట నప్పుడు ప్రతిజ్ఞఁ జేసెను.

౫౮. సుగ్రీవుఁడు, ఓ రాజేంద్రా! వాలి బలవంతులలో కెల్ల బలవంతుఁడు. దేవతలకుఁ గూడ దరియరాని వాని నెట్లు సంహరింపఁ గలరు? అనెను.

౫౯. ఏ వాలి ప్రాక్పశ్చిమ దక్షిణసముద్రములం దొక్క క్షణములో సూర్యునకు సంధ్యాకాలములయం దర్ఘ్యముల నిచ్చునో, ఏ వాలి యుద్ధమున పర్వతసన్నిభుఁడగు దుంఁదుభిని జంపి వాని శరీరమును యోజనము దూరమునకు విసరెనో అట్టి వాలికి సమానుఁడైన బలవంతుఁడు లేఁడు అని సర్వభూతముల చే నుతింపఁబడినాఁడు.

౬౦-౬౦½. రామచంద్రా! పర్వతమువంటి యా దుందుభియొక్క శిరస్సును జూడుము. అదిగాక యిదిగో, సాలవృక్షము లేడు మహాబలము కలవి. వీనిఁ జూడుము. దీనిలో నొక్కొక్క దాని నూచివైచి యాకు లన్నిఁటిని వెంటనే రాల్చుచుండువాఁడు.

౬౧. అట్టివాలిని నీవు యుద్ధమున సంహరించుట కెట్లు శక్తుఁడ వగుదువు?

౬౧½. అట్లు పలుకుచున్న సుగ్రీవుం జూచి లక్ష్మణుఁడు చిరునగవుతో నిట్లనియె.

౬౨. ఏపని (నా చే) జరిగినయెడల వాలిని రాముఁడు సంహరింపఁగలఁడని నమ్మెదవు?

తమువాచాఽథ సుగ్రీవ స్సప్తసాలా నిమా న్పురా,
ఏవమేకైకశో వాలీ వివ్యాధాథ స చాసకృత్. ౬౩

రామోఽపి దారయే దేషాం బాణేనైకేన చే ద్ద్రుమమ్,
వాలినం నిహతం మన్యే దృష్ట్వా రామస్య విక్రమమ్. ౬౪

హతస్య మహిష స్యాస్థి పాదేనైకేన లక్ష్మణ,
ఉద్యమ్యాథ ప్రక్షిపే చ్చే త్తరసా ద్వే ధనుశ్శతే. ౬౫

స్మితపూర్వ మథో రామః ప్రత్యువాచ హరిం ప్రభుః,
ప్రత్యయం సమరే శ్లాఘ్య మహ ముత్పాదయామి తే. ౬౬

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
ద్వితీయ స్సర్గః.

---

౬౩. అప్పుడు సుగ్రీవుఁడు లక్ష్మణునితో నిట్లనియె: (మాయన్న) యీకని పించువృక్షములలో ఒక్కొక్కదాని నొక్కొక్క బాణముచే ఛేదించెడువాఁడు! అట్లు చాలమారులు చేసియున్నవాఁడు.

౬౪. ఈ వృక్షములలో నొక్కదానిని ఒక్క బాణముచే రాముఁడు ఛేదించెనా రాముని పరాక్రమమును జూచి వాలి చచ్చినవాఁడని యే యూహించెదను.

౬౫. లక్ష్మణా! చనిపోయిన మహిషాసురుని యీ యస్థిపంజరమును నొక పాదముచే నెత్తి బలముచే రెండువందల ధనుస్సుల పరిమాణముగల దూరమునకు విసరెనేని అప్పుడు రామపరాక్రమమును జూచి వాలి చనిపోయెనని తలఁచెదను. (ధనువుఅనఁగా నాలుగు బారలు).

౬౬. పిమ్మట రామచంద్రప్రభువు సుగ్రీవునితోఁ జిరునవ్వు దోఁప "యుద్ధమునఁ గొనియాడఁదగిన విశ్వాసమును నీకుఁ బుట్టించెదను" అని ప్రత్యుత్తర మిచ్చెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారంబున కిష్కింధాకాండంబునందు
రెండవసర్గము.

తృతీయ స్సర్గః.

ఏవ ముక్త్వా తు సుగ్రీవం సాంత్వం లక్ష్మణపూర్వజః,
రాఘవో దుందుభేః కాయం పాదాంగుష్ఠేన లీలయా. ౧
తోలయిత్వా మహాబాహు శ్చిక్షేప దశయోజనమ్. ౧½
క్షిప్తం దృష్ట్వా తతః కాయం సుగ్రీవః పున రబ్రవీత్. ౨

లఘు స్సంప్రతి నిర్మాంస స్తృణభూత శ్చ రాఘవ, ౨½

నాత్ర శక్యం బలం జ్ఞాతుం తవ వా తస్య వాఽధికమ్. ౩

[1]యుగప త్సప్తతాలాం స్తు తరూ న్యో వై వధిష్యతి
తం వై వధిష్యతీ త్యుక్తం పురాణజ్ఞై ర్నృపాత్మజ. ౪

ఇమం హి సాలం సహిత స్త్వయా శరో, న సంశయోఽత్రా
స్తి విదారయిష్యతి, అలం విమర్శేన మమ ప్రియం ధ్రువం,
కురుష్వ రాజాత్మజ శాపితో మయా. ౫

[2] తథేతి ధను రాదాయ సాయకం తత్ర సందధే,
*చక్రాకారా న్సప్త తాలా న్దృష్ట్వా దేహే వ్యాహేః ప్రభుః

*వ్యా:—చక్రాకారా నిత్యత్ర తదేవోక్త ముమా సంహితాయాం ౧౦ అధ్యాయే- "శాఖామృగేంద్రవచసా రఘునాయకోఽపి, కోదండద త్త మపరా త్తశరం విధాయ,

1 నృసింహ రా: స. ౫౦. 2 ఆనందరా. సా: సర్గ ౮.

మూడవసర్గము.

౧-౧½. లక్ష్మణాగ్రజుఁడు శ్రీరాముఁ డిట్లు సుగ్రీవునితో మెల్లనఁ బలికి దుందుభియొక్క శరీరమును కాలిబొటనవ్రేలిచే విలాసముగాఁ గదిపి పదియోజనములదూరమునకుఁ జిమ్మెను.

౨. అట్లు చిమ్మఁబడిన దుందుభిశరీరమును చూచి సుగ్రీవుఁడు మరల నిట్లనియె.

౨½. రాఘవా! ఈశరీరము రక్తమాంసము లెండిపోవుటవలనఁ జులుకనై నది. గడ్డిపోచతో సమానముగా నున్నది.

౩. ఇందు నీబలమో యావాలిబలమో యేది గొప్పదో తెలియ శక్యము గాదు.

౪. ఒక్కమారే యేడుసాలవృక్షముల నెవ్వఁడు గూల్పఁగలఁడో యాతఁడా వాలిని జంపఁగలఁడు అని పురాణజ్ఞులు పలికిరి.

౫. ఓరాజకుమారా! నీచేఁ బ్రయోగింపఁబడిన బాణం బీసాలవృక్షమును బ్రద్దలుచేయఁగలదు. విమర్శింప నక్కరలేదు. నాయిష్టముం దప్పక నెరవేర్పుము. నాతోడుగాఁ జెప్పుచున్నాను.

౬-౭½. శ్రీరామచంద్రప్రభు వట్లే యని విల్లందుకొని బాణమును సంధించి సర్పముయొక్క దేహముపై *చక్రాకారముగల యేడు తాళవృక్ష

*సుగ్రీవునిమాట ననుసరించి శ్రీరామచంద్రుఁడును ధనువునకు బాణముం దొడిగి, పాదాగ్రముచే నదిమిపట్టి శేషాహియొక్క

స్వీయాంగుష్ఠేన సౌమిత్రేః పదం కించి ద్విమర్ద్య చ,
ఋజుం కృత్వా పన్నగం తం శేషాంశేన స్థితం భువి. ౭
సుగ్రీవప్రత్యయార్థం హి సప్త తాలా న్బిభేద సః. ౭౫

1 ♦ తాలా న్సప్త వినిర్భిద్య గిరిం భూమిం చ సాయకః,
పున రాగత్య రామస్య తూణీరే పూర్వవత్ స్థితః. ౮౫

పాదాగ్రపీడనవశేన ఫణాధరేంద్రమాళా స్థితా క్షితిరుహా ఋజు మేవ చక్రే.

♦ వ్యా:—తాలా నితి. స రామేణ నిసృష్ట శ్శర స్సప్తతాలా గిరిప్రస్థం చ భిత్త్వా భూమిం ప్రవిశ్య తామపి భిత్త్వా రసాతలం గత్వేతి ద్రష్టవ్యమ్, బాలరామాయణే గిరిం రసాతలం చైవే త్యుక్తత్వాత్. తథా చ స్కాందే ఉమా సంహితాయాం ౧౦ అధ్యాయే శ్లో. సప్త భూమీ స్సప్తగిరీ స్సప్త సాలా మహాబలా, స బాణో వేగసంపన్నో భిత్త్వా తూణీర మావిశ దితి స్మరణాత్. నన్వత్ర వాల్మీకిరామాయణే తత్ర తత్ర ప్రతిపాదితరీత్యా సాలశబ్దోపి దృశ్యతే. తథాసతి కథ మత్ర తాలశబ్దేన భవతా సిద్ధాంతః క్రియత ఇతిచే దుచ్యతే; శ్రీమదధ్యాత్మాదిషు రామాయణేషు తాలశబ్ద స్యైవ ప్రసిద్ధతయా పరిదృశ్యమానత్వాత్ యాజ్ఞవల్క్యా నందాదిరామాయణేషు శ్రీరామకృతతాళవృక్షచ్ఛేదనకారణ

---

1. అధ్యాత్మ రా: సర్గ ౧.

ములను జూచి తన బొటనవ్రేలితో లక్ష్మణునిపాదము నించుక యదిమిపట్టి శేషాంశమున భూమిపై చరించుచున్న యా సర్పమును సాపుచేసి, సుగ్రీవునికి నమ్మకముగలుగుటకు నేడు తాళవృక్షములను బ్రద్దలుకొట్టెను.

౮౫. రామబాణ మేడు ♦ తాళవృక్షముల నరికి, పర్వతమును, భూమిని భేదించుకొని మఱలివచ్చి రాముని యమ్ములపొదిలో తానెప్పటి యట్లుండెను.

శిరోభాగమున నున్న వృక్షములను తిన్నగా నుండునట్లు చేసెను అని యుమాసంహితయందుఁ బదియవ యధ్యాయమున.

♦ 'తాళములను' అనుచో రామునిచే విడువఁబడిన బాణ మేడు తాళములను, పర్వతముచఱియను భేదించి, భూమిలోఁ బ్రవేశించి, దానింగూడ చీల్చి, పాతాళమునకుం జొచ్చెనని యెఱుంగునది. బాలరామాయణమున – 'గిరిని, రసాతలమును బ్రవేశించెను' అనుటవలనను అట్లే స్కాందమున నుమాసంహితయందు పదియవ యధ్యాయమున "ఏడు భూభాగములను ఏడు పర్వతములను, నేడు బలవంతములైన తాళవృక్షములను వేగముకల యాబాణము భేదించి యమ్ములపొదిం జొచ్చెను అని స్మరించుటవలన.

అది యట్లుండ వాల్మీకిరామాయణమున నచ్చటచ్చటఁ జెప్పఁబడినరీతిగా 'సాలము'అనుమాట కనఁబడుచున్నదిగదా; అట్లగుచో నిచట 'తాలము' అను శబ్దముచే సిద్ధాంత మొనర్పఁబడుచున్నది; ఇదెట్లు? అనుచో శ్రీమదధ్యాత్మ రామాయణమున 'తాల' శబ్దమే ప్రసిద్ధముగాఁ గన్పట్టుటవలన; యాజ్ఞవల్క్య రామాయణమునను, ఆనందరామాయణమునను, శ్రీరాముఁ డొనర్చిన తాలవృక్షచ్ఛేదన

[1]గుహాయా మేకదా తాలఫలాని స్థాపితాని వై,
వాలినా సప్త నీతాని తత్ర సర్పం దదర్శ సః. ౯౪

స్య విశేషేణ ప్రపంచితత్వాచ్చ సాలశబ్దస్యాపి తాలవృక్షపర త్వేన సమన్వయః కర్తవ్యః కథ మితి చేత్, 'అనోకహః కుట స్సాలః పలాశీ ద్రుద్రుమాగమాః' ఇత్యుక్తనామలింగానుశాసనపర్యాలోచనయా సాలశబ్దస్య సల=గతౌ ఇతి ధాతోః సల్యతే గమ్యతే జనై రితి వ్యుత్పత్త్యా చ జనై ర్గమ్య ఇత్యర్థావగమాత్ సాలశబ్దః సాధారణవృక్షపర్యాయత్వేన తాళపదేన సమన్వితో భవతి, సామాన్యవిశేషయో రేకవాక్యతాయా మీమాంసకై రంగీకృతత్వాత్. అధ్యాత్మవాల్మీకిరామాయణయో ర్ద్వయోర ప్యార్షత్వాత్ పార్వతీపరమేశ్వరసంవాదరూపసంబంధవత్త్వాచ్చ 'స్మృతిద్వైధం తు యత్ర స్యా త్తత్ర ధర్మా ఉభౌ స్మృతౌ, ఉభా వభిహితౌ ధర్మౌ సమ్య గుక్తౌ మహర్షిభిః' ఇత్యుక్తేః ద్వయోరపి ప్రమాణతరత్వేన స్వీకర్తవ్యత్వాత్.

అపి చాత్ర పూర్వోక్తద్వయోరపి రామాయణయోః ఉపర్యుక్త పార్వతీ పరమేశ్వర సంవాదరూపసంబంధః నిరూప్యతే. తథాహి- విశ్వామిత్రప్రోక్తే అధ్యాత్మరామాయణే ఉత్తరకాండే షష్ఠసర్గే- శ్లో. కృత్స్నం రామాయణం ప్రాహ కావ్యం బాలకయో ర్మునిః, శంకరేణ పురా ప్రోక్తం పార్వత్యై పురహారిణా, వేదోపబృంహణార్థాయ తా వగ్రాహయత

1. ఆనందరా. సార: సర్గ ౮.

౯౪-౧౦-౧౧. మున్నొకప్పుడువాలి గుహయందేడుతాటిపండ్లను దెచ్చినాటం బోయెను. అచట సర్ప మొకటి కనఁబడెను. ఆసర్పమును జూచి,

మునకుఁ గారణము వివరముగా విస్తరింపఁబడుటవలనను, 'సాల' శబ్దముగూడ 'తాల' వృక్షముగానే సమన్వయించుట కవకాశము గలది. ఎట్లన: అనోకహము, కుటము, సాలము, పలాశి, ద్రువు, ద్రుమము, అగమను అని నామలింగానుశాసనము పర్యాలోచించుటచే, 'సల గతౌ' అనుధాతువుచే 'సల్యతే = గమ్యతే: జనులచే నిది పొందఁబడును' అను నర్థమువలన సాలశబ్దము సాధారణ వృక్ష పర్యాయమై, 'తాల' వృక్షముగా సమన్వయింపఁబడు చున్నది. సామాన్యవిశేషముల కేకవాక్యతను మీమాంసకు లంగీకరించిరి కనుక.

అధ్యాత్మ వాల్మీకి రామాయణములు రెండును నార్షములేయగుట వలనఁ బార్వతీపరమేశ్వరసంవాదరూపమగు సంబంధముకల వగుట వలనను రెండు స్మృతులకు భేద మెప్పుడు కలుగునో అప్పుడు రెండును గ్రాహ్యములే యనుటవలనను, రెండు ప్రమాణములు స్వీకరింపఁ (సమన్వయింపఁ) దగినవే.

మెండియు నిట పూర్వోక్తములగు రామాయణములు రెండిఁటికిని దొలుత నన్నట్లు పార్వతీ పరమేశ్వర సంవాదరూప మగు సంబంధమె ట్లున్నదియు నిరూపింపఁబడుచున్నది: విశ్వామిత్రప్రోక్తమగు నధ్యాత్మ రామాయణమున, నుత్తరకాండమున, నాఱవ సర్గమున "వాల్మీకిమహర్షి మున్ను త్రిపురాసుర సంహారకుఁడగు శంకరుఁడు పార్వతీదేవితోఁ జెప్పిన రామాయణమును మహాకావ్యముగాఁ గుశలవులకుఁ జెప్పెను. వేదములయందలి యర్థమును విస్తరించి వ్యాపింపఁజేయుటకు రెండు రామాయణముల నీశ్వరుఁడు గ్రహించెను." అని. అట్లే బ్రహ్మాండ పురాణమునను నూటయెనిమిదవ

తం శప త్త్వయి వృక్షాశ్చ భవిష్యంతీతి వానరః. ౧౦
సర్వోప్యాహోఽథ తాన్ ఛేత్తా య స్తే హంతా న సంశయః,
తద్దృష్ట్వా రామసామర్థ్యం తస్మిన్ ప్రత్యయ మాప సః. ౧౧

[1] తతోఽతిహర్షా త్సుగ్రీవో రామ మాహాతివిస్మితః,
దేవ త్వం జగతాం నాథః పరమాత్మా న సంశయః. ౧౨

ప్రభుః ఇతి. తత్రైవ బ్రహ్మాండపురాణేపి 148 అధ్యాయే సనత్కుమారం ప్రతి శివవచనే 'శ్లో. సహస్రాణాం చతుర్వింశచ్ఛ్లోకానాం సంఖ్యయా యుతమ్, ఉపాదిశ మహం తస్య వాల్మీకే ర్భావితాత్మనః' ఇత్యాదినా తయో స్సంబంధః కంఠోక్త్యా ప్రతిపాదితో భవతి, అతః పూర్వోక్తసాలతాలయో స్సమన్వయః సర్వైరపి జ్ఞాతవ్య ఇతి శమ్.

నను వాల్మీకీయే: 'శ్లో. ఇమే చ విపులాస్సాలాస్సప్త శాఖావలంబిన' ఇత్యత్ర శాఖా సహితా ఇత్యర్థప్రతీతేః తాలవృక్షాణాం శాఖాసంభవాత్ తత్ర న తాలా ఇతిచేన్న, తస్మిన్నేవ 42 సర్గే 46 శ్లో. అంతరా మేరుమస్తం చ తాలో దశశిరా మహాన్ ఇత్యుక్తత్వాత్ హస్తశాఖా అంగుళీ యథాతథా తాలస్య పత్రాణ్యేవ శాఖా ఇత్యవగమ్యతే. అతః సాలశబ్దస్తాలశబ్దేన సమన్వయీక్రియతే. అతఏవ వాల్మీకిరా. సర్గే 'రామోపి దారయే దేషాం బాణేనైకేన చే ద్ద్రుమమ్' ఇతి ద్రుమశబ్దేన వ్యవహారో దృశ్యతే.

1 అధ్యా. సర్గ. ౧.

వాలి నీ మీఁదనే చెట్లు మొలచుఁగాక యని శపించెను. అయ్యెడ నదియు ఈతాళవృక్షముల నెవ్వఁడు భేదించునో యాతఁడే నిన్ను భేదింపఁగలఁడు. సంశయము లేదు అనిపలికెను. అందుచే సుగ్రీవుఁడు రామసామర్థ్యముం జూచి, వాలినీతఁడు చంపఁగలఁడని నమ్మక మొందెను.

౧౨-౧౩. అంత సుగ్రీవుఁడు సంతోషాశ్చర్యములు పెనఁగొన, దేవా శ్రీరామచంద్రా! నీవు జగత్తులకు నాథుఁడవు, పరమాత్మవు. సంది

యధ్యాయమున సనత్కుమారునింగూర్చి శివుఁడన్న మాటలలో "ఇరువదినాల్గు వేల శ్లోకములతోఁ గూడిన రామాయణమును ఆత్మజ్ఞాన సంపన్నుఁడగు వాల్మీకిమహర్షి కీశ్వరుఁ డుపదేశించెను." అను నిట్టివానిచే నా రామాయణములు రెండిఁటికిని సంబంధము కంఠోక్తముగాఁ బ్రతిపాదింపఁబడుచున్నది. కనుక పూర్వోక్తసాల తాల శబ్దములకు సమన్వయ మిట్లందురుగాక! ఇది శుభంబు.

"ఇవిగో విపులములగు సాలవృక్షము లేడు వ్రేలాడు" కొమ్మలు కలవి" అనుచో కొమ్మలతోఁ గూడినవగుటవలన, తాటిచెట్టునకుఁ గొమ్మ లుండకపోవుటవలన, నట 'తాల' శబ్దముగాదు, 'సాల' శబ్దమే యనుచో నది సరికాదు. ఆ నలుబదిరెండవ సర్గముననే నలుబదియాఱవ శ్లోకమున మేరుపర్వతమునకు నస్తాద్రికి నడుమఁ బది తలలుగల గొప్ప తాలవృక్షములుకలవు అనుటవలన, చేతికి వ్రేళ్లట్లో అట్లే తాటిచెట్టున కాకులే కొమ్మలు అని తెలియుచున్నది. కనుక 'సాల' శబ్దము 'తాల' శబ్దముతో సమన్వయింపఁబడుచున్నది.

కనుకనే వాల్మీకిరామాయణమునఁ బదునొకండవ సర్గమున "రాముఁడు నొక్క బాణముచే నిందొక్క ద్రుమమును = చెట్టును, భేదించునేని" అని వృక్షసామాన్య శబ్దప్రయోగము కనఁబడుచునే యున్నది.

మత్పూర్వకృతపుణ్యౌఘైస్సంగతో ఽద్య మయా సహ,
మృదర్థం యతమానేన నిధాన మివ సత్పతే!. ౧౩

త్వత్పాదపద్మార్పితచిత్తవృత్తి స్త్వన్నామసంగీతకృతా సువాణీ, త్వద్భక్తసేవానిరతౌ కరా మే త్వదంగసంగం లభతాం మదంగమ్. ౧౪

1 తతో రామః పరిష్వజ్య సుగ్రీవ మిద మబ్రవీత్. ౧౪½

అస్మా ద్గచ్ఛేమ కిష్కింధాం క్షిప్రం గచ్ఛ త్వ మగ్రతః,
గత్వా చాహ్వాయ సుగ్రీవ! వాలినం భ్రాతృగంధినమ్. ౧౫½

సర్వే తే త్వరితం గత్వా కిష్కింధాం వాలినః పురీం,
వృక్షై రాత్మాన మావృత్య వ్యతిష్ఠన్గహనే వనే. ౧౬½

సుగ్రీవో వ్యనద ద్ఘోరం వాలినో హ్వానకారణాత్,
గాఢం పరిహితో వేగా న్నాదై ర్భింద న్నివాంబరమ్. ౧౭½

తం శ్రుత్వా నినదం భ్రాతుః క్రుద్ధో వాలీ మహాబలః,
నిశ్చక్రామ సుసంరబ్ధో భాస్కరో ఽ స్తతటాదివ. ౧౮½

జఘ్నతు స్సమరే ఽన్యోన్యం భ్రాతరౌ క్రోధమూర్ఛితౌ,
తలై రశనికల్పైశ్చ వజ్రకల్పైశ్చ ముష్టిభిః. ౧౯½

గగనే గ్రహయో ర్ఘోరం బుధాంగారకయో రివ. ౨౦

1 వాల్మీకి రా: స. ౧౨.

యము లేదు. మట్టికొఱకుఁ ద్రవ్వువానికి నిధి దొరకినట్లు, నాపూర్వజన్మకృతములగు పుణ్యౌఘములచే నాతోడ నిప్పుడు గలిసికొన దయ చేసితివి.

౧౪. శ్రీరామచంద్రా! నీచరణ పద్మములయందు నిలుపఁబడిన చిత్తవృత్తియు నీనామమునే గానము చేయు మంచివాక్కును, నీభక్తుల సేవ యొనర్చుటయందు నిరతములైన హస్తములును నాకుఁ గలుగుఁగాక. నాతనువు నీతనువుతోడి కలయిక నందుఁగాక!

౧౪½. అంతట శ్రీరామచంద్రుఁడు సుగ్రీవుని గౌఁగిలించుకొని యిట్లనియె.

౧౫½. మన మిచటినుండి కిష్కింధానగరమునకుఁ బోవుదము. ముందుఁగా నీ వరుగుము. వెళ్లియు సోదరద్రోహియగు వాలిని బిలువుము.

౧౬½. (అట్లున్నంత) వా రందరు వేవేగఁ గిష్కింధానగరమునకుఁ బోయి, దుర్గమమగు నడవిలోఁ జెట్లచాటున డాగియుండిరి.

౧౭½. సుగ్రీవుఁడు వాలిని బిలుచుటకై వేగముగ, బిగ్గరగా ధ్వనులచే నాకసమును బ్రద్దలు చేయునో యన్న ట్లార్పు వెట్టెను.

౧౮½. మహాబలవంతుఁడగు వాలి క్రుద్ధుఁడై యాసోదరుని యార్పు విని, మిగుల యార్భాటము చేయుచు, పడమటి దెసనుండి వెడలు సూర్యునట్లు బయలుదేరెను.

౧౯½. పిడుగులవంటి యఱచేతిదెబ్బల చేతను, వజ్రాయుధములవంటి పిడికిళ్ల చేతను, ఒకరి నొకరు యుద్ధమునఁ గ్రోధముచే నొడలెఱుంగక కొట్టుకొనుచుండిరి.

౨౦. బుధుఁడును, కుజుఁడును అను గ్రహముల కాకసమున జరిగినట్లు ఘోరమగు యుద్ధము జరిగెను.

అన్యోన్యసదృశౌ వీరా వుభౌ దేవా వివాశ్వినౌ. ౨౦½

య న్నావగచ్ఛ త్సుగ్రీవం వాలినం చాపి రాఘవః,
తతో న కృతవా న్బుద్ధిం మోక్తు మంతకరం శరమ్. ౨౧½

ఏతస్మి న్నంతరే భగ్న స్సుగ్రీవ స్తేన వాలినా,
అపశ్య న్రాఘవ న్నాథ మృశ్యమూకం ప్రదుద్రువే. ౨౨½

తం ప్రవిష్టం వనం దృష్ట్వా వాలీ శాపభయార్దితః,
ముక్తో హ్యసి త్వ మిత్యుక్త్వా సన్నివృత్తో మహాద్యుతిః. ౨౩½

తం సమీపాత్ప్యాగతం రామం సుగ్రీవ స్సహలక్ష్మణం,
హ్రీమా న్దీన మువాచేదం వసుధా మవలోకయన్. ౨౪½

[1] కిం మాం ఘాతయసే రామ శత్రుణా భ్రాతృరూపిణా,
యది మద్ధననే వాంఛా త్వమేవ జహి మాం విభో. ౨౫½

ఏవం మే ప్రత్యయం కృత్వా సత్యవాదిన్! రఘూత్తమ,
ఉపేక్షసే కిమర్థం మాం శరణాగతవత్సల. ౨౬½

శ్రుత్వా సుగ్రీవవచనం రామ స్సాశ్రువిలోచనః,
ఆలింగ్య మా స్మ భైషీ స్త్వం దృష్ట్వా వా మేకరూపిణౌ. ౨౭½
మిత్రఘాతిత్వ మాశంక్య ముక్తవా న్సాయకం న హి. ౨౮

1 అధ్యా. రా: సర్గ. ౨.

౨౦½. ఇర్వురు నొండొరులకుఁ దీసిపోనివీరులు. అశ్వినీ దేవతల ట్లుండిరి.

౨౧½. శ్రీరామచంద్రుఁడు, సుగ్రీవుఁ డెవ్వరో వాలి యెవ్వరో తెలిసి కొనఁజాలక (అన్నదమ్ములకేమాత్రము పోలికలో భేదము లేక పోవుటచే) ప్రాణముల దీయుబాణమును విడువ నిశ్చయింపకుండెను.

౨౨½. ఇంతలో నావాలిచేఁ బరాభవింపఁబడి, సుగ్రీవుఁడు తనకుఁ దిక్కుగా వచ్చిన రాముఁ డేవంకఁ గనఁబడకపోవుటచే (నడలి) ఋశ్యమూకమునకుం బారిపోయెను.

౨౩½. మహాతేజస్వి యగువాలి, శాపభయముచేఁ బీడితుఁడై ఋశ్యమూకాద్రింగల వనమునఁ బ్రవేశించిన సుగ్రీవుం జూచి విడివడిలివిరా యని పలికి, వెనుకకు మఱలిపోయెను.

౨౪½. సుగ్రీవుఁడు లక్ష్మణునితోఁ గూడవచ్చిన రాముని జూచి, సిగ్గుపడి, పుడమివంకకుఁ జూచుచు (తలయెత్తనేరక) దీనముగా నిట్లనియె.

౨౫½. రామచంద్రప్రభూ! భ్రాతృరూపుఁడు గానున్న నాశత్రువునిచే న న్నేలచంపించెదవు? నన్ను జంపవలెనన్న కోరిక యున్నచో నీవే నన్ను జంపివేయుము.

౨౬½. రఘూత్తమా! సత్యవచనా! శరణాగతవత్సలా! శ్రీరామా! తొలుత నావిధమున నమ్మించి యేల నాయెడ నుపేక్ష వహించుచున్నావు.

౨౭½-౨౮ సుగ్రీవుని మాటను విని రాము డశ్రువులతో నిండిన నేత్రములు కలవాడై కౌగిలించుకొని, 'భయపడకుము. మీ యిర్వుర నొక్కరూపము కలవారింగాఁ జూచి, మిత్రుడవగు నిన్నే చంపివేయుదు నేమో యని శంకించి బాణమును విడువలేదు.

ఇదానీ మేవ తే చిహ్నం కరిష్యే భ్రమశాంతయే,
గత్వాఽఽహ్వాయ పున శ్శత్రుం హతం ద్రక్ష్యసి వాలినమ్. ౨౯

ఇత్యాశ్వాస్య స సుగ్రీవం రామో లక్ష్మణ మబ్రవీత్. ౨౯½
సుగ్రీవస్య గలే పుష్పమాలా మాముచ్య పుష్పితాం,
ప్రేషయస్వ మహాభాగ! సుగ్రీవం వాలినం ప్రతి. ౩౦½

[1]లక్ష్మణో గజపుష్పీం తాం తస్య కంఠే వ్యసర్జయత్,
స తయా శుశుభే శ్రీమాన్ లతయా కంఠసక్తయా. ౩౧½

* విపరీత ఇవాకాశే సూర్యో నక్షత్రమాలయా. ౩౨

---

* వ్యా:—విపరీతఇతి. విపరీతే, రాత్రౌ-సూర్యః,పూర్ణచంద్రః ‘శ్లో. పరీతం తు దివా ప్రోక్తం విపరీతం తు శర్వరీ, రాకామధ్యగతశ్చంద్ర స్సూర్య ఇత్యభిధీయతే’ ఇతి వచనాత్. యద్వా—విపరీతే=విపరీతకాలే, సూర్యోనక్షత్రమాలయేవానయా లతయా సుగ్రీవ శ్శోభితవా నిత్యర్థః. ఉత్పాతకాలే మధ్యాహ్నే నక్షత్రాణి దృశ్యంత ఇతి జ్యోతిశ్శాస్త్రే. శ్లో. రాత్రా వింద్రధనుర్దర్శే దివా నక్షత్రదర్శనే, తద్రాష్ట్రనాథనాశ స్స్యా దితి గర్గస్య భాషిత మితి. అతః వాలివధరూపఫలానుసారేణ తేజసా జ్వలన్ సుగ్రీవః ఉత్పాతకాలే నక్షత్రమాలయా సూర్య ఇవ శోభితవా నిత్యర్థః.

---

1 వాల్మీ. రా: సర్గ. ౧౨.

౨౯. భ్రమకలుగకుండుటకిప్పుడు నీ కొక గుర్తు పెట్టెదను. మరల నేగి శత్రువును బిలువుము. వాలిం జచ్చినవానింగాఁ జూడఁగలవు.

౨౯½-౩౦½. ఇట్లు శ్రీరాముఁడా సుగ్రీవు నోదార్చి లక్ష్మణునితో మహాభక్తుఁడా! పుష్పించిన పూలమాలికను సుగ్రీవుని మెడలో వేసి, వాలిమీఁదియుద్ధమునకుఁ బంపుము.

౩౧½-౩౨. లక్ష్మణుఁడు గజపుష్పములమాల నా సుగ్రీవుని మెడలో వేసెను. శ్రీమంతుఁడు (శోభావంతుఁడునగు నాతఁడాకంఠమందున్న మాలచే రాత్రియందు *వైపరీత్యమున నాకసమున నక్షత్రముల మాలచే ప్రకాశించు సూర్యునట్లు) ప్రకాశించెను.

---

* విపరీతే అని:-విపరీతే-రాత్రియందు. సూర్యః-పూర్ణచంద్రుఁడు, విపరీతము అనగాఁ బగలు. రాత్రియనియు నర్థము. రాకామధ్యగతుఁడగు చంద్రుఁడు సూర్యుఁడని చెప్పఁబడును అను వచనమువలన. ‘లేక’ విపరీతే – విపరీతకాలమున, సూర్యుఁడు నక్షత్రమాలచేవలె, నీలతచే సుగ్రీవుఁడు ప్రకాశించెను అనియు నర్థము. ఉత్పాతకాలమున మధ్యాహ్నమునఁగూడ నక్షత్రములు కనఁబడునని జ్యోతిశ్శాస్త్రమందు ‘రాత్రి యందింద్రధనుస్సు కన్పట్టినను, పగలు నక్షత్రములు చూపట్టినను ఆరాష్ట్రమున రాజు నశించును’ అనిగర్గాచార్యుని వచనము. ఇందువలన, వాలివధరూపమైన ఫలము ననుసరించి, సుగ్రీవుఁడు తేజస్సుచేఁ బ్రకాశించుచు నుత్పాతకాలమున, నక్షత్రమాలచే సూర్యునియట్లు శోభించె నని యర్థము.

విభ్రాజమానో వపుషా రామవాక్యసమాహితః,
జగామ సహ రామేణ కిష్కింధాం వాలిపాలితామ్. ౩౩

1పృష్ఠతో హనుమాన్ వీరో నలో నీలశ్చ వానరః,
తారశ్చైవ మహాతేజా హరియూథపయూథపః. ౩౪

తేషాం తు గచ్ఛతాం తత్ర త్వరితం రఘునందనః,
ద్రుమషండవనం దృష్ట్వా రామ స్సుగ్రీవ మబ్రవీత్. ౩౫

కి మేతత్ జ్ఞాతు మిచ్ఛామి సఖే! కౌతూహలం హి మే,
గచ్ఛన్నే వాచచక్షేఽథ సుగ్రీవ స్త న్మహ ద్వనమ్. ౩౬

అత్ర సప్తజనా నామ మునయ స్సంశితవ్రతాః,
దివం వర్షశతై ర్యాతా స్సప్తభి స్సకళేబరాః. ౩౭

తేషా మేవంప్రభావాణాం ద్రుమప్రాకారసంవృతమ్,
విశంతి మోహా ద్యే తత్ర నివర్తంతే న తే పునః. ౩౮

విభూషణరవా స్తత్ర శ్రూయంతే సకలాక్షరాః,
తూర్యగీతస్వనా శ్చాత్ర గంధో దివ్య శ్చ రాఘవ! ౩౯

కురు ప్రణామం ధర్మాత్మ న్తా న్సముద్దిశ్య రాఘవ!. ౩౯½

అభివాద్యతు ధర్మాత్మా రామో భ్రాతా చ లక్ష్మణః,
సుగ్రీవో వానరా శ్చైవ జగ్ము స్సంహృష్టమానసాః. ౪౦½

---

1 వాల్మీ. రా: సర్గ. ౧౩.

౩౩. అట్లు శరీరముచేఁ బ్రకాశించుచు, రామవాక్యమును గురిగా నమ్మి, రామునితోఁ గూడ వాలి పాలించుచున్న కిష్కింధానగరమున కేగెను.

౩౪. (అతని) వెనుక వీరుఁడగు హనుమంతుఁడు, నలుఁడు, నీలుఁడు, మహాతేజస్వియును, కపిసేనానాయకు లందరిపై నాయకుండగు తారుడును అరిగిరి.

౩౫. అట్లు వారలు వెళ్ళుచుండఁగా, శ్రీరామచంద్రుఁడు చెట్లగుబురులతో నిండిన వనమును జూచి సుగ్రీవునితో నిట్లనెను.

౩౬. మిత్రమా! యీ వన మేమి? యనెను. అంతట నడచుచునే సుగ్రీవుఁ డామహావనమునుగూర్చి యిట్లు చెప్పెను.

౩౭. శ్రీరామా! సప్తజను లను మునులు వ్రతనిష్ఠితులై యేడువందల సంవత్సరము లిట తప మొనరించుచుండి, సశరీరస్వర్గమును బొందిరి.

౩౮. అట్టి మహాప్రభావసంపన్నులగువారు నివసించిన తా విది; వృక్షముల చేతను ప్రాకారముల చేతను నావరింపఁబడియున్నది. మోహవశంబున నెఱుంగక నెవ్వ రిందుఁ బ్రవేశింతురో వారు తిరిగి రానేరరు.

౩౯-౩౯½. రాఘవా! కాంచీమేఖలాది విభూషణములరవము లట విన వచ్చుచుండును; సర్వాక్షరధ్వనులు వ్యక్త మగునట్లు తూర్యగీతముల ధ్వనులు నిట వినఁబడును. దివ్యమైన పరిమళ మిట నున్నది. ధర్మాత్ముఁడ వగు నో రఘుకుమారా! వారందరికి నమస్కారము చేయుము.

౪౦½-౪౧. ధర్మాత్ముఁడగు రాముఁడు (సోదరుఁడగు) లక్ష్మణుఁడు, సుగ్రీవుఁడు వానరులు నాచోట నమస్కరించి సంతుష్టాంతరంగులై

[1] వృక్షై రాత్మాన మావృత్య వ్యతిష్ఠ న్గహనే వనే. ౪౧

సుగ్రీవో విపులగ్రీవః క్రోధ మాహారయ ద్భృశమ్,
[2] పునర ప్యద్భుతం శబ్దం కృత్వా వాలిన మాహ్వాయత్. ౪౨

తచ్ఛ్రుత్వా విస్మితో వాలీ క్రోధేన మహతా వృతః,
బద్ధ్వా పరికరం సమ్య గ్గమనా యోపచక్రమే. ౪౩

గచ్ఛంతం వాలినం తారా గృహీత్వా నిషిషేధ తం,
న గంతవ్యం త్వయేదానీం శంకా మేఽతీవ జాయతే. ౪౪

ఇదానీ మేవ తే భగ్నః పున రాయాతి సత్వరః,
సహాయో బలవాం స్తస్య కశ్చి న్నూనం సమాగతః. ౪౫

వాలీ తా మాహ హేసుభ్రు! శంకా తే వ్యేతు తద్గతా,
ప్రియే! కరం పరిత్యజ్య గచ్ఛ గచ్ఛామి తం రిపుమ్. ౪౬
హత్వా శీఘ్రం సమాయాస్యే సహాయ స్తస్య కో భవేత్. ౪౬½

సహాయో యది సుగ్రీవ స్తతో హత్వోభయం క్షణాత్. ౪౭

ఆయాస్యే మాశుచ శ్శూరః కథం తిష్ఠే ద్గృహే వద. ౪౭½

ఆహ మా మంగదః పుత్రో మృగయాయాం శ్రుతం వచః.
౪౮

1 వాల్మీకి. రా: సర్గ ౧౪ 2 అధ్యాత్మ రా: సర్గ ౨.

(ముందుకు) నడచిరి. అందరు నా దుర్గమారణ్యమునఁ జెట్లచాటున డాగియుండిరి.

౪౨. విశాలగ్రీవుఁడగు సుగ్రీవుఁడు మిగుల కోపము నొందెను. తిరిగి యాశ్చర్యకరమగు ధ్వని చేసి వాలిని బిలిచెను.

౪౩. అది విని వాలి యాశ్చర్యపడి మహాక్రోధముతోఁ గూడి ఖడ్గాదిపరికరములఁ గొని యుద్ధయాత్రకు బయలుదేరెను.

౪౪-౪౫. తార పోవుచున్న యావాలిని చేయి పట్టుకొని యాపి, నాథా! నీ విపుడు పోఁదగదు, నాకు మిగుల సంశయము కలుగుచున్నది; నీవలనఁ బరాభవముఁ బొందియు నాతఁడు (సుగ్రీవుఁడు) వెంటనే మరల వచ్చినవాఁడు. ఆతని కెవ్వఁడో బలవంతుఁ డొకఁడు సహాయుఁడై వచ్చియున్నాఁడు, నిక్కము.

౪౬ ౪౬½. నా విని వాలి యిట్లనియె–సుందరీ! ఆయంశమున నీసంశయము పోవుఁగాక. ప్రియురాలా! చేయి విడిచిపొమ్ము. నే నా శత్రుని మీఁదికిఁ బోయెదను. వానిఁ జంపి యిప్పుడే వత్తును. వానికి సాహాయ్య పడువాఁ డెవ్వఁడు?

౪౭. కాక సుగ్రీవుఁడు సాహాయ్యముకలవాఁడే యందువా, ఇద్దరినిఁ జంపి క్షణములో వత్తును.

౪౭½. శోకింపకుము. శూరుఁ డైనవాఁ డెట్లిల్లు కని పెట్టుకొనియుండఁగలఁడు! చెప్పుము.

౪౮-౪౯-౫౦-౫౦½. నా విని తారయిట్లనియె: నాథా! వేఁట కరిగినప్పుడు తనకువినఁబడినమాటల నంగదుఁడు నాతో చెప్పినాఁడు; (అవేవి యనిన:) అయోధ్యానగరమున కధిపతియు, శ్రీమంతుండునగు దశరథుని కుమారుఁడగు రాముఁడు, తమ్ముఁడగు లక్ష్మణునితోడను, భార్య

అయోధ్యాధిపతి శ్శ్రీమాన్ రామో దాశరథిః కిల,
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా భార్యయా సహ, ౮౯
ఆగతో దండకారణ్యం తత్ర సీతా హృతా కిల,
రావణేన; సహ భ్రాత్రా మార్గమాణోఽథ జానకీం, ౯౦
[1]తవ భ్రాతుర్హి విఖ్యాత స్సహాయో రణకర్కశః. ౯౦½
రామః పరబలామర్దీ యుగాంతాగ్ని రివోత్థితః,
నివాసవృక్ష స్సాధూనా మాపన్నానాం పరా గతిః. ౯౧½
జ్ఞానవిజ్ఞానసంపన్నో నిదేశే నిరతః పితుః. ౯౨

[2]అత స్త్వం సర్వథా వైరం త్యక్త్వా సుగ్రీవ మానయ. ౯౨½
యావరాజ్యేఽభిషించాశు రామం త్వం శరణం వ్రజ.
[3]సుగ్రీవస్య త్వయా భార్యా హృతా స చ వివాసితః. ౯౩½
యత్తు తస్య త్వయా వ్యుష్టిః ప్రాప్తేఽయం ప్లవగాధిప,
లాలనీయో హి తే భ్రాతా యవీయా నేష వానరః. ౯౪½
[4] తా మాలింగ్య తదా వాలీ సస్నేహ మిద మబ్రవీత్. ౯౫

స్త్రీస్వభావా ద్బిభేషి త్వం ప్రియే నాస్తి భయం మమ. ౯౫½

రామో • యది సమాయాతో లక్ష్మణేన సమం ప్రభుః,
ఆనేష్యామి గృహం సాధ్వి నత్వా తచ్చరణాంబుజమ్. ౯౬½

1 వాల్మీ. రా: సర్గ. ౧౫. 2 అధ్యా. రా: సర్గ.
3 వాల్మీ రా: సర్గ ౨౦. 4 అధ్యా రా: సర్గ. ౨.

యగు సీతాదేవితోడను, దండకారణ్యమున కరుదెంచినాఁడు. అట సీతాదేవి రావణునిచే హరింపఁబడెనఁట. సోదరునితోఁగూడ సీతను వెదకువాఁడై, యుద్ధకర్కశుఁడును, విఖ్యాతుండు నగు నాతఁడు నీతమ్మునికి సహాయముగా వచ్చెను.

౯౧½-౯౨. రాముఁడు ప్రళయకాలాగ్నియట్లు పరసైన్యముల మర్దించువాఁడై బయలుదేరినాఁడు; సాధువులకు (నిలువ నీడనిచ్చు) నాశ్రయవృక్షము; ఆపన్నులకు ముఖ్యమైన దిక్కు; జ్ఞానవిజ్ఞానసంపత్తులు గలవాఁడై (యతఁడు) తండ్రియానచొప్పున వర్తించువాఁడు.

౯౨½-౯౩½-౯౪½. కనుక నెన్నివిధముల చేతను శత్రుత్వమును వీడి సుగ్రీవుని గొనిరమ్ము. అతనిని యావరాజ్యమున కభిషిక్తునిగాఁజేసి శ్రీరామునిశరణంబుగనుము. ఏలయన ఆసుగ్రీవుడు నీచే నిలువెడలఁగొట్టఁబడుటయే కాక యాతని సతియు నీచే నపహరింపబడినది. ఓ వానరాధిపతీ! నీతో నాతనికిఁ బోరు గలిగెనన్న నిందులకు నీతమ్ముని లాలింపవలసి యున్నది.

౯౫. అంతట వాలి యామెను గౌఁగిలించుకొని స్నేహయుక్తముగా నిట్లు పలికెను.

౯౫½. ప్రియురాలా! స్త్రీ స్వభావముచే నీవు భయంపడుచున్నావే కాని నా కెందును భయము లేదు.

౯౬½. శ్రీరామచంద్రప్రభువు లక్ష్మణునితో వచ్చెనా, ఓ సాధ్వీ! వెను వెంట నాతనిచరణసరసిజముల కెరఁగి యింటికిఁ గొనివత్తును.

యది స్వయం సమాయాతి సుగ్రీవో హన్మి తం క్షణాత్,
1 శాపితాఽసి మమ ప్రాణై ర్నివర్తస్వ జయేన చ. ౫౭వ

* తత స్స్వస్త్యయనం కృత్వా మంత్రవ ద్విజయైషిణీ,
అంతఃపురం సహ స్త్రీభిః ప్రవిష్టా శోకమోహితా. ౫౮వ

స వాలీ గాఢసంవీతో ముష్టి ముద్యమ్య వీర్యవాన్,
సుగ్రీవ మేవాభిముఖో యయౌ యోద్ధుం కృతక్షణః. ౫౯వ

సుగ్రీవోఽపి త ముద్దిశ్య వాలినం హేమమాలినం,
శ్లిష్టముష్టిం సముద్యమ్య సంరబ్ధతర మాగతః. ౬౦వ

2 అహ న్వాలీ చ సుగ్రీవం సుగ్రీవో వాలినం తథా.
రామం విలోకయ న్నేవ సుగ్రీవో యుయుధే యుధి. ౬౧వ
3 తౌ భీమబలవిక్రాంతౌ సుపర్ణసమవేగినౌ,
ప్రవృద్ధౌ ఘోరవపుషౌ చంద్రసూర్యా వివాంబరే. ౬౨వ

పరస్పర మమిత్రఘ్నౌ ఛిద్రాన్వేషణతత్పరౌ.
వృక్షై శ్శాఖై స్సశిఖరై ర్వజ్రకోటినిభై ర్నఖైః. ౬౩వ

* తత ఇతి మంత్రవత్. స్వస్త్యయనమంత్రవత్, మంత్ర శ్చ వైదికా దన్య ఇతి జ్ఞేయః.

1 వాల్మీకిరా: సర్గ ౧౬. 2 అధ్యా.రా: సర్గ.
3 వాల్మీకిరా: సర్గ ౧౬.

౫౭వ. (కాక) సుగ్రీవుఁడే యిప్పుడు స్వయముగా వచ్చెనా, క్షణములో వానిఁ జంపెదను. నా ప్రాణములతోడుగా, నాకుఁ గలుగఁబోవు జయముతోడుగాఁ జెప్పుచున్నాఁడను. వెంటనే వెనుకకు మరలి పొమ్ము.

౫౮వ. పిమ్మట జయము గోరునదై తార యాతనికి మంగళాచారములను *సమంత్రకముగా నాచరించి స్త్రీపరివారముతో శోకాకులచిత్తయై యంతఃపురమును బ్రవేశించెను.

౫౯వ. మహావీర్యవంతుఁడగు నా వాలి గాఢసంవీతుఁడై పిడికిలి నెత్తి సుగ్రీవున కెదురుగా యుద్ధము సేయనరిగెను.

౬౦వ. సుగ్రీవుఁడును గట్టిగా బిగించిన గుప్పిటి నెత్తి మహోద్వేగముతో బంగారుమాలను ధరించిన వాలిపైకి వచ్చెను.

౬౧వ-౬౨వ. వాలి సుగ్రీవుని, సుగ్రీవుఁడు వాలిని గొట్టుకొనిరి. సుగ్రీవుఁడు రామునివంకఁ గనుఁగొనుచునే యుద్ధము చేయుచుండెను. వా రిర్వురును భయంకర బలవిక్రమములు కలవారు. ఇద్దరును గరుడునితో సమానవేగము గలవారు. ఇద్దరును ఘోరాకారులు. ఆకసమునఁ జంద్రసూర్యులట్లు ప్రకాశించుచున్నారు.

౬౩వ-౬౪వ. చెట్లచేతను, నూదివంటికొనలుగల కొమ్మలచేతను-వజ్రాయుధమునంచువలె నున్న పదునైనగోళ్లచేతను పిడికిళ్లచేతను, మోఁకాళ్ళ

* సమంత్రకముగా అనఁగా వేదమంత్రములకంటె వేఱు మంత్రము లని యెఱుంగునది.

ముష్టిభి ర్జానుభిః పద్భి ర్బాహుభి శ్చ పునః పునః,
తయో ర్యుద్ధ మభూ ద్ఘోరం వృత్రవాసవయో రివ. ౬౪

హీయమాన మథాఽపశ్య త్సుగ్రీవం వానరేశ్వరం,
వీక్షమాణం దిశ శ్చైవ రాఘవ స్స ముహు ర్ముహుః. ౬౫

తతో రామో మహాతేజా ఆర్తం దృష్ట్వా హరీశ్వరం,
పూరయామాస త చ్చాపం కాలచక్ర మివాంతకః. ౬౬

[1]బాణ మాదాయ తూణీరా దైంద్రిం ధనుషి సందధే,
ఆకృష్య కర్ణపర్యంత మదృశ్యో వృక్షషండగః. ౬౭

నిరీక్ష్య వాలినం సమ్య గ్లక్ష్యం తద్ధృదయం హరిః,
ఉత్ససర్జాశనిసమం మహావేగం మహాబలః. ౬౮

బిభేద స శరో వక్షో వాలినః కంపయ న్మహీం,
ఉత్పపాత మహాశబ్దం ముంచ న్స నిపపాత హ. ౬౯

[2]జ్యేష్ఠమాసే శుక్లపక్షే పౌర్ణమాస్యాం రఘూద్వహః,
వాలినం పాతయామాస బాణేనై కేన వీర్యవాన్. ౭౦

[3]ఇంద్రధ్వజ ఇవోద్ధూతః పౌర్ణమాస్యాం మహీతలే,
అశ్వయుక్సమయే మాసి గతశ్రీకో విచేతనః. ౭౧

1 అధ్యా. రాః సర్గ ౨ 2 వాల్మీకిచరిత్ర. 3 వాల్మీకి రా. సర్గ౧౬.

చేతను, పాదముల చేతను, బాహువుల చేతను వా రిరువురకును వృత్రాసుర దేవేంద్రులకు జరిగినట్లు ఘోరమగు పోరాటము జరిగెను.

౬౫. (అంతట) శ్రీరామచంద్రుఁడు, వానరాధిపతియైన సుగ్రీవుఁడు వాలి థాక కాగలేక తగ్గుదలలో నుండి నలువైపులకు మాటిమాటికిఁ జూచుచుండఁ గనుఁగొనెను.

౬౬. కపిరాజు నార్తుఁడైనవానింగాఁ జూచి, మహాతేజస్వియగు శ్రీరామచంద్రుఁడు, యముఁడు కాలచక్రముం గొనునట్లు తనధనువు నెత్తి యెక్కుపెట్టెను.

౬౭. పిమ్మట నమ్ములపొదినుండి యైంద్రాస్త్రమును గొని ధనువునకుఁ దొడిగెను.

౬౮. మహాబలవంతుఁడగు నాతఁడు (రాముఁడు) చెట్లుచాటున నుండి, కనఁబడక, యాధనువును, చెవివరకు (నారి) లాగి, వాలిం గని వాని గుండెలు బాణమునకు గురియగునట్లుచూచి, పిడుగువంటిదియు, మహావేగము కలదియు నగు నాయస్త్రమును విడిచెను.

౬౯. ఆబాణమును, భూమి కంపించునట్లు, వాలియొక్కగుండెలను ఛేదించెను. అంత నావాలి యెగిరిపడి గొప్ప యార్పుపెట్టుచు పుడమిపయిఁ బడిపోయెను.

౭౦-౭౧. ఇట్లు వాలి జ్యేష్ఠమాసమున శుక్లపక్షమందు పౌర్ణమిరోజున నేలఁగూలి, ఆశ్వయుజశుద్ధ పౌర్ణమిరోజున, చెన్నువాసి పడు నింద్రధనుస్సువలెఁ బ్రాణములఁ బాసెను.

[1]శక్రదత్తా వరా మాలా కాంచనీ వజ్రభూషితా,
దధార హరిముఖ్యస్య ప్రాణాం స్తేజ శ్శ్రియం చ సా. ౨౨½

తదా ముహూర్తం నిస్సంజ్ఞో భూత్వా చేతన మాప స. ౨౩

తతో వాలీ దదర్శాగ్రే రామం రాజీవలోచనమ్.
ధను రాలంబ్య వామేన హస్తేనాఽన్యేన సాయకం, ౨౪
బిభ్రాణం చీరవసనం జటామకుటధారిణమ్.
పీనచార్వాయతభుజం నవదూర్వాదలచ్ఛవిం, ౨౫
సుగ్రీవలక్ష్మణాభ్యాం చ పార్శ్వయోః పరిసేవితమ్. ౨౫½
విలోక్య శనకైః ప్రాహ వాలీ రామం విగర్హయన్. ౨౬

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
తృతీయ స్సర్గః.

---

1 వాల్మీకి రా: సర్గ౧౭.

౨౨½. ఇంద్రుఁ డొసఁగినదియు, వజ్రములచే నలంకరింపఁబడినదియు నగు బంగారుఁపుమాల హరిశ్రేష్ఠుఁడగు వాలియొక్క ప్రాణములను, తేజస్సును, శోభను ధరించియుండెను. (అతని కంఠమునఁ గల యా స్వర్ణమాలయొక్క ప్రభావముచే నవి యట్లే నిలిచియుండె నని యర్థము.)

౨౩. వాలి ముహూర్తమాత్రము (బాణఘాతముచే) చేఁతలు దక్కి, తిరిగి యెప్పటి చేతనమును బొందెను.

౨౪-౨౫-౨౫½. పిమ్మట నాతఁ డెదుటనున్న తామర రేకులవంటి నేత్రములు కల శ్రీరామచంద్రునిం గనెను. ఎడమచేత విల్లును బట్టుకొని, కుడి చేత బాణము నందుకొని, దీర్ఘబాహుఁడై దూర్వాంకురములట్లుండు దేహకాంతితోఁగూడి ప్రక్కనున్న సుగ్రీవ లక్ష్మణులచే సేవింపఁ బడుచున్న శ్రీరామచంద్రునిం జూచెను.

౨౬. వాలి (యట్లు) మాటి మాటికి నాతనిం జూచి గర్హించుచు నాత నితో నిట్లు పలికెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కిందాకాండమున
మూడవసర్గము.

చతుర్థస్సర్గః.

1కిం మయాఽపకృతం రామ తవ యేన హతోఽస్మ్యహం,
రాజధర్మ మవిజ్ఞాయ గర్హితం కర్మ తే కృతమ్. ౧

2రామః కరుణవేదీ చ ప్రజానాం చ హితే రతః,
ఇతి తే సర్వభూతాని కథయంతి యశో భువి. ౨

పార్థివానాం గుణా రాజ్ఞ దండ శ్చాప్యపరాధిషు,
తా న్గుణా న్సంప్రధార్యాహ మగ్ర్యం చాభిజనం తవ. 3
తారయా ప్రతిషిద్ధోఽపి సుగ్రీవేణ సమాగతః. 3½
విషయే వా పురే వా తే యదా నాపకరో మ్యహమ్. ౪
భూమి ర్హిరణ్యం రూప్యం చ విగ్రహే కారణాని చ,
అత్ర క స్తే వనే లోభో మదీయేషు ఫలేషు వా. ౫

హత్వా బాణేన కాకుత్స్థ మా మిహానపరాధినమ్,
కిం వక్ష్యసి సతాం మధ్యే కర్మ కృత్వా జుగుప్సితమ్. ౬

పరాఙ్ముఖవధం కృత్వా కోఽనుప్రాప్త స్త్వయా గుణః,
త్వం తు కామప్రధానశ్చ కోపన శ్చానవస్థితః. ౭

దృశ్యమానస్తు యుధ్యేథా మయా యది నృపాత్మజ!
అద్య వైవస్వతం దేవం పశ్యే స్త్వం నిహతో మయా. ౮

1. అధ్యా. రా: సర్గ ౨. 2. వాల్మీకి రా: సర్గ ౧౭.

4 వ సర్గము.

౧. రామా! నీచే నేను గొట్టఁబడితిని. ఇట్లగుటకు నీకు నే నేమి యపకృతి చేసితిని? రాజులధర్మముల నెఱుంగక గర్హిత మగుపని నీవు చేసితివి.

౨. భూమిపై రాముఁడు దయ గలవాఁడు, ప్రజలహితమును గోరువాఁడు అని భూతము లెల్ల నీకీర్తిని వాఁకొనుచున్నవి.

3-3½. రాజులగుణములను అపరాధులయెడ దండనమును నీ యున్నతవంశమును గుర్తించి, వలదని తార యాపుచున్నను, సుగ్రీవునితోఁ దలపడితిని.

౪-౫. నీదేశమునఁగాని నీ నగరమునఁగాని నే నెట్టి యపకృతి చేయలేదు. భూమి బంగారము వెండి (ధనమనుట) పోరునకుఁ గారణములు— ఇందీ యడవియందును మా తినుపండ్లయందును నీకేమి యాస గలదు?

౬. ఓ కకుత్స్థవంశసంభవా! నన్ను, నిరపరాధిని, బాణముచేఁ జంపి నిందాకరమైన పని నాచరించి పెద్దలలో నేమి పలుకఁగలవు?

౭. వెనుదిరిగియున్నవానిఁ జంపి, నీ వేమి యోగ్యతను మూటఁగట్టికొంటివి? నీవు కేవల కామప్రధానుఁడవు, కోపస్వభావుఁడవును, నిలుకడ లేనివాఁడవును గూడ.

౮-౯. ఓ రాజకుమారా! నాకుఁ గనఁబడుచు యుద్ధము చేసితివా, యిప్పుడే నాచేఁ జచ్చి నీవు యమదర్శనము చేసియుందువు. త్రాగి నిద్రించిన

త్వయాఽదృశ్యేన తు రణే నిహతోఽహం దురాసదః,
ప్రసుప్తః పన్నగేనేవ నరః పానవశం గతః ౯

రాజహా బ్రహ్మహా గోఘ్నశ్చోరః ప్రాణివధే రతః,
నాస్తికః పరివేత్తా చ సర్వే నిరయగామినః. ౧౦

సుగ్రీవప్రియకామేన యత్కృతోఽస్మి హతస్త్వయా,
మామేవ యది పూర్వం త్వమేతదర్థమచోదయః. ౧౧

మైథిలీమహమేకాహ్నా తవ చానీతవాన్ భవేత్,
కంఠే బద్ధ్వా ప్రదద్యాం తే నిహతం రావణం రణే. ౧౨

* న్యస్తాం సాగరతోయే వా పాతాళే వాఽపి మైథిలీం,
ఆనయేయం తవాదేశాచ్ఛ్వేతామశ్వతరీమివ. ౧౩

అధార్యం చర్మ మే సద్భి రోమాణ్యస్థి చ వర్జితమ్,
అభక్ష్యాణి చ మాంసాని త్వద్విధైర్ధర్మచారిభిః. ౧౪

పంచ పంచనఖా భక్ష్యా బ్రహ్మక్షత్రేణ రాఘవ!
శల్యకః శ్వావిధో గోధా శశః కూర్మశ్చ పంచమః. ౧౫

*న్యస్తామితి. శ్వేతామశ్వతరీమివ:— మధుకైటభాభ్యాం పాతాళే నిరుద్ధాం శ్వేతాశ్వతరీరూపాం శ్రుతిం హయగ్రీవో హరిర్యథా ఆజహార తద్వదానయేయమిత్యర్థః.

వాఁడు పాముచే కరువఁబడినట్లు, శత్రులెవ్వరికి దరియరాని నేను యుద్ధమున నదృశ్యుఁడవైయున్న నీచేఁ గొట్టఁబడితిని.

౧౦. రాజహంతకుఁడు, బ్రాహ్మణహంతకుఁడు, గోహింసకుఁడు, దొంగ, ప్రాణివధాభిలాషి, నాస్తికుఁడు, పరివేత్త (అన్నకు పెండ్లిగాకుండ పెండ్లిచేసుకున్నవాఁడు) వీరందరును నరకమున కేగువారు. (ఇందు నీవు ప్రాణిహింసకులలోఁ జేరితి వనుట.)

౧౧-౧౨-౧౩. సుగ్రీవునకు మేలు చేకూర్పఁగోరి నాచేఁ జంపఁబడితివందువా! నన్నే ముందుఁగా నీసాహాయ్యమునకుఁ బ్రేరేచియుందువేని యొక్క రోజులో మిథిలాధిపుకుమారినిఁ గొనివచ్చువాఁడను. యుద్ధమునఁ జచ్చినరావణుని, పీకకుఁగట్టుకొనివచ్చి నీకర్పించియుందును; సముద్రోదకమధ్యమునఁగాని, పాతాళమందుఁగాని మరెందు దాచఁబడినను' సీతను నీయానచొప్పున *శ్వేతాశ్వతరిని (హయగ్రీవునట్లు) వలెఁ దీసుకొనివచ్చియుందును.

౧౪-౧౫. నాచర్మమా పెద్దలెవ్వరికిని దరింపరానిది. నారోమములు ఎముకలుఁగూడ వర్జింపఁబడినవి. నీవంటి ధర్మాచరణపరాయణులకు మామాంసములు ముట్టరానివి. బ్రాహ్మణ క్షత్రియులచేఁ నైదువిధములగు పంచనఖములగు జంతువులమాంసములు మాత్రము తినఁదగినవి. (పంచనఖము లనఁగా) శల్యకము = ఏదు 2 శ్వావిధము = ముండ్లపేదు 3 గోధ = ఉడుము 4 శశము = చెవులపిల్లి 5 తాఁబేలు—మాంసముగాని, ఎముకలుగాని, భక్షింపరాని పంచనఖములుగల జాతిలో చేరిన నేను నీచేఁ గొట్టఁబడితిని.

* శ్వేతా మశ్వతరీమివ యనుచో:—మధుకైటభులచేఁ బాతాళమున నరికట్టఁబడిన శ్వేతాశ్వతరీరూపమగు శ్రుతిని హయగ్రీవుఁడెట్లు గొనివచ్చెనో, అట్లు తీసికొనిరాఁగలను'—అని యర్థము.

ఉదాసీనేషు యోఽస్మాసు విక్రమ స్తే ప్రకాశితః,
అపకారిషు తం రాజ న్న హి పశ్యామి విక్రమమ్. ౧౬

ఇత్యేవం బహుభాషంతం వాలినం రాఘవోఽబ్రవీత్. ౧౬½
ధర్మస్య గోప్తా లోకేఽస్మిం శ్చరామి సశరాసనః,
అధర్మకారిణం హత్వా సద్ధర్మం పాలయా మ్యహమ్. ౧౭½

ధర్మ మర్థం చ కామం చ సమయం చాపి లౌకికం,
అవిజ్ఞాయ కథం బాల్యా న్మా మిహాద్య విగర్హసే. ౧౮½
అదృష్ట్వా బుద్ధిసంపన్నా న్వృద్ధా నాచార్యసమ్మతాన్,
సౌమ్య! వానరచాపల్యా త్కిం మాం వక్తు మిహేచ్ఛసి. ౧౯½

* ఇక్ష్వాకూణా మియం భూమి స్సశైలవనకాననా,
మృగపక్షిమనుష్యాణాం నిగ్రహానుగ్రహావపి. ౨౦½

---

* ఇక్ష్వాకూణా మేవ కృత్య మితి శేషః. విషయే వా పురే వా తే కలహనిమిత్తం నా స్తీత్యస్యోత్తరం, త్వదుపభుక్త వనగిర్యుపవనపత్తనాన్యస్మదీయాని న భవంతికిమ్? జ్ఞాతిభావో ప్యస్తి. 'త్వం వయస్యశ్చ హృద్యో మే ఏకం దుఃఖం సుఖంచ నా'వితి సుగ్రీవసఖస్య మమ భవాన్ జ్ఞాతి ర్న భవతికిం? 'తేనాహం ప్రతిషిద్ధశ్చ హృతదారశ్చ రాఘ'వేతి తేన మాం ప్రతి నోక్తం కిం? 'వస్త్రైకేన వానర' ఇత్యుక్తరీత్యా ఏకవస్త్రస్స న నిర్వాసితః కిమ్? సుగ్రీవగృహదారభూలాభాదికం త్వయా న గృహీతం కిమ్?

౧౬. ఓ రాజా! నిరపరాధులును తటస్థులము నైన మావంటివారియందుఁ బ్రకాశింపఁజేయఁబడిన యీ పరాక్రమము సాపరాధులగు శత్రువు లందు చూపుము.

౧౬½. ఇట్లు మిక్కిలిగా మాట్లాడుచున్న శ్రీరామచంద్రుఁ డిట్లనియె.

౧౭½. ధర్మమును గాపాడువాఁడనై ధనుస్సుతో నీలోకమునఁ జరించుచున్నాఁడను. అధర్మ మాచరించువానినిఁ జంపి ఉత్తమధర్మముఁగల వానిని బాలించుచున్నాను.

౧౮½. ధర్మమును అర్థమును లౌకిక సందర్భవిశేషమును ఏమియు తెలుంగక యజ్ఞానమువలన నీ వేల నన్ను గర్హించుచున్నావు?

౧౯½. బుద్ధిమంతుల, ధర్మవృద్ధుల, గురుసేవచేసి వారిసమ్మతి నొందినవారిని జూడక సౌమ్యుఁడవగు నో వానరుఁడా! చపలచిత్తుఁడవై ఏల నన్నిట్లనఁ గోరెదవు?

౨౦½. పర్వతములతో వనములతోఁ గూడిన * యీ పుడమి ఇక్ష్వాకురాజులది; జంతువులయు, పక్షులయు, మనుజులయు శిక్షణమును రక్షణమును ఇక్ష్వాకురాజుల కార్యమే.

---

* ఈపుడమి'యనుచో - కాననమ్ = మహారణ్యము, మృగముల శిక్షించుట, అనుగ్రహించుటయుఁగూడ నిక్ష్వాకురాజుల కృత్యమే. 'నీరాజ్యమునఁగాని, నీపట్టణమునఁగాని ద్రోహము చేయలేదు' అందునే నీకు నాయెడఁ గలహనిమిత్తము లేదు అనుదానికిఁ బ్రత్యుత్తరము: నీ వనుభవించు వనములు,పర్వతములు, ఉపవనములు, పట్టణములు మావి కావా?—జ్ఞాతిభావముకూడఁగలదు. నీవు నాకుఁ బ్రియస్నేహితుఁడవు. మన కొకటే సుఖము, ఒకటే దుఃఖము అనుటచే సుగ్రీవమిత్రుఁడ నగు నాకు నీవుజ్ఞాతివి కావా? నేను వాలిచే వెడలఁగొట్టఁబడినవాఁడనై, భార్యహరింపఁబడినవాఁడ నైతినని చెప్పలేదా? 'వస్త్రైకేన వానర'అని చెప్పఁబడినరీతిగా నేకవస్త్రముతో వెడలఁగొట్టఁబడలేదా? సుగ్రీవునియిల్లు, భార్య, భూమి, బలము మొదలైనవి హరింపఁబడలేదా?

♦ తాం పాలయతి ధర్మాత్మా భరత స్సత్యవా గృజుః,
తస్య ధర్మకృతాదేశా వయ మన్యే చ పార్థివాః. ౨౧
చరామో వసుధాం కృత్స్నాం ధర్మసంతాన మిచ్ఛవః. ౨౨

తే వయం ధర్మవిభ్రష్టం స్వధర్మే పరమే స్థితాః.
భరతాజ్ఞాం పురస్కృత్య నిగృహ్ణీమో యథావిధి. ౨౩

అహం తు వ్యక్తతా మస్య వచనస్య బ్రవీమి తే,
న హి మాం కేవలం రోషా త్త్వం విగర్హితు మర్హసి. ౨౪
*సుగ్రీవేణ చ మే సఖ్యం లక్ష్మణేన యథాతథా.
దారరాజ్యనిమిత్తం చ నిఃశ్రేయసి రతస్య మే. ౨౫
ప్రతిజ్ఞా చ కథం శక్యా మద్విధేనాఽనవేక్షితుమ్. ౨౬

♦ తాం పాలయతీతి: మమ తవ చ పరస్పరజ్ఞానం పరిచయశ్చ నాస్తి. మమ గృహ మాగత్య నిరపరాధినం మాం హతవానసీ త్యస్యోత్తర మాహ- తాం పాలయతీత్యారభ్య.

* సుగ్రీవేణేత్యత్ర. ఏవం ఇక్ష్వాకూణా మియం భూమి స్సశైలవనకాననేత్యారభ్య ఔరసీం భగినీం వాఽపి భార్యాం వాప్యనుజస్య యః, ప్రచరేత నరః కామా త్తస్య దండో వధః స్మృత - ఇత్యం తేన నిరపరాధవధదోషశంకాయాః పరిహార ముక్త్వా 'మా మేవ యది పూర్వం త్వ మేత దర్థ మచోదయః'

౨౧-౨౨. సత్యవచనుఁడును ♦ ఋజుస్వభావుఁడును ధర్మాత్ముఁడు నగు భరతుఁడా భూమిని బాలించుచున్నాఁడు. ఆభరతునిధర్మవిహితమైన ఆజ్ఞ చొప్పున మేమును, మరి యితరరాజులును నీ పుడమినెల్ల ధర్మసంతతి గలుగవలెనని కోరుచుఁ (నిగ్రహానుగ్రహము లొనర్చుచుఁ) దిరుగుచున్నారము.

౨౩. అట్టిమేము సర్వోత్తమమగు స్వధర్మమున నున్నవారమై భరతునాన ననుసరించుచు ధర్మముఁ దప్పినవానిని న్యాయానుసారముగా నాశనము చేయుచున్నాము.

౨౪. నే నీ మాటయొక్క స్పష్టార్థమును నీకుఁ జెప్పుచున్నాను (వినుమనుట); కేవలము రోసమువలన నన్ను నీవు గర్హింపఁదగవు.

౨౫-౨౬. *లక్ష్మణునితో మైత్రి యెట్టిదో, సుగ్రీవునితోడి మైత్రియు నట్టిదే; భార్యను, రాజ్యమును గోరి యీ మైత్రి యేర్పడినది; శ్రేయస్సును గోరెడు నాయొక్క ప్రతిజ్ఞ నా కెట్లు త్రోసిపుచ్చుటకు శక్య మగును?

♦ నేనును నీవు నొకరి నొక రెఱుంగము, పరిచయము లేదు. నా యింటికి వచ్చి నిరపరాధినగు నన్నెందులకుఁ గొట్టితివి? అనుచో నుత్తరము చెప్పుచున్నాను, 'భరతుఁడా రాజ్యము నేలుచున్నాఁడు' అనుదాని చే.

* 'ఇక్ష్వాకూణా మియం భూమి స్సశైలవనకాననా' అని యారంభించి, 'ఔరసి యగు సోదరినిగాని, యనుజుని భార్యను గాని యెవ్వఁడు కామము చే పరిచరించునో, వానికి శిక్ష వధయని చెప్పఁబడినది' అనువంతవరకు, నిరపరాధవధదోషశంకను దొలంగించి, 'నన్నే ముందుఁగా నీవు నీభార్యాన్వేషణాదిప్రయత్నములఁ బ్రేరేపించితివేని'

1 న హి రాజా త్వ మేకోఽన్య స్సుగ్రీవో గురుశాసనాత్,
రాజ్యార్ధభాగయుక్తో హి కిష్కింధాయాం కపే! స్మర. ౨౬½

తం నిష్కాస్య సుఖేనాపి తస్మా త్త్వం దండితో మయా,
త్వం నిర్దుష్టో భవే స్తర్హి జీవయామి తపోబలాత్. ౨౭½
బలీ మానీ చ త్వం తస్మా న్నిర్బధ్యాత్రి వదామి వై. ౨౮

రాజదర్శనమాత్రేణ వధా న్ముచ్యేత పాతకీ,
2 శ్రూయతే మనునా గీతౌ శ్లోకౌ చారిత్రవత్సలౌ. ౨౯
గృహీతౌ ధర్మకుశలై స్తత్తథాచరితం హరే,
3 * రాజభి ర్ధృతదండా స్తు కృత్వా పాపాని మానవాః. 30

ఇత్యుక్తస్య పరిహార మాహ సుగ్రీవేణేతి. మే సుగ్రీవేణ యత్సఖ్యం తల్లక్ష్మణసఖ్యతుల్యం తద్వధ్ దపరిహార్యం దార రాజ్యనిమిత్తం దారరాజ్యే నిమిత్తే యస్య తత్ తథా సఖ్యం ఆసీ దితి శేషః. అత స్సఖ్యు స్సుగ్రీవస్య ప్రియకరణహేతు నాపి త్వద్వధే మమ దోషో నాస్తీత్యభిప్రాయః. తస్మా త్త్వాం స్వీకర్తు మయుక్త మిత్యర్థః.

* రాజభి రిత్యాదినా - మనుస్మృతౌ వష్టమాధ్యాయే ఉత్రీత్యో 'రాజభి' రితి శ్లోక ఏవాఽస్తి. అన్యచ్చ, 'అదండ్యాన్ దణ్డయన్ రాజా' ఇతి మనుస్మృతిశ్లోకార్థ ఏవ రామాయణే 'శాసనాద్వా' ఇత్యాదినా ప్రతిపాదితః.

1 శివ రా: 2 వాల్మీ. సర్గ. ౧౮. 3 మనుస్మృతౌ ౭అధ్యాయే.

౨౬½. ఈ కిష్కింధారాజ్యమునకు నీ వొక్కడవే రాజవుకావు. గురు శాసనమువలన సుగ్రీవుఁడు రాజ్యమున సగపాలు పొందవలసి యున్నవాఁడు; కపీ! యీ యంశము జ్ఞప్తియం దుంచుకొనుము.

౨౭½-౨౮. అట్టివానిని వెడలఁగొట్టి నీవే సుఖించితివి,అందుచే నాచే నీవు దండింపఁబడినవాఁడవు. నీ వేదోషము లెఱుఁగనివాఁడ వౌదేని, నిన్ను దపోబలముచేఁ బ్రతికించెదను; బలవంతుఁడవును, అభిమానవంతుఁడవు నగుటచే నిన్నిట్లు నిర్బంధించి, పిమ్మట నడుగుచున్నాను.

౨౯-30-30½. పాపాత్ముఁడు *రాజదర్శనమువలననే చావునుండి విముక్తుం డగును. నడవడియం దాదరముగల (నడవడిని జక్కఁజేయఁగల) రెండు శ్లోకములు మనువుచేఁ బాడఁబడినవి. ధర్మకుశలురచే శిరసావహింపఁబడినవి కూడ. ఆ ప్రకార మాచరణముగూడ జరిగెను. అవే వన:— మనుజులు పాపము లొనర్చి, రాజులచేఁ దం

అనుదానికి పరిహారము చెప్పును. 'సుగ్రీవేణ'అనుదానిచే నాకు సుగ్రీవునితోడి మైత్రి యేది కలదో, అది లక్ష్మణునితోడిమైత్రి వంటిది; దానివలెఁ ద్రోసిపుచ్చరానిది; భార్య, రాజ్యములకొఱకేర్పడినది. ఇందువలన, స్నేహితుఁడగు సుగ్రీవునకుఁ బ్రియము చేకూర్పవలసిన హేతువుచేఁగూడ నిన్ను జంపుటలో నాకు దోషము లేనిది అని యభిప్రాయము. అందుచే నిన్ను స్వీకరించుట అయుక్తమని యర్థము.

* 'రాజభిరిత్యాదినా'— మనుస్మృతియం దష్టమాధ్యాయమున. ఇటనున్న 'రాజభి' యను శ్లోకమే కలదు. రెండవది 'అదండ్యాన్ దండయన్ రాజా' అను మనుస్మృతిశ్లోకమునర్థమే రామాయణమున 'శాసనాద్వా' అనునది మొదలగుదానిచేఁ బ్రతిపాదింపఁబడెను.

నిర్మలా స్స్వర్గ మాయాంతి సంత స్సుకృతినో యథా. 30½

అదండ్యా న్దండయ న్రాజా దండ్యాంశ్చైవా ఽప్యదండయన్,
అయశో మహ దాప్నోతి నరకం చాధిగచ్ఛతి. 31½

శాసనా ద్వా విమోక్షా ద్వా స్తేనః స్తేయా ద్విముచ్యతే,
రాజా త్వశాస న్పాపీ స త దవాప్నోతి కిల్బిషమ్. 32½

త దేత త్కారణం పశ్య యదర్థం త్వం మయా హతః. 33

భ్రాతు ర్వర్తసి భార్యాయాం త్యక్త్వా ధర్మం సనాతనమ్. 33½
*అస్య త్వం ధరమాణస్య సుగ్రీవస్య మహాత్మనః,
రుమాయాం వర్తసే కామాత్ స్నుషాయాం పాపకర్మకృత్. 34½

* అస్యేతి. నను భ్రాతృభార్యావమర్శనం సుగ్రీవస్యాపి సమాన మిత్యాశంక్య, సుగ్రీవో మాయాం వినా బిలాంతర్గతయుద్ధేన తన్మరణం నిశ్చిత్య, తారాయా మవర్తిష్ట; త్వం తు తజ్జీవనం జ్ఞాత్వాఽపి రుమాయాం వర్తస ఇతి వైషమ్య మస్తీత్యాహ:— అస్యేతి. అస్య సుగ్రీవస్య, ధరమాణస్య = ప్రాణాన్ ధారయితుః (జీవితం ధారయతః), చరమాణస్యేతి పాఠేఽపి జీవత ఇత్యర్థః. అనేన జీవతో భ్రాతు ర్భార్యా న గ్రాహ్యా, మృతస్య తు గ్రాహ్యేతి తత్కాలధర్మ ఇతి ప్రతీయతే.

డింపఁబడి నిర్మలురై సుకృతమొనర్చి యుత్తము లెట్లో యట్లే స్వర్గమును బొందుదురు.

30½. రాజు దండింపఁదగనివారి దండించియుఁ, దండింపవలసినవారిని దండింపకయు, గొప్ప యపకీర్తిని బొందుచున్నాఁడు; తుదకు నరకమును జేరుచున్నాఁడు.

32½. రాజశాసనమువలనఁ గాని, విమోక్షమువలనఁగాని దొంగ దొంగతనపునేరమునుండి విడివడును. పాపాత్ములను శాసింపకున్నచో ఆ పాపఫలమును రాజే స్వయముగా ననుభవింపవలసియున్నాఁడు.

33. నీవు నాచేఁ గూల్పఁబడుట కిదియే కారణ మని యెఱుంగుము.

33½-34½. * నీవు సనాతనమగు ధర్మమును విడిచి ధర్మాత్ముఁడును, మహానుభావుఁడు నగు నీ తమ్ముఁడు ప్రాణములతో నుండఁగా నతనిభార్య యగు రుమయందు నీ కోడలివంటిదానియందుఁ గామాతురుఁడవై పాపాత్ముఁడవై చరించుచున్నావు.

* సోదరభార్యను జేకొనుటలో సుగ్రీవునకుమాత్రము సమాన దోషము కాదా? అని యాశంకించి, సుగ్రీవుఁడు మాయలేక బిలమున యుద్ధముచే వాలిమరణమును నిశ్చయించి తారయందుఁ బ్రవర్తించెను. నీవు సుగ్రీవుఁడు బ్రతికియుండఁగనే యెఱింగి, రుమయందుఁ బ్రవర్తించితివి అని వాలిసుగ్రీవులమధ్య వైషమ్యము కలదు. అస్య=ఈసుగ్రీవునకు, ధరమాణస్య=ప్రాణముల ధరించియున్నవానికి, చరమాణస్య అనుపాఠమునను జీవించియున్నవాఁడనియే యర్థము. దీనిచే జీవించియున్న సోదరునిభార్యను గ్రహింపఁగూడదు, చనిపోయిన వానిభార్యను గ్రహింపవచ్చునని యాకోతివంశముయొక్క ధర్మముగాఁదోఁచుచున్నది. కనుకనే వాలి బిలముఁజొచ్చినతరువాత,

ఔరసీం భగినీం వాఽపి భార్యాం వాఽప్యనుజస్య యః,
ప్రచరేత నరః కామాత్ తస్య దండో వధ స్స్మృతః. ౩౫॥

తద్వ్యతీతస్య తే ధర్మా త్కామవృత్తస్య వానర,
భ్రాతృభార్యావమర్శేఽస్మిన్ దండోఽయం ప్రతిపాదితః. ౩౬॥

[1]మద్ద్వేషిసేవనా త్త్వం తు హంతవ్యః ప్రథమే; న హి,
పురరాజ్యాదికం సర్వం కిమర్థం పరివర్తితమ్. ౩౭॥

[2]దుర్లభస్య చ ధర్మస్య జీవితస్య శుభస్య చ,
రాజానో వానరశ్రేష్ఠ! ప్రదాతారో న సంశయః. ౩౮॥

త దలం పరితాపేన ధర్మతః పరికల్పితః,
వధో వానరశార్దూల! న వయం స్వవశే స్థితాః. ౩౯॥

త దేభిః కారణై స్సర్వై ర్మహద్భి ర్ధర్మసంహితైః,
సర్వథా ధర్మ ఇత్యేవ ద్రష్టవ్య స్తవ నిగ్రహః. ౪౦॥

అత ఏవ హి వాలినో బిలగమనానంతరం మంత్రిభి రభిషిక్తస్య సుగ్రీవస్య తారాపరిగ్రహం రామో న నిందితవాన్. అత ఏవ ప్రాయోపవేశే ఽంగదో వక్ష్యతి. శ్లో. భ్రాతుర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతో మహిషీం ప్రియాం, ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సిత - ఇతి.

---

1. దేవీరామాయణమ్. 2. వాల్మీకి రా. సర్గ. ౪.

౩౫॥. ఔరససోదరినిగాని తమ్మునిభార్యనుగాని, యే నరాధముఁడు కామమున వ్యభిచరించునో, వానికి దండనము వధయే యని చెప్పఁబడినది.

౩౬॥. ఆ కారణమున, ఓ వానరా! ధర్మాతీతుఁడవును, నీ యిచ్ఛవల్ల చరించు నిరంకుశుఁడవును నగు నీకు భ్రాతృభార్యావమర్శనరూపమగు నీపాపమున కీ దండన మియ్యఁబడినది.

౩౭॥. నాకు శత్రువగు రావణునికి నీవు స్నేహితుఁడ వగుటచేతను, పట్టణము, రాజ్యము మొదలగునవి మీ రిరువురు అవిభక్తమొనర్చుకొనుటఁబట్టియు నీవు నాచేఁ జంపఁదగినవాఁడవు.

౩౮॥. ఓ వానరశ్రేష్ఠుఁడా! దుర్లభమగు ధర్మమునుగాని శుభకరమగు జీవితమునుగాని చేకూర్చువారు రాజులు; సంశయము లేదు.

౩౯॥. ఓ వానరపతీ! పరితాపము వలదు. నీవధ ధర్మముచేఁ గల్పింపఁబడినదే. మేము మాయంతవారము (స్వతంత్రులము) గాము (ధర్మవశుల మనుట.)

౪౦॥. ధర్మవిహితములగు నిట్టి మహత్తరకారణము లన్నిటిచే నీవధ యన్నివిధములచే ధర్మమే యని చూడఁదగినది.

మంత్రులచే నభిషిక్తుఁడై సుగ్రీవుఁడు తారను బరిగ్రహించుటను రాముఁడు నిందింపలేదు. కనుకనే ప్రాయోపవేశమున నంగదుఁడు చెప్పును: 'అన్న జీవించియుండఁగనే యాతని ప్రియభార్యను, అగ్రమహిషిని, ధర్మముచేఁ దల్లివంటిదగు నామె నెవ్వఁడు నింద్యముగా స్వీకరించెనో అట్టి సుగ్రీవుఁడు' అని.

*శృణు చాప్యపరం భూయః కారణం హరిపుంగవ,
యచ్ఛ్రుత్వా హేతుమద్వీర న మన్యుం కర్తు మర్హసి. ౪౧½
యాంతి రాజర్షయ శ్చాపి మృగయాం ధర్మకోవిదాః,
తస్మా త్త్వం నిహతో యుద్ధే మయా బాణేన వానర. ౪౨½

అయుధ్య న్ప్రతియుధ్య న్వా యస్మా చ్ఛాఖామృగో హ్యసి,
♦వాగురాభిశ్చ పాశైశ్చ కూటైశ్చ వివిధై ర్నరైః. ౪౩½

---

* శృణ్వితి. ఏతావత్పర్యంతం సంధ్యోపాసనరాజ్యపాలనాదికం నియమేనానుష్ఠితవతో వాలినః శాస్త్రవశ్యత్వ మవలంబ్య ఏత త్సర్వ ముక్తమ్. ఇదానీం శాఖామృగత్వ మవలంబ్యాహ— శృణు చాప్యపర మిత్యాదినా. శ్లో. దృశ్యమానస్తు యుధ్యేథా మయా యది నృపాత్మజ, అద్య వై వస్వతం దేవం పశ్యే స్త్వం నిహతో మయేతి- వాలినా యదుక్తం తదుభయస్యోత్తర మాహ - "త్వయా ఽదృశ్యేన తరణే! నిహతో ఽహం దురాసదః" ఇతి చ.

♦ వాగురాభి రిత్యత్ర—మృగవిషయే ప్రచ్ఛన్నవేధనస్య రాజ్ఞాం స్వభావతయా దోషాభావ ఇతి భావః. తదేవోపపాదయతి వాగురాభి రిత్యాదినాః— కూటైః = కపటవ్యాపారైః, విస్రబ్ధాన్—విశ్వస్తాన్; ఏతేన పరాఙ్ముఖవధా న్న దోష ఇతి తాత్పర్యమ్. యద్యపి ప్రయోజనాంతరాభావః, తథాపి జనపదహింసాపరిహారార్థం నిఘ్నంతీతి భావః.

౪౧½. హరిపుంగవా! మరియు నొక్క కారణమును వినుము; ఓ వీరాగ్రణీ! అది విన్నమీఁదట నా యెడ నింక కినుక వహింపఁదగవు.

౪౨½. ధర్మకోవిదులగు రాజర్షులుగూడ వేఁటకు వెళ్లుదురు. అందుచే, వానరుఁడా! నాతో యుద్ధము సేయువాఁడవైనను గాకపోయినను, శాఖామృగమవుగావున నాబాణముల చేఁ గొట్టఁబడితివి.

౪౩½-౪౪½-౪౫. ♦వలల చేతను, ఉరుల చేతను, వివిధములగు కపటపుఁబనుల చేతను డాగియు, డాగకయు, రాజులు మృగముల నెన్నిఁటినేనిఁ

---

* 'శ్రుణు చాఽప్యపరం భూయః' అను శ్లోకమువద్ద వ్యాఖ్య—ఇంతదనుక సంధ్యోపాసనము, రాజ్యపాలనము మొదలగున వెల్ల నియమముచే ననుష్ఠించిన వాలి శాస్త్రబద్ధుఁడగుటవలన దాని ననుసరించి యిదంతయు చెప్పఁబడెను. ఇపుడు మర్కటజాతిని మాత్ర మనుసరించి చెప్పుచున్నాఁడు. 'దృశ్యమానస్తు' 'త్వయాఽదృశ్యేన' అను నీ రెండు శ్లోకములకు నుత్తర మీభాగముచేఁ జెప్పఁబడెనని యెఱుంగునది.

♦ 'వాగురాభిశ్చ పాశైశ్చ' అను శ్లో మృగములవిషయమున రహస్యవధ రాజులకు స్వభావసిద్ధముగా దోషములేనిదని భావము. అదే దీనిచే నుపపాదింపఁబడెను. కూటైః = కపటవ్యాపారముల చేత, విస్రబ్ధాన్ = నమ్మకముగల వానిని(మృగములను జంపుదురనుట), దీనిచేఁ బరాఙ్ముఖవధవలన దోషము లేదని తాత్పర్యము. తమకుఁ బ్రత్యేకప్రయోజనము లేకున్నను జనపదములకు హింసలేకుండుకొఱకు జంతువధ చేయుచుందురు (రాజులు) అని భావము.

ప్రతిచ్ఛన్నాంశ్చ దృశ్యాంశ్చ గృహ్ణంతి సుబహూన్ మృగాన్,
ప్రధావితాన్వా విత్రస్తా న్విస్రబ్ధాం శ్చాపి నిష్ఠితాన్. ౪౪½
విధ్యంతి విముఖాం శ్చాపి న చ దోషో ఽత్ర విద్యతే. ౪౫
న హి ధర్మవిరుద్ధస్య లోకవృత్తా దపేయుషః,
దండా దన్యత్ర పశ్యామి నిగ్రహం హరియూథప. ౪౬

♦ ఆర్యేణ మమ మాంధాత్రా వ్యసనం ఘోర మీప్సితం,
శ్రమణేన కృతే పాపే యథా పాపం కృతం త్వయా. ౪౭
తం యథాఽశిక్షయ త్పూర్వం తథా త్వం శిక్షితో మయా.
౪౭½

* అన్యైరపి కృతం పాపం ప్రమత్తై ర్వసుధాధిపైః,
ప్రాయశ్చిత్తం చ కుర్వంతి తేన త చ్ఛామ్యతే రజః. ౪౮½

♦ ఆర్యేణేత్యత్ర:- కిం వక్ష్యసీ త్యస్యోత్తరత్వేన శిష్టాచారం దర్శయతి ఆర్యేణేతి:— యథా త్వయా పాపం కర్మ కృతం తథా శ్రమణేన- క్షపణేన కేనచిత్ పాపే కృతే ఆర్యేణ మమ వృద్ధప్రపితామహేన మాంధాత్రా తస్మిన్ - క్షపణే ఘోరం వ్యసనం దండనం ఈప్సితం- కాంక్షితం, ప్రయుక్తమితి యావత్. తథా త్వమపి మత్త శ్శిక్షాం ప్రాప్తవా నసీత్యర్థః.

* అన్యైరితి. అన్యైః ప్రమత్తైః వసుధాధిపైః, అన్యైరపి జనైః పాపం కృతం; తే వసుధాధిపాః విగతావధానా

బట్టుకొందురు. పరుగెత్తువానిని, భయపడినవానిని, దరిచేరువానిని, నిలిచియున్నవానిని, విముఖులైయున్నవానిని మృగములను(రాజులు) వేటలోఁ జంపెదరు. ఇందు దోషము లేదు.

౪౬. ఓవానరనాయకా! ధర్మవిరుద్ధుఁడై లోకాచారమునుండి తప్పిపోయిన వానిని దండించుటకంటె వేఱు శిక్షణవిధానముఁ జూడఁబోను. (అనఁగా సామాదికము ప్రయోగింపరాదనుట).

౪౭-౪౭½. ♦ నీ వెట్లు పాప మాచరించితివో యట్లే యొకక్షపణకుఁడు పాప మాచరింపఁగా, మావృద్ధప్రపితామహుండగు మాంధాత యాక్షపణకునియెడ ఘోరమగు దండనముఁ బ్రయోగించెను. అతఁడు వానినెట్లు మున్ను దండించెనో, అట్లే నేనును నిన్ను శిక్షించితిని.

౪౮½. రాజు జాగరూకుఁడు గాకపోవుటవలన, ఇంకనుఁ గొందఱచే నిట్లు పాపములు చేయఁబడెను. ఆరాజులు తుద కది యెఱింగి (వారివారికిఁ దగినశిక్షణ నిచ్చి) ప్రాయశ్చిత్తము గావించిరిగూడ. అందుచే నా పాపము శాంతిఁబొందెడిది.

♦ 'ఏమిచెప్పఁగలవు' అనుదానికి సమాధానముగా శిష్టాచారమును జూపుచున్నాఁడు. నీ వెట్లు పాపకర్మము నాచరించితివో, అట్లే శ్రమణుఁడొకపాపము చేయఁగా, నావృద్ధప్రపితామహుఁడగు మాంధాతచే నాక్షణమున ఘోరమగు వ్యసనము, అనఁగా దండనము కోరఁబడెను- అనగాఁ బ్రయోగింపఁబడెననుట. అట్లే నీవును నావలన శిక్షను బొందితివని యర్థము.

అన్యైరితి. ప్రమత్తైః=అజాగ్రత్తకలవారగు, వసుధాధిపైః=రాజులచే, హేతుభూతులగువారిచే ననుట; అన్యైరపి జనైః= మరి యితర

త్వం దోషీ న హ్యుదాసీన శ్శత్రుపక్ష ముపాశ్రితః,
జిత్వా త్వాం శత్రుఘాతార్థం గమిష్యామి బలై ర్వృతః. ౪౯½

త్వం తు సంక్లిష్టధర్మా చ కర్మణా చ విగర్హితః,
సూక్ష్మః పరమదుర్జ్ఞేయ స్సతాం ధర్మః ప్లవంగమ. ౫౦½

చపల శ్చపలై స్సార్థం వానరై రకృతాత్మభిః,
జాత్యంధ ఇవ జాత్యంధై ర్మంత్రయన్ ద్రక్ష్యసే ను కిమ్. ౫౧½

దేవా మానుషరూపేణ చరంత్యేతే మహీతలే,
[1]లోకం పునానా స్సంచారై రత స్తన్నాతిభాషయేత్. ౫౨½

త్వం కపిత్వా న్న జానీషే మహాంతో విచరంతి యత్,
ఆలోచ్య సకలం బుద్ధ్వా యద్య దిచ్ఛసి మాం వద. ౫౩½

స్సంతః కర్మపరిపాకవేళాయాం పాపినాం ప్రాయశ్చిత్తం వధాదికం కుర్వన్తి తేన ప్రాయశ్చిత్తేన త ద్రజః-త త్పాపం శామ్యతి; అద్యాపీతి శేషః. అనేన పరాఙ్ముఖవ దస్య దోషత్వ మపి పరిహృతమ్. ప్రాయశ్చిత్తస్య యథాకథంచి త్కర్తవ్యత్వాత్, పంచమహాపాతకాదిప్రాయశ్చిత్తస్య మరణాంతికత్వాత్తద్బలాదేవ హి కార్యం భవతి నాన్యథా.

1 అధ్యాత్మ రా: సర్గ ౨.

౪౯½. నీవు దోషివి; తటస్థుండవై యుంటివా, లేదు. శత్రుపక్షము నాశ్రయించి యున్నావు. నిన్నుఁ దొలుత జయించి, శత్రునాశనము కొఱకు సైన్యములతోఁగూడ వెడలఁగలను.

౫౦½. నీవన్నిటో ధర్మమును జెరచినవాఁడవు; నీయొనర్చినపనుల చేనింద్యుఁడవైతివి; ఓ వానరా! సత్పురుషుల ధర్మము చాల సూక్ష్మమైనది. మిగుల కష్టముపైఁగాని తెలియరానిది.

౫౧½. పుట్టుగ్రుడ్డివాఁడు పుట్టుగ్రుడ్డివానితో వలె చపలుఁడవగు నీవు చపలచిత్తులును అనుభవశూన్యులునగు కోతిమూఁకలతో నాలోచనల సాగించుచు నేమి కనుఁగొనఁగలవు?

౫౨½. దేవతలే మనుష్యాకారముతో నిట్లు పుడమిపైఁ జరించుచు, తమ సంచారముల చేతనే లోకములఁ బవిత్రము చేయుచుందురు; గనుక నిందుఁగూర్చి యిఁక మీఱి పలుకరాదు.

౫౩½. నీవు క్రోతివగుట చేతనే మహాత్ముల సంచారము నెఱుంగకుంటివి; యిపుడు సర్వము నీబుద్ధిచే నాలోచించి యేమి చెప్పఁదలఁచితివో యది చెప్పుము.

మనుజుల చేతను, పాపము చేయఁబడుచో ఆరాజులు అవధానరహితులై (శిక్షింపశ్రద్ధలేక), కర్మపరిపాకవేళలో పాపులకుఁ బ్రాయశ్చిత్తమును, వధాదికమును జేయుదురు. దానిచే నారజస్సు (పాపము) శాంతించును. ఇప్పుడు నంతే యనుట. దీనిచే పరాఙ్ముఖుని జంపుటలోఁ గల దోషమును బరిహరింపఁబడెను. ప్రాయశ్చిత్తవిధిచే నైనఁ గావింపఁదగిన దగుటవలన, పంచమహాపాతకాది ప్రాయశ్చిత్తము మరణమే యగుటవలన బలాత్కారముగానే యది జరుపఁబడునుగాని మరొక్కతీరునఁ గాదు.

[1] ఏవ ముక్తస్తు రామేణ వాలీ ప్రవ్యథితో భృశం,
♦ న దోషం రాఘవే దధ్యౌ ధర్మే ఽధిగతనిశ్చయః. ౧౮౫

♦ వ్యా:- న దోష ఇత్యత్ర:- తత్రో ఽహం వధ మాకాంక్షన్వార్యమాణో ఽపి తారయా, సుగ్రీవేణ సహ భ్రాత్రా ద్వంద్వయుద్ధ ముపాగత ఇతి వక్ష్యమాణత్వాత్తన్న దోషః అత్ర భారతకథా ఽనుసంధేయా. తథాహి- మహాభారతే ఆశ్చర్యపర్వణి 24 అధ్యాయే భీష్మయుధిష్ఠిరసంవాదే ఉక్తా ఽఽఖ్యాయికా: శిష్యసహితస్య మమ మోక్షో దాతవ్య ఇతి సంప్రార్థితవంతం సుశాంతర్షిం ప్రతి శ్రీశంకరః జన్మాంతరే తవేప్సితం దాస్యామీ త్యుక్త్వా తత్కథా మేవంభావినీం సూచితవాన్. శ్లో. మతంగో నామ విప్రర్షి ర్భవితాసి ద్విజోత్తమ, ఇంద్రపుత్రో హ్యయం శూద్రో వాలీతి ఖ్యాతి మేష్యతి. రామో దాశరథి ర్భూత్వా జటావల్కలవాన్రణే, కిష్కింధాయాం బహిర్దేశే వాలినం హేమమాలినమ్. హనిష్యామి శరేణాశు విదూరే ఽదృష్టిగోచరే, ఇత్యుక్త్వా సహసా దేవో దేవైస్సహ తిరోదధే. కస్యచి త్త్వథ కాలస్య ద్విజశూద్రా లయం గతౌ, మతంగో ఽభూ త్సుశాంతో ఽసౌ సర్వధర్మపరో నృప. శూద్రో వాలిత్వ మాపన్నో హ్యసంఖ్యేయబల స్తథా, కుర్వత స్తప ఉగ్రం తు మతంగస్య విరోధకృత్. తపః కుర్వతి ధర్మిష్ఠే మతంగే మునిపుంగవే, శంకర స్సర్వభక్తానాం తదా రామత్వ మాప్తవాన్. ప్రాప్తవా న్వన మత్యుగ్రం పితు ర్వచనగౌర

1 వాల్మీకి రా: సర్గ ౧౮.

౧౮౫. ♦ఇట్లు రాముఁడు పలుకఁగా వాలిమిక్కిలివ్యథితుఁడై, ధర్మమునందు నిశ్చయముకలవాఁడై రఘుకుమారునియం దేదోషమునుగాని యను మానించలేదు.

♦ 'న దోషం రాఘవే దధ్యౌ' అనుచో నీవలని చావును గోరి, తార యొకమూల వారించుచున్నను (వినక) నాతమ్ముఁడు సుగ్రీవునితో ద్వంద్వయుద్ధమునకుఁ దలపడితిని, అనిముందుఁ జెప్పఁబోవుట వలన రామునియెడ దోసము లేదనుట. ఇట భారతకథ యనుసంధించునది. ఎట్లన: మహాభారతమున ఆశ్చర్యపర్వమున నిరువది నాల్గవ యధ్యాయమున భీష్మయుధిష్ఠిరసంవాదమునఁ జెప్పఁబడిన యాఖ్యాయిక : శిష్యసహితుఁడనగు నాకు మోక్షమీఁదగునని ప్రార్థించిన సుశాంతుఁడను ఋషినిగూర్చి శ్రీశంకరుఁడు "మరియొక జన్మమున నీకోరిక నొసంగెదనని చెప్పి యప్పటికథ నీ క్రిందివిధముగాఁ గాబోవుదాని సూచించెను. ఓబ్రాహ్మణోత్తమా! నీవు మతంగుఁ డనుపేర నొకబ్రాహ్మణ మునివి కాఁనున్నావు. ఈ శూద్రుఁ డింద్రకుమారుఁడై వాలియనుపేరఁ బ్రసిద్ధికెక్కును. రాముఁడనై దశరథకుమారుఁడై, జటావల్కములధరించి, యుద్ధరంగమున, కిష్కింధానగరమునకు వెలుపల బంగారు పూలమాల ధరించిన వాలిని, ఒకబాణముచే వేగమే దూరమునుండి నేను కంటికగపడక సంహరించెదను. ఇట్లని శ్రీశంకరులు దేవతలందఱితో వెంటనే యంతర్ధాన మయ్యెను. కొంతకాలమునకు బ్రాహ్మణుఁడును శూద్రుఁడును జనిపోయిరి. సుశాంతుఁడను నీముని సర్వధర్మపరుఁడై మతంగుఁ డయ్యెను. శూద్రుఁ డనుపమాన బలసంపన్నుఁడగు వాలియై పుట్టి, ఉగ్రమైన తపస్సు చేయు మతంగునకు విరోధి యయ్యెను. ధర్మాత్ముఁడును, మహర్షి యునగు మతంగుఁడు తపము చేయుచుండఁగా శంకరుఁడు సర్వభక్తులకు సుఖకరుఁడై రామావతారముఁ దాల్చెను. పిమ్మట ఉగ్రమైనవనమునకుఁ దండ్రి

ప్రత్యువాచ తతో రామం ప్రాంజలి ర్వానరేశ్వరః,
య త్త్వ మాత్థ నరశ్రేష్ఠ! తదేవం నాత్ర సంశయః. ౫౫

త ద్యయుక్తం మయా పూర్వం ప్రమాదా దుక్త మప్రియం,
త్వం హి దృష్టార్థత త్త్వజ్ఞః ప్రజానాం చ హితే రతః. ౫౬
కార్యకారణసిద్ధా తే ప్రసన్నా బుద్ధి రవ్యయా. ౫౭

మా మప్యగతధర్మాణం వ్యతిక్రాంతపురస్కృతమ్.
ధర్మసంహితయా వాచా ధర్మజ్ఞ! పరిపాలయ. ౫౮

బాల శ్చాకృతబుద్ధిశ్చ ఏకపుత్రశ్చ మే ప్రియః,
తారేయో రామ! భవతా రక్షణీయో మహాబలః. ౫౯

యా తే నరపతే! వృత్తి ర్భరతే లక్ష్మణే చ యా,
సుగ్రీవే చాంగదే రాజం స్తాం త్వ మాధాతు మర్హసి. ౬౦

త్వత్తో ఽహం వధ మాకాంక్ష న్వార్యమాణో ఽపి తారయా,
సుగ్రీవేణ సహ భ్రాత్రా ద్వంద్వయుద్ధ ముపాగతః. ౬౧

వాత్, పంపాసరోవరం గత్వా రామాఖ్యో భగవా న్హరః. ఆదిత్యసూనో ర్వ్యాజేన హత్వా వాలిన మగ్రతః, స్వపదం దత్తవాన్ ఇత్యాదినా.

౫౫. పిమ్మట వానరాధిపుఁడు దోసి లొగ్గికొని శ్రీరామచంద్రునిఁ గూర్చి ప్రత్యుత్తరముఁ బలికెను.

౫౬-౫౭. ఓనరోత్తమా! నీ వేది పల్కితివో అది అట్లే; సంశయములేదు. నేను ప్రమాదవశమున ముందుఁగా నప్రియమును అయుక్తమునగు మాట పలికితిని; నీ వన్ననో, సర్వధర్మరహస్యముల నెఱింగి, కార్యాకార్యములఁ జూచినవాఁడవు. కార్యకారణముల సిద్ధియందు నీబుద్ధి ప్రసన్నమై నిలుచునదిగాని క్షయించునదిగాదు.

౫౮. ధర్మము ననుసరింపకయు ధర్మాతిక్రమ మొనరించినవారిని బురస్కరించుకొని నడచుచున్నట్టి నన్ను ధర్మజ్ఞమూర్తీ! ధర్మసహిత మగువాక్కుచేఁ బాలింపుము.

౫౯. నాకొక్కఁడే కుమారుఁడు; పట్టిఅజ్ఞాని; ఆరితేరిన బుద్ధిగాదు. నాకు మిగుల ప్రేమాస్పదుఁడు; తారకుఁ బుట్టినవాఁడు; రామచంద్రా! నీచే రక్షింపఁబడవలసిన మహాబలవంతుఁ డాతఁడు.

౬౦. ఓరాజా! నీకు భరతునియం దెట్టిప్రేమవృత్తి గలదో లక్ష్మణుని యం దెట్టిదియో అట్టిప్రేమవృత్తినే సుగ్రీవునియందును అంగదుని యందును నీ వుంచఁదగుదువు.

౬౧. నీవలనిచావు నేను గోరి తారచే వారింపఁబడియు, నాతమ్ముఁడగు సుగ్రీవునితో ద్వంద్వయుద్ధము సేయనరుదెంచితిని.

మాటయెడఁగల గౌరవమువలన నరుదెంచి, పంపాసరోవరమున కేగి, సూర్యకుమారుఁడగు సుగ్రీవున కుపకారము చేయవలెనన్న మిషచే వాలిని జంపి తనపదము నొసంగెను (మోక్షము నిచ్చె ననుట).

శరాభితప్తేన విచేతసా మయా, ప్రదూషిత స్త్వం యదజానతా ప్రభో!, ఇదం మహేంద్రోపమ భీమవిక్రమ!,
ప్రసాదిత స్త్వం క్షమ మే నరేశ్వర! ౬౧

[1]న మాం జీవయ భో రామ! గచ్ఛామి త్రిదివం ప్రభో. ౬౨½

ఏవ ముక్త్వా తతో వాలీ జ్ఞాత్వా రామం శివం హరిమ్,
[2]వాలీ ప్రణమ్య రభసా ద్రామం వచన మబ్రవీత్. ౬౩½

రామ! రామ! మహాభాగ! జానే త్వాం పరమేశ్వరం,
రావణస్య వధార్థాయ జాతం త్వాం బ్రహ్మణాఽర్థితమ్. ౬౪½

సాక్షా త్త్వచ్ఛరఘాతేన విశేషేణ తవాఽగ్రతః,
త్యజా మ్యసూ న్మహాయోగిదుర్లభం తవ దర్శనమ్. ౬౫½

యన్నామ వివశో గృహ్ణన్ మ్రియమాణః పరం పదం,
యాతి సాక్షా త్సఏవాఽద్య ముమూర్షో ర్మే పురః స్థితః. ౬౬½

[1]స వానరమహారాజ శ్శయాన శ్శరవిక్షితః,
ప్రత్యుక్తో హేతుమద్వాక్యై ర్నోత్తరం ప్రత్యపద్యత. ౬౭½

రామబాణేన చాక్రాంతో జీవితాంతే ముమోహ సః. ౬౮

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
చతుర్థ స్సర్గః.

---

1 శివరామా. 2 అధ్యాత్మరా: సర్గ. ౨. 3 వాల్మీ. రా: సర్గ ౧౮.

౬౧. ప్రభూ! బాణము గ్రుచ్చుకొనుటచే మనసు చెదరిపోఁగాఁ దెలియని తనముచే నాచే నీవు దూషింపఁబడితివి. ఈనా నేరమును మహేంద్ర సదృశుండవు, భయంకరవిక్రముండవగు నోరామచంద్రప్రభూ! క్షమింపుము; ఇదే బతిమాలుకొనుచున్నాను.

౬౨½. నన్ను బ్రతికింపవలదు, రామచంద్రా! స్వర్గమున కేగుచున్నాను.,

౬౩½. ఇట్లుపలికి వాలి రాముని సాక్షాచ్ఛివస్వరూపునిగా మహావిష్ణువుగా నెఱింగి వేవేగమే నమస్కరించి రామునితో నిట్లనియె.

౬౪½. రామా! శ్రీరామా! మహాభాగా! నీవు పరబ్రహ్మచేఁబ్రార్థింపఁబడి రావణవధకొఱ కవతరించిన పరమేశ్వరుఁడ వని తెలిసికొనుచున్నాను.

౬౫½. ప్రత్యక్షముగా నీచేతి బాణముదెబ్బచే, నీయెదుటనే ప్రాణముల విడచుచున్నాను. రామచంద్రా! నీదర్శనము యోగులకుఁగూడ దుర్లభ మైనదిగదా.

౬౬½. ఏదేవుని నామాక్షర జపవివశుఁడైన భక్తుఁడు, చనిపోయి పరమపదము నందునో, ఆతఁడే నాయెదుట ప్రాణములఁబాయు వేళ సాక్షాత్కరించియున్నాడు.

౬౭½. (ఇట్లనుకొనుచు) ఆవానరమహారాజగు వాలి, బాణపీడితుఁడై పడుకొని హేతుమంతములగు రామవాక్యములచేఁ బ్రతిసమాధాన పరుపఁబడినవాఁడై, బదులుపలుక లేదు (తృప్తుఁడై యనుట).

౬౮. రామబాణముచే నాక్రమింపఁబడి, ప్రాణావసానదశ నొందెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
నాల్గవసర్గము.

పంచమ స్సర్గః.

[1]నిహతే వాలిని రణే రామేణ పరమాత్మనా,
దుద్రువు ర్వానరా స్సర్వే కిష్కింధాం భయవిహ్వలాః. ౧
తారా మూచు ర్మహాభాగే! హతో వాలీ రణాజిరే,
[2]జీవపుత్రే! నివర్తస్వ పుత్రం రక్షస్వ చాంగదమ్. ౨
అంతకో రామరూపేణ హత్వా నయతి వాలినమ్,
రక్ష్యతాం నగరద్వార మంగద శ్చాఽభిషిచ్యతామ్. ౩
పదస్థం వాలినః పుత్రం భజిష్యంతి ప్లవంగమాః,
అభార్యాశ్చ సభార్యాశ్చ సంతత్య వనచారిణః. ౪
లుబ్ధేభ్యో విప్రియుక్తేభ్య స్తేభ్యో న స్తుములం భయమ్. ౪½

అల్పాంతరగతానాం తు శ్రుత్వా వచన మంగనా,
ఆత్మనః ప్రతిరూపం సా బభాషే చారుహాసినీ. ౫½
పుత్రేణ మమ కిం కార్యం కిం రాజ్యేన కి మాత్మనా,
కపిసింహే మహాభాగే తస్మిన్ భర్తరి నశ్యతి. ౬½

[3]ఇత్యుక్త్వా త్వరితా తత్ర రుదతీ ముక్తమూర్ధజా,
యయౌ తారాఽతిశోకార్తా యత్ర భర్తృకళేబరమ్. ౭½
పతితం వాలినం దృష్ట్వా రక్తైః పాంసుభి రావృతం,
రుదతీ నాథ నాథేతి పతితా తస్య పాదయోః. ౮½

1 అధ్యా. రా. సర్గ ౩. 2 వాల్మీకిరా. సర్గ ౧౯. 3 అధ్యా. రా. సర్గ 3.

ఐదవసర్గము.

౧. పరమాత్మయగు రామునిచే వాలి చనిపోగా, వానరు లందరు భయసహితులై కిష్కింధానగరమునకుఁ బారిపోయిరి.

౨-౩-౪. వారు తారతో నిట్లనిరి. ఓతారా! మహాభాగురాలా! యుద్ధరంగమున వాలి చనిపోయెను. పుత్రసంతతి కలదానవు నీవు లెమ్మ. కుమారు నంగదునిఁ గాపాడుకొనుము. యముఁడే రామరూపమున వాలిని జంపి గొనిపోవుచున్నాఁడు; పట్టణద్వారమునకుఁ గాపుపెట్టబడుఁగాక; అంగదు డభిషిక్తుండగుఁగాక. సింహాసనస్థుఁడగు, వాలి కుమారుండగు నంగదునే, భార్యలు గలవారు, లేనివారు, వానరు లెల్లరు సేవింపఁగలరు.

౪½. రాజ్యలోభముగలవారును, తొలుత నపకారముఁ బొందినవారునగు వారివలన (అనఁగా సుగ్రీవాదులవలన ననుట) మాకు గొప్పసంకుల భయము గలుగనై యున్నది.

౫½. (అంతట) తార నీచదశాగతులగు నావానరులవాక్యములను విని తన కుచితమగు నీమాట పలికెను.

౬½. నాకుఁ బుత్రునితోఁ బని యేమి? రాజ్యముతోఁ బనియేమి? నేను మాత్రము జీవించియుండు టెందులకు? అట్టి కపినాయకుఁడు, అట్టి మహాభాగుఁడు నాభర్త నశించిపోఁగా నివన్నియు వ్యర్థములు.

౭½. తార యిట్లు పలికి, యేడ్చుచు, జుట్టు విరియఁబోసికొని, వేవేగ, శోకవిహ్వలయై, భర్తయొక్క కళేబరముదగ్గరకుఁ బోయెను.

౮½. పడిపోయినట్టియు, రక్తముచేతను, ధూళిచేతను గప్పబడియున్న వాలిని జూచి, నాథా! నాథా! యని యేడ్చుచు నాతని పాదములమీఁదఁ బడెను.

[1] తా మవేక్ష్య తు సుగ్రీవః క్రోశంతీం కురరీ మివ,
విషాద మగమ త్కష్టం దృష్ట్వా చాంగద మాగతమ్. ౯౪

[2] సా సమాసాద్య భర్తారం పర్యష్వజత భామినీ,
తారా తరు మివోన్మూలం పర్యదేవయ దాతురా. ౧౦౪

సుగ్రీవస్య త్వయా భార్యా హృతా స చ వివాసితః,
యత్తు తస్య త్వయా వ్యుష్టిః ప్రాప్తేయం ప్లవగాధిప ! ౧౧౪

వైధవ్యం శోకసంతాపం కృపణం కృపణా సతీ,
అదుఃఖోపచితా పూర్వం వర్తయిష్యా మ్యనాథవత్. ౧౨౪

కిం మా మేవం విలపతీం ప్రేమ్ణా త్వం నాభిభాషసే,
ఇమాః పశ్య వరా బహ్వీ ర్భార్యా స్తే వానరేశ్వర ! ౧౩౪

తస్యా విలపితం దృష్ట్వా వానర్య స్సర్వత శ్చ తాః,
పరిగృహ్యాంగదం దీనం దుఃఖార్తాః పరిచుక్రుశుః. ౧౪౪

తదా తు తారా కరుణం రుదంతీ,భర్తు స్సమీపే సహ వానరీభిః, వ్యవస్యత ప్రాయ ముపోపవిష్టు మనింద్యవర్ణా భువి యత్ర వాలీ. ౧౫౪

[3] శనై రాశ్వాసయామాస హనుమాన్ హరియూథపః. ౧౬
గుణదోషకృతం జంతు స్స్వకర్మఫలహేతుకం,
అవ్యగ్ర స్త దవాప్నోతి సర్వం ప్రేత్య శుభాశుభమ్. ౧౭

1 వాల్మీకిరా: సర్గ 4. 2 వాల్మీకిరా: సర్గ ౨౦. 1 వాల్మీకిరా. సర్గ ౨౧

౯౪. అడులేఁడియ ట్లెలుగెత్తి యేడ్చుచున్న యామెను, నచ్చటికే తెంచిన యంగదునిం జూచి, సుగ్రీవుఁడు చాల కష్టమును విషాదమును బొందెను.

౧౦౪. తార వచ్చి మొదలు నరికిన వృక్షమట్లు పడియున్న భర్తను గౌగిలించుకొని దుఃఖార్తయై యేడ్చెను.

౧౧౪. ఓవానరేశ్వరా! నీవు సుగ్రీవునిభార్యను హరించితివి. దానికిఁ బ్రతిఫలముగా నీ కీదశ సంప్రాప్తమైనది.

౧౨౪. దుఃఖ మన్న నేమో యెఱుఁగని నేను దీనురాలనై యిప్పుడు, దిక్కులేనియట్లు, వైధవ్యశోకమును, దీనముగ ననుభవించెదను.

౧౩౪. ఇట్లేడ్చుచున్న నాతోఁ బ్రేమమీర నేల మాట్లాడవు! ఓవానరపతీ! ఇదిగో! నీభార్యలు సుందరాకార లగువా రెందరో కలరు. వీరిం జూడుము.

౧౪౪. ఆమెయేడ్పు విని యావానరస్త్రీ లందరును దుఃఖార్తలై యంగదుని బట్టుకొని యేడ్చిరి.

౧౫౪. వరవర్ణినియగు తార భర్తృసన్నిధిని వానరస్త్రీలందఱతో దీనముగ దుఃఖించుచున్నదై తుదకు వాలి పడియున్నచోటనే ప్రాయోపవేశము గావింప నుద్యమించెను.

౧౬-౧౭. అయ్యెడ కపివరుఁడగు నాంజనేయమూర్తి మెల్లన నిట్లోదార్చెను. జంతువు తాను ము న్నొనర్చిన కర్మఫలముగా గుణదోషముల వలన నేర్పడిన శుభాశుభములను దొందరపాటు లేక క్రమముగా ననుభవించుచుండును.

అంగద స్తు కుమారోఽయం ద్రష్టవ్యో జీవపుత్రియా,
ఆయత్యాం చ విధేయాని సమర్థా న్యస్య చింతయ. ౧౮
సంస్కార్యో హరిరాజశ్చ అంగద శ్చాభిషిచ్యతాం,
సింహాసనగతం పుత్రం పశ్యంతీ శాంతి మేష్యసి. ౧౯
అబ్రవీ దుత్తరం తారా హనూమంత మవస్థితమ్. ౧౯½

అంగదప్రతిరూపాణాం పుత్రాణా మేకత శ్శతం,
హతస్యాఽ ప్యస్య వీరస్య గాత్రసంశ్లేషణం వరమ్. ౨౦½

న చాహం హరిరాజస్య ప్రభవా మ్యంగదస్య వా.
పితృవ్య స్తస్య సుగ్రీవ స్సర్వకార్యే ష్వనంతరః. ౨౧½
పితా హి బంధుః పుత్రస్య న మాతా హరిసత్తమ. ౨౨

[1] వీక్షమాణస్తు మందాసు స్సర్వతో మంద ముచ్ఛ్వసన్,
ఆదా వేవ తు సుగ్రీవం దదర్శ త్వాత్మజాగ్రతః. ౨౩
తం ప్రాప్తవిజయం వాలీ సుగ్రీవం ప్లవగేశ్వరః,
ఆభాష్య వ్యక్తయా వాచా సస్నేహ మిద మబ్రవీత్. ౨౪
సుగ్రీవ దోషేణ న మాం గంతు మర్హసి కిల్బిషాత్,
కృష్యమాణం భవిష్యేణ బుద్ధిమోహేన మాం బలాత్. ౨౫

1 వాల్మీకిరా. సర్గ ౨౨.

౧౮-౧౯. జీవపుత్రివగు నీవు నీకుమారు నంగదుని గనిపెట్టవలసియున్నది. వానరరాజునకు (వాలికి) ప్రేత సంస్కారమూ కావలసియున్నది. అంగదునకు బట్టాభిషేకమూ జరుగవలయును. సింహాసనాసీనుఁడగు నీబిడ్డ నంగదుని జూచుకొని శాంతిఁ బొందఁగలవు.

౧౯½. (ఇట్లను) నెదుటనున్న హనుమంతునకుఁ దార యిట్లు ప్రత్యుత్తర మిచ్చెను.

౨౦½. అంగదునివంటి కుమారుల నూఱుగురకంటెను, చనిపోయినవాఁడైన నీవీరునిదేహము నాలింగనము చేసికొనుటయే శ్రేష్ఠమైనది. (సుఖకరమైనదనుట.)

౨౦½-౨౨. నేను వానరాధిపతి యగు వాలిని సంస్కరించుటకుఁగాని, యంగదుని రాజ్యాభిషిక్తుం జేయుటకుఁగాని సమర్థురాలను గాను. అంగదకుమారుని పినతండ్రి సుగ్రీవుఁడే యన్నిపనులకుఁ గడంగువాఁడు. ఓవానరోత్తమా! కుమారునకుఁ దండ్రియే బంధువు. తల్లి కాదు. (అనఁగాఁ గార్యాకార్య ప్రవర్తనమునందుఁ దండ్రియే ముఖ్యుఁడు. తల్లి కేవలము పెంపకమువిషయముననే ముఖ్యురా లని యర్థము.)

౨౩-౨౪. కడవట్టినప్రాణములు కలవాఁడై వాలి మెల్లన నూర్పువిడుచుచు అంగదకుమారునిదగ్గర నున్న సుగ్రీవుని విజయము గొన్నవానిని ముందే కనుఁగొని, పలుకరించి వ్యక్తమైనమాటచే స్నేహయుక్తముగ నెండియు నిట్లనియె.

౨౫-౨౬. సుగ్రీవా! నన్ను దోషయుక్తునిగాఁ దలపోయకుము. నాభావిహాని ననుసరించి కలిగిన బుద్ధిమోహముచే బలాత్కారముగా నాకర్షింపఁబడినవానిఁగా (తలపోయుము). తండ్రీ! (ప్రేమపూర్వకవ

యుగప ద్విహితం తాత ! న మన్యే సుఖ మావయోః,
సౌహార్దం భ్రాతృయు క్తం హి త దిదం తాత! నాన్యథా. ౨౬

బాష్పపూర్ణముఖం పశ్య భూమౌ పతిత మంగదం,
మమ ప్రాణైః ప్రియతరం పుత్రం పుత్ర మివౌరసమ్. ౨౭
మయా హీన మహీనార్థం సర్వతః పరిపాలయ,
ఏష తారాత్మజ శ్శ్రీమాం త్త్వయా తుల్యపరాక్రమః. ౨౮
రక్షసాం తు వధే తేషా మగ్రత స్తే భవిష్యతి. ౨౯

*సుషేణదుహితా చేయ మర్థసూక్ష్మవినిశ్చయే,
ఔత్పాతికే చ వివిధే సర్వతః పరినిష్ఠితా. ౩౦

---

*సుషేణేత్యత్ర:— నను సముద్రసంజాతాయా స్తారాయా స్సుషేణదుహితృత్వం కథమితిచేత్ ఉచ్యతే; తథా హి ఉమాసంహితాయాం దశమాధ్యాయే: తత్ర క్షీరాబ్ధిమథన సమయోత్పన్నాం తారాం దృష్ట్వా సుషేణో వామం కర మగ్రహీత్, వాలీ తు తారాయా దక్షిణం కర మగృహ్ణాత్. తదాఽన్యోన్యం వివాదే సతి దేవై స్సుషేణదుహితృత్వం తారాయాః వాలినో జాయాత్వం చ నిశ్చితం. తదు క్తం స్కాందే. శ్లో. "దేవై స్సుషేణ కలహే పుత్రీతి ప్రతి పాదితా, సుషేణో దుహితు స్తస్యా స్స్వయంవర మకల్పయత్.

చనము), దైవము మనయిరువురకు సుఖము నేకకాలమందు కలుగునట్లు చేయలేదు. కాని భ్రాతృప్రేమ మాత్ర మెప్పుడును మనల విడిచియుండలేదు (ఈవిషయమున దైవము మన కనుకూలమే యనుట).

౨౭-౨౮-౨౯. కన్నీళ్లచే నిండిపోయినమోముతోఁ బుడమింబడియున్న యంగదుని, నాప్రాణములకంటెను మిగుల ప్రియమైన నాకుమారుని జూడుము. నేను లేకున్నను లేనిలోటు లేకుండ నీకడుపునం బుట్టిన బిడ్డయట్లుగనే యెందును గొదువ లేకుండఁ బరిపాలింపుము. వీఁడు తారాకుమారుఁడు, శ్రీమంతుఁడు (శోభాన్వితుఁడనుట, సర్వసద్గుణసంపన్నుఁడనుట) నీతోఁ దుల్యమైన పరాక్రమము గలవాఁడు. రక్కసులఁ బరిమార్చుటలో నీతో ముందు నడువఁగలఁడు.

౨౯-౩౦. (ఇఁక) * ఈమె (తార) సుషేణుని కూఁతురు. వివిధములగు నుత్పాతములు తటస్థించినపుడు (రాజ్యకార్యములపట్ల) నర్థసూక్ష్మములను గ్రహించి నిర్ణయించుటలోఁ జాల యారితేరినది. ఎన్నఁ డై

---

*సముద్రమునందు జనించిన తార సుషేణుని కూమార్తె యగుటెట్లు? అన్నచో, ఉమాసంహితయందు పదియవయధ్యాయమున, సముద్రమథనసమయమునఁ బుట్టిన తారను జూచి, సుషేణుఁ డెడమ చేయి పట్టుకొనెను. వాలి తారయొక్క కుడిచేయి గ్రహించెను. అప్పుడు వారిర్వురకు (నామెవిషయమున) వివాదము కలిగెను. అపుడు సుషేణున కామె కుమార్తెగను, వాలికి భార్యగను కావలెనని నిశ్చయింపఁబడెను. అదే స్కాందమునఁ జెప్పఁబడెను. "సుషేణుఁడు కలహింపఁగా దేవత లామె నాతనికిఁ గుమార్తెనుగా నిచ్చిరి. ఆకుమార్తెకు సుషేణుఁడు స్వయంవరము చాటించెను. బ్రాహ్మముహూర్తమున మేల్కొని, పూర్వపశ్చిమసముద్రములందును, దక్షిణపశ్చిమసముద్రములయందును స్నాన మాచరించి, మహేశ్వరునకు

నహి తారామతం కించి దన్యథా పరివర్తతే. 30

రాఘవస్య చ తే కార్యం కర్తవ్య మవిశంకయా,
స్యా దధర్మో హ్యకరణే త్వాం చ హింస్యా ద్విమానితః. 31

ఇమాం చ మాలా మాధత్స్వ దివ్యాం సుగ్రీవ కాంచనీం,
ఉదారా శ్రీ స్థితా హ్యస్యాం సంప్రజహ్యా న్మృతే మయి. 32

ఇత్యేవ ముక్త స్సుగ్రీవో వాలినా భ్రాతృసౌహృదాత్,
హర్షం త్యక్త్వా పున ర్దీనో గ్రహగ్రస్త ఇవోడురాట్. 33
జగ్రాహ సోఽభ్యనుజ్ఞాతో మాలాం తాం చైవ కాంచనీమ్. 33½

బ్రాహ్మే ముహూర్తే ఉత్థాయ పూర్వపశ్చిమవారిధౌ, దక్షిణే పశ్చిమే చైవ స్నాత్వా నత్వా మహేశ్వరమ్, విరూపాక్షాభిధం మాసం కల్పవృక్షప్రసూనకైః. అర్చయే ద్యది తస్యేయం భార్యా స్యా ద్వరవర్ణినీ. ఏవం కృతే సురా దైత్యా న శేకుః స్పందితుం పదం, నిత్యం త్రివారం వాలీతు కృతవా నశ్రమేణహి. ఇత్థం మూఢా కపీంద్రేణ తారా సర్వాంగసుందరీ, సుగ్రీవ మేకదా రాత్రౌ రూపసాదృశ్యమోహితా. ప్రార్థయామాస కామార్తా రంతుం రతిమతీ ప్రభుం, న మమాయోనిజాతాయా గమనం లోకగర్హిత* మిత్యాది.

నను తారామతమునకు (తార చెప్పిన యాలోచనమున కనుట) కొంచెమైనను వ్యతిరేకము జరుగదు.

31. ఏమియు శంకింపక రామునికార్యమును నీచే నెరవేర్పఁదగినది. చేయకుంటివా యధర్మమగు. తిరస్కరింపఁబడినచో నాతఁడు నిన్నుగూడ హింసించును.

32. సుగ్రీవా! స్వర్ణమయమగు నీదివ్యమైన మాలను ధరింపుము. ఇందు గొప్పదివ్యమైన శోభ గలదు. నేను జనిపోయితినా యది తొలఁగి పోవును (కాన ముందే దీనిం దీసికొనుమనుట).

33-33½. ఇట్లు సోదరప్రేమవలన వాలిచేఁ బలుకఁబడి సుగ్రీవుఁడు సంతోషము వాసి, మఱల దీనుఁడై, గ్రహగ్రస్తుఁడగు! చంద్రునివలె నున్నవాఁడై, యన్నచే ననుజ్ఞాతుండై యాబంగారుమాలికను గ్రహించెను.

మ్రొక్కి, యొక మాసము, విరూపాక్షస్వామిని గల్పవృక్షముల పూవులచేఁ బూజించెనేని, వానికీ సుందరి భార్య కాఁగలదు. ఇట్లొనర్చినా యాతనిం దేవతలుగాని,రాక్షసులుగాని,యొక్కయడుగు కదల్పఁజాలరు. అని ఈకార్యమంతయు వాలి ప్రతిదినమును మూడు మారు లెట్టి శ్రమయు లేకుండ నొనర్చువాఁడు." సర్వాంగసుందరి యగు తార యయ్యెడ వాలిచే వరింపఁబడినది. ఆసుందరి, రతివాంఛం జేసి, కామమోహితయై యొక్కనాఁటిరాత్రి వాలికిని సుగ్రీవునకుఁ గల పోలికనుబట్టి మోహము నెంది యయోనిజనగు నాకు పత్యంతర గమనము లోకనింద్యము కాదని సుగ్రీవప్రభునితోఁ గ్రీడింపఁ బ్రార్థించెను.

త్తాంమాలాంకాంచనీందత్త్వా వాలీదృష్ట్వాఽఽత్మజం స్థితం,
సంసిద్ధః ప్రేత్యభావాయ స్నేహా దంగద మబ్రవీత్. ౩౪½

దేశకాలౌ భజస్వాద్య క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ. ౩౫½

ఇత్యుక్త్వాథ వివృత్తాక్ష శ్శరసంపీడితో భృశం,
1 వాలీ ప్రణమ్య రభసా ద్రామం వచన మబ్రవీత్. ౩౬½
విశల్యం కురు మే రామ! హృదయం పాణినా స్పృశ. ౩౭

తథేతి బాణ ముద్ధృత్య రామః పస్పర్శ పాణినా,
త్యక్త్వా తద్వానరం దేహ మమరేంద్రో ఽభవ త్క్షణాత్. ౩౮

2 తతో విచుక్రుశు స్తత్ర వానరా హరియూథపాః,
తేన దత్తం మహా ద్యుద్ధం గంధర్వస్య మహాత్మనః. ౩౯
గోలభస్య మహాబాహో ర్దశ వర్షాణి పంచ చ,
నైవ రాత్రౌ న దివసే తద్యుద్ధ ముపశామ్యతి. ౪౦
తతస్తు షోడశే వర్షే గోలభో వినిపాతితః,
హత్వా తం దుర్వినీతం తు వాలీ దంష్ట్రాకరాళవాన్. ౪౧

1 అధ్యా రా: సర్గ ౨. 2 వాల్మీకి రా. సర్గ ౨౨.

౩౪½. ఆస్వర్ణమాలను దమ్మని కిచ్చి, ఎదుటనున్న కుమారుని జూచి, ప్రాణములఁ బాయుటకు సిద్ధముగా నున్నవాఁడై, వాలి ప్రేమచే నిట్లంగదునితోఁ బలికెను.

౩౫½. అంగదకుమారా! ఇపుడు, ప్రియాప్రియములను రెండింటి నోర్చుకొని దేశకాలముల ననువర్తించియుండుము. సుఖమును, దుఃఖమును సహించి (దిగమ్రింగి) సమయానుకూలముగ సుగ్రీవుని వశమున నుండుము.

౩౬½-౩౭. ఇట్లు పలికి పిమ్మట, కండ్లు బాగుగాఁ దెఱచి, మిక్కిలిగ బాణపీడితుఁడై వేవేగ శ్రీరామచంద్రునకు మ్రొక్కి యిట్లనియె. రామా! నామేన నున్న శల్యమును దీసివేయుము. నాహృదయమును నీచేతితోఁ దాఁకుము.

౩౮. శ్రీరామచంద్రుఁ డట్లే యని, యాతనిహృదయమునుండి బాణమును లాగి, తన హస్తముచే స్పృశించెను. అంత నావాలి యాకోతిశరీరమును బాసి, క్షణములో నమరశ్రేష్ఠుం డయ్యెను.

౩౯-౪౧½. పిమ్మట వానరశ్రేష్ఠులు, వానరులు నట నేడ్చిరి. మహాపరాక్రమవంతుఁడగు గోలభుఁడనుగంధర్వునితో నితఁడు పదునేను సంవత్సరములు గొప్పయుద్ధమును జరిపినాఁడు. అది రాత్రియనక, పగలనక (విరామములేక) జరిగెను. పదునాఱవయేట గోలభుఁడు (వాలిచేఁ) గూల్పఁబడెను. దుర్మార్గుఁడగు గోలభుని జంపి, భయంకరములగు కోరలు గల యీ వాలి, మా కందరకు నభయమును దయచేసినవాఁడు. అట్టి యీతఁ డెట్లు కూల్పఁబడెను? (లేక) అట్టి

* సర్వాభయకరోఽస్మాకం కథ మేష నిపాతితః. ౪౧౫

→ వాలివధవిషయసంశయనివారణఘట్టః ←

* సర్వాభయకరేతి:- ననుభవచ్ఛ్రుతిపాదితవిధయా వాలీ ధర్మజ్ఞేన శ్రీరామచంద్రేణ హంతవ్యః పాపీయానితి శ్రీరామోపి తం దోషిణం శిక్షితవా నితి సిధ్యతి. శ్రీమద్రామాయణే కిష్కింధాకాండే 18 సర్గే: శ్లో. "ఇక్ష్వాకూణా మియం భూమి స్సశైలవన కాననా, తాం పాలయతి ధర్మాత్మా భరత స్సత్యవా గృజుః. తస్య ధర్మకృతాదేశా వయ మన్యే చ పార్థివాః, చరామో వసుధాం కృత్స్నాం ధర్మసంతాన మిచ్ఛవః" ఇతి; పునశ్చ ౨౩ సర్గే: 'శ్లో. భరతస్తు మహీపాలో వయం త్వాదేశవర్తిన' ఇతి వాలినంప్రతి శ్రీరామోక్త్యా భరతే భూమిపాలే సతి దండ్యాన్ దండయితు మధికారోహ్యస్య నాస్తి, స కథం శ్రీరామచంద్రో వాలినం హంతుం ప్రవృత్త ఇతిచేదుచ్యతే.

వర్షీయానపి శ్రీరామచంద్రః పితు ర్దశరథస్యాసత్యవాదిత్వ నిరాసాయ చతుర్దశవర్షపర్యంత మరణ్యావాసం కర్తుం కృతధీరగా చ్చిత్రకూటం. తత స్తదా రాజకర్తారః వశిష్ఠాదయో భరతేనసాకం చిత్రకూటం సమాగత్య 'శ్రీరామ! త్వమేవ రాజా రాజ్యం పాలయ, భరతస్తు నేచ్ఛ'తీతి బహుధా అభ్యర్థయామాసుః. తతో దత్తమన్యథా 'కర్తు మశక్తోహ'మితి శ్రీరామో వదిష్యతీతి మత్వాహ భరతః శ్లో. 'సాంత్వితా మామికా

వాలియే కూల్పఁబడెను. ఇఁకెట్లు? ('ఇఁకెట్లు' అనఁగా ఇఁక మనల రక్షించువా రెవరు? మన మెట్లు జీవింతుము? ఏమి చేయుదుము? అను నిట్టి భావము లన్నియు వ్యక్తములు.)

వాలివధవిషయములోనిసంశయములను వారించుఘట్టము.

మీ చేఁ జెప్పఁబడినరీతిచే, వాలి ధర్మజ్ఞుఁడగు శ్రీరామచంద్రుని చేఁ జంపఁబడఁదగిన పాపాత్ముఁడని, శ్రీరాముఁడును వానిం దోషిగా నెంచి శిక్షించెననియు సిద్ధించుచున్నది. శ్రీమద్రామాయణమునఁ గిష్కింధాకాండమునఁ బదునెనిమిదవ సర్గమున "పర్వతారణ్య సహితంబగు నీపుడమి యంతయు నిక్ష్వాకువంశజులది. వారిలో నొకండును, సత్యవాక్యుండునునగు భరతుడు దానిని బాలించువాడు. ఆతని ధర్మాదేశానుసారముగ మేమును నితరరాజులునుగూడ ధర్మసంతతులు గలుగవలెనని కోరుచు (నిగ్రహానుగ్రహము లొనర్చుచు) నీపుడమిం గ్రుమ్మరుచుందుము" మఱియును నిరువదిమూఁడవ సర్గమున "భరతుఁడే రాజు; మేమన్ననో, యతని యాజ్ఞ ననుసరించి వర్తించువారము" అని వాలితో శ్రీరాముఁడు చెప్పిన మాటచేతను, భరతుఁడు రాజు కాఁగా దండనార్హులను దండింప నధికారములేని శ్రీరాముఁడు వాలి నెట్లు సంహరింప సిద్ధపడెను? అనిన జెప్పఁబడుచున్నది.

శ్రీరామచంద్రుఁడు తండ్రియగు దశరథు నసత్యదోషమునుండి విడిపించుటకొఱకుఁ బదునాల్గుసంవత్సరము లరణ్యావాస మొనరింపఁ జిత్రకూటమున కేగెను. పిమ్మట నాతనిరాజకార్యనిర్వాహకులగు వశిష్ఠాదులు భరతునితోఁగూడ చిత్రకూటమున కేతెంచి; "శ్రీరామచంద్రా! నీవే రాజవు. రాజ్యముం బాలింపుము. భరతుఁ డీ రాజ్యమును గోరకున్నాఁడు" అని బహువిధముల యాచించిరి. "దశరథుఁ (తనకు) డిచ్చినరాజ్యమును మఱొకవిధముగాఁ గావించుటకు నేను సమర్థుఁడనుగాను" అని శ్రీరాముఁ డనఁగలఁడని యెంచి భరతుఁడు నిట్లనియె "నాతల్లిని బతిమాలి యొడంబఱచితిని. ఈ

మాతా దత్తం రాజ్య మిదం మమ, త ద్దదామి తవై వాహం భుంక్ష్వ రాజ్య మకంటక’ మితి ౧౦౫ సర్గే; పునశ్చ ౧౦౬ సర్గే శ్లో. ‘ప్రోషితే మయి య త్పాపం మాత్రా యత్కారణా త్కృతం, క్షుద్రయా త దనిష్టం మే ప్రసీద తు భవా న్మమ. ఇహైవ త్వాఽభిషించంతు సర్వాః ప్రకృతయ స్సహ, అభిషిక్త స్త్వ మస్మాభి రయోధ్యాపాలనే వ్రజ’ ఇత్యాదినా సంప్రార్థిత స్సన్ శ్రీరామః భరత మనేకోపాయై స్సమాధాయ అంతే స్వనిర్ణయానుసారేణ భావిసూచనాపూర్వక మారణ్యక రాజ్యమాత్ర మంగీచకార.

తథా హి ౧౦౭ సర్గే ౧౬: శ్లో. ‘త్వం రాజా భరత భవ స్వయం నరాణాం, వన్యానా మహమపి రాజరా ణ్మృగాణామ్, గచ్ఛ త్వం పురవర మద్య సంప్రహృష్ట స్సంహృష్ట స్త్వహ మపి దండకాః ప్రవేక్ష్యే’ఇతి. అత్ర మృగాణాం రాజరా డ్భవామీ త్యనేన రంజక శ్శిక్షకశ్చ భవామీత్యర్థః. భావిసుగ్రీవరంజనవాలివధానాం బీజన్యాస ఇత్యూహ్యం. అపి చ శ్లో. శత్రుఘ్నః కుశలమతిస్తు తే సహాయః సౌమిత్రి ర్మమ విదితః ప్రధానమిత్రమ్, చత్వార స్తనయవరా వయం నరేంద్రం సత్యస్థం భరత! చరామ మా విషాదమ్-ఇ త్యుక్త్వాఽయోధ్యాం ప్రతి స్వాగమన మనంగీకృతవాన్.

అనంగీకుర్వాణే రామే సాకేతరాజ్యం భరతః ప్రాయోపవేశనార్థం ప్రాయతత. తదను ౧౧౨ సర్గే 3 శ్లో. తత స్త్వృషిగణాః క్షిప్రం దశగ్రీవవధైషిణః, భరతం రాజ

రాజ్యము మొదట నా కియ్యఁబడినది. ఆరాజ్యము నే నిప్పుడు నీకే యిచ్చుచున్నాను. ఎట్టి శత్రుపీడయు లేని యీరాజ్యమును నీ వనుభవింపుము. నూటయైదవ సర్గమునను నిట్లే; నూటయాఱవసర్గమున: ‘నేను పరదేశగతుఁడనై నప్పుడు, నీచురాలగు నాతల్లిచే నేకారణము చే నిట్టి యనిష్టకార్యముజరుపఁబడెనో,ఆదోషమును (నీవు క్షమించి) యనుగ్రహింపుము. మంత్రిసామంతాదిప్రకృతు లెల్లరు ని న్నిటనే పట్టాభిషిక్తుం గావింతురుగాక. అభిషిక్తుఁడవై నీవు మాతోఁ గలిసి యయోధ్యాపరిపాలనమున కరుగుము’ అని యిట్లు సాంర్థింపఁబడినవాఁడై శ్రీరాముఁడు భరతు ననేకవిధములగు నుపాయములచే సమాధానపఱచి, తుదకు తన (యెప్పటి) నిర్ణయానుసారముగా, భావివిషయసూచనము గావించుచు, నరణ్యాజనరాజ్యపరిపాలనము మాత్ర మంగీకరించెను.

అశ్లోకదా నూటయేడవ సర్గమునఁ బదునాఱవశ్లోకమున, ‘భరతా నీవు మనుజు లందరికి రాజవు గమ్ము. నేను వన్యములగు మృగములకు రాజాధిరాజు నగుదును. నీ విప్పుడు సంతోషముతోఁ బురవరమున కరుగుము. నేను దండకారణ్యములఁ బ్రవేశించెదను’ అని (కలదు). ఇట మృగములకు రాజాధిరాజ నగుదుననుటచే, రంజకుఁడను, శిక్షకుఁడనుగూడ నయ్యెదనని యర్థము. కాఁబోవు సుగ్రీవరంజనము వాలివధకు నిట బీజనిక్షేప మని యూహింపఁదగును. మఱియు, “బుద్ధిమంతుఁడగు శత్రుఘ్నుఁడు నీకు సహాయుఁడు. లక్ష్మణుఁడు నాకు ప్రధానమిత్రముగాఁ బ్రసిద్ధుఁడగుఁగాక. మనము నలుగురుకుమారుల మును దశరథరాజేంద్రుని సత్యమార్గగామింగా నొనరింతము. దీనికి విషాదము నొందకుము” అనిచెప్పి యయోధ్యకు మరల తనరాక కంగీకరింపలేదు.

రాముఁడు సాకేతరాజ్యము నంగీకరింపకపోఁగా భరతుఁడు ప్రాయోపవేశముగావింప యత్నించెను. అటుపై నూటపండ్రెండవ సర్గమున మూఁడవశ్లోకమున. “పిమ్మట రావణునిచావును గోరు

శార్దూల మిత్యూచు స్సంగతా వచః. గ్రాహ్యం రామస్య వాక్యం తే పితరం యద్యవేక్షసే, సదాఽనృణ' మిత్యాదినా భరతం ప్రబోధయామాసుః. తదా వశిష్ఠాదయో రాజకర్తార శ్శ్రీరామపాదుకయో స్సర్వరాజ్యం నిక్షిప్య భరత శ్శాస్తా, శ్రీరామ శ్చతుర్దశవర్షపర్యంత మారణ్యకరాజ్యం పరిపాలయామీతి పూర్వ మేవోక్తవాన్. తత శ్చతుర్దశవర్షానంతర మత్రాగత్యావశ్యం స్వరాజ్యం పాలయితుం పట్టాభిషిక్తో భవత్వితి నిరణయన్. తాదృశనిర్ణయం శ్రీరామచంద్రో భరత శ్చాంగ్యకార్షామ్. ఏతద్వృత్త మత్రానుక్తమపి ౧౧౩ సర్గే ౧౨ శ్లోకే:

ఏవ ముక్తో మహాప్రాజ్ఞో వసిష్ఠః ప్రత్యువాచ హ, వాక్యజ్ఞో వాక్యకుశలం రాఘవం వచనం మహత్. ఏతే ప్రయచ్ఛ సంహృష్టః పాదుకే హేమభూషితే, అయోధ్యాయాం మహాప్రాజ్ఞ యోగక్షేమకరే తవ. ఏవ ముక్తో వసిష్ఠేన రాఘవః ప్రాఙ్ముఖ స్థితః, పాదుకే హ్యధిరుహ్యైతే మమ రాజ్యాయ వై దదౌ—ఇత్యుపరి భరద్వాజం ప్రతి భరతేనానూద్యమానత్వాత్ పూర్వోక్తం దృఢం భవతి. శ్రీరామం ప్రతి భరత ప్రార్థనాపి ౧౧౨ సర్గే. శ్లో. అధిరోహార్య పాదాభ్యాం పాదుకే హేమభూషితే, ఏతే హి సర్వలోకస్య యోగక్షేమే విధాస్యత - ఇత్యేతావన్మాత్రమేవ.

తతః పాదుకే ఆదాయ భరతో నందిగ్రామ మాగత్య తయో రాజ్యభారం నిక్షిప్య శ్రీరామత్వేన భావయన్ ప్రతిదినం నమస్కుర్వన్ శాస్తిస్మ. తస్మాచ్ఛ్రీరామచంద్ర స్సద్య

ఋషిగణము వేవేగఁ గలిసివచ్చి, రాజశ్రేష్ఠుఁడగుభరతునితో నిట్లనిరి. నీతండ్రిని ఋణముక్తునిగాఁ గావింపఁగోరుదేని, రామునివాక్యమును గ్రహింపుము అనునది మొదలుగాఁగలదానిచే భరతునికిఁ దెలియఁ జెప్పిరి. అయ్యెడ వశిష్ఠాది రాజకార్యనిర్వాహకవర్గము శ్రీరామ పాదుకలయందు సమస్తరాజ్యము నుంచి, భరతుఁ డేలుగాక! శ్రీరాముఁ డారణ్యకరాజ్యమును బదునాల్గేండ్లదనుక పాలింతునని తొలుత నే చెప్పినవాఁడు; ఆటుపైఁ బదునాల్గేండ్ల తరువాత నిచటికి వచ్చి తప్పక తనరాజ్యమును దాను బాలింపఁ బట్టాభిషిక్తుండగుఁగాక అని నిర్ణయించిరి. అట్టి నిర్ణయమును శ్రీరామచంద్రుఁడును భరతుఁడును గూడ యంగీకరించిరి. ఈకథ యిక్కడ చెప్పఁబడకున్నను నూటపదుమూఁడవసర్గమున బండ్రెండవ శ్లోకమున,' "ఇట్లు (శ్రీరాముఁడు) పలుకగా మహాబుద్ధిమంతుడు వాక్యవిశారదుఁడునగు వశిష్ఠుఁడు, వాక్యకుశలుడగు రాఘవునితో నిట్లు గొప్పవచనము పలికెను. బంగారముచే నలంకరింపఁబడియున్న యీపాదుకలను సంతోషముతో నిమ్ము. నీయీపాదుక లయోధ్యాపురమునకు యోగక్షేమములఁ జేకూర్పఁగలవు. ఇట్లు పలుకఁగా శ్రీరామచంద్రుఁడు తూర్పుమొగమై, ఈపాదుకలఁ బాదములఁ దొడిగికొని, రాజ్యపాలనమునకై నా కొసంగెను." అని పైన భరతుఁడు స్పష్టముగా భరద్వాజునితోఁ జెప్పుటవలనను, బూర్వోక్తమగు నంశము దృఢమగుచున్నది. శ్రీరామునింగూర్చి భరతుని ప్రార్థనము నూటపండ్రెండవ సర్గమున "రామచంద్రా! నీపాదముల నీస్వర్ణాలంకృతములగు పాదుకలపై నుంచుము. ఇవి సమస్తలోకమునకును యోగక్షేమములను గలిగించును" అని యింతమాత్రమే కలదు. పిమ్మట భరతుఁ డాపాదుకలఁగొని, నందిగ్రామమునకు వచ్చి వానియందు రాజ్యభారము నుంచి, అవే శ్రీరామస్వరూపముగా భావించుచు, ప్రతిదినమును నమస్కరించుచు, రాజ్యపాలనము గావించుచుండెను. ఇందువలన, రామ

స్సింహాసనం నాధితష్ఠౌ. కింతు రాజ్యం తదీయమేవేతి నాస్త్యత్ర సంశయలేశః.

తర్హి పట్టాభిషేకాత్పూర్వమేవ దండకారణ్యం ప్రాప్నువతో రామస్య దుష్టదండనాధికారః కేన కస్మాత్ప్రాప్త ఇతి చేత్పరమార్థతో దుష్టశిక్షణశిష్టపరిపాలనార్థమవతీర్ణస్య శ్రీరామభద్రస్య స్వతఏవాస్తి యద్యప్యధికారః తథాపి బాల్యే కౌశికయాగసంరక్షణాయ తాటకాదిరావణాంత రాక్షసానాం సంహారార్థం తదను తిమిధ్వజపుత్రసంహారార్థం దశరథవసిష్ఠాదిభి రాజ్ఞప్తత్వాచ్ఛ్రీరామస్య దండనాధికారో నాపోద్యతే కేనాపీతి నిశ్చేతవ్యమ్. తదేవోపపాదయతి తాటకావధఘట్టే శ్రీరామం ప్రతి విశ్వామిత్రః: శ్లో. రాజ్యభారనియుక్తానామేష ధర్మస్సనాతనః, అధర్మ్యాం జహి కాకుత్స్థ ధర్మో హ్యస్యా న విద్యతే - ఇతి.

తథాచేత్ 'వయం తు భరతాదేశవిధిం కృత్వా హరీశ్వర, త్వద్విధాన్భిన్నమర్యాదాన్నియంతుం పర్యవస్థితాః॥' ఇతి వాలినం ప్రతి శ్రీరామోక్తిః కథం సంగచ్ఛతే? ఇత్యాకాంక్షాయాముచ్యతే. భరతో రాజ్యం యదా నైచ్ఛత్తదా కిల వాల్యాదిదుష్టదండనాధికారః పిత్రాదిదత్తరాజ్యేన సాకం రామస్య ప్రాప్తః. తతః పూర్వం రాక్షసదండనాధికారఏవ రామస్య. తదేవోక్తమ్ - 'త్వం రాజా భరత! భవ స్వయం నరాణాం, వన్యానామహమపి రాజరాణ్మృగాణామితి.' అతస్తథోక్తిస్సంగచ్ఛతే.

చంద్రుఁడప్పుడే సింహాసనము నధిష్ఠింపలేదు. కాని రాజ్యము రామునిదే యను నీవిషయములో నించుకయు సంశయము లేదు.

అట్లయిన, పట్టాభిషేకమునకుముందే దండకారణ్యమున కరుదెంచిన శ్రీరామునకు దుర్మార్గులను దండించునధికార మెట్లెవరివలనఁ బ్రాపించినది? అన్నచోఁ బరమార్థమున దుష్టశిక్షణము, శిష్టరక్షణము చేయుటకొఱ కవతరించిన శ్రీరామచంద్రునకు స్వతస్సిద్ధముగనే యధికార మున్నది. అయినను బాల్యమునఁ గౌశిక యజ్ఞరక్షణము కొఱకు తాటక మొదలు రావణునివరకుఁ గల రాక్షసుల సంహారము కొఱకు, పిమ్మటఁ దిమిధ్వజుని కుమారుని సంహారము కొఱకు దశరథుఁడు, వశిష్ఠుఁడు మొదలగు వారిచే నాజ్ఞాపింపబడుటవలన శ్రీరాముని, దండనాధికార మెవ్వనిచేఁ గాని త్రోసివేయఁబడదని నిశ్చయింపఁదగును. అదే తాటకావధఘట్టమున శ్రీరామచంద్రునిఁ గూర్చి విశ్వామిత్రుఁ డుపపాదించును: 'రాజ్యభారమున నియుక్తులగు వారి కిది సనాతనమగు ధర్మము. అధర్మపరులగు వారిని సంహరింపుము. కకుత్స్థవంశజా! ఈ తాటకకు ధర్మ మించుకయు లేదు.

'అట్లైనచో మేము భరతునియాజ్ఞావిధి జేసి, ఓ కపినాయకా! మర్యాద దాటిన నీవంటివారిని శిక్షింపనున్నారము.' అని వాలిం గూర్చి తెల్పిన శ్రీరామవచన మెట్లు సంగత మగును? అను నాశంకపైఁ జెప్పఁబడుచున్నది. భరతుఁ డెప్పుడు రాజ్యమును గోరలేదో, యప్పుడు వాలి మొదలగువారి దండనమున కధికారము తండ్రి యొసంగిన రాజ్యముతోఁగూడ శ్రీరామునికిఁ బ్రాప్తించెను. అంతకు మున్ను కేవల రాక్షసదండనాధికారమే రామునకుఁ గలదు. అదే చెప్పఁబడినది. "భరతా! నీవు స్వయముగా మనుష్యులకు రాజవు కమ్ము! నేను వన్యమృగములకు రాజాధిరాజ నగుదును" ఇందువలన నిట్లన్న మాట సంగతమగుచున్నది.

వాలినం ప్రతి 'ఇక్ష్వాకూణా మియం భూమి స్సశైల వనకాననా' ఇతి శ్రీరామస్యోక్తేః కిష్కింధారాజ్యం కథ మిక్ష్వాకుసంబంధి ఇతి ప్రశ్నః కేషాంచిత్; తస్యోత్తరం కిమితి చేత్? ఆహితాగ్నీనాం సర్వేషా మిక్ష్వాకూణాం బహుకృత్వోఽశ్వమేధే క్రియమాణే దిగ్విజయస్యాఽవశ్యంభావిత్వాత్కిష్కింధారాజ్యమపి తత్సంబంధి భవేత్. తథా చాయోధ్యాకాండే ౩ సర్గే దశరథసభావర్ణనసందర్భే. శ్లో. అథ తత్ర సమాసీనా స్తదా దశరథం నృపం, ప్రాచ్యోదీచ్యాః ప్రతీచ్యాశ్చ దాక్షిణాత్యాశ్చ భూమిపాః. మ్లేచ్ఛాచార్యాశ్చ యే చాన్యే వనశైలాంతవాసినః, ఉపాసాంచక్రిరే సర్వే తం దేవా ఇవ వాసవ-మితి. తత్రస్థ వనశైలాంతవాసినాం మధ్యే కిష్కింధారాజ్యమ ప్యుక్తం భవతి. అత స్త త్సత్యమేవ.

తథాచే చ్ఛ్రీరామ స్స్వాజ్ఞాం ప్రచరన్నేవ సుగ్రీవేణ సీతాన్వేషణరూప కార్యం కుతో న కారితవాన్, తదర్థం ప్రత్యుపకారం కరిష్యామీతి కిమర్థ ముక్త్వా నిత్యుక్తే రాజ్యవిహీనేన సుగ్రీవేణ కథం ధర్మాత్మా శ్రీరామః ప్రత్యుపకార మంతరా స్వకార్యం కారయితు మీహేత?

నను సాక్షా ద్భగవత శ్శ్రీరామస్య తిర్యక్సాహాయ్యం కిమర్థ మితిచే దుచ్యతే. శ్లో. యో వానరాణాం రాజానం సుగ్రీవం శరణం గతః, అహో ఽస్య సదృశం సఖ్యం తిర్యగ్యోనిగతై స్సహ- ఇత్యాదినా జిఘాంసితో రావణ స్స్వ మస

వాలింగూర్చి "పర్వతములు, వనములు, మహారణ్యములతోఁ గూడిన యీపుడమి యిక్ష్వాకులది"అను శ్రీరాముని మాటవలనఁ గిష్కింధారాజ్యము ఇక్ష్వాకుల దెట్లగును? అని కొందరిప్రశ్నము. దాని కుత్తర మేమన; ఆహితాగ్నులగు నిక్ష్వాకురాజు లెల్లరు ననేక పర్యాయము లశ్వమేధయాగములు చేయఁగా, వారికి దిగ్విజయము తప్పక కావలసినదగుటచేఁ గిష్కింధారాజ్యముగూడ వారికి సంబంధించినదే యగును. అట్లే అయోధ్యాకాండమున మూడవసర్గమున; దశరథ సభావర్ణన సందర్భమున; "తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరము, ఈ దిక్కులను బాలించు రాజు లెల్లరును, అడవులయందు, పర్వతములయందు వసించు మ్లేచ్ఛరాజ గురువులును, ఆసభామధ్యమున సింహాసనాసీనుఁడైన దశరథచక్రవర్తిని. దేవతలు దేవేంద్రుని సేవించినట్లు సేవించిరి." ఇందుఁగల అడవులను, పర్వతములను వసించువారు అని చెప్పఁబడిన వారి రాజ్యములోఁ గిష్కింధారాజ్యముకూడ చెప్పఁబడినదే యగును. ఇందువల్ల నది నిజమే.

అట్లైనచో శ్రీరాముఁడు తనయాజ్ఞను బ్రచారమునకుఁ దెచ్చియే, సుగ్రీవునిచే సీతాన్వేషణరూపమగు కార్యమేల జరిగింపలేదు? అందు కొఱకు నీకుఁ బ్రత్యుపకారము చేయుదునని యేల బాసచేసెను? అన్నచో: రాజ్యవిహీనుఁడగు సుగ్రీవునిచే, ధర్మాత్ముఁడగు రాముఁడే ప్రత్యుపకారము నాతనికిఁ జేయకుండ, తన కార్యమును నిర్వహింపఁజేసికొనుట కేల యిచ్చగించును?

(ఇఁక) సాక్షాద్భగవానుఁడగు శ్రీరామునకు జంతుసాహాయ్యమేల? అన్నచోఁ జెప్పఁబడుచున్నది. కోతులకు రాజగు సుగ్రీవుని శరణుఁ బొందినవాఁడు (రాముఁడు). పశు జాతిలో జనించినవారితో వీనికిఁ దగినట్లుగానే మైత్రి కలిగెను. ఏమి వింత? అను నీమాటలచే జయాశఁగొన్న రావణుఁడు తనను (రాము ననుట) అసమర్థునిగా నూహించుఁగాక. నిజమునకు, సూర్యపుత్రుఁడగు సుగ్రీవునితోడి మైత్రి, సూర్యవంశసంభవుఁడగు రామునకుఁ దక్కువగౌరవముకూర్చునది కాదు.

మర్థం మన్యతామ్. తత్త్వతో సూర్యపుత్రస్య సుగ్రీవస్య సఖ్యం సూర్యవంశోద్భవస్య శ్రీరామస్య న న్యూనగౌరవమ్. తథా చేత్ అనాయాసేన రావణం హంతుం శక్యత ఇతి మనసి నిధాయ స్వస్య బృందాయా శ్శాపస్య, రావణస్య తు నంది శాపస్య చావ్యాహతప్రసరత్వా త్కపీన్ సహాయత్వేన చకారేత్యత్ర న కిమపి వైషమ్య మస్తి.

నను భవదుక్తరీత్యా కిష్కింధారాజ్యం యదైక్ష్వాకవం, తర్హి వానరాధిపతినా వాలినా కుత స్సీతాన్వేషణం న కారితం రామేణ? వాల్యేవ వక్ష్యతి. శ్లో. మామేవ యది పూర్వం త్వ మేతదర్థ మచోదయః, మైథిలీ మహ మేకాహ్న తవ చానీతవా న్భవేత్ -ఇతి. తస్యోత్తర మిదమ్. శ్రీరామచంద్ర స్వభావస్తు. శ్లో. కులోచితమతిః క్షాత్త్రం ధర్మం స్వం బహు మన్యతే- ఇతి శ్రవణాత్. మనుస్మృతౌ-8 అధ్యాయే శ్లో. అదండ్యా న్దండయన్ రాజా దండ్యాం శ్చైవా ప్యదండయన్, అయశో మహ దాప్నోతి నరకం చాధిగచ్ఛతి - ఇతి స్మృత్యా వాలీ దండ్య ఏవేతి సీతాన్వేషణాయోగ్య ఇతి చ నాకారయత్.

కుతో వాలీ దండ్య ఇతిచేత్ పూర్వమేవ. శ్లో. దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదనభాజనం, సర్వమేవావిభక్తం నౌ భవిష్యతి న సంశయ- ఇత్యగ్నిసాక్షికం వాలిరావణయో ర్మైత్రీకరణాత్, మనుస్మృతే 8 అధ్యాయే:

అట్లైనచో, ననాయాసముగా రావణునిఁ జంప శక్యమగునని మనసు నందిడుకొని, తనకు (మున్ను గలిగిన) బృందాశాపమును, రావణుని నందిశాపమును, నెట్టి యడ్డంకులేక ప్రసరించున వగుటవలనను శ్రీరాముఁడు కోతులను సహాయముగాఁ జేసికొనెననుటలో నించుకయు వైరుధ్యము లేదు.

తా మన్న రీతిచే కిష్కింధారాజ్య మిక్ష్వాకుల దేయగుచో వానరుల రాజగు వాలిమూలమున రామునిచే సీతాన్వేషణమేల జరుపఁబడలేదు? వాలియే పలుకును "రామా ! మొదట నన్నే యిందుకొఱకు(అనఁగా సీతాన్వేషణాదికార్యముల కొఱకు) ప్రేరేపింతువేని, యొక్క రోజులో మిథిలారాజకుమారికను దీసికొనివచ్చువాఁడను.''అని. అందులకు జవాబిది: శ్రీరామచంద్ర స్వభావ మన్ననో, కులోచితమైన బుద్ధిగలవాఁడు, క్షత్త్రధర్మము నే యెక్కువ గౌరవించును అని వినఁబడుట వలన, మనుస్మృతియందు, ఎనిమిదవ యధ్యాయమున "దండనార్హులు కానివారల దండించుచును, దండనార్హుల దండింపకయు రాజు గొప్ప యపకీర్తిపాలగును. నరకముం బొందును.'' అని స్మరించి వాలి దండనార్హుఁడే యనియు, సీతను వెదకుట కనర్హుఁడనియు నట్లు చేయింపలేదు.

వాలి దండ్యుఁ డెట్లయ్యెను? అన్నచోఁ దొలుత నే భార్య, పుత్రులు, పట్టణము, రాజధాని, భోగము, వస్త్రములు, గృహోపకరణములు, సర్వమును మనకవిభక్తము కాఁగలదు, సంశయములేదు.' అని యగ్ని సాక్షికముగా వాలిరావణులు స్నేహము చేసికొనుటవలనను, మనుస్మృతియం దెనిమిదవ యధ్యాయమున "శత్రువును సేవించువానిం బరిమార్పవలెను'' అన్నమాటచే, శత్రుసేవి యగు వాలి శత్రుతుల్యుఁడు కనుక దండ్యుఁడే యని స్పష్టము. శ్రీరామ సుగ్రీవసఖ్యమున కిష్కింధాకాండమున నైదవసర్గమున "ప్రజ్వలించునగ్నికి వారిద్వరును (రామసుగ్రీవులు) ప్రదక్షిణ మొనరించినవారై స్నేహమును బొందిరి. సుగ్రీవుఁడు, రామునితో నిట్లు హర్షించుచు పలి

'హన్యా ద్విట్సేవినం తథే'తి వచనేన చ శత్రుసేవీ వాలీ శత్రుతుల్యో దండ్య ఏవేతి స్పష్టమ్.

శ్రీరామసుగ్రీవసఖ్యే కిష్కింధాకాండే ౫ సర్గే.

శ్లో. 'తతోఽగ్నిం దీప్యమానం తౌ చక్రతుశ్చ ప్రదక్షిణం, సుగ్రీవో రాఘవశ్చైవ వయస్యత్వ ముపాగతౌ, సుగ్రీవో రాఘవం వాక్య మిత్యువాచ ప్రహృష్టవత్, త్వం వయస్యోఽసి మే హృద్యో హ్యేకం దుఃఖం సుఖం చ నౌ' ఇత్యుక్త్వా సుగ్రీవ శత్రుత్వేన వాలీ శ్రీరామస్యాపి శత్రుప్రాయో భవతి. తథైవ సుగ్రీవస్యాపి రావణాదయః- తదేవోక్తం వాలినం ప్రతి శ్రీరామేణాపి- శ్లో. "సుగ్రీవేణ చ మే సఖ్యం లక్ష్మణేన యథా తథేతి". అర్థశాస్త్రరీత్యా వాలిహననే శ్రీరామస్య శత్ర్వేకదేశహననరూపప్రయోజనసత్త్వేపి, యాజ్ఞవల్క్యస్మృతౌ వ్యవహారకాండే ౨౧ శ్లో. అర్ధశాస్త్రాత్తు బలవ ద్ధర్మశాస్త్ర మితి స్థితిః- ఇత్యుక్తన్యాయేన వాలిని ప్రజావతీ కాముకత్వదోషం విజ్ఞాయ తదనురూపశిక్షా విధేయేతి- శ్లో. ఔరసీం భగినీం వాఽపి భార్యాం వాఽప్యనుజస్య యః, ప్రచరేత నరః కామా త్తస్య దండో వధః స్మృతః- ఇతి తస్య వధరూపస్యైవ దండస్య స్మరణాత్ వాలినం హనిష్యామీత్యాత్మనా సుగ్రీవసన్నిధౌ ప్రతిజ్ఞాతత్వాచ్చ దీనబంధో ర్భగవత శ్శ్రీరామచంద్రస్య సుగ్రీవరాజ్యదారాద్యపహర్తృవాలివధపూర్వకం దీనసుగ్రీవరక్షణ, స్యావశ్యకత్వాచ్చ వాలినా సీతాన్వేషణం న కారితమ్. కించ, న కేవలం సీతాలాభప్రయోజనం శ్రీరామస్య; కింత్వాజాన

కెను. 'నీవు నాకు మనసున కింపుగూర్చు మిత్రుఁడ వయితివి, మనయిర్వురకును సుఖమును, దుఃఖము నొక్కటే' అను మాటచే సుగ్రీవునకు శత్రు వగుటచే వాలి శ్రీరామునకును శత్రుప్రాయుఁ డగును. అట్లే సుగ్రీవునకుఁగూడ రావణాదులును. ఆయంశమే శ్రీరామునిచే వాలితోఁ జెప్పఁబడెను. "సుగ్రీవునితోడి మైత్రి నాకు లక్ష్మణునితో నెట్టిదో యట్టిదే" అని అర్థశాస్త్రరీతిచే వాలిని జంపుటలో, శ్రీరామునకు శత్రులలోఁ గొందఱ సంహరించుటయను ప్రయోజన మున్నను, యాజ్ఞవల్క్యస్మృతియందు, వ్యవహారకాండమున నిరువదియొకటవ శ్లోకమున, "అర్థశాస్త్రముకంటెను ధర్మశాస్త్రము బలవత్తర మని, యిది మర్యాద" అని చెప్పఁబడిన న్యాయముచే, వాలియందు మఱదలిని గామించుటయను దోషము నెఱింగి, యందుల కుచితమగుశిక్ష విధింపఁ దగినది యని "ఔరసియగు సోదరిని, తమ్మునిభార్యను, ఏనరుఁడు కామముచే నతిచరించునో వానికి వధయే దండన మని చెప్పఁబడెను." అనివానికి వధరూపమగు దండనమే స్మరింపఁబడుటవలన, "వాలిని జంపెదను" అని తనచే (రామునిచే) సుగ్రీవ సన్నిధానమున ప్రతిజ్ఞ చేయఁబడుటవలనను, దీనబంధువును భగవానుఁడును (నిగ్రహానుగ్రహసమర్థుఁడనుట) అగు శ్రీరామచంద్రునకు, సుగ్రీవుని రాజ్యము, భార్య మొదలగువాని హరించిన వాలివధ చేసి, దీనుఁడగు సుగ్రీవుని రక్షించుట తప్పనిసరి యగుటవలనను, వాలిమూలమున సీతాన్వేషణము జరిగింపఁబడలేదు. మఱియు, శ్రీరామునకుఁ గేవలము సీతాలాభరూపముగుప్రయోజనమే కాదు, ఇఁక లోకకంటకుఁడగు రావణునిఁ జంపుటచే, జగత్తుల కుపకారము చేయుటయే ముఖ్యము' అని సీతాన్వేషణము శ్రీమచేఁ జేయింపఁబడెనని యెఱుంగునది.

రిపో ర్లోకకంటకస్య రావణస్య వధపురస్సరం జగదుపకారః ప్రధాన మితి సీతాన్వేషణం కథమపి కారిత మితి మంతవ్యమ్.

నను సుగ్రీవవాక్యశ్రవణమాత్రేణ వాలినో దోషా దోషా వవిచార్య హనిష్యామీతి ప్రతిజ్ఞాకరణం శ్రీరామస్య యుక్తం వేతి పృష్టే సాధకవచనా న్యుదాహృత్య సమాధీయతే:- శ్రీరామేణ అతఃపూర్వమే వారణ్యకాండే ౭౧ సర్గే కబంధముఖేన సుగ్రీవధర్మస్య వాలినోఽధర్మస్య చ సమ్యక్ఛ్రుతత్వాత్; తర్హి దానవస్య కబంధస్య వాక్యం న ప్రమాణమితి శంకనీయం, తదేవ ప్రతిపాదయతి తస్మిన్నేవ ఘట్టే- శ్లో. 'విజ్ఞానం హి మమ భ్రష్టం శాపదోషేణ రాఘవ!, దగ్ధస్త్వయాఽహ మవశే న్యాయేన రఘునందన. వక్ష్యామి తమ హం వీర! య స్త్వం జ్ఞాస్యసి రాక్షసం, న హి తస్యాఽ స్త్యవిజ్ఞాతం త్రిషు లోకేషు రాఘవ, సర్వా న్పరిసృతో లోకా న్పురాసౌ కారణాంతరే' ఇత్యాదినా దానవోపాధిత్వసమయే సాక్ష్యానర్హత్వ మాశంక్య శ్రీరామేణ దహ్యమానః కబంధః, ౭౨ సర్గే: శ్లో- 'స విధూయ చితా మాశు విధూమోఽగ్ని రివోత్థితః, ప్రభయా చ మహాతేజా దిశో దశ విరాజయన్. శ్రూయతాం రామ వక్ష్యామి సుగ్రీవో నామ వానరః, భ్రాత్రా నిర స్తః క్రుద్ధేన వాలినా శక్రసూనునా, సత్యసంధో వినీతశ్చ ధృతిమా న్మతిమా న్మహాన్, వయస్యం త్వం కురు క్షిప్ర మితో గత్వాద్య రాఘవ! స చ తే నావమంతవ్యః సుగ్రీవో వానరాధిపః, కృతజ్ఞః కామరూపీ చ సమయార్థీ చ

సుగ్రీవుని మాట విన్నంతనే వాలియొక్క మంచిచెడ్డల విచారింపక చంపెదనని ప్రతినవట్టుట శ్రీరామునకుఁ దగునా? అని యడుగుచో, నాయంశమును సాధించు మాటల నుదాహరించి సమాధాన పఱుపఁబడుచున్నది. శ్రీరాముని చే నింతకుఁబూర్వమే యరణ్యకాండమున డెబ్బదియొకటవ సర్గమున కబంధునిమూలముగ సుగ్రీవుని ధర్మమును, వాలియొక్క యధర్మమును లెస్సగా వినఁబడుటవలన (నట్లు ప్రతిజ్ఞ సేయఁదగుననుట). అట్లైన దానవుఁడగు కబంధుని వాక్యము ప్రమాణము కాదనియు శంకింపవలదు. ఆయంశమునే యాఘట్టమునఁ బ్రతిపాదించును. 'రామచంద్రా! శాపదోషము చే నావిజ్ఞానము నశించెను. గోఁతిలో నీచే దహింపఁబడిన వాఁడనై (నీభార్యను హరించిన) యారాక్షసుఁ డెవ్వఁడో తెలిసిన యాతఁ డెవ్వఁడో చెప్పెదను. అతనికి మూడులోకములందును దెలియని యంశము లేదు. సర్వలోకములను నొకకారణము చేఁ జుట్టివచ్చిన వాఁడుఁ (సుగ్రీవుఁడనుట)' అనుటాదిగ దానవోపాధి గల సమయమున, సాక్షి కాఁదగడని శంకించుకొని, శ్రీరామునిచే దహింపఁబడిన కబంధుఁడు డెబ్బదిరెండవ సర్గమున 'ఆకబంధుఁడు చితిని జిమ్ముకొని పొగలేనియగ్నియట్లు వెలువడి, దివ్యప్రభచేఁ బదిదిశలను వెలిగింపఁజేయుచు, 'రామచంద్రా! వినుము, చెప్పుచున్నాను. సుగ్రీవుఁ డనువానరు డింద్రునికుమారుఁడును, కుపితుఁడైన వాలి యనెడియన్న చే వెడలఁగొట్టఁబడినవాఁడు. ఆసుగ్రీవుఁడు సత్యసంధుఁడు, వినయవంతుఁడు, ధైర్యవంతుఁడు, బుద్ధిమంతుఁడు, గొప్పవాఁడు. రాఘవా! నీ విటనుండి చని వానిని మిత్రునిగాఁ జేసికొనుము. వానరాధిపతియగు సుగ్రీవుఁడు నీచే నవమానింపఁదగఁడు. అతఁడు కృతజ్ఞుఁడు, కామరూపి, సాహాయ్యము నపేక్షించువాఁడు, బలవంతుఁడు, ఋక్షరజస్సుయొక్క కుమారుఁడు, పంపాసరోవరముకడ వాలివలన శంకించుచుఁ దిరుగుచున్నాఁడు. సూర్యుని యౌరసకుమారుఁడు. వాలిచే ద్రోహమునందినవాఁడు' అని

వీర్యవాన్. స ఋక్షరజసః పుత్రః పంపా మటతి శంకితః, భాస్కర స్యౌరసః పుత్రో వాలినా కృతకిల్బిషః' ఇత్యుక్త్వా తతః ౭౩ సర్గే సుగ్రీవస్య మాహాత్మ్యం ప్రకటీకరోతి. శ్లో. ఋశ్యమూ కస్తు పంపాయాః పురస్తా త్పుష్పితద్రుమః, ఉదారో బ్రహ్మణా చైవ పూర్వకాలే వినిర్మితః. యస్తు తం విషమాచారః పాప కర్మాఽధిరోహతి, తత్రైవ ప్రహరం త్యేనం సుప్త మాదాయ రాక్షసాః. తస్యాం వసతి సుగ్రీవః చతుర్భిస్సహ వానరైః-ఇతి.

అత్రైకసాక్షీ న గ్రాహ్య ఇతి న శంకనీయం. మనుస్మృతిః అ. 16 శ్లో. ఏకోఽలుబ్ధస్తు సాక్షీ స్యాత్. వ్యా:— ఏకోఽపి సాక్షీ లోభాదిరహిత స్స్యాద్యది గ్రాహ్య ఏవేతి. తథైవ వ్యా సోఽపి. శ్లో. 'శుచిక్రియశ్చ ధర్మజ్ఞ స్సాక్షీ తత్రావిశేషతః' ఇత్యాద్యుక్తహేతోః.

తథాపి వాల్మీకిరామాయణే ౭౪ సర్గే శబర్యా సుగ్రీవ గుణవాలిదుర్గుణయోః శ్రవణాత్, పునశ్చ కిష్కింధాకాండే ౪ సర్గే శ్లో. 'నానృతం వక్ష్యతే వీరో హనుమా న్మారు తాత్మజ' ఇతిలక్ష్మణ బహుమతేన ఋశ్యమూకనివాసినా హనుమతా శ్రూయమాణత్వాత్, అవిచారితకారీతి శ్రీరా మస్య నాపవాదః; తథాచే త్సుగ్రీవచోదనావసరః కిమర్థ ఇతిచే దుచ్యతే—శ్రీరామప్రభుత్వధర్మస్య, బాలరామాయణే శ్లో. 'నిత్యం ప్రముదితా స్సర్వే యథాకృతయుగే తథా' ఇత్యు క్త్యా కృతయుగధర్మానుసారిత్వాత్, 'కృతేతు మానవా

చెప్పి, పిమ్మట డెబ్బదిమూడవ సర్గమున సుగ్రీవుని మాహాత్మ్యము (నిట్లు) ప్రకటించెను. "పంపాసరోవరముయొక్క ముందు పుష్పిం చిన వృక్షములతోఁ గూడినదియు, బ్రహ్మచే నిర్మింపఁబడినదియు, విశాలమైనదియు నగు ఋశ్యమూకమను పర్వతము కలదు. ఆచార విహీనుఁడగువాఁ డెవ్వఁ డా పర్వతము నధిష్ఠించునో, అచ్చటనే రాక్ష సులు నిద్రించుచుండగాఁ వానిని జంపుదురు. ఆపర్వతమున సుగ్రీ వుఁడు నల్గురు వానరులతోఁగూడ నివసించుచున్నాఁడు"అని.

ఇట సాక్షి యొక్కఁడు గనుక (ఈసాక్ష్యము) గ్రహింప రానిదని శంకింపవీలులేదు. మనుస్మృతిలో నెనిమిదవ యధ్యా యమునఁ బదునాఱవ శ్లోకమున "లోభగుణము లేని వాఁ డొక్కఁ డైనను సాక్షి కాఁదగును" వ్యాఖ్య - సాక్షియొక్కఁడైనను, లోభాది గుణములు లేనివాఁడగునేని గ్రాహ్యుఁడే యగునని. అట్లే వ్యాసుఁ డును "శుచియైపని చేయువాఁడును, ధర్మమెఱిఁగినవాఁడు నగు సాక్షి కావచ్చును. విశేషముగా సాక్షు లవసరములేదు" అను నీహేతు వులచే కబంధునిసాక్ష్య ముచితమనుట.

అది యట్లుండ వాల్మీకిరామాయణమున ౭౪ సర్గమున శబరి వలన సుగ్రీవుని సుగుణములును, వాలిదుర్గుణములును వినుటవలన, మఱియు కిష్కింధాకాండమున నాల్గవ సర్గమున "వీరుఁడును, వాయుకుమారుఁడునగు నాంజనేయమూర్తి యనృతము పలుకఁడు" అని లక్ష్మణునిచేఁ గొనియాడఁబడినట్టియు, ఋష్యమూకమందున్న ట్టియు, నాంజనేయునిచే (సుగ్రీవవృత్తాంతము) వినఁబడుటవలనను, శ్రీరాముఁ డవిచారకారి (విమర్శింపకయే కార్యముల నాచరించు వాఁడు) అను నపవాదము కలుగదు.

అట్లైన సుగ్రీవుఁడు ప్రేరేపింపవలసిన యవసరమేమి? యనుచోఁ జెప్పఁబడుచున్నది. శ్రీరామచంద్రుని ప్రభుత్వధర్మము "ప్రజ లందరు నెల్లప్పుడును కృతయుగమందువలె సంతోషించు

ధర్మా' ఇతిస్మరణాచ్చ, మనుస్మృతౌ ౮.అ.౪౩ శ్లో. నోత్పాదయే త్స్వయం కార్య మితి. తథైవ కాత్యాయనోపి శ్లో. న రాజాతు వశత్వేన ధనలోభేన వా పునః, స్వయం కర్మాణి కుర్వీత నరాణా మవివాదనే - ఇత్యాదివచనాత్ వాలినం హంతు మితఃపూర్వం వివాదనివేదనాభావా దుపేక్షాకరణేపి సాంప్రతం సుగ్రీవచోదనావ్యాజేన వాలినం హంతుం ప్రతిజజ్ఞే శ్రీరామ ఇతిజ్ఞేయమ్.

సత్యం; తథాచే ద్వధార్హో వాలీ స్వదోషం శ్రావయిత్వా హంతవ్యఃకిలేతిచే త్తథాసామాన్యవ్యవహారేనియమో, న సాహసవ్యవహారే. తథోత్తమసాహసే యత్ర కుత్రాపి వధ దండస్మరణాత్ 'యథా - యాజ్ఞవల్క్యస్మృతౌ వ్యవహారకాండే సాహసప్రకరణే ౨౩౦శ్లో. సామాన్యం ద్రవ్యహరణం ప్రసభాత్సాహసం స్మృతమ్. వ్యాఖ్యా: రాజదండనజనాక్రోశౌ చోల్లంఘ్య రాజపురుషేతరసమక్షం యత్కించి ద్ధరణమారణపరదార ప్రధర్షణాదికం క్రియతే తత్సర్వం సాహసలక్షణ మితి. నారదేనాపి సాహసస్వరూపం తస్య దండనవిధిశ్చ నిరూప్యతే- శ్లో. సహసా క్రియతే కర్మ యత్కించి ద్బలదర్పితైః, తత్సాహస మితి ప్రోక్తం సహో బల మిహోచ్యతే, తత్పున స్త్రివిధం జ్ఞేయ మధమం మధ్యమం తథా, ఉత్తమం చేతి శాస్త్రేషు తస్యోక్తం లక్షణం పృథక్. వ్యాపాదో విష

చుండెడివారు'' అను దానిచే (గృతయుగము ననుసరించునదియగుట వలన, కృతయుగమున ''మనుప్రోక్తములగుధర్మములు ముఖ్యములు'' అనుస్మరణమువలనను, మనుస్మృతియందు (రాజు) స్వయముగా నేకార్యము నాచరింపరాదు. అట్లే, కాత్యాయనుడును 'రాజు తన యిచ్చవచ్చినట్లుగాని, ధనలోభము చేగాని, స్వయముగా మనుజులతో వివాదము లేనప్పుడు ధర్మనిర్ణయము చేయరాదు' అను నిట్టి వచనములవలన వాలిని సంహరించుట కిదివరకు వివాదము కలవాని వలననుండి యాతనివివాదము నివేదింపఁబడక పోవుటవలన నుపేక్షించినను, ఇప్పుడు సుగ్రీవుని ప్రేరణ మను మిషచే వాలిని సంహరించుటకు శ్రీరాముఁడు ప్రతిన యొనర్చెనని యెఱుంగునది.

నిజమే; అట్లయినచో వధార్హుఁడగు వాలికి వానిదోషమును వినిపించి చంపఁదగునుగదా! యన్నచో సామాన్య వ్యవహారమున మాత్రమే యీనియమము.

(వాలియొనర్చినట్టి) సాహస వ్యవహారమును నట్లు కాదు. సాహసంపడి చేయు నేదుర్మార్గము పట్లనైనను వధయే దండనమని స్మరణ ముండుటవలన యాజ్ఞవల్క్యస్మృతియందు, వ్యవహారకాండమున సాహసప్రకరణమున ౨౩౦ వ శ్లోకమున ''ద్రవ్యమును దొంగిలించుట సామాన్యము. అది బలాత్కారముగాఁ గనుఁగప్పి హరించుచో సాహసమని చెప్పఁబడును. వ్యాఖ్య: రాజదండనమును, జనుల గగ్గోలునుగూడ సరకుఁగొనక, రాజపురుషులయు, నితరులయు సమక్షమున, నేమాత్రమైన ధనము దొంగిలించుట, చంపుట, పరభార్యల బలాత్కరించుట మొదలగునవి చేయఁబడుచో నది యంతయు సాహసలక్షణమే యగును. (సాహస దోష మనిపించుకొను ననుట). నారదుఁడును, సాహసస్వరూపమును, అందులకు వలయుదండనవిధిని నిరూపించుటలో 'బలదర్పితులగు వారు తొందరపడి యేమాత్రపునకార్యము చేసిన నది సాహస మని

శస్త్రాద్యైః పరదారాభిమర్శనం, ప్రాణావరోధి యచ్చాన్య దుక్తముత్తమసాహసమ్. వధ స్సర్వాపహరణం పురాన్నిర్వాసనం వనే, తదంగచ్ఛేద ఇత్యుక్తో దండ ఉత్తమసాహసే- ఇతి. వ్యాఖ్యా:— వధాదయ శ్చాపరాధ తారతమ్యా దుత్తమసాహసే సమస్తా వ్యత్యస్తా వా యోజ్యా ఇతి నిర్ణయాత్.

నను శ్రీరామవాలిసంభాషణే శ్రీరామాశయః వాలీ మృగ ఇతి వా, మనుష్యవ ద్ధర్మబద్ధ ఇతి వా స్ఫురతీతి చేత్, ఉచ్యతే; శ్రీరామః స్వాత్మానం మానవధర్మోపేత మితి, వాలినం వానరధర్మోపేత మిత్యేవ జ్ఞాత్వా సంభాషితవా నితి తద్ఘట్టీయ శ్లోకానా మామూలాగ్ర పర్యాలోచనే స్పష్ట మవగమ్యతే. తర్హి వానరత్వసాధారణమృగధర్మోపేతస్య వాలినః సోదరదారాభిగమనం పాపహేతుః కథం భవే దిత్యుక్తే సమాధీయతే. వాల్యాదయో వానరాః న కేవలమృగప్రాయాః; నేతిచే న్న;మృగాణాం రాజ్యదారాదినియమాభావప్రసక్తేః మూలచ్ఛేద ఏవాత్ర భవేత్. రామాయణస్థవానరాణాం ప్రవర్తనేన; తే ధర్మబద్ధా ఏవేతి జ్ఞాతుం శక్యతే, బ్రహ్మాజ్ఞప్తరాజధర్మవిశిష్టత్వాత్; వాలిసుగ్రీవహనుమదాదీనా మధీతాఖిలవిద్యత్వాచ్చ. కింతు విశేషరూపవానరధర్మేషు జీవతో భ్రాతు స్తద్భార్యాగమనస్య పాపహేతుత్వేన పరిగణన మేవ రామాయణే సర్వత్ర దృశ్యతే. తథాహి: కిష్కింధాకాండే ౧౮ సర్గే

పించుకొనును. అది మూఁడువిధములు అధమము, మధ్యమము ఉత్తమము అని. శాస్త్రముల వాని లక్షణములు వేరువేరుగాఁ జెప్పఁబడినవి. 'విషముపెట్టుట, శస్త్రాదులు మొదలగువానిచేఁ జంపుట, పరభార్యాభిమర్శనము, మఱి యింకను ప్రాణములఁ దీయు నేపనియైన నుత్తమసాహస మగును. చంపుట, వానిసొత్తెల్ల లాగుకొనుట, పట్టణమునుండి యడవులకు వెడలఁగొట్టుట (ద్వీపాంతరవాస మనుట), అవయవము ఛేదించుట'' అని యుత్తమసాహసమునకు శిక్ష చెప్పఁబడినది. వ్యాఖ్య: 'చంపుట' మొదలగు శిక్షలు నేరముయొక్క హెచ్చుతగ్గుల ననుసరించి, యుత్తమసాహసముపట్ల గ్రమముగాఁ గాని, తారుమారుగాఁ గాని ప్రయోగింపవలయును - అని నిర్ణయము.

శ్రీరాముఁడును, వాలియుఁ గావించిన సంభాషణమున శ్రీరాము నభిప్రాయము వాలి మృగమనియా? మనుష్యునట్లు ధర్మబద్ధుఁడనియా? ఏమి స్ఫురించుచున్నది? యనుచోఁ తెలుపఁబడుచున్నది. శ్రీరాముఁడు తనను మనుష్యధర్మసహితునిగాను, వాలిని వానరధర్మ సహితునిగానే యెఱింగి మాట్లాడెనని, యాఘట్టము నందలి శ్లోకములను మొదటినుండి తుదదనుక విమర్శింపఁగా స్పష్టముగాఁ దెలియవచ్చుచున్నది. అట్లైన వానరత్వమను సాధారణ మృగముయొక్క ధర్మముతోఁగూడినవాలికిఁ దమ్మునిభార్యతోడి పొందు పాపకారణ మెట్లగును? అనినచో సమాధానపరుపఁబడుచున్నది. వాలి మొదలగువానరులు కేవలమృగప్రాయులు కారు. కాదన్నచో? మృగములకు, రాజ్యము, భార్యలు మొదలగునియమములే లేక పోవలసిన ప్రసక్తి కలుగును. అందుచే మూలచ్ఛేదమే యిటఁ దటస్థించును. రామాయణమందున్న వానరుల ప్రవర్తనను బట్టి వారు ధర్మబద్ధులే యని తెలియుటకు శక్యమగుచున్నది. బ్రహ్మగారిచే నాజ్ఞాపింపఁబడి రాజధర్మములను బొందువా రగుట వాలి, సుగ్రీవుఁడు, హనుమంతుఁడు మొదలగువారు సర్వవిద్యాధ్యయన

వాలినంప్రతి శ్రీరామోక్తిః-శ్లో. తదేతత్కారణం పశ్య యదర్థం త్వం మయా హతః, భ్రాతు ర్వర్తసి భార్యాయాం త్యక్త్వా ధర్మం సనాతనమ్. అస్య త్వం ధరమాణస్య సుగ్రీవస్య మహాత్మనః, రుమాయాం వర్తసే కామాత్స్నుషాయాం పాపకర్మకృత్. దండాదన్యం న పశ్యామి నిగ్రహం హరియూథప, ఔరసీం భగినీం వాపి భార్యాం వాప్యనుజస్య యః, ప్రచరేత నరః కామాత్తస్య దండో వధః స్మృతః' ఇతి. అత్రత్య ధరమాణస్యేతి పదస్య జీవితం ధారయత ఇత్యర్థః. అనేన జీవతో భ్రాతుః భార్యా న గ్రాహ్యా, మృతస్య తు గ్రాహ్యేతి తత్కులధర్మ ఇతి సిధ్యతి. అతఏవ హి వాలినో బిలగమనానంతరం తం మృత మితి మత్వా మంత్రిభి రభిషిక్తస్య సుగ్రీవస్య తారాప్రతిగ్రహం రామో న నిందితవాన్. తదేవాంగదో వక్ష్యతి-. శ్లో. భ్రాతు ర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతో మహిషీం ప్రియాం, ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సిత - మిత్యాదినా. జీవతో గ్రహణం పాపహేతు రేవేతి ద్యోత్యతే.

అత ఏవ సహగమనయత్నపరాం తారా ముద్దిశ్య శ్రీరామసంభాషణేపి తేషాం ప్రత్యేకధర్మా స్సంతీతి జ్ఞాయతే. తథా హి శ్రీశివరామాయణే రామచంద్రకథామృతే చ-

మొనర్చిన వారగుట అందులకు గారణము. ఇఁక (సామాన్యవానరులు గాక) వానరవిశేషరూప మొందిన వారిధర్మములయందు జీవించియుండఁగాఁ దమ్ముని భార్యను హరించుట పాపహేతువుగాఁ బరిగణించుట రామాయణమం దంతటఁ గన్పట్టుచున్నది. అట్లేకదా కిష్కింధాకాండమున ౧౮ వ సర్గమున వాలిని గూర్చి శ్రీరాముని మాటః: "సనాతనమగు ధర్మమును వీడి సోదరుని భార్యయం దతిచరించుచున్న వాఁడవు. నీవు నాచే సంహరింపఁబడుట కిదియే కారణ మని చూడుము. ప్రాణములతోనున్న, మహాత్ముఁడగు సుగ్రీవుని భార్యయగు రుమయందు, కోడలివంటి దానియందు, బాపము చేయుచు ప్రవర్తించుచున్నావు. వానరాధిపా! ఇందులకు నిన్ను దండించుటకంటె వేఱేమియుఁ జూడను. ఔరసియగు సోదరిని గాని, తమ్మునిభార్యను గాని యేనరుఁడు కామము వలనఁ బ్రచరించునో, వానికి 'వధ'యే శిక్షయని చెప్పబడినది. ఇట 'ధరమాణస్య' యనుటకు జీవితము ధరించియున్నవాఁడని యర్థము. దీనిచే తమ్ముఁడు జీవించియుండఁగా వానిభార్యను గ్రహింపరాదు. సోదరుఁడు చనిపోవుచో వానిభార్యను స్వీకరింపవచ్చును. అది వానికులధర్మము అని సిద్ధించుచున్నది. కనుకనే వాలి బిలముం జొచ్చినపిమ్మట, నాతఁడు చనిపోయె ననుకొని, మంత్రులచే నభిషిక్తుండగు సుగ్రీవుఁడు తారాప్రతిగ్రహణము చేసెను. అందులకు రాముఁ డాతని నిందింపలేదు. ఆయంశమునే యంగదుఁడు ముందుఁ జెప్పును. "అన్న జీవించియుండఁగనే యాతని ప్రియమహిషిని, ధర్మముచేఁ దనకుఁ దల్లివంటిదాని నేసుగ్రీవుఁడు నింద్యముగా స్వీకరించెనో" అనునదాదిగ. దీనిచే సోదరుఁడు జీవించియుండఁగా నాతని భార్యను స్వీకరించుట దోసమని తోఁచుచున్నది. కనుకనే వాలితోడి సహగమనము చేయ యత్నించు తారను ద్దేశించి, శ్రీరామచంద్రుఁడు భాషించుటలోఁ గూడ వారికిఁ బ్రత్యేకధర్మము లున్నవని తెలియుచున్నది. అట్లే శ్రీ శివరామాయణమునను, రామచంద్రకథా

శ్లో. న వానరాణాం ధర్మోఽయం చితాం నారోహ సుందరి, చితారోహం న కుర్వంతి శిశుమత్యో నరేష్వపి. అస్మాకం మాతరో నైవ చితా మారురుహు స్తతః, అప్రౌఢశిశుకా త్వం హి న నరీ కింతు వానరీ. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్, యది కుర్యా స్తదా కర్మ స్యాత్మహంత్రీ భవిష్యసీతి.

ఏవం చ ధర్మసౌక్ష్మ్యపరిజ్ఞానే క్వచి దధర్మవ ల్లోకే ప్రతీయమానకర్మాపి ధర్మ ఏవ భవతి. తథైవ ధర్మవ దధర్మం నిరూప్యతే. మహాభారతే ఆదిపర్వణి భీష్మశల్యసంభాషణే శల్యః- శ్లో. పూర్వం ప్రవర్తితం కించిచ్ఛుల్కోఽస్మి న్నృపసత్తమైః, సాధు వా యది వాఽసాధు తన్నాతిక్రాంతు ముత్సహే. వ్యక్తం తద్భవత శ్చాఽపి విహితం నాత్ర సంశయః, న చ యుక్తం తథా వక్తుం భవా న్దేహీతి సత్తమ. కులధర్మ స్స నో వీర ప్రమాణం పరమం చ తత్. తం భీష్మః ప్రత్యువాచేదం మద్రరాజం మహామతిః, ధర్మ ఏవ పరో రాజన్ స్వయ ముక్త స్స్వయంభువా, నాత్ర కశ్చన దోషోఽస్తి పూర్వై ర్విధి రయం కృతః. విదితేయం చ తే శల్య మర్యాదా సాధుసమ్మతా- ఇతి. తత శ్శల్యః భీష్మప్రదత్తం బహువిధం ధనం ప్రతిగృహ్య స్వసారం మాద్రీం పాండురాజాయ దత్తవా నితి ప్రతిపాదన మస్తి. తద్వ ద్భ్రాతృమరణానంతరం తస్య భార్యాపరిగ్రహోఽపి వానరాణాం స్వధర్మ ఇతి ద్యోత్యతే.

మృతమునను, "ఇది వానరులధర్మము గాదు. సుందరీ! భర్తతోఁ జితి నెక్కకుము. సంతానముగల స్త్రీలు మనుష్యులందును భర్తతో సహగమనము చేయరు. మా తల్లులును, దశరథుఁడు చనిపోయి నపుడు సహగమనము చేయలేదు. నీబిడ్డ పెద్దవాఁడు కాఁడు. నీవు మనుష్యస్త్రీవి కావు- వానరస్త్రీవి కాని. గుణలోప మున్నను (ఆచరణలోప మనుట) దనకు విహితమైన ధర్మము చక్కగా నిర్వర్తింపఁబడిన పరధర్మముకంటె శ్రేయస్కర మైనదే యగును. అట్లుగాక యిపుడా పరధర్మము నాచరింతువా; ఆత్మద్రోహము చేసికొన్న దానవు కాఁగలవు" అని.

ఇట్లుండ, ధర్మసూక్ష్మముల నెఱుఁగుటవలన; నొక్కెడ నధర్మముగా లోకమునఁ దోఁచిన పనియు ధర్మమే యగును. అట్లేకదా ధర్మరూపముగా నధర్మ మొకటి, మహాభారతమున నాదిపర్వమున భీష్మ శల్య సంభాషణమున నిరూపింపఁబడుచున్నది. శల్యుఁడు "(ఇందు) కన్యాదాన సందర్భమున రాజసత్తములచే నించుక 'శుల్కప్రతిగ్రహము' మున్ను ప్రవర్తింపఁబడినది. అది మంచిదే యగుఁగాక; చెడ్డదే యగుఁగాక! ఆయేర్పాటు నతిక్రమింప నుత్సహింపను. నీకు నది విహితమే యైయున్నది. స్పష్టము. ఇందు సంశయము లేదు. నీ 'వింత యిమ్ము' అని యనుట యుక్తము కాదు. ఓ వీరాగ్రణీ! అది మాకులధర్మము. మా కది సర్వోత్కృష్టమై ప్రమాణముకూడను." అట్లనుచున్న మద్రరాజుతో మహాబుద్ధిమంతుఁడగు భీష్ముఁ డిట్లు బదులు వల్కెను. "రాజా! బ్రహ్మచేఁ జెప్పఁబడినది ధర్మమేయగును. ఇందు దోస మేదియు లేదు. పూర్వులందరు నీపద్ధతి నడపిరి. శల్యా! మీకట్టుబాటు మాకుఁ దెలిసినది. ఇది సాధుసమ్మత మైనదే" అని. పిమ్మట శల్యుఁడు భీష్ముఁ డొసంగిన బహువిధమగు ధనముం గొని తనచెల్లెలగు మాద్రిని పాండురాజున కిచ్చెను" అని ప్రతిపాదనము కలదు.

భవతు పూర్వోక్తవిధయా వాలీ ధర్మజ్ఞస్స రామేణ
హంతవ్యః, పాపీయా నేవే త్యురరీకుర్మః. కథం తర్హి విదితవేది
తవ్యః శూరధర్మజ్ఞః శ్రీరామచంద్రో వాలినం వృక్షషండే
విలీయ హతవా నితి చేత్ - ఉచ్యతే; శ్రీరామోఽభిముఖం
స్థిత్వైవ వాలినం హంతుం యది ప్రవర్తేత తర్హి సర్వార్థ
హానిపూర్వక మవతారప్రయోజన మేవ లుప్యేత; కథ మితి
చేత్: వాలినః శ్రీరామదర్శనే తారాసమక్ష ముక్తరీత్యా
వాలీ శరణ మభిగచ్ఛేత్; అతః శ్రీరామస్య స్వప్రతిజ్ఞాభంగః,
మిత్రద్రోహః, అవతారా దర్వా గ్దత్తస్యవరస్య భంగః, వాలిన
ద్రావణస్యాఽపి శరణాగతిః, తేన తస్య శరణాగతరక్షకత్వేన
రావణవధాఽసంభవః, తతో దేవకార్యభంగః, మహర్షీణాం
సన్నిధౌ స్వస్య సర్వరాక్షసవధప్రతిజ్ఞాహానిః, జానకీశోకప్రతీకా
రాభావః, స్వపౌరుషాప్రకటనద్వారా శూరపురుషాణాం ధురి
కీర్తిలోపః, పశ్చాద్రావణేన పూర్వవల్లోకబాధా, తేన జగ
ద్ధానిః. కిం బహునా, ఏవ మవతారప్రయోజనలోప ఆపద్యేత.
తథా హి స్కాందే- అభయే వాలినే దత్తే ప్రతిజ్ఞా పరిహీ
యతే, రావణస్య సఖా వాలీ రావణోఽపి వ్రజేత్తు మామ్.
రావణస్య వధాభావా దవతారఫలం నహీతి. అన్యచ్చ, ఉమాసం
హితాయాం ౧౦ అధ్యాయే-అసురాశ్చ సురాశ్చాపి యోక్త్రం
కృత్వా చ వాసుకిం, మమంథుః కలశాంభోధిం పీయూషో
త్పత్తిలిప్సయా. వక్త్రం దేవాః సురాః పుచ్ఛం విచకర్షు రరిం
దమాః, విషాగ్నినాదహ్యమానా న్వీక్ష్య దేవా న్విధిస్స్వయమ్.

అందువలనఁ బైవిధముగా భ్రాతృమరణముతరువాత వాని
భార్యను బరిగ్రహించుట కూడ వానరులకు ధర్మమని తెలియు
చున్నది.

అగుఁగాక, వెనుకఁ జెప్పినవిధముగా వాలి ధర్మజ్ఞుఁడగు రాము
నిచేఁ జంపఁదగిన పాపాత్ముఁ డనియే యంగీకరింతము. అట్లైన
సర్వము నెఱింగినవాఁడును, శూరధర్మము నెఱిఁగినవాఁడు నగు
శ్రీరామచంద్రుఁడు వాలిని జెట్లచాఁటున డాగి యేల కొట్టెను?
అన్నచోఁ జెప్పఁబడుచున్నది.

శ్రీరాముఁ డభిముఖముగానుండియే వాలిని జంపఁబ్రవర్తించునేని
సర్వప్రయోజనములకు భంగముకలుగుటతో నవతారప్రయోజనమే
లోపించును. ఎట్లన: వాలి శ్రీరామదర్శనము కాఁగానే తార
యెదుటఁ జెప్పినట్లు రాముని శరణొందును. అందుచే రామునకు
స్వప్రయోజనమునకు భంగముతటస్థింపఁగలదు. మిత్రద్రోహమగును.
అవతారమునకుమున్ను (దేవతలకిచ్చిన) వరమునకును భంగము.పిమ్మట
వాలివలెనే రావణునిశరణాగతియు జరుగును. అందుచే
(రాముఁడు) నాతఁడు శరణాగత రక్షకుఁ డగుట రావణవధ సంభ
వింపదు. అందుచే దేవకార్యమునకు భంగము. మహర్షులసన్నిధిని
తా నొనర్చిన సర్వరాక్షససంహారరూపమగు ప్రతిజ్ఞకు హాని
కలుగును. జానకియొక్క శోకమునకుఁ బ్రతీకారమే లేకపోవును.
తన పౌరుషము ప్రకటింపఁబడని కారణమున శూరాగ్రేసరులలో
కీర్తిభంగము. పిమ్మట మునుపటియట్ల రావణునిచే లోకములకుఁ
బీడ. అందువలన జగద్ధాని. వేయేల? ఇట్లు శ్రీరామావతారప్రయోజన
మునకే లోపము సంభవించును. అట్లే స్కాందమున "వాలికభయ
మీఁబడునేని ప్రతిజ్ఞాలోపము కలుగును. రావణునిమిత్రుఁడు వాలి.
వాలి శరణొందునేని రావణుఁడును శరణుఁబొందకమానఁడు.రావణ
వధ జరుగనిచో నవతారమునకు ఫలమే లేదు. మఱొక్కవిషయము.
బ్రహ్మ వాలిం బిలిచి 'ఓశత్రుసంహారకా! ఎవఁడు నీకెదుట నిల్చి

ఆహూయ వాలినం బ్రహ్మ దదౌ వర మనుత్తమం, ప్రతిప
ర్తినో భూయా దర్ధం బల మరిందమ. ఇత్థం దత్త్వా వరం
దేవః కాంచనీం కమలస్రజం, ప్రదాయ చేంద్రద్వారేణ
మమంథుః కలశాంబుధిమ్. తయా భూషితకంఠస్య బలం ప్రజ్ఞా
న మేవ చ, శోభతే వర్ధతే నిత్యం కాంచనాంబుజధారణాత్.
ఆహూయ వాలినం బ్రహ్మ దదౌ వర మనుత్తమం, ప్రతిప
ర్తినో భూయా దర్ధం బల మరింద, మేతి వరప్రదానాత్,
బ్రహ్మదత్తవరం పాలయితు మేవ నాభిముఖ్యేన శ్రీరామస్య
వాలిహననం న్యాయ్యమ్. ఏతద్వృత్తం శ్రీరామస్య న కేనా
ప్యుక్తం తథాఽపి సర్వజ్ఞ శ్శ్రీరామ స్స్వమాహాత్మ్యా త్తద్
జ్ఞాత్వా తథా కృతవాన్; తావన్మాత్రేణ అధర్మ మితి వక్తుం
న శక్యమ్. ధర్మసౌక్ష్మ్యజ్ఞాతార ఏవ వివేకినః. అతఏవ బాల్యే
తాటకావధఘట్టే స్త్రియం హంతుం శంకమానం శ్రీరామం
ప్రతి విశ్వామిత్రేణ బాహ్యదృష్ట్యాఽధర్మరూపత్వేన ప్రతీయ
మానేఽపి తాటకావధే రాజ్యభారనియుక్తస్య ప్రజారక్షణ
కారణాత్ అవశ్యం ధర్మవ త్కర్తవ్య మేవేతి నిర్ణీతమ్. తథా
హి: శ్లో. చాతుర్వర్ణ్యహితార్థాయ కర్తవ్యం రాజసూనునా,
నృశంస మనృశంసం వా ప్రజారక్షణకారణాత్, రాజ్యభారని
యుక్తానా మేష ధర్మ స్సనాతనః- ఇతి.

నను తథాపి సహస్ర మనర్థా స్సంభవంతు, శూరస్య
విలీయ హననం న యుజ్యతే ఇత్యాశంక్యేత, తన్నివర్త్యతే;
వాలినం శ్రీరామః శూరమివ యుద్ధరంగే న హతవాన్.

యుద్ధము చేయునో వానిబలము సగమైపోవు' నని యత్యుత్తమమగు
వరము ననుగ్రహించెను అనుటవలన, బ్రహ్మదత్తమగు వరమును
పాలించుటకే, శ్రీరాముఁడు వాలి కెదురుగా నిల్చి చంపకుండుట
న్యాయ్యము. ఈకథ శ్రీరామునకెవ్వరును జెప్పలేదు. అయినను
శ్రీరాముఁడు సర్వజ్ఞుఁ డగుటవలన నామహిమవలన నెఱింగి యట్లు
చేసెను. అంతమాత్రముచే (రామునిచేఁత) అధర్మమని పలుకుట
శక్యముకాదు.

ధర్మసూక్ష్మత నెఱింగినవారే వివేకులు. కనుకనే బాల్య
మున తాటకాసంహారఘట్టమున స్త్రీని సంహరించుటకు సంశ
యించు శ్రీరామునితో విశ్వామిత్రుఁడు బాహ్యదృష్టిచే నధర్మ
రూపముగాఁ దోఁచుచున్నను, దాటకవధయందు "రాజ్యభార
నియుక్తుండగువానికిఁ బ్రజలఁ బాలింపవలసిన కారణమునఁ దప్పక
ధర్మమట్లే యొనర్పఁబడవలెనని నిర్ణయింపఁబడెను". అదియేకదా
"చతుర్వర్ణములవారి హితముకొఱకు రాజకుమారుఁడు, నింద్యమై
నను, అనింద్యమైనను ప్రజారక్షణముకొఱ కవసరమైన కార్యము
నాచరింపవలెను. రాజ్యభారనియుక్తులగువారి కిదిసనాతనధర్మము"
అని చెప్పఁబడెను. అగుఁగాక, వేలకొలఁది యనర్థములు సంభవించు
గాక! శూరుఁడు దాఁగి శత్రునిం జంపుట యుక్తముకాదు అని
శంకింతురుగాక. ఆశంక పరిహరింపఁబడుచున్నది. వాలిని శ్రీరా
ముఁడు శూరుని జంపినట్లు యుద్ధరంగమునఁ జంపలేదు. శ్రీరా
మునికిచ్చట యుద్ధప్రసక్తియే లేదు. ఇఁక మున్ను దెల్పినరీతిగా వాలి
'వధ'యను దండనకర్హుఁడని తేలినది. అట్లు (పాపఫలముగా) వధను
బొందవలసిన వాలిని నేదోవిధముగాఁ జంపవలసియున్నది. అచట
నదియేధర్మము. శ్రీరామునివంటివాఁ డధర్మ మేల యొనర్చును? అట్లే
డాఁగి (వాలిని) జంపెదనని శ్రీరామావతారమునకు మున్నే శ్రీరామ
రూపముగా నవతరింపఁబోవు శివునిచేఁ జేయబడిన శపథము తప్పక

శ్రీరామస్య యుద్ధప్రసక్తి రేవాత్ర నాస్తి. కింతు పూర్వం ప్రతిపాదితయా రీత్యా వాలీ వధదండార్హ ఇతి నిష్పన్నమ్. తథా వధ్యమానస్య వాలినో యేన కేనాపి మార్గేణ వధః కర్తవ్యః. తత్ర స ఏవ ధర్మః. కుతో వాఽధర్మ ఆచరితః శ్రీరామేణ, తథా విలీయ హనిష్యామీతి శ్రీరామావతారాత్పూర్వమేవ శ్రీరామత్వేన అవతరిష్యమాణ శివేన కృతస్య శపథస్యావశ్యం నిర్వర్తనీయత్వాచ్చ ధర్మ ఏవ వాలినః ప్రచ్ఛన్నహననమ్. తథా హి- మహాభారతే ఆశ్చర్యపర్వణి శేషధర్మే ౨౮ అధ్యాయే శిష్యసహితస్య మమ మోక్షో దాతవ్య ఇతి యాచమానం సుశాంతం ప్రతి శంకరోక్తిః- శ్లో. మతంగో నామ విప్రర్షి ర్భవితాసి ద్విజోత్తమ, ఇంద్రపుత్రో హ్యయం శూద్రో వాలీతి ఖ్యాతి మేష్యతి. రామో దాశరథి ర్భూత్వా జటావల్కలవాం స్తదా, కిష్కింధాయాం బహిర్దేశే వాలినం హేమమాలినమ్. హనిష్యామి శరేణాశు విదూరేఽదృష్టిగోచరే, ఇత్యుక్త్వా సహసా దేవో దేవై స్సహ తిరోదధే. కస్యచి త్త్వథ కాలస్య ద్విజశూద్రాలయం గతౌ, మతంగోఽభూ త్సుశాంతోఽసౌ సర్వధర్మపరో నృప. శూద్రో వాలిత్వ మాపన్నో హ్యసంఖ్యేయబల స్తథా, కుర్వత స్తప ఉగ్రం తు మతంగస్య విరోధకృత్. శంకర స్సర్వభక్తానాం తదా రామత్వ మాప్తవాన్. ప్రాప్తవా న్వన మత్యుగ్రం పితు ర్వచనగౌరవాత్, పంపాసరోవరం గత్వా రామాఖ్యో భగవా న్హరః, ఆదిత్యసూనో ర్వ్యాజేన

జరుపఁబడవలసిన దగుటవలనను వాలిని దాఁగికొట్టుట ధర్మమే యగును.

మహాభారతమున నాశ్చర్యపర్వమున శేషధర్మమున ౨౮ వ యధ్యాయమున శిష్యులతోఁగూడ నాకు మోక్ష మొసఁగఁదగునని యాచించు సుశాంతుఁడను మహర్షితో శంకరు లన్నమాట "బ్రాహ్మణోత్తమా! నీవు మతంగుఁడను పేర నొకబ్రాహ్మణుఁడవు కానున్నాఁడవు. ఈ శూద్రుఁ డింద్రకుమారుఁడై 'వాలి' యను పేరఁ బ్రసిద్ధిని బొందును. దశరథకుమారుఁడనై రాముఁడను పేర జటావల్కలముల ధరించి, యుద్ధరంగమున కిష్కింధానగరమునకు వెలుపల బంగారుపూలమాలను ధరించిన వాలి నొక్కబాణముచే వేగమ దూరమునుండి, నేను వానికంటఁబడక సంహరించెదను". ఇట్లు శ్రీశంకరుఁడు దేవతలందరితోఁ బలికి వెంటనే యంతర్ధానమయ్యెను. కొంతకాలమునకు బ్రాహ్మణశూద్రు లిర్వురును జనిపోయిరి. ఆయీ సుశాంతుఁడు మతంగమహర్షియై ధర్మపరుఁడై జనించెను. శూద్రుఁడు వాలియై యనుపమానబలసంపన్నుఁడయ్యెను. అతఁ డుగ్రతపమాచరించు మతంగునితో విరోధముఁ గొనెను. శంకరుఁడు సర్వభక్తులకు సుఖకరుఁడై రామావతారముం దాల్చినవాఁడై యత్యుగ్రమగు నరణ్యమునకుఁ దండ్రిమాట యెడఁగల గౌరవమువలన నరుదెంచి, పంపాసరోవరమున కేగి, సూర్యకుమారుఁడగు సుగ్రీవున కుపకారము చేయునెపమున వాలిని జంపి తుదకాతనికిఁ దనపదము నొసంగెను (మోక్షము నిచ్చెననుట).

కనుకనే ఉమాసంహితయందుఁబదియవయధ్యాయమున "మున్ను దాను (మతంగున కిచ్చిన) వరము నెఱిఁగి వాలిసంహారము (ధర్మరూపముగా) నంగీకరింపఁబడినది. అట్లు కాదేని పార్వతీ! రఘునాథునికీర్తి లోపించెడిని అని శివునిచేఁ బ్రతిపాదింపఁబడెను.

మఱియు, మనుస్మృతియం దెనిమిదవయధ్యాయమున మూఁడువందల యేబదియవశ్లోకమున "దోషియైన వాని నెదుటఁగని యేమి

హత్వా వాలిన మగ్రితః. స్వపదం దత్తవా- నిత్యాదినా. అత ఏవ ఉమాసంహితాయాం దశమాధ్యాయే- శ్లో. పూర్వదత్తవరం వీక్ష్య వాలేర్నిధన మిష్యతే, అన్యథా రఘునాథస్య యశో హీయేత పార్వతి-ఇతి శివేన ప్రతిపాదితః. అన్యచ్చ, మనుస్మృతౌ ౮ అధ్యా. 3౫౦ శ్లో. ఆతతాయినమాయాంతం హన్యా దేవావిచారయన్, నాతతాయివధో దోషో హంతుర్భవతి కశ్చన. ప్రకాశం వాఽప్రకాశం వా మన్యు స్తం మన్యుమృచ్ఛతీ-త్యుక్త్వా వాలినః ప్రచ్ఛన్నహననే శ్రీరామస్య దోషలేశోఽపి నాస్తీత్యుక్తం భవతి. కథం వాలీ చాతతాయీత్యుక్తే తత్రైవ- శ్లో. అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణిర్ధనాపహః, క్షేత్రదారాపహర్తా చ షడేతే హ్యాతతాయిన- ఇతి స్మృతే స్సుగ్రీవధన దారాపహరణా దాతతాయీ వాలీతి సిద్ధమ్. తచ్ఛిక్షా చ పూర్వమేవ నిర్ణీతా.

తథాచేత్స్వయమేవ వాలినం వధరూపశిక్షయా కథమశిక్షయచ్ఛ్రీరామః? లోకే తావ ద్వధశిక్షాం సేవకైః కారయిష్యతి ఖలు రాజా ఇత్యుక్తే, శ్రీరామబాణస్యైవ శక్తిరస్తి వాలిహననే, సప్తతాలచ్ఛేదనాత్, నాన్యస్య. అన్యచ్చ, ప్రకీర్ణాఖ్యవివాదస్తు కేవలనృపాశ్రయత్వాత్. ప్రకీర్ణవివాదలక్షణం చోక్తం నారదేన- శ్లో. ప్రకీర్ణకే పున ర్జ్ఞేయా వ్యవహారా నృపాశ్రయాః, రాజ్ఞా మాజ్ఞాప్రతీఘాత స్తత్కర్మాకరణం తథా. పురప్రధానసంభేదః ప్రకృతీనాం తథైవ చ, పరిగ్రహవిలోపశ్చ లోప ఆశ్రమిణామపీత్యాదివిషయా నృపసమవాయినః. నృప ఏవ తత్పక్ష మాలంబ్య శిక్షణం కుర్యాదిత్యుక్తత్వాచ్చ.

యు విమర్శింపక వెనువెంటనే చంపవలెను. అట్టివాని వధవలనఁ జంపినవాని కెట్టి దోసము నంటదు. ప్రకాశముగాఁగాని, అప్రకాశముగాఁగానిఁ (దాఁగికాని దాఁగకకాని యనుట) అను మాటచే వాలిని ప్రచ్ఛన్నముగా సంహరించుటయందు శ్రీరామున కెంత మాత్రము దోషము లేదని చెప్పఁబడెను.

వాలి యాతతాయి యెట్లగు ననుచో నచ్చటనే "కొంపలకు నిప్పంటించువాఁడు, విసము వెట్టువాఁడు, శస్త్రపాణియు, ధనాపహర్తయు, భూములను, భార్యను హరించువాఁడును నను నార్గురు నాతతాయులు" అను స్మృతివలన సుగ్రీవునిభార్యను, రాజ్యధనములను హరించినకతమున వాలియు నాతతాయి యని తేలినది. వాని శిక్ష యిదివరకే నిర్ణయమైనది.

అట్లయినచో; "స్వయముగానే శ్రీరాముఁడు వాలిని వధరూపమగు శిక్షచే శిక్షించెను. లోకమున రాజు వధరూపమైనశిక్షను సేవకులచేఁ జేయించును గదా!" అన్నంత, శ్రీరాముని బాణమునకే వాలిని జంపు శక్తి కలదు, సప్తతాళములను ఛేదించుటవలన. మఱొకదాని కాశక్తి లేదు. మఱియు, 'ప్రకీర్ణ'మని రాజనీతిశాస్త్రప్రసిద్ధమగు వివాదము కేవలము రాజులకు సంబంధించినదగుటవలన (రాముఁడే స్వయముగా శిక్ష విధింపవలసె ననుట). ప్రకీర్ణమను వివాదముయొక్క లక్షణము నారదునిచే నిట్లు చెప్పఁబడినది. 'ప్రకీర్ణ'మను వివాదములపట్ల జరుగు వ్యవహారములు రాజాశ్రయములు. అనఁగా రాజే నిర్వర్తింపవలసిన వనుట. అవెట్టివనిన: సామంతరాజు లాజ్ఞ నుల్లంఘించుట, రాజకార్యములఁ జక్కఁబెట్టకుండుట, పట్టణమునకుఁ బ్రధానరక్షకులలో భేదము పుట్టుట, అమాత్యాదిప్రకృతులలో భేదము కలుగుట, వివాహలోపములు, బ్రహ్మచర్యాద్యాశ్రమ ధర్మపరుల యెడ లేక సంన్యాసులయెడ లోపములు – ఇట్టి విషయము లన్నియు రాజునకు సంబంధించినవి. (అనఁగా) రాజే యం దొక పక్షమును జేఁబూని (వాదిగా నిలిచి

తథాచే ద్వాలిసుగ్రీవయో ర్యుధ్యమానయో స్తతో ర్బాణపాతం కథం కృతవాన్ శ్రీరామ ఇత్యాశంక్య ఉచ్యతే:- శ్రీరామేణ చతుర్దశవర్షపూర్తిపర్యంతం 'పట్టణం న ప్రవేష్టవ్యమ్. వాలినం విహాయ సుగ్రీవస్య సాహాయ్యార్థం సకల వానరవాహినీ స్థాతవ్యా. శ్రీరామ స్స్వయమేవ వాలినం ప్రత్యాహ్వానే సర్వవానరానీకసహితః ప్రయాస్యతి కిల వాలీ. తత స్తాన్ హత్వా వాలినం హంతుం శక్యతే; అన్యథా న శక్యం రామస్య. తస్మా దేత త్సర్వ మాలోచ్య భగవాన్ శ్రీరామః వాలిన మాకారయేతి సుగ్రీవం చోదితవాన్. సుగ్రీవేణా ఽఽహ్వానే కృతే పూర్వవైరేణ సహాగత్య వాలీ ముష్టినా ఽనుజోరసి జఘాన. తతో ఽన్యోన్యయుద్ధ మకస్మా త్ప్రవృత్తమ్. తత్సమయే శ్రీరామోఽపి- శ్లో. కిష్కింధాయాం బహిర్దేశే వాలినం హేమమాలినం, హనిష్యామి శరేణాశు విదూరేఽదృష్టిగోచరే-ఇతి పూర్వదత్తవరావిరోధేన కాంచన మాలారహితవాలినం దృష్ట్వా జీవద్వాలికంఠవిద్యమానహేమ మాలాధారణం సుగ్రీవస్య క్షేమాయ భవతీతి మనసి నిధాయ వాలిన ఉరసి న ముమోచ బాణమ్. వాలితాడన మసహమానో దుద్రువే సుగ్రీవః. యుద్ధా దుపరతో వాలీ పురం జగామ. తత శ్శ్రీరామోఽపి సుగ్రీవం దృష్ట్వా ఉభయో రూపాభిన్నత్వా దభిజ్ఞానాభావా చ్చ మయా న ప్రముక్తో బాణ ఇతి సమాదధే సుగ్రీవమ్. పునా రామచోదనయా సుగ్రీవో వాలిన మాజుహావ. తదా వాలీ హేమమాలీ

యనుట) శిక్షింపవలయును, అనిచెప్పఁబడుట వలనను. (రాముఁడు తనంత శిక్షించు టుచితమే యనుట.)

అట్లైన వాలిసుగ్రీవు లొకమూల యుద్ధము చేయుచుండఁగాఁ శ్రీరాముఁడు బాణము నేల విడిచెను? అని యాశంకించుకొని చెప్పుచున్నాము. శ్రీరాముఁడు పదునాల్గు సంవత్సరములు పూర్తియగు వరకుఁ బట్టణమునఁ బ్రవేశింపరాదు. వాలిదప్ప మిగత వానరసైన్యమంతయు సుగ్రీవునకు సాహాయ్యమునకుఁ గాను బయలుదేరవలసి యున్నది. శ్రీరాముఁడు స్వయముగానే వాలిని పిలిచెనా? సర్వ వానరసైన్యములతోడను వాలి బయలుదేరఁగలఁడు. అటుపై నావానరుల నందరిం జంపినమీఁదట వాలిని జంపుటకు శక్యమగును. అంతదనుక రామునకు శక్యముగాదు. అందువలన నిదంతయు నాలోచించి భగవానుఁడగు (నిగ్రహానుగ్రహ సమర్థుం డనుట) శ్రీరామచంద్రుఁడు వాలిని బిలువుమని సుగ్రీవుని బ్రేరేపించెను. సుగ్రీవుఁడుపిలిచినంతనే పూర్వవైరముచే వచ్చి వాలిపిడికిటఁ దమ్ముని గుండెలపైఁ గొట్టెను. అటుపై నిర్వురకును దలవని తలంపుగా యుద్ధము ప్రారంభమయ్యెను. ఆసమయమున శ్రీరాముఁడన్ననో; కిష్కింధానగరమునకు వెలుపల కనఁబడకుండ దూరము నుండి బంగారుమాలను ధరించిన వాలి నొక్కబాణముచే వేగమే సంహరించెదను'' అని మున్నిచ్చిన వరమునకు విరోధములేకుండ, కాంచనమాల లేకుండఁ దొలుత వచ్చిన వాలిని జూచి, ప్రాణములతో నున్న వాలికంఠమున నున్న బంగారపుమాలను (గొని) ధరించుటయే సుగ్రీవునకు క్షేమముఁ గూర్చునదగు నని మనసునం దిడుకొని వాలిరొమ్మున బాణమును విడువలేదు. వాలిదెబ్బల కోర్వలేక సుగ్రీవుఁడు పారిపోయెను. యుద్ధము చాలించుకొనివాలి పట్టణమునకుం బోయెను. పిమ్మట శ్రీరాముఁడును సుగ్రీవుం జూచి, 'మీ రిర్వురు పోలికచే నొక్కవిధముగాఁ గన్పట్టుటవలనను, గుర్తు లేమియు లేక పోవుటవలనను నేను బాణమును వదలలేదు, అని సుగ్రీవుని సమా

స న్నాగత్య అనుజోరసి పున ర్ముష్టినా జఘాన. శ్రీరామ
స్త్విద మంతరం నిరీక్ష్య వాలిన మేకేన బాణేనాపాతయత్.
న హతవాన్, కిం తు నిర్మథనార్థ మపాతయత్; అన్యథా చే
చ్ఛ్రీరామబాణపాతనానంతరం ప్రసంగసంభాషణావకాశః
కుత్రాపి న; భస్మీకరణమేవ. తథా హ్యుక్తం. శివరామాయణే
శ్లో. త్వం నిర్దుష్టో భవే స్త్వర్హి జీవయామి తపోబలాత్, బలి
మానీ చ త్వం తస్మా న్నిర్భర్త్స్యత్ర వదామి వై.
ఇతి. రాజధర్మేషు వధ్య మన్యై రానాయ్య యత్నతో
బంధనం న దూష్యమ్. శ్రీరామసంభాషణానంతరం వాలీ ఆత్మా
నం దోషిణం సమ్యగ్ జ్ఞాత్వా - శ్లో. న మాం జీవయ భో
రామ గచ్ఛామి త్రిదివం ప్రభో- ఇతి శ్రీరామం ప్రార్థితవాన్.
తతో బాణ ముద్ధృత్య వాలినం హతవాన్ శ్రీరామ ఇత్యత్ర
శంకాగంధలేశోఽపి నాస్తీతి కంఠోక్త్యా ఉక్తః.

ఏతాదృగ్వృత్తసమర్థనాపేక్షయా వాలివృత్తాంత మం
తరా రామకథావర్ణనపరాణి రామచరితా న్యేవాస్మచ్ఛ్లాఘా
పాత్రాణి భవంతీతి యది కేచన మన్యేరన్, కస్మింశ్చి ద్రూ
పకే ముఖ్యపాత్రాభావే యథా న శ్లాఘాపాత్రం భవే
త్తద్వ దేతాని రామచరితాని వాలివృత్తాంతశూన్యానిభవేయు
రితి వక్తవ్యమ్. కథ మితి చేత్, బలశాలినం వాలినం విహాయ
కాపిశాయనమదమత్తతుల్యాః చపలాః కపయః కథ మేకత్ర
సమావిష్టా అమానుషాణి కార్యాణి సాధయంతః అంతతః
శ్రీరామసహాయతాం వ్రజేయుః. తాదృగ్వాలిసాధ్వసాదేవ కపి

ధానపఱచెను. మఱల రాముని ప్రేరణముచే సుగ్రీవుఁడు వాలిని బిలి
చెను. అప్పుడు వాలిబంగారుమాలను ధరించి వచ్చి తమ్ముని రొమ్ముపై
గొట్టెను. శ్రీరాముఁ డీ యవకాశమును జూచి వాలి నొక్క బాణ
ముచేఁ బడఁగొట్టెను; చంపలేదు. దోషాదోషవిమర్శనమునకై పడఁ
గొట్టుట మాత్రమే చేసెను. మఱొక్క తీరుగా నైనచో శ్రీరామ
బాణము పడిన తరువాత ప్రసంగసంభాషణముల కవకాశ మెందును
లేదు. బూదిసేయుటయే జరిగెడిది. అందుకనియే కదా శివరామాయ
ణమున నిట్లు జెప్పఁబడినది; "నీవు దోసము లేనివాఁడ వౌదేని నాతపోబల
ముచే బ్రతుకున ట్లొనర్చెదను. నీవు బలవంతుఁడవు, మానవంతుఁడవు
నగుటచే నిన్ను నిర్బంధించి యడుగుచున్నానుసుమీ" అని రాజధర్మ
ములయందును, మరణశిక్ష విధింపఁ దగినవానిని మఱొక్కరి మూల
మున రప్పించి ప్రయత్న పూర్వకముగాఁ గట్టిపెట్టుట దోషము
కాదు. శ్రీరామునితో సంభాషించిన పిమ్మట వాలి తనను
దోషినిగా లెస్సగా నెరింగి "శ్రీరామప్రభూ! నన్ను జీవింపఁజేయ
వలదు. స్వర్గమునకుఁ బోయెదను". అని శ్రీరాముని బ్రార్థించినవాఁడు.
అందుచే బాణము నాతనిగుండెలనుండి తీసివైచి శ్రీరాముఁ డాతని
ప్రాణములను హరించెను, అనుచో సంశయవాసన యించుకయుఁ
బొడగట్టుటకు వీలులేదని కంఠోక్తిగాఁ జెప్పఁబడినది.

ఈవిధమగు రామప్రవర్తనమును సమర్థింపవలయునను కోరికచే,
వాలివృత్తాంతము కాక, శ్రీరామకథను వర్ణించు రామ చరిత్రములే
మనకు శ్లాఘాపాత్రము లగుచున్నవని కొందరు తలఁచుచో, ఒకా
నొక నాటకమున ముఖ్యపాత్రము లేనిచో నెట్లు శ్లాఘాపాత్రము
కాదో యట్లే యీ రామచరిత్రములును వాలివృత్తాంతము లేనిచో
శ్లాఘాపాత్రములుకావు అని చెప్పదగును. ఎట్లన్నచో: బలిశాలి
యగు వాలిని విడిచి, కాపిశాయనమదమత్తములగు కోతులు, చపలు
లెట్లొకచోటికిఁ జేరి యమానుష కార్యముల సాధింపఁగలుగుదురు?
తుదకు శ్రీరామునకు సహాయపడుదురో, అట్టి వాలియొక్క సామ

సైన్యం రావణాలోడితం న బభూవ. ఇదమేవ సాహాయ్యం కృతం వాలినా శ్రీరామస్య. శ్రీరామసాహాయ్యార్థమేవ వాలిజననమపి.

అత్ర వాలివధరహస్యార్థ స్త్వేవం:- జ్యోతిష్మతీశాపాద్రావణేన పరాభూతః పాకశాసనః వాలిరూపేణ స్థిత్వా రావణం పరాభూయ, వానరాన్ పరిపాల్య రావణవధోద్దేశ్యేనావతరిష్యతః రాఘవస్య సాహాయ్యార్థం వానరా నుపయోక్తుకామః శ్రీరామే సమీప మాగతే పశ్యత్సు వానరేషు ఆత్మబలా చ్ఛతగుణం శ్రీరామబల మితి నిర్దేశార్థం పాపిష్ఠ వానరదేహం శ్రీరామబాణతీర్థే క్షాళయిత్వా కృతార్థస్సన్ పున రింద్రలోకం జగామేతి.

వాలివధవిషయే శ్రీరామస్య అయుక్తప్రవర్తన మాశంకమానాః ఇమం శ్రీరామబాణాభిహతవాలిప్రోక్త శ్లోకత్రయం పఠిత్వా స్వీయసంశయం విసృజ్య శ్రీరామచంద్రే భక్తిభరితా స్సంతః స్వకీయం జన్మ కృతార్థయంతు. తథాహి కిష్కింధాకాండే ౧౮ సర్గే శ్రీరామం ప్రతి వాలీ - శ్లో. శరాభితప్తేన విచేతసా మయా ప్రదూషిత స్త్వం యదజానతా ప్రభో, ఇదం మహేంద్రోపమభీమవిక్రమ! ప్రసాదిత స్త్వం క్షమ మే నరేశ్వర! తదయుక్తం మయా పూర్వం ప్రమాదా దుక్త మప్రియం, త్వంహి దృష్టార్థ తత్త్వజ్ఞః ప్రజానాంచ హితే రతః. కార్యకారణసిద్ధౌ తే ప్రసన్నా బుద్ధి రవ్యయా, మా మప్యగతధర్మాణం ధర్మజ్ఞ పరిపాలయ- ఇత్యేవం గ్రంథవిస్తరభయా న్మదీయాం లేఖినీ మితో వ్యరమయ మితి శమ్.

ర్థ్యమువలననే కపిసైన్యము రావణునిచేఁ గలవరపాటొందింపఁబడలేదు. ఈ సాహాయ్యమే వాలి శ్రీరామునకుఁ జేసినది. శ్రీరామసాహాయ్యముకొఱకే వాలియొక్క జననమును.

ఇట వాలివధయొక్క రహస్యమగు నర్థ మిట్లున్నది: జ్యోతిష్మతిశాపమువలన రావణునిచేఁ బరాభవింపఁబడిన యింద్రుఁడు, వాలిరూపమున నుండి, రావణుని బరాభవించెను. వానరులను బాలించి, రావణునివధ కావించునుద్దేశముతో నవతరించిన రామునకు సాహాయ్యము చేయుకొఱకు వానరుల నుపయోగపఱుపఁగోరువాఁడై శ్రీరాముఁడు సమీపమునకు రాఁగా వానరులందరు చూచుచుండఁగా, తనబలముకంటె నూఱురెట్లు శ్రీరామబల మని నిర్దేశించుకొఱకును, పాపిష్ఠమైన వానరదేహమును శ్రీరామచంద్రుని బాణ మనెడు తీర్థమునఁ గడిగి కృతార్థుఁడై తిరిగి యింద్రలోకమున కరిగెను.

వాలివధవిషయమున శ్రీరామునియెడ ననుచిత ప్రవర్తనమును శంకించుకొనువారు, శ్రీరామబాణములచే హతుఁడైన వాలి చెప్పిన యీక్రిందిశ్లోకములు మూఁడును బఠించి తమ సంశయమును వీడి శ్రీరామచంద్రునియందు భక్తిభరితులై తమజన్మమును కృతార్థమైనదానింగా నొనర్చుకొందురుగాక.

అదేకదా కిష్కింధాకాండమునఁ బదునెనిమిదవసర్గమున శ్రీరామునిగూర్చి వాలిచే "శరాభితప్తేన" అని ప్రారంభించి 'పరిపాలయ' అనువఱకు శ్లోకములు మూఁడు తెలుపఁబడినవి. (౧౮ వ సర్గ ౫౪-౫౬-౫౮-౬౦ శ్లోకతాత్పర్యములం జూచుకొనునది.) ఇట్లు గ్రంథవిస్తరభయమువలన నాలేఖిని నింతట విరమింపఁజేయుచున్నాను. ఇది శుభము.

[1]ఇత్యాకృశ్యాంతకో రామ ఇతి మత్వా భయాత్ స్థితాః. ౪౨

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
పంచమ స్సర్గః.

షష్ఠ స్సర్గః.

[2]తత స్సముపజిఘ్రంతీ కపిరాజస్య త న్ముఖం,
పతిం లోకా చ్చ్యుతం తారా మృతం వచన మబ్రవీత్. ౧

శేషే త్వం విషమే దుఃఖ మకృత్వా వచనం మమ,
ఉపలోపచితే వీర సుదుఃఖే వసుధాతలే. ౨

మత్తః ప్రియతరా నూనం వానరేంద్ర మహీ తవ,
మా మనాథాం విహాయైకాం గత స్త్వ మసి మానద. ౩

శూరాయ న ప్రదాతవ్యా కన్యా ఖలు విపశ్చితా,
శూరభార్యాం హతాం పశ్య సద్యో మాం విధవాం కృతామ్. ౪

అశ్మసారమయం నూన మిదం మే హృదయం దృఢం,
భర్తారం నిహతం దృష్ట్వా యన్నాద్య శతధా గతమ్. ౫

పతిహీనా తు యా నారీ కామం భవతు పుత్రిణీ,
ధనధాన్యై స్సుపూర్ణాపి విధవే త్యుచ్యతే జనైః. ౬

1శివ రా. 2 వాల్మీకి రా: సర్గ ౨౩.

౪౨. ఇట్లా క్రోశించి, శ్రీరాముడు మనపాలిట యముం డనుకొని మిగుల భయముఁ గొనియుండిరి.

ఇది శ్రీరామాయణసారోద్ధారంబున కిష్కింధాకాండంబునందు
ఐదవసర్గము.

ఆఱవసర్గము.

౧. తార స్వర్గస్థుఁడైన పతిని సమీపించి వానిముఖమును మూర్కొనుచున్నదై, యీముందురీతి విలపించెను.

౨. నామాటను వినక శిలాకఠినమై, విషమమై, దుఃఖముఁ గల్గించు నీ భూమిపై నీవు శయనించితివి.

౩. ఓ వానరేశ్వరా! నీకు భూమి నాకంటెను మిక్కిలి ప్రియురాలు; నిశ్చయము. ఓ గౌరవప్రదుఁడా! అనాథనగు నన్నొంటరిగా విడిచి, వెళ్లితివి.

౪. వివేకము గలవాఁడు తన కన్నియను శూరున కిచ్చి వివాహము సేయరాదు. శూరునిభార్యనై విధవనైన నన్ను నిప్పుడు చూఁడుము.

౫. నా యీ హృదయము రాతిబండవలెఁ గఠినమైనది. కాదేని చనిపోయినభర్తను జూచి నూరువ్రక్కలు కావలదా?

౬. భర్తలేని యాడుది సంతానసమృద్ధికలదైనను ధనధాన్యాది సంపదలతోఁ దులతూగునదైనను "విధవ" యనియే జనులచేఁ జెప్పఁబడుచున్నది.

ఉవాచ తారా పింగాక్షం పుత్ర మంగద మంగనా. ౬౫

అనన్థాం పశ్చిమాం పశ్య పితుః పుత్ర సుదారుణాం,
అభివాదయ రాజానం పితరం పుత్ర మానదమ్. ౭౫

ఏవ ముక్త స్సముత్థాయ జగ్రాహ చరణౌ పితుః,
భుజాభ్యాం పీనవృత్తాభ్యా మంగదోఽహ మితిబ్రువ౯. ౮౫

[1]తాం చాశ్రువేగేన దురాసదేన త్వభిప్లుతాం శోకమహార్ణ
వేన, పశ్యం స్తదా వాల్యనుజ స్తరస్వీ భ్రాతు ర్వధేనాప్రతి
మేన తేపే. ౯౫

తస్మి౯ క్షణేఽభీక్ష్ణ మవేక్షమాణః క్షితిక్షమావా న్భువ
నస్య గోప్తా, రామో రుదంతీం వ్యసనే నిమగ్నాం సము
త్సుక స్సోఽథ దదర్శ తారామ్. ౧౦౫

సా విస్ఫురంతీ పరిరభ్యమాణా భర్తు స్సకాశా దపనీయమానా,
దదర్శ రామం శరచాపపాణిం స్వతేజసా సూర్య మివ
జ్వలంతమ్. ౧౧౫

సా తం సమాసాద్య విశుద్ధసత్త్వా శోకేన సంభ్రాంతశరీర
భావా, మనస్వినీ వాక్య మువాచ తారా రామం రణోత్సా
రణలబ్ధలక్షణమ్. ౧౨౫

1 వాల్మీకి రా: సర్గ ౨౪.

౬౫. తార, కుమారుఁడగు నంగదునితో నిట్లనియె.

౭౫. కుమారా! నీ తండ్రికి సంభవించిన, దారుణమైన యీతుదియవస్థను జూడుము. రాజును, తండ్రియు గౌరవప్రదుఁడును అగు నీతనికి నమస్కరింపుము.

౮౫. ఇట్లు పలికినంత నంగదుఁడు లేచి, నేనంగదుఁడనని పల్కుచు బలిష్ఠములును వృత్తములునగు భుజములచే తండ్రిపాదములఁ బట్టుకొనెను.

౯౫. అత్యధికముగ ఎడతెగకవచ్చు నశ్రువులతోఁ గూడిన శోక మనెడి మహాసముద్రమున మునిఁగియున్న యాతారను జూచుచు నప్పుడు సాహసికుఁడగు సుగ్రీవుఁ డసామాన్యమగు నన్నయొక్క మరణముచే తపించెను.

౧౦౫. ఆక్షణమున మాటిమాటికిఁ జూచుచున్నవాఁడై, భూమితో సమానమగు నోర్పుగలట్టియు లోకరక్షకుఁడైనట్టియు రాముఁడు దుఃఖమున మునిఁగి ఏడ్చుచున్న తారను సముత్సుకుఁడై చూచెను.

౧౧౫. ఆమెయు తొట్రుపడుచు భర్తను కౌఁగిలించుకొనుచు భర్తయొక్క సన్నిధినుండి తొలఁగింపఁబడినదై ధనుర్బాణముల హస్తమునఁ దాల్చి తన తేజముచే సూర్యునట్లు ప్రకాశించుచున్న రామునిఁ జూచెను.

౧౨౫. మానవంతురాలగు తార రాముని సమీపించి నిర్మలాంతరంగము కలదై శోకముచేఁ గలవరపాటుఁ జెందిన శరీరధర్మముఁ గలదై రామునితో నిట్లనియె.

*త్వ మప్రమేయశ్చ దురాసదశ్చ జితేంద్రియ శ్చోత్తమ ధార్మికశ్చ, అక్షయ్యకీర్తిశ్చ విచక్షణశ్చ క్షితిక్షమావా న్ క్షతజోపమాక్షః. ౧౩॥

---

*వ్యా:—త్వమితి: త్వం, వక్ష్యమాణ కల్యాణ గుణాను గుణధర్మై ర్వైలక్షణ్య యుక్తః. అప్రమేయః- ప్రత్యక్షగమ్యో ఽపి మనసా దుర్విభావ్యస్వభావః. త్వ మప్రమేయః - శరచాప ధరోఽపి త్వం శంఖచక్రగదాధరోఽసి. త్వ మప్రమేయః - పరికరరహితోఽపి ప్రతాపాతిశయేన - నిరవధికపరికర పరిగత ఇవ దురవగాహోఽసీ త్యేకవచనస్య భావః. ఏవ మంతఃకరణేన దుష్ప్రాపోఽపి కిం బాహ్యకరణై స్సుప్రాపః! నేత్యాహ - దురాసదశ్చ మనసా దురాసదః; కథం ప్రకారాంత రేణ స్వాసద ఇతి భావః. దురాసదః, "మహాజనో యేన గత స్స పంథా" ఇత్యుక్తమ్. సన్మార్గంవినా పథఃస్ఖలితేన దుష్ప్రాప ఇత్యర్థః. దురాసదశ్చ షద్ ల్ఌ-విశరణగత్యవసాదనే ష్వితిధాతు పాఠోక్తార్థత్రయమపి తంత్రేణోచ్యతే. నిత్యత్వాన్న విశరణార్హః, విభుత్వా న్నవిచాలనార్హః, నిత్యానందత్వాన్నావసాదయితుం శక్య ఇత్యర్థః. దురాసదశ్చ వాలివధకుపితానాం ప్రతీకారాయ సన్నిధాన మపి గంతు మశక్య ఇత్యర్థః. దురాసదశ్చ బాహ్య కుదృష్టిభి ర్వ్యాఖ్యాభాసై రప్రకంప్యవైభవ ఇత్యర్థః. ఏవ మప్ర

౧౩॥. *ఓ రామా! నీవు(అప్రమేయుఁడవు)ప్రత్యక్షాదిప్రమాణముల కూహింప శక్యము గానివాఁడవును, దురాసదుఁడవును, ఇంద్రియజయముఁ గలవాఁడవును, ధార్మికశ్రేష్ఠుఁడవును, ఎడతెగనికీర్తిగలవాఁడవును, యుక్తాయుక్తవివేకము గలవాఁడవును, భూమితో సమానమగు నోర్పుగలవాఁడవును, రక్తనేత్రుఁడవును (అగుదువు).

---

* 'నీవు'—అనఁగాఁ జెప్పఁబోవు కల్యాణగుణముల కనుగుణమైన యసామాన్య ధర్మములు కలవాఁడవు. 'అప్రమేయుఁడవు'— ప్రత్యక్షగమ్యుఁడ వయ్యును మనస్సునకు భావింప శక్యముకాని స్వభావముకలవాఁడవు; 'నీ వప్రమేయుఁడవు'–శరచాపముల ధరించిన వాఁడవయ్యు శంఖచక్రగదాధరుఁడవు; సాధనసంపత్తిలేనివాఁ వయ్యు ప్రతాపాతిశయముచే నంతులేని సాధనసంపత్తి గలవానివలెఁ దెలియ రానివాఁడ వగుచున్నావని యర్థము. "ఇట్లంతఃకరణమునకుఁ బొంద రానివాఁడవైనను . బాహ్యేంద్రియములకుఁ గోచరంతువా? కావు అని చెప్పుచున్నాఁడు, 'దురాసదుఁడు' అని. ఇఁక నేరీతిచేఁ దరిఁజేరఁదగుదువు? కా వని భావము. మహాజను లే మార్గము వెంట నరుగుదురో యదియే మార్గము." ఇట్లు చెల్పఁబడిన మార్గము విడిచి, మాఱుదారులఁ దొట్రుపడువానికి దురాసదుఁడవు "(చేరరాని వాఁడవు)" 'దురాసదుఁడు' అనుచో 'షద్ ల్ఌ' అనునది విడిపోవుట యందు, గమనమందు, నాశనము చేయుటయందు వర్తించును' అని ధాతుపాఠమందుఁ జెప్పఁబడిన మూఁడర్థములఁ బట్టియు నిట నర్థ సమన్వయము చేయఁబడుచున్నది. నిత్యుఁ డగుటవలన విడిపోనివాఁ డును, (సర్వ)విభుఁ డగుటవలనఁ జలింపరానివాఁడు, నిత్యానందుఁ డగుటవలన నంత మొనర్చుటకు శక్యము కానివాఁడు అనియర్థము. దురాసదుఁడు. వాలివధచేఁ గోపించినవారు ప్రతీకార మొనర్ప వలెనన్న, దగ్గరగానైనఁ జేరుటకు శక్యము కానివాఁడు అనియర్థము. మఱియు, బాహ్యమగు చెడ్డదృష్టి కలవారిచే మాయయుక్తులకుఁ జలింపరాని వైభవము కలవాఁడు.

[1] అహం పత్యా చితాం సాక మారోక్ష్యామి జగత్ప్రభో,
త్రాయస్వైనం శిశుం దీనం మంగదం కరుణానిధే. ౧౮౪

మేయత్వదురాధర్షత్వాభ్యాం సుదృప్తోఽపి న పరరాజ్యపరిగ్రహాలుబ్ధ ఇత్యాహ - జితేంద్రియశ్చ నిస్పృహతయా సుగ్రీవాయ దత్తరాజ్య ఇత్యర్థః. జితేంద్రియశ్చ యః కోఽపి పురుషః కాంచిద్యోషిత మాలక్ష్య నిర్వర్ణయతి, త్వంతు న తథా 'న రామః పరదారాన్వై చక్షుర్భ్యామపి పశ్య' తీత్యుక్తేః. జితేంద్రియశ్చ 'పశ్య త్యచక్షు స్స శృణో త్యకర్ణః అపాణిపాదో జవనో గ్రహీ' తేత్యాద్యుక్తరీత్యా సర్వేంద్రియై ర్వినాపి సర్వం సర్వత్ర సర్వదా జానన్నిత్యర్థః. జితేంద్రియః దుర్గ్రహం మనసాప్యన్యై రింద్రియైరపి దుర్జయై రిత్యుక్తరీత్యా వాఙ్మనసాగోచరః, త్వం జితేంద్రియః త్వమేవ జితేంద్రియః ఏవం విరక్తోఽప్యయ మస్మద్ధింసయా అధార్మిక ఇతి మయా స్థితం; న ధర్మేత్యాహ ఉత్తమధార్మికశ్చ - స్వాశ్రితసంరక్షణార్థమేవంవిధవ్యాపారకారితయా పరమధార్మికః; లోకే స్వార్థకర్మకారీ అధమధార్మికః స్వపరసాధారణకర్మకారీ మధ్యమధార్మికః, పరార్థమేవ ప్రవర్తమాన ఉత్తమధార్మికః, యద్వా ఆర్తసుగ్రీవరక్షణా ద్ధార్మికః; అకృత్యకరణేన నరకిణం వాలినం నిహత్య తస్య పూతత్వకరణా దుత్తమధార్మికః;

1 శివరామాయణే, శ్రీరామచంద్రికభామ్యతేపి.

౧౮౪. ఓ జగత్ప్రభూ! నేను నాథ ర్తతోఁగూడ చితి నెక్కెదను (సహగమనముఁ జేసెద ననుట) దయానిధీ! యీ దీనుఁడగు నా యీబిడ్డను, అంగదునిఁ గాపాడుము.

ఇట్లు 'అప్రమేయత్వము' 'దురాధర్షత్వము' అనువానిచే మిగుల గర్వించియున్నవాఁడయ్యు, శత్రురాజ్య సమాక్రమణమం దాశ గలవాఁడు కాఁడని చెప్పుచున్నది, 'జితేంద్రియుఁడవు' అని. ఏకోరికలు లేని వాఁడ వగుటచేతనే సుగ్రీవునకు రాజ్యదాన మొనర్చినవాఁడ వనుట. "జితేంద్రియుఁడు" ఏపురుషుఁడైన నొక కాంతను జూచి తమింగొనును; 'నీ వట్లుకాదు "రాముఁడు పరభార్యలను గన్నెత్తియైనఁజూడఁడు అనుమాటవలన. మఱియు నేత్రములేనివాఁడయ్యుం జూచును, చెవులు లేనివాఁడయ్యు వినును, చేతులు కాళ్లు లేనివాఁడయ్యు నడచును, గ్రహించును అని చెప్పఁబడినరీతిచే నే యింద్రియము లేకున్నను సర్వము నంతట నన్నియెడల నెఱుంగువాఁడవని యర్థము. 'జితేంద్రియుఁడు' అనఁగా "మనసుచేఁగాని దుర్జయములగు నింద్రియములచేఁగాని గ్రహింప శక్యము కానివాఁడు" అని చెప్పఁబడిన రీతిగా వాఙ్మనస్సులకు గోచరము కాఁడనుట. 'నీవు జితేంద్రియుఁడవు' అనుచో 'నీవే జితేంద్రియుఁడ వనుట. ఇట్లు విరక్తుఁడయ్యు నతఁడు (రాముఁడు) నన్ను హింసించుటచే నధార్మికుఁడు అని నాభావమా ? యన్నచో నట్లుగాదని చెప్పుచున్నది. "ఉత్తమధార్మికశ్చ" అని. త న్నాశ్రయించినవారి రక్షించుటకొఱకిందులకు వీలగుపని యొనర్చువాఁడ వగుటచే పరమధార్మికుఁడ వనుట. లోకమునఁ దన పనిమాత్రము నిర్వహించుకొనువాఁడధమధార్మికుఁడు. తన పనిని, బయలపనినిగూడ చక్కఁబఱుపఁ జూచువాఁడు మధ్యమధార్మికుఁడు: ఇతరునికొఱకే పాటుపడువాఁడుత్తమధార్మికుఁడు. (తమ కార్యంబు పరిత్యజించియు పరార్థప్రాపకు లస్సజ్జనుల్, తమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ ఇత్యాది భర్తృహరివాక్యము నిటఁ గూర్చుకొనునది). కాక ఆర్తుఁడగు సుగ్రీవుని రక్షించుటవలన ధార్మికుఁడు. దోషము లొనర్చుటచే

ఇతి విజ్ఞాపితవతీం తారాం కరుణ మబ్రవీత్. ౧౫

పరిచ్ఛన్నవేధితయా నిరపరాధవధేన చ కథ మస్య ధార్మికత్వ మిత్యాశంక్యాహ అక్షయ్యకీర్తిశ్చ- ఆశ్రితాపరాధితయా తిర్యక్షు మృగయాన్యాయేన పరాఙ్ముఖవధ స్యాదోషత్వాత్తిర్యగ్భి రాభిముఖ్యేన యుద్ధకరణస్య సార్వభౌమస్యానుచితత్వాచ్చ తవ కీర్తి ర్నదూషయితుం శక్యేత్యర్థః. విచక్షణశ్చ- దూరదృష్టితయా యుక్తాయుక్తవిచారపూర్వకం సర్వకార్యకృత్. అతఏవహి నిరపరాధో మాభూ దితి కదాచి ద్వాలినః సుగ్రీవం పరాభవం ప్రాపితవాన్; లక్ష్యనై పరీత్యపరిహారాయ గజపుష్పీం ధారితవాన్. ఏవం శత్రుహర్తాఽపి సపుత్రపౌత్రం సామాత్యం సమంత్రిజ్ఞాతిబాంధవం హత్వే త్యుక్తరీత్యా అంగదాదిష్వకించిత్కరతయా ప్రశస్తక్షమావానసీత్యాహ- క్షితిక్షమావాన్ క్షమయా పృథివీసమ ఇత్యుక్తరీత్యా పంచాశత్కోటివిస్తీర్ణాయాః పృథివ్యా యావతీ క్షమా తావతీ తవైకస్యాస్తీతి భావః. క్షతజోపమాక్షః- వాలివిషయే కోపాతిశయే నాద్యాపి శోణీకృతనయనోపి తదీయేషు క్షమావాన్; యద్వా రక్తాస్యనేత్రపాణిః 'త్రితామ్రః' ఇత్యాదిసాముద్రికోక్తరీత్యా రక్తాంతనేత్రః 'రామో రక్తాంతలోచన' ఇతి వ్యుక్తేః ఇత్యాది.

౧౫. ఇట్లు విజ్ఞాపన సేయుచున్న తారతో (రాముఁడు) కరుణతో నిట్లనియె.

నరకలోకమున కేగవలసినవారిని జంపి, వాలిని బవిత్రవంతునిగా నొనర్చుటవలన నుత్తమధార్మికుఁడు. చాటునుండి నిరపరాధుని జంపుటవలన నీతనికి ధార్మికత్వ మెట్లు కలుగునని శంకించి చెప్పుచున్నది. 'అంతులేని కీర్తికలవాఁడవు' అని. త న్నాశ్రయించినవారియెడ నపరాధ మొనర్చుట చేతను, బశుపక్ష్యాదులను వేటరీతిచే వెనుదిరిగియున్న వానినైనను జంపుట దోసము కాకపోవుటవలనను, పశుపక్ష్యాదులతో నెదుటనిల్చి పోరుసల్పుట సార్వభౌమున కుచితము కాకపోవుటవలనను నీ కీర్తి, పై కారణముల చే దూషింపఁబడ వీలులేదని యర్థము.

'విచక్షణుఁడు' యుక్తాయుక్తములను దూరదృష్టికలవాఁడగుటచే విమర్శించి యన్నికార్యముల నెరవేర్చువాఁడు. అందువలననే నిరపరాధుఁడా సాపరాధుఁడా యని విమర్శించుటకొఱకుఁ దొలుత వాలియెడ నపరాధము నెఱుంగుటకే సుగ్రీవుని పరాభవింపఁజేసెను. పెట్టినగురికి భంగము రాకుండుటకే గజపుష్పమాలను ధరింపఁజేసెను. ఇట్లు శత్రుసంహారకుఁడైనను, "పుత్రులు, మనుమలు, మంత్రులు, అమాత్యులు, జ్ఞాతులు, బంధువులు మొదలగువా రందఱితోఁ జంపి" అని చెప్పినరీతిగాఁగాక, అంగదాదులయందెట్టి నేరముం గనఁబడమి వారియెడల నత్యుత్తమమగు నోర్పుకలవాఁడవైతి. వని చెప్పుచున్నది. (తార) 'క్షితిక్షమావాన్' – 'భూదేవితో సమానమగు నోరిమికలవాఁడు' అని ఓరిమిచేఁ బుడమింబోలువాఁడు, అని చెప్పినరీతిగా నేఁబదికోట్ల యోజనములు విస్తీర్ణము గల భూమి కెంత యోర్పు గలదో, అదంతయు నీయొక్కనికే గలదని భావము. 'రక్తనయనుఁడు' వాలియెడఁ గలిగిన క్రోధాతిశయముచే నిప్పటికిని నెఱ్ఱవడిన నేత్రములుకలవాఁడయ్యును, వారిబంధుగుల (మగు మా) యెడ నోరిమియే వహించియున్నాఁడవనుట; లేక ఎఱ్ఱని ముఖము, నేత్రములు, హస్తములుకలవాఁడు 'త్రితామ్ర' యనునిట్టి సాముద్రికశాస్త్రమునఁ జెప్పఁబడినరీతిచే 'రక్తాంతనేత్రుఁడు – రాముఁడు కెంపు గదియు నేత్రాంతములు కలవాఁడు' అని కలదుకదా!

న వానరాణాం ధర్మోఽయం చితాం నారోహ సుందరి,
చితారోహం న కుర్వంతి శిశుమత్యో నరేష్వపి. ౧౬

అస్మాకం మాతరో నైవ చితా మారురుహు స్తతః,
అప్రౌఢశిశుకా త్వం హి న నరీ కింతు వానరీ. ౧౭
శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మా త్స్వనుష్ఠితాత్,
యది కుర్యా స్తథా కర్మ స్వాత్మహంత్రీ భవిష్యసి. ౧౮

శ్రీరామోదిత మాకర్ణ్య పునః ప్రోవాచ సా తదా,
[1]రామ! మాం జహి బాణేన యేన వాలీ హత స్త్వయా. ౧౯
గచ్ఛామి పతిసాలోక్యం పతి ర్మా మభికాంక్షతే,
స్వర్గేఽపి న సుఖం తస్య మాం వినా రఘునందన. ౨౦

పత్నీవియోగజం దుఃఖ మనుభూతం త్వయాఽనఘ,
వాలినే మాం ప్రయచ్ఛాశు పత్నీదానఫలం లభేః. ౨౧

ఇత్యేవం విలపంతీం తాం తారాం రామో మహామనాః,
సాంత్వయామాస దయయా తత్త్వజ్ఞానోపదేశతః. ౨౨
కిం భీరు! శోచసే వ్యర్థం శోకస్యావిషయం పతిం,
పతి స్తవాయం దేహో వా జీవో వా వద తత్త్వతః. ౨౩

1 అధ్యాత్మరా: సర్గ 3.

౧౬. ఓ సుందరీ! ఇది (సహగమనము) వానరధర్మము గాదు. నీవు చితి నెక్కవలదు. మనుజులందును సంతానవతులగు స్త్రీలు సహగమనము సేయరు.

౧౭-౧౮. మాతల్లులు సహగమనముఁ జేయలేదు. నీవు చిరుతప్రాయముఁడగు కుమారుఁడు గలదానవు. నీవు వానరస్త్రీవిగాని మనుష్యస్త్రీవికావు. గుణలోపమున్నను తనకు విహితమైన ధర్మము, చక్కగా నిర్వర్తింపఁబడిన పరధర్మముకంటె శ్రేయస్కరమైనదే యగును. అట్లుగాక యిప్పుడా పరధర్మము నాచరింతువా? ఆత్మద్రోహముఁ జేసికొన్నదానవు కాఁగలవు.

౧౯-౨౦. ఇట్లు శ్రీరాముఁడు చెప్పినది విని, అయ్యెడ తార మఱల నిట్లు పలికెను: రామచంద్రా! ఏబాణముచే వాలి నీచేఁ జంపఁబడెనో దానిచేతనే నన్నును జంపుము. (అట్లైన) నేనును నాభర్తతో సాలోక్యమును బొందెదను. నాభర్త నాకొఱ కెదురుచూచుండును. రఘుకుమారా! నన్ను విడచి యాతనికి స్వర్గమునఁగూడ సుఖముండదు.

౨౧. ఓ! అనఘుఁడా! భార్యావియోగమువలని దుఃఖము నీవు ననుభవించుచున్నావు. (కనుక) నన్ను వేవేగ వాలి కొసంగుము. (అందుచే) నీకుఁ బత్నీదానఫలము లభింపఁగలదు.

౨౨. ఈరీతిగా విలపించుచున్న తార నుదారాశయుఁడగు రాముఁడు దయచేఁ దత్త్వజ్ఞానోపదేశ మొనర్చి యోదార్చెను.

౨౩. ఓ భయస్వభావురాలా! ఏల శోకింపరాని నీభర్తనుగూర్చి, వ్యర్థముగా శోకింతువు? నీభర్త దేహమా? జీవుఁడా? వివరముగాఁ జెప్పుము.

పంచాత్మకో జడో దేహ స్త్వఙ్మాంసరుధిరాస్థిమాన్,
కాలకర్మగుణోత్పన్నః సోఽప్యాస్తేఽద్యాపి తే పురః. ౨౪

మన్యసే జీవ మాత్మానం జీవ స్తర్హి నిరామయః,
న జాయతే న మ్రియతే న తిష్ఠతి న గచ్ఛతి. ౨౫

న స్త్రీ పుమా న్వా షండో వా జీవ స్సర్వగతోఽవ్యయః,
ఏక ఏవాద్వితీయోఽయ మాకాశవ దలేపకః. ౨౬

నిత్యో జ్ఞానమయ శ్శుద్ధ స్స కథం శోక మర్హతి. ౨౭

తారోవాచ:—
దేహోఽచిత్కాష్ఠవద్రామ జీవో నిత్య శ్చిదాత్మకః,
సుఖదుఃఖాదిసంబంధః కస్య స్యా ద్రామ మే వద. ౨౮

శ్రీరామ ఉవాచ:—
* అహంకారాదిసంబంధో యావద్దేహేంద్రియై స్సహ,
సంసార స్తావదేవ స్యా దాత్మన స్త్వవివేకినః. ౨౯

---

*వ్యా:—అథాఽత్ర జీవస్య పిత్రాదివ్యవహారవివరణ ముచ్యతే. తథాహి-జీవప్రాణధారణే ఇత్యుక్తరీత్యా సూత్ర వ న్మాలికాయాం మణయ ఇవ ఇంద్రియాణి ధారితవాన్ జీవః స ఏవ ప్రాణాఖ్య ఇత్యర్థః. అస్మిన్నర్థే ఛాందోగ్యోపనిషది సప్తమప్రపాఠకే ౧౫ఖండే ౨-౩మంత్రయో రుక్తార్థసంగ్రహః- యః కశ్చి త్పిత్రాదీనా మన్యతమం యది త మివ త్వంకారాది యుక్తం ప్రత్యాహ తదైనం పార్శ్వస్థా ఆహు ర్వివేకినో

౨౪. దేహమే యందువా—పంచభూతాత్మకమై చర్మము మాంసము రక్తము ఎముకలు కలిగినదేహము జడము. ఆదేహము కాలము కర్మము గుణము వీనివలనఁ బుట్టి యిప్పుడును నీయెదుటనే యున్నది.

౨౫-౨౭. కాక ఆత్మను జీవునిగాఁ దలఁపోయుదువా? (అట్లైన) జీవుఁడు నిరామయుఁడు, పుట్టఁడు, గిట్టఁడు, నిలువఁడు, నడువఁడు, స్త్రీగాఁడు, పురుషుఁడుగాఁడు, నపుంసకుఁడు గాఁడు. జీవుఁడు సర్వగతుఁడు, అవ్యయుఁడు, ఒక్కఁడు, అద్వితీయుఁడు, ఆకాశమట్లే వికారము లంటనివాఁడు (నిత్యపరిశుద్ధుఁడనుట), నిత్యుఁడు, జ్ఞానమయుఁడు, శుద్ధుఁడు. అట్టివాఁడు శోకింప నర్హుఁడెట్లగును?

నా విని తార యిట్లనియె:—

౨౮. రామచంద్రా! దేహము చిద్రూపముగాదు; కట్టెవంటిది. జీవుఁడు నిత్యుఁడు, చిదాత్మకుఁడు, సుఖదుఃఖములసంబంధము దేనిదో నాకుఁ దెలుపుము.

“శ్రీరాముఁ డిట్లనియె:—

౨౯. *అవివేకి యగువానికి దేహేంద్రియములతో నహంకార మమకార సంబంధ మెంతవఱకుండునో, అంతవఱకు సంసార ముండును.

---

* ఇచట జీవునకు తల్లి, తండ్రి మొదలగు వ్యవహార మెట్లు కలిగెనో వివరింపఁబడుచున్నది. ‘జీవ’ అను ధాతువు ‘ప్రాణమును ధరించుట’ యనునర్థమున వర్తించును అన్నరీతిచే, మాలిక యందు సూత్రము మణులం ధరించియున్నట్లు, ఇంద్రియముల ధరించియుండునది జీవుఁడు. అదే ‘ప్రాణము’ అని పేరుగలది యనియర్థము. ఈవిషయములో ఛాందోగ్యోపనిషత్తునందు సప్తమప్రపాఠకమునం దున్నైదవఖండమున (ఖం. ౧౫) రెండు మూఁడు మంత్రములందుఁ జెప్పఁబడిన యంశమునకు సంగ్రహ మేమనఁ: ఎవ్వఁడేని తండ్రి మొదలగు వారిలో నొక్కని ‘నీవు నీ’వని పిలుచునేని, అయ్యెడఁ

మిథ్యారోపితసంసారో న స్వయం వినివర్తతే,
విషయాన్ ధ్యాయమానస్య స్వప్నే మిథ్యాగమో యథా. ౨౯

అనాద్యవిద్యాసంబంధాత్ తత్కార్యాహంకృతేస్తథా,
సంసారోఽపార్థకోఽపి స్యాద్ రాగద్వేషాదిసంకులః. ౩౦

మన ఏవ హి సంసారో బంధశ్చైవ మనశ్శుభే,
ఆత్మా మనస్సమానత్వమేత్య తద్గతబంధభాక్. ౩౧

యథా విశుద్ధస్ఫటికోఽలక్తకాదిసమీపగః,
తత్తద్వర్ణయుగాభాతి వస్తుతో నాస్తి రంజనమ్. ౩౨
బుద్ధీంద్రియాదిసామీప్యాదాత్మనస్సంసృతిర్బలాత్. ౩౩
ఏవం కర్మవశాజ్జీవో భ్రమత్యాభూతసంప్లవమ్. ౩౩

'ధిగస్తు త్వాం పితృహంతే'త్యాది. అద్వైనాంస్తు యుక్తదేహాన్యద్యపి శూలేన వ్యత్యస్య సందహేత్ నవైనం బ్రూయుః పితృహేతి. తస్మాత్పితృభ్రాతృభర్త్రాదినా వ్యవహ్రియమాణః ప్రాణ ఏవేతి స్పష్టమ్- ఇతి.

౨౯. కలలో నసత్యములగు విషయముల ధ్యానించువానికి ఆ భ్రాంతి స్వయముగా నెట్లు మరలదో, అట్లే విషయాసక్తుఁడగువానికి, మిథ్యారోపితంబగు సంసారము తనంతట నివృత్తి కానేరదు.

౩౦. అనాదినుండి ప్రసరించిన యవిద్యాసంబంధము వలనను, అవిద్యాకార్యమగు నహంకారాదులవలనను, రాగద్వేషాది సంకుల మగుట వలనను సంసారము వ్యర్థమైనదే యగును.

౩౧. ఓ శుభురాలా! మనస్సే సంసారరూపము; బంధము నదియే. (కాన ఆత్మ యిట్టిమనస్సుతో సామ్య మొంది, మనోగతములను(సంకల్పాది) బంధములఁ బొందును.

౩౨-౩౩. నిర్మలమగు స్ఫటికము లత్తుక మొదలగువానిదగ్గర నున్నప్పు డెట్లాయావస్తువుల రంగులఁగలసి ప్రకాశించునో, స్వతస్సిద్ధముగా దానికి (స్ఫటికమునకు)ఎఱుపు మొదలగు రంగులు లేవో, అట్లే బుద్ధి, ఇంద్రియములు మొదలగువాని సామీప్యమువలన ఆత్మకు బలాత్కారముగా సంసారసంబంధము వచ్చునేగాని యిది వాస్తవము గానేరదు. ఇట్లు కర్మవశంబున జీవుఁడు ప్రళయమువరకుఁ (జన్మలలోఁ) దిరుగాడును.

బ్రికనున్న వివేకవంతు లాతని 'ఛీ! పితృహంతకుఁడవగు నిన్నుం గూర్చి నింద యగుఁగాక' యని యీరీతిగా నిందింతురు. పిమ్మట వారు దేహములఁ జాలించినంత, శూలములు గ్రుచ్చి, దహించినను, ఆదహించుపుత్రుని "పితృహంతకుఁడా! "యని పిలువరు. కనుక తండ్రి, యన్న, భర్త యని యీరీతిగా వ్యవహరింపఁబడునది ప్రాణమే యనుట స్పష్టము" (ప్రాణము వానివెంటనే యీవ్యవహార మంతరించుననుట) అని.

సర్వోపసంహృతౌ జీవో వాసనాభి స్స్వకర్మభిః,
అనాద్యవిద్యావశగ స్తిష్ఠ త్యభినివేశతః. ౩౪½

సృష్టికాలే పునః పూర్వవాసనామానసై స్సహ,
జాయతే పునరప్యేవం ఘటీయంత్ర మివావశః. ౩౫½

యదా పుణ్యవిశేషేణ లభతే సంగతిం సతాం
మద్భక్తానాం సుశాంతానాం తదా మద్విషయా మతిః. ౩౬½
మత్కథాశ్రవణే శ్రద్ధా దుర్లభా జాయతే తతః,
తత స్స్వరూపవిజ్ఞాన మనాయాసేన జాయతే. ౩౭½
జ్ఞాత్వా సద్యో భవే న్ముక్త స్సత్యమేవ మయోదితమ్. ౩౮
త్వమ ప్యేత న్మయా ప్రోక్త మాలోచయ విశుద్ధధీః,
న స్పృశ్యసే దుఃఖజాలైః కర్మబంధా ద్విమోక్ష్యసే. ౩౯
పూర్వజన్మని తే సుభ్రు శ్రుతా మద్భక్తి రుత్తమా,
అత స్తవ విమోక్షాయ రూపం మే దర్శితం శుభే. ౪౦
ధ్యాత్వా మద్రూప మనిశ మాలోచయ మయోదితమ్. ౪౦½
శ్రీరామేణోదితం సర్వం శ్రుత్వా తారాఽతివిస్మితా. ౪౧
దేహాభిమానజం శోకం త్యక్త్వా నత్వా రఘూత్తమం,
ఆత్మానుభవసంతుష్టా జీవన్ముక్తా బభూవ హ. ౪౨

సుగ్రీవోఽపి చ త చ్ఛ్రుత్వా స్వస్థచిత్తోఽభవ త్తదా,
తత స్సుగ్రీవ మాహేదం రామో వానరపుంగవమ్. ౪౩

౩౪½. సర్వప్రపంచ ప్రళయకాలమున జీవుఁడు, వాసనారూపములగు తన కర్మలచే ననాదియగు అవిద్యకు లోఁబడినవాఁడై, తిరుగ జన్మకొఱ కెదురుచూచుచు నుండును.

౩౫½. మరల సృష్టిసమయమున, పూర్వవాసనలతోఁగూడిన మనస్సుతోఁగూడ నస్వతంత్రుఁడై ఘటీయంత్రమట్లు తిరిగి జన్మముఁ బొందుచున్నాఁడు (ఘటికాయంత్రమున కెట్లు విరామము లేని పరిభ్రమణము కల్గుచుండునో, కర్మవాసనావాసితుఁడగు జీవునకును జననమరణరూపమగు పరిభ్రమణము తప్పక కల్గుననుట)

౩౬½. ఎపుడు పుణ్యవిశేషముచే నాభక్తులును సుశాంతులును నగు సత్పురుషుల మైత్రి లభించునో అప్పుడు నాపై మనస్సు నిలుచును.

౩౭½-౩౮. అటుపై నా కథల వినుటయందు దుర్లభమగు శ్రద్ధ లభించును. పిమ్మట నాత్మస్వరూప విజ్ఞానము ననాయాసముగా కల్గును. అది తెలిసికొని యపుడే ముక్తుఁ డగును. నా చెప్పిన యంశము నిజమే.

౩౯. ఓతారా! పరిశుద్ధమైన బుద్ధితో నీవును నాచెప్పినయంశము నాలోచింపుము. దుఃఖపటలముచే స్పృశింపఁబడవు. కర్మబంధమునుండి విడివడుదువు.

౪౦-౪౦½ ఓసుందరీ! పూర్వజన్మమందు నాయెడ నీయుత్తమభక్తి నెఱపితివి; ఇందువలన మోక్షముకొఱకు నారూపము చూపఁబడినది. నారూపము నెల్లప్పుడును ధ్యానించుచు నా చెప్పిన యంశమునే తలపోయుచుండుము.

౪౧-౪౨ శ్రీరాముఁడు చెప్పిన దంతయు విని, తార మిక్కిలియాశ్చర్యపడి, దేహాభిమానమువలనఁ బుట్టినశోకమును విడిచి రఘునాయకునకు నమస్కరించి, ఆత్మానుభవమువలన సంతోషించినదై జీవన్ముక్తురాలయ్యెను.

౪౩. సుగ్రీవుఁడు నది విని యప్పుడ స్వస్థచిత్తుఁ డయ్యెను. పిమ్మట వానరాధిపుండగు సుగ్రీవునితో శ్రీరామచంద్రుఁ డిట్లనియె.

భ్రాతు ర్జ్యేష్ఠస్య పుత్రేణ యద్యుక్తం సాంపరాయికం,
కురు సర్వం యథాన్యాయం సంస్కారాది మమాజ్ఞయా. ౪౪

తథేతి బలిభి ర్ముఖ్యై ర్వానరైః పరిణీయ తమ్,
వాలినం పుష్పకే క్షిప్త్వా సర్వరాజోపచారకైః. ౪౫
[1] విశ్రాణయ న్న రత్నాని వివిధాని బహూన్యపి,
[2] భేరీదుందుభినిర్ఘోషై ర్బ్రాహ్మణై ర్మంత్రిభి స్సహ. ౪౬
యూథపై ర్వానరైః పౌరై స్తారయా చాంగదేన చ. ౪౬½

గత్వా చకార తత్సర్వం యథాశాస్త్రం ప్రయత్నతః. ౪౭
స్నాత్వా జగామ రామస్య సమీపం మంత్రిభి స్తదా. ౪౭½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
షష్ఠ స్సర్గః.

సప్తమ స్సర్గః.

[3]తత శ్శోకాభిసంతప్తం సుగ్రీవం క్లిన్నవాససం,
శాఖామృగమహామాత్యాః పరివా ర్యోపతస్థిరే. ౧

[4]నత్వా రామస్య చరణౌ సుగ్రీవః ప్రాహ హృష్టధీః,
రాజ్యం ప్రశాధి రాజేంద్ర! వానరాణాం సమృద్ధిమత్.
దాసోఽహం తే పాదపద్మం సేవే లక్ష్మణవ చ్చిరమ్. ౨½

---

1 వాల్మీకి. రా: సర్గ ౨౫. 2 అధ్యాత్మరా: సర్గ 3.
3 వాల్మీకిరా: సర్గ ౨౬. 4. అధ్యాత్మరా: సర్గ 3.

౪౪. సుగ్రీవా! నీయన్నకుఁ గుమారుఁడగు నంగదునితోఁ గలిసి మీ కపికుల సంప్రదాయము ననుసరించి, సర్వము న్యాయమునుదప్పక నా యానచొప్పున ప్రేతసంస్కారముల నాచరింపుము.

౪౫-౪౬½. అట్లేయని సుగ్రీవుఁడు బలవంతులగు వానరులచే (వాలిశరీరము) వాని నెత్తి పుష్పకమున నుంచి, సర్వవిధరాజోపచారములచే వివిధములగు, ననేకములగు రత్నములను దానము చేయుచు భేరీదుందుభి ఘోషములతో, మంత్రులతో, సేనాధిపతులతో, బ్రాహ్మణులతో, పౌరులతో, తారతో, నంగదునితోఁ గూడి వెళ్ళి యథాశాస్త్రముగా, సప్రయత్నముగా నన్నకుఁ జేయవలసిన సంస్కారములఁ జేసెను.

౪౭. పిమ్మట సుగ్రీవుఁడు స్నానముఁజేసి మంత్రులతోఁ గూడ శ్రీరామ సన్నిధి కరిగెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమున కిష్కింధాకాండమందు
ఆఱవసర్గము.

ఏడవసర్గము.

౧. అంతట, శోకముచే మిగుల తపించుచున్నట్టియు, నలిగిపోయిన వస్త్రములఁ దాల్చియున్నట్టియు సుగ్రీవుని గపికులప్రధానమంత్రులు జుట్టుకొని (దర్శింప) నరుదెంచిరి.

౨½. సుగ్రీవుఁడు సంతుష్టాత్ముఁడై శ్రీరామచంద్రచరణములకు మ్రొక్కి ఓరాజేంద్రా! సర్వసమృద్ధులతోఁ దులతూఁగు నీ వానరులరాజ్యము నీవు పాలింపుము. నేను నీకు దాసుఁడను. లక్ష్మణునియట్లే వేళ నీచరణసరసిజముల సేవించెదను.

ఇత్యుక్తో రాఘవః ప్రాహ సుగ్రీవం సస్మితం వచః. ౩

త్వమేవాహం న సందేహ శ్శీఘ్రం గచ్ఛ మమాజ్ఞయా,

పురరాజ్యాధిపత్యే త్వం స్వమాత్మాన మభిషేచయ. ౪

నగరం న ప్రవేక్ష్యామి చతుర్దశ సమా స్సఖే!,

ఆగమిష్యతి మే భ్రాతా లక్ష్మణః పత్తనం తవ. ౫

[1]ఇమ మప్యంగదం వీర! యౌవరాజ్యేఽభిషేచయ,

జ్యేష్ఠస్య సను శ్శో జ్యేష్ఠ స్సదృశో విక్రమేణ తే.

అంగదోఽయ మదీనాత్మా యౌవరాజ్యస్య భాజనమ్. ౬౺

*పూర్వోఽయం వార్షికో మాస శ్శ్రావణ స్సలిలాగమః,

ప్రవృత్తా స్సౌమ్య చత్వారో మాసా వార్షికసంజ్ఞకాః. ౭౺

నాఽయ ముద్యోగసమయః ప్రవిశ త్వం పురీం శుభామ్. ౮

*వ్యా:—అస్త్వభిషేకః, సీతాన్వేషణరావణవధాదికం ప్రత్యుద్యోగః క్రియతా మిత్యాశంక్యాహ-పూర్వ ఇత్యాది. పూర్వఃవర్షర్త్వపేక్షయా ప్రథమః, వర్షాః=వర్షర్తుః, తత్ర భవో వార్షికః. 'ద్వౌ ద్వౌ మాఘాదిమాసౌ స్యా దృతు' రితి శ్రావణ భాద్రపదౌ వర్షర్తుః. తదేకదేశత్వా చ్ఛ్రావణో వార్షిక ఇత్యుచ్యతే వార్షికసంజ్ఞకా శ్చత్వారో మాసా ఇతి.ఆశ్వ

1 వాల్మీకి రా: ౨౬ స.

ఆన విని శ్రీరాముఁడు చిఱునవ్వుతోఁ సుగ్రీవునితో నిట్లనియె.

౩. నీవే నేను. మన కిర్వురకు నెట్టిభేదములేదు. నీవు రాజ వగుట నే

౪. నయినట్లే యనుట.) సంశయము లేదు. నాయానచే వేగముగా నరు గుము. పురమునకును, రాజ్యమునకు నధిపతివిగ నీవు పట్టాభిషేకము గావించుకొనుము.

౫. మిత్రమా! నేను బదునాల్గుసంవత్సరములు పూర్తియగుదనుక నగరమునఁ బ్రవేశింపను. నీపట్టణమునకు మాతమ్ముఁడు, లక్ష్మణుఁడు రాఁగలఁడు.

౬౺. ఓవీరుఁడా! ఈయంగదుని యౌవరాజ్యమునం దభిషిక్తు నొనర్పుము. ఆతఁడు నీయన్నకుఁ బెద్దకుమారుఁడు. పరాక్రమముచే నీకుఁ దుల్యుఁడు. ఉదారభావుఁడగు నీతఁడు యౌవరాజ్యమున కర్హుఁడు.

౭౺-౮*. వర్షర్తువునందు మొదటిదగు శ్రావణమాసమిప్పుడు(నడచుచున్నది). వార్షికములుగా గణింపఁబడుచు నాల్గుమాసములు ప్రవర్తిల్లును. ఇది యుద్ధయాత్రకు సమయము కాదు. నీవు శుభప్రదమగు నీపురము నకుం జనుము.

* పట్టాభిషేక మగునుగాక! సీతను వెదకుట, రావణుం బరిమార్చుట మొదలగువానింగూర్చి ప్రయత్నము సేయనగును గాదా? యని యాశంకించుకొని చెప్పుచున్నాఁడు. 'వర్షర్తువునందు మొదటిదగు' అని. 'మొదటిది' యనఁగా వర్షర్తువునుబట్టి మొదటిది (శ్రావణము). వర్షాఃవర్షర్తువు. అందుండునది వార్షికము. రెండురెండేసిమాసములు చైత్రాదికము లొాక ఋతువు (అగును) అనుటచే శ్రావణ భాద్రపదములు వర్షర్తువు. అందొకభాగము కనుక శ్రావణము 'వార్షిక'ము అనిచెప్పఁబడుచున్నది. 'వార్షికములు' అనుపేరుగలవి నాల్గు మాసములు అగుట, ఆశ్వయుజాషాఢములు రెండిఁటిచే వార్షికమాసములు నాలు గని యెఱుఁగునది. ఛత్రిన్యాయమువలన నట్లగును.

అస్మిన్వత్స్యామ్యహం సౌమ్య! పర్వతే సహలక్ష్మణః,
ఇయం గిరిగుహా రమ్యా విశాలా యుక్తమారుతా.
ప్రభూతసలిలా సౌమ్య ప్రభూతకమలోత్పలా. ౯

కార్తికే సమనుప్రాప్తే త్వం రావణవధే యత.
ఏష న స్సమయ స్సౌమ్య! ప్రవిశ త్వం స్వ మాలయం, ౧౦
అభిషిక్త స్స్వరాజ్యే చ సుహృద స్సంప్రహర్షయ. ౧౧

ఇతి రామాభ్యనుజ్ఞాత స్సుగ్రీవో వానరాధిపః,
ప్రవివేశ పురీం రమ్యాం కిష్కింధాం వాలిపాలితామ్. ౧౨

తతః ప్రకృతయ స్సర్వా దృష్ట్వా హరిగణేశ్వరం,
అభ్యషించంత సుహృద స్సహస్రాక్ష మివామరాః. ౧౩

యుజాషాఢాభ్యాం చాతుర్మాస్యమితి జ్ఞేయమ్. ఛత్రిన్యాయాత్ వర్షముఖత్వా ద్వర్షానంతరకాలత్వా చ్చత్వారోఽపి యుద్ధయోగ్యా న భవంతీ త్యర్థః. అత ఏవ హ్యుత్తరత్ర ౨౮ సర్గే శ్రీరామేణ వర్షాగమకాలవర్ణనే. శ్లో. నిద్రా శనైః కేశవ మభ్యుపైతి, ద్రుతం నదీ సాగర మభ్యుపై-తీతి. అపి చ-నివృత్త కర్మాయతనో నూనం సంచితసంచయః, ఆషాఢీ మభ్యుపగతో భరతః కోసలాధిప-ఇత్యుక్తిద్వయేన చాషాఢమాస మారభ్య చత్వారో మాసా గణనీయా ఏవేతి సిధ్యతి. తతః శ్లో. కార్తికే

౯. నేను లక్ష్మణునితోఁగూడ నీపర్వతమున నివసింతును. ఓసౌమ్యుఁడా! ఈపర్వతగుహ విశాలమై, యాయాకాలములకుఁ దగినట్లుగా వీఁచుగాలికలదై, సమృద్ధమైనజలముకలిగి, కమలములతోడను గలువపూవులతోడను నిండినదై రమ్యముగా నున్నది.

౧౦-౧౧. సుగ్రీవా! కార్తికమాసమురాఁగానే నీవు రావణ సంహారమునకై ప్రయత్నముసేయుము. అది మనకు సమయము. (కనుక) సౌమ్యుఁడా! నీగృహమును బ్రవేశింపుము. నీరాజ్యమునం దభిషిక్తుఁడవై నీమిత్రులను సంతోషపెట్టుము.

౧౨. ఇట్లు శ్రీరామచంద్రప్రభునిచే ననుజ్ఞాపింపఁబడినవాఁడై, వానరాధిపతియగు సుగ్రీవుఁడు వాలి పాలించినదియు, రమ్యమైనదియు నగు కిష్కింధాపురమును బ్రవేశించెను.

౧౩. అంతట నచటనున్న మిత్రులు మంత్రి సామంత పురోహితాది ప్రకృతులెల్లరు, వానరేశ్వరునిం గని, దేవతలు దేవేంద్రునట్లు రాజ్యాభిషిక్తుం గావించిరి.

(ఛత్రిన్యాయ మనఁగా - ఒక సంఘములో గొడుగువేసికొన్నవారు కొంద రుందురు. గొడుగులు లేనివారును గొంద రందు వెనుకముందుల నడచుచుందురు. అయ్యెడ 'గొడుగులు గలవారు వచ్చుచున్నారు' అని యనుచో నావాక్యార్థ మొక్క గొడుగులు గలవారికే కాక, యవి లేనివారికిఁగూడ సమన్వయించును. అది సామీప్యసంబంధమును బట్టి. అట్లే వార్షికములగు మాసములు ముఖ్యముగా శ్రావణభాద్రపదములయ్యు, వాని వెనుకముందుల నున్న యాషాఢాశ్వయుజములకును వర్తించుట న్యాయసిద్ధమనుట. అందువలన, వర్షములకు ముందును, వర్షములకుఁ దరువాతను గల సమయములగుటవలన నా నాల్గు మాసములును యుద్ధయోగ్యములు గావని యర్థము. కనుకనే ముం దిరువదియెనిమిదవసర్గమున శ్రీరాముఁడు వర్షాగమకాల వర్ణనమున, 'శ్రీహరిని నిద్ర మెల్లన పైకొనుచున్నది. వేగమ నది సముద్రునిఁ బైకొనుచున్నది' అని. మఱియు, సర్వోద్యోగావధినుండి

తత స్తే వానరశ్రేష్ఠం యథాకాలం యథావిధి,
ప్రాసాదశిఖరే రమ్యే చిత్రమాల్యోపశోభితే.
ప్రాఙ్ముఖం వివిధై ర్మంత్రైః స్థాపయిత్వా వరాసనే, ౧౪
నదీనదేభ్య స్సంహృత్య తీర్థేభ్యశ్చ సమంతతః.
ఆహృత్య చ సముద్రేభ్య స్సర్వేభ్యో వానరర్షభాః, ౧౫
శుభై ర్వృషభశృంగైశ్చ కలశై శ్చాపి కాంచనైః.
శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేన చ, ౧౬
గజో గవాక్షో గవయ శ్శరభో గంధమాదనః. ౧౭
మైందశ్చ ద్వివిద శ్చైవ హనుమాన్ జాంబవా న్నళః,
అభ్యషించంత సుగ్రీవం ప్రసన్నేన సుగంధినా. ౧౮
సలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా. ౧౯

సమనుప్రాప్తే త్వం రావణవధే యతేతి శ్రీరామోక్తిశ్చ సంగచ్ఛతే.

అత్ర కైశ్చిత్తు 'పక్షా వై మాసా' ఇతి శ్రుతిపక్షమాశ్రిత్య 'చత్వారో వార్షికా మాసా' ఇత్యత్ర శ్రావణభాద్రపదా ఇత్యుక్తమ్. తన్న, వచనాంతరవిరోధాత్; మనుస్మృతౌ ౭ అధ్యా. ౧౮౨ శ్లో. మార్గశీర్షే శుభే మాసి యాయాద్యాత్రాం మహీపతిః, ఫాల్గునం వాథ చైత్రం వా మాసౌ ప్రతి యథాబల - మితి యాత్రాకాలస్మరణాచ్చ.



తతః ప్రకృతయ స్సర్వా దృష్ట్వా హరిగణేశ్వరం।
అభ్యషించంత సుహృద స్సహస్రాక్ష మివామరాః ॥

గజో గవాక్షో గవయః శరభో గంధమాదనః।
మైందశ్చ ద్వివిదశ్చైవ హనుమాన్ జాంబవా న్నళః ॥

అభ్యషించంత సుగ్రీవం ప్రసన్నేన సుగంధినా।
సలిలేన సహస్రాక్షం వసవో వాసవం యథా ॥.

౧౪-౧౮. ఆవానరు లా కపిశ్రేష్ఠుని (సుగ్రీవుని) యథావిధిగా, శుభసమయమున, సుందరమగు మేడపై, విచిత్రము లగు పూలమాలికలచే నలంకరింపఁబడినదానియందు, శ్రేష్ఠమగు సింహాసనమున వివిధములగు మంత్రములఁ బఠించుచుఁ దూర్పు మొగముగాఁ గూరుచుండఁ జేసి, నదులనుండియు, నదములనుండియు, పవిత్రములగు నన్ని తీర్థములనుండియు, సమస్త సముద్రములనుండియు నుదకమును, వృషభశృంగముల చేతను, బంగారుకలశముల చేతనుగొనివచ్చి, మహర్షులు చెప్పినట్లు శాస్త్రవిహితమగు విధిచే, గజుఁడు, గవయుఁడు, గవాక్షుఁడు, శరభుఁడు, గంధమాదనుఁడు, మైందుఁడు, ద్వివిదుఁడు, హనుమంతుఁడు, జాంబవంతుఁడు, నళుఁడును నిర్మలమును, పరిమళించునదియు నగు నాయుదకముచే, వసువులు సహస్రాక్షుండగు నింద్రున ట్లభిషేకించిరి.

మరలి, కావలసిన సాధనసంపత్తిని బదిలపఱచుకొని, కోసలేశ్వరుఁడగు (మన) భరతుఁ డాషాఢ మాసమును దరియును- అనియు చెప్పిన యీరెండుమాటల చేతను, ఆషాఢమాసము మొదలుకొని, నాల్గు మాసములు లెక్కింపవలసినవే యని సిద్ధించుచున్నది. పిమ్మట "కార్తికమాసము రాఁగానే నీవు రావణసంహారమువిషయమున యత్నింపుము" అన్న శ్రీరామవచనమును సంగత మగును.

ఇటఁ గొందరు 'పక్షా వై మాసాః' మాసములు పక్షములు అను వేద పక్షము నాశ్రయించి 'వార్షికములగు మాసములు నాల్గు' అనునప్పుడు శ్రావణభాద్రపదములు నాల్గుమాసములు (నాల్గుపక్షము లనుట) అని యందురు. అది సరికాదు. ఇతరవచనముల విరోధ ముండుటవలన. కాక, మనుస్మృతియం దేడవ యధ్యాయమున నూట యెనుబదిరెండవ శ్లోకము (శ్లో౧౮౨.) "రాజు మార్గశీర్షమను శుభమాసమున యుద్ధయాత్ర కరుగవలెను. లేక ఫాల్గునమునఁగాని చైత్రమునఁగాని తగిన సైన్యముతో యుద్ధమున కేగవలెను, అను స్మరణమువలనను (నాల్గు మాసము లనుటకు శ్రావణభాద్రపదములే యనునర్థము కూడదనుట).

రామస్య చ వచః కుర్వన్ సుగ్రీవో హరిపుంగవః,
అంగదం సంపరిష్వజ్య యౌవరాజ్యే ఽభ్యషేచయత్. ౧౯

సాధు సాధ్వితి సుగ్రీవం మహాత్మానో ఽభ్యపూజయన్,
రామం చైవ మహాత్మానం లక్ష్మణం చ పునః పునః. ౨౦
[1]అభిషిక్తే తు సుగ్రీవే ప్రవిష్టే వానరే గుహామ్,
ఆజగామ సహ భ్రాత్రా రామః ప్రస్రవణం గిరిమ్. ౨౧

తస్య శైలస్య శిఖరే మహతీ మాయతాం గుహాం,
ప్రత్యగృహ్ణత వాసార్థం రామ స్సౌమిత్రిణా సహ. ౨౨
[2]తత్ర వార్షికదినాని రాఘవో లీలయా మణిగుహాసు
సంచరన్, పక్వమూలఫలభోగతోషితో లక్ష్మణేన సహితో
ఽవస త్సుఖమ్. ౨౩

*వాతమన్న జలపూరిత మేఘా నన్తరా స్తనితవైద్యుతగర్భాన్,
వీక్ష్య విస్మయ మగా ద్గజయూథా న్యద్వ దాహిత
సుకాంచనకక్ష్యాన్. ౨౪

* వ్యా:—వాతమన్న జలపూరితేతి. శ్లోకస్థమేఘవర్ష
గర్జనవిద్యుదింద్రధనురశనానా ముత్పత్తిప్రకారవిచారణే -
యాభి రాదిత్య స్తపతి రశ్మిభి స్తాభిః పర్జన్యో వర్షతీతి- శ్రుత్యు
క్తరీత్యా, ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతఏవ మేఘ
ఇతి శాస్త్రజ్ఞా వదంతి. మేఘాభ్యంతరే య ద్వహ్నిమయం
వ స్త్వస్తి, తదేవాకస్మా న్మేఘా దపరమేఘం ప్రవిశతి తదా

1 వాల్మీకి రా: ౨౭ స. 2 అధ్యాత్మ రా: సర్గ ౪.

౧౯. రామచంద్రుని వచనము ననుసరించుచు కపిశ్రేష్ఠుఁడగుసుగ్రీవుఁడు (వాలిబిడ్డ యగు) నంగదుని గౌఁగిలించుకొని (ప్రేమతో ననుట) యౌవరాజ్యమున నతనికిఁ బట్టాభిషేకముగావించెను.

౨౦. మహాత్ములగువా రందరు (అది చూచి) సుగ్రీవుని బూజించిరి. మహాత్ముఁడగు రాముని, లక్ష్మణుని మాటిమాటికిఁ బూజించిరి.

౨౧. సుగ్రీవుఁడు పట్టాభిషిక్తుండయి యావానరుఁడు గుహాలోఁ బ్రవేశించునంతఁ దమ్మునితోఁగూడ శ్రీరాముఁడు ప్రస్రవణపర్వతమున కరుదెంచెను.

౨౨. ఆపర్వతముశిఖరమున గొప్పవిశాలమైనగుహను శ్రీరాముఁడు లక్ష్మణునితోఁగూడ నివాసమునకుఁగాను గ్రహించెను.

౨౩. రాఘవుఁ డచట, మణియుతములగు నాగుహాలయందు వర్షర్తువునందు విలాసముగా సంచరించుచు, లక్ష్మణునితోఁగూడ, పక్వములైన కందమూలములను, ఫలముల నారగించుచు సంతుష్టుఁడై సుఖముగా నుండెను.

౨౪. *అతఁడు నడుమనడుమ గర్జించుచు, మెఱపులతోఁగూడి, వాయువుచే నడుపఁబడుచున్న, నీటిచే నిండిన మేఘములను జూచి, బంగరు గొలుసులచేఁ గట్టఁబడిన యేనుఁగులగుంపులం జూచిన ట్లాశ్చర్యము నొందెను.

* 'వాతనున్న జలపూరిత' అను శ్లోకమునందుఁగల మేఘము, వర్షము, గర్జనము, మెఱుపు, ఇంద్రధనుస్సు, పిడుగు మొదలగువాని పుట్టుకపద్ధతిని విచారించుటలో "ఏకిరణములచే నాదిత్యుఁడు (సూర్యుఁడు) తపించునో, ఆకిరణములచేత నే పర్జన్యుఁడు(మేఘుఁడు) వర్షించును." అని వేదమునందుఁ జెప్పఁబడినరీతిచే, పొగ, ప్రకాశము, నీరు, వాయువు అనువానికలయికయే మేఘమని శాస్త్రవిదులు పలుకుచున్నారు. మేఘములనడుమ నేయగ్నిమయమగువస్తువు కలదో యదే హఠాత్తుగా నొకమేఘమునుండి మరొక్క మేఘమునఁ బ్రవేశించును. అప్పుడు మెరుపు కలుగుచున్నది." అని యిట్లు మఱొక

నవఘాసం సమాసాద్య హృష్టపుష్టమృగద్విజాః,
ధావంతః పరితో రామం వీక్ష్య విస్ఫారితేక్షణాః. ౨౫
న చలంతి సదా ధ్యాననిష్ఠా ఇవ మునీశ్వరాః. ౨౬

విద్యు దుత్పద్యత ఇతి. ఏవం మేఘాంతరప్రవేశమాత్రేణ గంధకముఖ్యవస్తువ త్ప్రజ్వల న్మహాంతం శబ్దం కరోతి, తదేవ మేఘగర్జన మితి. ప్రతిధ్వనినా కఠోరత్వం తస్య జాయతే, శబ్దగుణకాకాశే వాయో ర్గత్యా ప్రతిధ్వని రుత్పద్యతే. యతో హి యది వాయు రుచ్చై రున్నతభిత్తిపర్వతాదీనా ముపరి నిపతతి తదా ఽసౌ ప్రతిధ్వనిజని ర్భవతీ త్యవగంతవ్యమ్. శ్లో. వృష్టి ర్యదా నిపతతి తత్క్షణాసు చ రశ్మయః, లగంతీనస్య త ద్దృశ్యే ద్ధనురాకృతివ ద్ధ్రువమ్. అనేకవర్ణా బహుధా జాయంతే కణికా స్స్ఫుటమ్, స ఏవేంద్రస్య ధను రిత్యుచ్యతే భువనే జనైః. రవ్యాహృతాఖిలపదార్థసుబాష్పయుక్తవహ్న్యంశలేశనిచయాః ఖగతా స్తఏవ, వాయో ర్వశేన విధుతాః క్వచి దాపతంతి నక్షత్రపాతన మితి ప్రవదం త్యతద్జ్ఞాః. యదా యదా ద్వౌ బలవత్సమీరణౌ పరస్పరం సమ్ముఖవర్తినౌ స్తః, తథాఽథవా సుస్థిరవాయువి స్తరేఽప్యధః పతత్యాశ్వశని స్తత స్తతః. సమ్మూర్ఛితా రవీంద్వోః కిరణాః పవనేన మండలీభూతాః, నానావర్ణాకృతయ స్తన్వభ్రే వ్యోమ్ని పరివేషాః- ఇతి జ్ఞేయమ్.

౨౫-౨౬. లేఁబచ్చికను బొంది, సంతోషించినవియు, బలిసినవియు నగు మృగములు, పక్షులు, రామునిం జూచి యిటు నటు పరువులిడుచు, బాగుగా విప్పారిన నేత్రములు కలవై యెల్లప్పుడు ధ్యాననిష్ఠులగు మహామునులయట్లు కదలించుకయు లేక యుండినవి.

మేఘమునఁ జొరుటచేత నే గంధకముఖ్యమగు వస్తువునట్లు మండి, గొప్పధ్వనిం జేయునదియే మేఘగర్జనము. ప్రతిధ్వనిచే నాగర్జనమునకుఁ గఠోరత్వము గలుగుచున్నది. శబ్దగుణకమగు నాకాశమున వాయువు సంచరించుటచేఁ బ్రతిధ్వని పుట్టుచున్నది. వాయువు నిమ్నోన్నతములుగా నున్న గోడలు, పర్వతములు మొదలగువానిని దాఁకుచో, అప్పుడది ప్రతిధ్వనిని బుట్టించునని తెలియనగును. "ఎప్పుడు వర్షము కురియునో, అప్పుడావర్షకణములయందు కిరణములు పడును. అవి పడుటలో నాదృశ్యము ధనువువలె గోచరించును. అయ్యెడ వివిధములగు రంగులుగలవై నీటిబిందువులు స్ఫుటముగా గోచరించును. దానినే యింద్రధనుస్సని జనులు లోకమున నందురు. సూర్యుఁడు గొనివచ్చెడు నఖిలవస్తువులయందలి (ఉక్క) తడితోఁ గూడిన అగ్నియొక్క సూక్ష్మాంశములప్రోగు లాకసమునం దుండునవై, వాయువశమునఁ ద్రాకఁబడినవై యొకప్పుడు పుడమిపైఁ బడును. అప్పుడు నక్షత్రములు పడుచున్నవని యెరుఁగనివా రనుకొందురు.

ఎప్పుడెప్పుడు రెండు బలవంతములగు వాయువు లొకదాని కెదురుగా నొకటి డీకొనునో, అప్పుడుకాని, వాయువిస్తారము స్థిరముగా నిలిచియున్నప్పుడుగాని వేగమే పిడుగంతనంతటఁ బడును.

సూర్యచంద్రులకిరణములు వలయాకారములై వాయువునందుఁ బ్రతిఫలించి వివిధములగు రంగులుగల రూపములతో, మేఘశూన్యమగు నాకసమున గుండ్రముగా నేర్పడును. అదే పరివేష మందురు ('గుడికట్టుట' ; యని తెనుఁగువారివాఁడుక) అని యెఱుంగునది.

[1]ఏకదా లక్ష్మణ స్స్నాత్వా యావ ద్రామం సమాగతః,
సాత్త్వికాన్యా సీతయా యుక్త స్తావ ద్రామో నిరీక్షితః. ౨౭
సౌమిత్రిణా వందితా సా పత్యు ర్వామే లయం యయౌ. ౨౭½

రామోపి సాంత్వయామాస లక్ష్మణం కార్యమానుషః. ౨౮
[2]రామం మానుషరూపేణ గిరికాననభూమిషు,
చరంతం పరమాత్మానం జ్ఞాత్వా సిద్ధగణా భువి. ౨౯
మృగపక్షిగణా భూత్వా రామ మేవానుసేవిరే. ౨౯½
సౌమిత్రి రేకదా రామ మేకాంతే ధ్యానతత్పరం,
సమాధివిరమే భక్త్యా ప్రణయా ద్వినయాన్వితః. 3౦½

అబ్రవీ ద్దేవతావాక్యా త్పూర్వోక్తా ద్విగతో మమ. 3౧
అనాద్యవిద్యాసంభూత స్సంశయో హృది సంస్థితః.
ఇదానీం శ్రోతు మిచ్ఛామి క్రియామార్గేణ రాఘవ. 3౨

శ్రీరామ ఉవాచ:—

మమ పూజావిధానస్య నాన్తోఽస్తి రఘునందన,
తథాఽపి వక్ష్యే సంక్షేపా ద్యథావ దనుపూర్వశః. 33

సకాశా త్సద్గురో ర్మన్త్రం లబ్ధ్వా మద్భక్తిసంయుతః,
తేన సందర్శితవిధి ర్మా మేవారాధయే త్సుధీః. 3౪

1 ఆనంద. రా: సర్గ. ౮. 2 అధ్యాత్మరా: ౪ సర్గ.

౨౭ ౨౭½. ఒకప్పుడు లక్ష్మణుఁడు స్నాన మాచరించి రాముని సన్నిధికి వచ్చునంత, నట శ్రీరాముఁడు సాత్త్వికాంశమున నున్న సీతతోఁ గూడి కనఁబడెను. అపుడు సౌమిత్రి యాసాత్త్వికాంశావతీర్ణయగు జానకికి మ్రొక్కెను. ఆమె యంతలో భర్తయొక్క వామభాగమున లయమొందెను.

౨౮. కార్యమానుషుఁడగు శ్రీరాముఁడు లక్ష్మణు నోదార్చెను.

౨౯ ౨౯½. మనుష్యరూపమునఁ బుడమిపై పర్వతారణ్యసీమల సంచరించు రాముని బరమాత్మునుగా నెఱింగి, సిద్ధగణములు మృగములయు, పక్షులయు సంఘములుగా నిలకు వచ్చి శ్రీరామునే సేవించిరి.

3౦½. ఒకప్పుడు సౌమిత్రి యేకాంతమున ధ్యాననిష్ఠ నున్న శ్రీరాముని, సమాధి ముగిసినవెనుక, భక్తితో నమస్కరించి, ప్రేమచే వినయయుతుఁడై యిట్లనియె.

3౧-3౨ ఓరాఘవా! ఇంతకుముందు వినఁబడిన దేవతయొక్క మాటవలన, అనాద్యవిద్యవలనఁ బుట్టి, నాహృదయమున నిలిచియున్న సంశయముపోయినది. ఇప్పుడు (నీపూజావిధానమును) క్రియారూపముగా వినఁగోరెదను.

శ్రీరాముఁ డిట్లనియె:—

33. రఘుకుమారా! లక్ష్మణా! నాపూజావిధానమున కంతు లేదు. అయినను గుప్తముగా యథావిధిగా మొదటినుండి తెల్పెదను.

3౪ నాయందు భక్తికలవాఁడై, సద్గురువువలననుండి మంత్రము నుపదేశమొంది, యాగురువు తెల్పినవిధిగా బుద్ధిమంతుఁ డగువాఁడు నన్నారాధింపవలెను.

14

*హృదయే వాఽనలే వాఽర్చ్యే ప్రతిమాదౌ విభావసౌ,
సాలగ్రామశిలాయాం వా పూజయే న్మా మతంద్రితః. ౩౫

---

* వ్యా:—హృదయేత్యత్ర. నను సర్వగతస్యాశరీరస్య ప్రతికృతిం లోహమృచ్ఛిలాకాష్ఠాదిభిః కృత్వాఽర్చయిత్వా ధ్యాత్వా ఇహాముత్ర సంసిద్ధిం సారూప్యం చ లభేతేత్యుక్తమ్. తద్విరుద్ధం ప్రతిభాతీ త్యాశంక్య నిరాలంబం నిష్కళ మతీంద్రియం నిశ్చల మానసేన ధ్యాతుం సమర్థా భవం త్యహం మమేతి భ్రాంతా జనాః. సాలంబన మనంతకళ్యాణగుణగణ విశిష్టం భక్తానుగ్రహార్థ మంగీకృతలీలాగృహీతకోటికందర్ప లావణ్యం స్థిత్యుద్భవప్రళయహేతు మశేషజగదాశ్రయం ధ్యాత్వాఽభ్యర్చ్య హుత్వా న వ్యగ్రేణ మనసా తదాకారపరిణ మితేన యుగపజ్జనితవిరక్తివివేకాభ్యాం తరంతి భవాంబుధి మిత్యాదౌ సాధనం శ్రీరామేణోక్తమ్. అన్యచ్చ 'యం సర్వే దేవా నమంతి ముముక్షవో బ్రహ్మవాదిన శ్చే'తి. మోక్షార్థినో బ్రహ్మవాదినశ్చ మర్త్యా స్సర్వే దేవాశ్చ లీలయా విగ్రహం కృత్వా భజంతి జగత్కారణ మితి సర్వజ్ఞైః శంకర భగవత్పాదై ర్వ్యాఖ్యాతా శ్రుతిః. అణో రణీయా న్మహతో మహీయా నాత్మా గుహాయాం నిహితోఽస్య జంతోః, త మక్రతుం పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మీశ- మిత్యాది- అపి చ. చిన్మయస్యాద్వితీయస్య నిష్కళ

౩౫. * హృదయమునఁగాని, యగ్నియందుఁగాని, సూర్యునందుఁగాని, సాలగ్రామశిలయందుఁగాని, ప్రతిమాదులయందుఁగాని, నారూపమును భావించుకొని యేతొందరయు లేనివాఁడై నన్ను బూజింపవలెను.

---

* హృదయమున అనుచో సర్వాంతర్యామియు, శరీరశూన్యుఁడు నగువానికి ప్రతికృతిని (బొమ్మను) లోహములు, కఱ్ఱలు మొదలగువానిచేఁ జేసి పూజించి, ధ్యానించి, యైహికాముష్మికఫలసిద్ధిని, సారూప్యమును బొందునది - అని చెప్పఁబడెను కదా! అది విరుద్ధముగాఁ దోఁచుచున్నదియని యాశంకించి నిరాలంబుఁడును, నిష్కళుఁడు, ఇంద్రియాతీతుఁడు నగువానిని నిశ్చలమగుమనసున ధ్యానించుటకు 'నేను, నాది' యనుకొను జనులు సమర్థులుకారు. సాలంబనుఁడును, అనంతకల్యాణ గుణసముదాయ సమన్వితుఁడును, భక్తుల ననుగ్రహించుకొఱకుఁ గోటిమన్మథాకార లావణ్యముల లీలగా గ్రహించినవాఁడును, సృష్టిస్థితిలయములకుఁ గారణుఁడును, అశేష జగదాశ్రయుండునగువానిని ధ్యానించి, పూజించి, హోమములఁ దత్ప్రీతికొఱ కొనర్చి, యనన్యచిత్తముతో నాతని యాకారభావనా పరిణామముచే, నొక్కమారుగా లభించిన విరక్తివివేకములవలన సంసారసముద్రమును దరింపఁగలరు అనునిట్టివానియందు సాధనము శ్రీరామచంద్రుఁ డెఱింగించెను. మఱియు మోక్షేచ్ఛగలవారును బ్రహ్మవాదులును (అగు మర్త్యులు) దేవతలుగూడ నేదేవునికి మ్రొక్కుదురో అనుచో మోక్షార్థులు, బ్రహ్మవాదులునగు మర్త్యులు, సర్వదేవతలు, లీలావిగ్రహునిగాఁ గల్పించుకొని, జగత్కారణుఁడగు పరమాత్మను భజింతురు' అని సర్వజ్ఞ శ్రీశంకర భగవత్పాదులచే శ్రుతి వ్యాఖ్యాతమైనది. "అణువుకంటె నణువు, మహత్తుకంటె మహత్తునైన యాత్మ యీజంతువుయొక్క గుహయందుంచఁబడినది. ఆత్మను, మహిమారూపుఁడగు నీశుని, ధాతయనుగ్రహమువలన శోకరహితుఁడై చూచును. మఱియు - చిన్మయుఁడును, అద్వితీయుఁడును, నిష్కళుఁడును, శరీరశూన్యుఁడునగు పరబ్రహ్మమున

చైలాజినకుశై స్సమ్య గాసనం పరికల్పయేత్. 3౪½
తతోఽప్రవిశ్య దేవస్య సమ్ముఖే శుద్ధమానసః,
తతో న్యాసం ప్రకుర్వీత మాతృకాబహిరంతరమ్. 3౬½
ధ్యాయే త్స్వదేహ మఖిలం తయా వ్యాప్త మరిందమ. 3౭

త్రా మేవావాహయే న్నిత్యం ప్రతిమాదిషు మత్కలాం,
దశావరణపూజాం వై హ్యాగమోక్తాం ప్రకారయేత్. 3౮
పాద్యార్ఘ్యాచమనీయాద్యై స్స్నానవస్త్రవిభూషణైః,
యావచ్ఛ క్త్యుపచారై ర్వా త్వర్చయే న్మా మమాయయా. 3౯

అగ స్త్యేనో క్తమార్గేణ కుండేనాగమవి త్తమః,
జుహుయా న్మూలమంత్రేణ పుంసూక్తేనాథవా బుధః. ౪౦

మదగ్రే నృత్తగీతాది స్తుతిపాఠాది కారయేత్,
ఏవ ముక్తప్రకారేణ పూజయే ద్విధివ ద్యది. ౪౧
ఇహాముత్ర చ సంసిద్ధిం ప్రాప్నోతి మదనుగ్రహాత్. ౪౧½

స్యాశరీరిణః, ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్ప నేతి రామతాపనీయోపనిషత్.

దురధిగమాత్మతత్త్వనిచయాయ తవాత్మతనో, శ్చరిత మహామృతాబ్ధిపరివ ర్తపరిశ్రమణాః, న పరిలషంతి కేచిదపవర్గ మపీశ్వర! తే, చరణసరోజహంసకులసంగవిసృష్టగృహా - ఇతి శ్రీమద్భాగవతే.

3౪½-3౭. వస్త్రము, లేడిచర్మము, దర్భ, వీనిలో నేదానిచేనైన నాసనము గల్పింపవలెను. దేవుని కెదురుగా నచట నాసీనుఁడై, పరిశుద్ధమనస్సు గలవాఁడై, పిమ్మట న్యాసము నొనర్పవలెను. తన దేహములోపల వెలుపల మాతృకాకారముగా ధ్యానింపవలెను. సమస్తము నామాతృకచేతనే నిండియున్నది కదా!

3౮-3౯. ప్రతిమాదులయందు నాకళనే యెల్లపుడు నావాహనము చేయవలెను. ఆగమములఁ జెప్పఁబడినట్టు దశావరణపూజయుఁ గావింపవలయును. పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, స్నానము, వస్త్రములు, భూషణములు మొదలగువానిచేతను, శక్తికొలఁది యుపచారములచేతను నన్ను నిష్కల్మషముగాఁ బూజింపవలెను.

౪౦. ఆగమవేత్తలయం దగ్రగణ్యుఁడగు పండితుఁడు, అగస్త్యుఁడు చెప్పిన విధిచే మూలమంత్రముతో హోమము చేయవలెను; లేక పురుషసూక్తముచేతనైనను హోమము నాచరింపవలెను.

౪౧½. నాకొరకై నాట్యము, గీతము, స్తుతిపాఠములు మొదలగునవి గావింపవలెను. ఇట్లు చెప్పఁబడినరీతిగా యథావిధిగా నన్నుఁ బూజించునేని నాయనుగ్రహముచే నాతఁ డిహలోకమునను బరలోకమునను సిద్ధినొందును.

ఉపాసకుల సౌకర్యమునకై రూపము కల్పిత మగుచున్నది" అని శ్రీరామతాపనీయోపనిషత్తు వాకొనుచున్నది.

ఓ ఈశ్వరా! దురధిగమమగు నాత్మతత్త్వము నెఱుంగుటకై, ఆత్మరూపుఁడవగు నీచరిత్రము లనెడి గొప్ప యమృతసాగరమునఁ దిరుగులాడుచు శ్రమ చెందినవారై. నీచరణపద్మములంగల హంసలసంఘములతోడి కలయికచే, నిండ్లు వాకిండ్లు వదలి కొంద రపవర్గమునుగూడ వాంఛింపరు" అని శ్రీమద్భాగవతమునందును, సగుణభక్తిప్రాముఖ్యము వేనోళ్ల నుతింపఁబడినది.

ఏవం మహాత్మా శ్రీరామః క్రియాయోగ మనుత్తమం,
పృష్టః ప్రాహ స్వభక్తాయ శేషాంశాయ మహాత్మనే. ౪౨½

రావణాదివధార్థాయ కుంభజేన ప్రబోధితః,
ఆశ్వయుక్సమయే రామ శ్చండీపూజాం సమాప్య చ. ౪౩½
శమీవృక్షే దశమ్యాం తు దృష్ట్వా దేవీం పరాంబికాం,
స్తుతిం చక్రే తదా సాపి దేవీ రామే లయం గతా. ౪౪½
కార్తికే సమనుప్రాప్తే రామో నియతమానసః.
తతోఽగస్త్యస్య వచనా త్తప స్తప్త్వా శివం ప్రతి. ౪౫½
ప్రాప్తవా నగ్రి మస్త్రం వై ఘోరం పాశుపతం మహత్. ౪౬

[1] సమీక్ష్య విమలం వ్యోమ గతవిద్యుద్వలాహకం,
సమృద్ధార్థం చ సుగ్రీవం మందధర్మార్థసంగ్రహమ్. ౪౭
అత్యర్థ మసతాం మార్గ మేకాంతగతమానసం,
స్వాం చ పత్నీ మభిప్రేతాం తారాం చాఽపి సమీప్సితామ్. ౪౮

విహరంత మహోరాత్రం కృతార్థం విగతజ్వరం,
మంత్రిషు న్యస్తకార్యం చ మంత్రిణా మనవేక్షకమ్. ౪౯
హరీశ్వర ముపాగమ్య హనుమా న్వాక్య మబ్రవీత్. ౪౯½

క్రియతాం రాఘవ స్యైత ద్వైదేహ్యాః పరిమార్గణమ్. ౫౦
త దిదం వీర! కార్యం తే కాలాతీత మరిందమ. ౫౦½

1 వాల్మీకి. రా: ౨౯ స.

౪౨½. ఇట్లు మహాత్ముఁడగు శ్రీరాముఁ డనుత్తమమగు క్రియాయోగము నడుగఁబడినవాఁడై తనభక్తుఁడును, శేషాంశసంభూతుఁడును మహాత్ముఁడు నగు లక్ష్మణునకుఁ జెప్పెను.

౪౩½-౪౬. శ్రీరాముఁడు రావణాదిరాక్షసుల సంహరించుటకై యగస్త్యమహర్షి ప్రేరణమున నాశ్వయుజమాసమునందు చండీపూజను గావించి, విజయదశమియందు పరాశక్తియగు దేవిని జమ్మివృక్షమున దర్శించి స్తుతియొనర్చెను. ఆ దేవియు శ్రీరామునియందు లయమొందెను. పిమ్మట శ్రీరాముఁడు నియతమనస్కుఁడై కార్తికమాసము రాఁగానే, యగస్త్యునానతిచొప్పున శివునింగూర్చి తపం బొనర్చి, గొప్పదియుఁ గడుభయంకర మైనదియు నగు పాశుపతమను ఘోరమగు నస్త్రమును బొందెను.

౪౭-౪౯½. (అది యట్లుండె) నిట హనుమంతుఁడు మేఘములు, మెఱుపులు పోయి స్వచ్ఛమై యున్న యాకసమును జూచి, యటు, సుగ్రీవుని— సర్వసమృద్ధములగు నర్థములతోఁ దులతూఁగుచు, ధర్మార్థములను పురుషార్థముల సంపాదించుయత్నము మాని, చెడుఁగుమార్గముల సంచరించుచు, నొంటిపాటున కిచ్చగించుచు, తనభార్యయగు రుమను-కోరికట్టుకొన్న (అన్న స్వర్గస్థుఁడగుటచేఁ దానుగామించినదగు) తారను గూడి యహోరాత్రములు విహరించుచు, స్వకార్యనిర్వాహకుఁడగుటచే నెట్టి పరితాపము లేక, సమస్త కార్యములను మంత్రులయధీనము చేసి, వారివైపు చూడనైనఁ జూడక యున్న కపిసార్వభౌముని సమీపించి యీవాక్యము పల్కెను.

౫౦-౫౦½. ఓ వీరుఁడా! శత్రుసంహారక! సుగ్రీవప్రభు! విదేహరాజకుమారికయు, శ్రీరామచంద్రప్రభుభార్యయు నగు సీతాదేవి నన్వేషింపవలయును. ఆపని యిప్పటికే కాలాతీత మైనది.

[1]రామేణ తే కృతః పూర్వ ముపకారో హ్యనుత్తమః. ౨౧
త్వత్కృతే నిహతో వాలీ వీర స్త్రైలోక్యసమ్మతః,
రాజ్యే ప్రతిష్ఠితోఽసి త్వం తారాం ప్రాప్తోఽసి దుర్లభామ్. ౨౨

త్వం తు వానరభావేన స్త్రీసక్తో నావబుధ్యసే. ౨౨½
కరోమీతి ప్రతిజ్ఞాయ సీతాయాః పరిమార్గణం,
న కరోషి కృతఘ్న స్త్వం హన్యసే వాలివ ద్ధ్రుతమ్. ౨౩½

హనూమద్వచనం శ్రుత్వా సుగ్రీవో భయవిహ్వలః,
ప్రత్యువాచ హనూమంతం సత్యమేవ త్వయోదితమ్. ౨౪½

శీఘ్రం కురు మదాజ్ఞాం త్వం వానరాణాం తరస్వినాం,
సహస్రాణి దశేదానీం ప్రేషయాశు దిశో దశ. ౨౫½
సప్తద్వీపగతా న్సర్వా న్వానరా నానయంతు తే. ౨౬
పక్షమధ్యే సమాయాంతు సర్వే వానరపుంగవాః. ౨౬½
యే పక్ష మతివర్తంతే తే వధ్యా మే న సంశయః,
ఇత్యాజ్ఞప్య హనూమంతం సుగ్రీవో గృహ మావిశత్. ౨౭½

అగణితగుణసత్త్వా న్వాయువేగప్రచారా-, వనచరగణముఖ్యా
న్పర్వతాకారరూపాన్, పవనహితకుమారః ప్రేషయా
మాస దూతాన్, అతిరభసతరాత్మా దానమానాది
దృప్తాన్. ౨౮½

1 అధ్యాత్మ. రా: ౪ స.

౨౧-౨౨½. శ్రీరాముఁడు ముందుఁగానే నీ కత్యుత్తమోపకారము నేసి యున్నవాఁడు. ముల్లోకముల వాసిఁగన్న వీరుఁడగు వాలి నీకొఱకు శ్రీరామునిచేఁ జంపఁబడినవాఁడు. రాజ్యమందుఁ బ్రతిష్ఠితుఁడవైతివి. దుర్లభురాలగు తారను బొందితివి. నీవు కోతిబుద్ధిచే నంగనాసక్తుఁడవై యెఱుక చెడియున్నావు.

౨౩½. సీతాన్వేషణము గావింతునని ప్రతిజ్ఞనేసియు నాకార్యము నాచరించుటలేదు. నీవు కృతఘ్నుఁడవు. వాలివలె నీవును వేగమ (శ్రీరామునిచే) హింసింపఁబడఁగలవు.

౨౪½. ఇట్లు పలుకు నంజనాకుమారునిమాటను విని సుగ్రీవుఁడు, భయవిహ్వలుఁడై, హనుమంతునితో నిట్లు బదులుపల్కెను. ఓ ఆంజనేయా! నీవు చెప్పినది నిజమే.

౨౫½-౨౬. నాయాజ్ఞను నీవు వేగమ నడుపుము. వేగవంతులగు వానరులఁ బదివేలమందిని నిప్పుడే పదిదిక్కులకుఁ బంపుము. వా రేడుద్వీపముల లోను గల వానరులం దీసికొనివత్తురుగాక.

౨౬½-౨౭½. ఆవానరశ్రేష్ఠు లందరు పదునేనురోజులలోఁగా వత్తురుగాక! ఎవ్వరు పక్షమును దాఁటివత్తురో, వారు నాచేఁ జంపఁబడుదురు. సంశయములేదు. ఇట్లా వాయుకుమారున కాన యిడి సుగ్రీవుఁడు గృహమును బ్రవేశించెను.

౨౮½. వాయునూనుఁడు మిగుల వేగముకలవాఁడై గణింపరాని గుణములు, బలము కలవారిని, వాయువుతో సమానమగు వేగగమనము కలవారిని, పర్వతములయొక్క యాకారమువంటి యాకారములుగలవారిని వనచరులలో శ్రేష్ఠులగువారిని, రాజిచ్చు దానమానాదులచే మదించిన వారిని దూతలనుగాఁ బంపెను.

[1]శ్రుత్వా వాలివధం చారా ద్రావణో భయవిహ్వలః. ౫౮
పృథివ్యాం చతురంతాయాం నాస్తి వాలిసమో బలీ. ౫౮౪
వచసాఽనేన లోకానాం శంకితవ్యో మహేంద్రజః,
ఇతి నిశ్చిత్య మనసా దూతా న్నిర్భర్త్స్య శంకితః. ౬౦౪
రామతత్త్వం తదా జ్ఞాతు మాజగామ తదంతికమ్. ౬౧

పక్షిరూప ముపాశ్రిత్య స్థితం జ్ఞాత్వా చ రావణం,
పునః ప్రాకృతవ ద్రామో మాయా మాలంబ్య దుఃఖితః. ౬౨

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
సప్తమ స్సర్గః.

అష్టమ స్సర్గః.

[2] రామస్తు పర్వతస్యాగ్రే మణిసానౌ నిశాముఖే,
సీతావిరహజం శోక మసహ న్నిద మబ్రవీత్. ౧
[3] *సౌమిత్రిరామసంవాద ఏవ మాసీ న్మహాద్భుతః. ౧౪

*అధ్యాత్మరామాయణేఽస్య సర్గే హ్యేవమ్. శ్లో. చంద్రోఽపి భానువ ద్భాతి మమ చంద్రాననాం వినేతి. వాల్మీకిరామాయణేపి ౨౭ సర్గే. శ్లో. ఉదయాభ్యుదితం దృష్ట్వా శశాంకం చ విశేషతః, ఆవివేశ న తం నిద్రా నిశాసు శయనంగత-మితి.

1 శివరామాయణమ్. 2 అధ్యాత్మరా: ౫ సర్గ.
3 హనుమద్రామాయణమ్.

౫౮-౬౧. (ఇది యిట్లుండ నట లంకలో) రావణుఁడు చారునివలన వాలి వధవృత్తాంతమును విని, భయచకితుఁడై, 'నాల్గుమూలల నీప్రుడమి యం దెటు చూచినను, వాలితో సమానుఁడగు బలముకలవాఁడు లేఁడు. ఈదూతవాక్యముచే వాలియెడ సంశయము కలుగుచున్నది' అని మదిలో నిశ్చయించి సంశయముచే దూతలను జడిపించి, యయ్యెడ శ్రీరామతత్త్వము నెఱుంగుట కాతనిసన్నిధి కేగెను.

౬౨. శ్రీరాముఁడును, పక్షిరూపముఁగొనియున్న వానిని రావణు నెఱింగి, మాయనుగొని మరల ప్రాకృతుఁడగు మనుజునట్లు దుఃఖించుచుండెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
ఏడవసర్గము.

ఎనిమిదవసర్గము.

౧-౧౪. శ్రీరామచంద్రుఁడు రాతిరితొలిజామున పర్వతాగ్రమున, మణిసహితమగు చఱియయందు (కూర్చుని) సీతావియోగమువలనఁ బుట్టిన శోకమును వహించుచు నిట్లనియె. సౌమిత్రికిని రామునకు నీ(క్రింది) విధముగా మిగుల నద్భుతమగు సంవాదము జరిగెను.

* అధ్యాత్మరామాయణమున నాలుగవసర్గయందు నిట్లే 'చంద్రవదనయగు సీత లేనందున చంద్రుఁడును నాకు సూర్యునివలె (తాపమును కలిగించుటవలన) తోఁచుచున్నాఁడు. ఇట్లే వాల్మీకిరామాయణమున నిరువదియేడవ సర్గమునను 'రాత్రులయందు శయనమునఁ బవ్వళించియున్న రామునకు, ఉదయపర్వతమునుండి యుదయించుచున్న చంద్రుని జూచినంత ప్రేయసీవదనము జ్ఞప్తికిరాఁగా నిద్ర పట్టుటలేదు' అని.

సౌమిత్రే నను సేవ్యతాం తరుతలం చండాంశు రుజ్జృంభతే,
చండాంశో ర్నిశి కా కథా రఘుపతే చంద్రోఽయ మున్మీలతి, వత్సైతద్విదితం కథం ను భవతా ధత్తే కురంగం యతః, క్వాఽసి ప్రేయసి హా కురంగనయనే చంద్రాననే జానకి!. ౨౼

శ్రీరామ ఉవాచ:—

శీతరశ్మి రసి చంద్ర కథం మాం తాపయ స్యనలగర్భమయూఖైః, త్వాం శరేణ శతధా విభజేయం జానకీముఖసమో యది న స్యాః. ౩౼

హేసీతే చంద్రవదనే వసంతీ రాక్షసాలయే,
దుఃఖార్తా మా మపశ్యంతీ కథం ప్రాణా న్ధరిష్యసి. ౪౼

[1] చంద్రోఽపి భానువ ద్భాతి మమ చంద్రాననాం వినా,
చంద్ర త్వం జానకీం స్పృష్ట్వా కరై ర్మాం స్పృశ శీతలైః. ౫౼

[2] చంద్ర శ్చండకరాయతే మృదుగతి ర్వాతోఽపి వజ్రాయతే
మాలా సూచికులాయతే మలయజాలేపః స్ఫులింగాయతే
ఆలోక స్తిమిరాయతే విధివశా త్ప్రాణోఽపి భారాయతే
హా హంత! ప్రమదావియోగసమయ స్సంహారకాలాయతే. ౬౼

1 అధ్యాత్మ రా. ౫ స. 2 హనుమద్రామాయణమ్.

౨౼. రాముఁడు—లక్ష్మణా! చెట్టుక్రిందఁ జేరుదము. అల్లదె చండకిరణుఁడు (సూర్యుఁడు) విజృంభించుచున్నాఁడు.
లక్ష్మణుఁడు—రఘునాయకా! రాత్రి సూర్యునిమాట యేమి? ఇదెపో చంద్రుఁడు ప్రకాశించుచున్నాఁడు.
రాముఁడు—వత్సా! ఈయంశము నీకెట్లు తెలిసినది?
లక్ష్మణుఁడు—ఆ బింబము లేఁడిని ధరించుటవలన.
రాముఁడు—హా! ప్రియురాలా! లేఁడివంటి కన్నులుగలదానా! చంద్రునివంటి మోముగలదానా! జనకరాజకుమారికా! ఎట నున్నావు? (వెండియు) శ్రీరాము డిట్లనియె.

౩౼. చంద్రా! నీవు చల్లనికిరణములుఁ గలవాఁడ వెట్లయితివి? న న్నగ్నిగర్భములగు కిరణములచేఁ దపింపఁజేయుచున్నావు. నీవు జానకిముఖమునకు ఈడుకాకుందువేని నిన్ను బాణముచే నూఱుముక్కలుగాఁ భేదింపకుందువాఁడనా?

౪౼. అయ్యో! సీతా! చంద్రవదనా! రాక్షసునింట వసించుచు, దుఃఖార్తురాలవై నన్ను జూడకుండ ప్రాణముల నెట్లు భరించుచున్నావు?

౫౼. చంద్రునివంటి నెమ్మోముగల జానకి నాతో లేకుండుటచేఁ జంద్రుఁడుకూడ సూర్యునియట్ల తోఁచుచున్నాఁడు. ఓ చంద్రా! నీవు చల్లని నీకిరణములచే జానకిం దాఁకి నన్ను దాఁకుము.

౬౼. చంద్రుఁడు (శీతకిరణుఁడు) చండకిరణుఁడే (సూర్యుఁడే) యగుచున్నాఁడు. మెల్లని నడకగల వాయువు (మందపవనుఁడనుట) వజ్రమునట్లగుచున్నాఁడు. పూలమాల సూదులగుత్తియట్లగుచున్నది. మంచిగంధఁపుఁబూఁత నిప్పుల ట్లగుచున్నది. చూపు చీకఁటి యగుచున్నది. విధివశమునఁ బ్రాణముకూడ భారమే యగుచున్నది. అయ్యో! భార్యావియోగసమయ మిది ప్రాణావసానకాలమే యగుచున్నది.

స్వభూ రజో రంజితసర్వకాయో బభౌ విభు ర్మన్యువిదీర్ణచేతాః,
యోషిద్వియోగానలదహ్యమానం స్వకాంత మాలింగ
యతీవ భూమిః. ౭½

¹పశ్య లక్ష్మణ మే సీతా రాక్షసేన హృతా బలాత్,
మృతాఽమృతా వా నిశ్చేతుం న జానేహ్యపి భామినీమ్. ౮½

సుగ్రీవోఽపి దయాహీనో దుఃఖితం మాం న పశ్యతి,
రాజ్యం నిష్కంటకం ప్రాప్య స్త్రీభిః పరివృతో రహః. ౯½

కృతఘ్నో దృశ్యతే వ్యక్తం పానాసక్తోఽతికాముకః. ౧౦

ఇత్యేవం విలపన్ రామో న్యవస ద్రఘునందనః. ౧౦½

²రావణో ఽదృశ్యరూపేణ శ్రుత్వా సర్వం ప్రముహ్య చ,
తత్ స్థానం చ పరిత్యజ్య హరిరూపేణ రాక్షసః. ౧౧½
మిథో వాలివధం జ్ఞాత్వా రహో బాణవిసర్జనమ్. ౧౨
ప్రదూష్య రాఘవం సోఽపి లంకాం ప్రాయా త్ప్రహృష్టధీః. ౧౨½
తదాది వనభంగాంతం న జ్ఞాతం రామవర్తనమ్. ౧౩

1 అధ్యాత్మరా: ౫ స. 2 శివరామాయణమ్.

౭½. ఆ విభుఁడు (రాముఁడు) కోపముచే చెదరిన మనసుగలవాఁడై నంతట నెనసినపుడమిపరాగముతోఁ గూడియుండెను. (అయ్యెడ) వియోగాగ్ని చేఁగ్రాఁగిన తనభర్తను స్త్రీ గౌఁగిలించుకొనుచుండెనో యనునట్లు భూమి యుండెను (అనఁగా రజోమూర్తిచే భూమి యాతని గౌఁగిలించుకొన్నట్లుండె ననుట కవియభిప్రాయము).

౮½. లక్ష్మణా! చూడుము, బలాత్కారముగ రాక్షసునిచే హరింపఁబడినసీత, జీవించియున్నదో లేదో నిశ్చయింప నిప్పటికి నెఱుంగకున్నాను.

౯½. శత్రులవలని భీతిలేకయున్న రాజ్యమును బొంది రహస్యమున స్త్రీలతోఁగూడి (క్రీడించుచు) సుగ్రీవుఁడు దయాశూన్యుఁడై (యిట్లు దుఃఖించుచున్న నావంకఁ జూడకున్నాఁడు.

౧౦. ఆతఁడు నిజముగాఁ గృతఘ్నుఁడట్లు చూపట్టుచున్నాఁడు. త్రాగుడు మఱిగి అతికాముకుఁడై యున్నవాఁడు.

౧౦½. ఇట్లు విలపించుచు శ్రీరామచంద్రుఁ డట నివసించియుండెను.

౧౧½-౧౨½. రావణుఁ డంతట నదృశ్యాకారుఁడై (యది) సర్వము విని, మూర్ఛవడి వానరరూపమున నాచోటు విడచి, వాలిని రాముఁడు చంపినవార్తను, చాటునుండి రాముఁడు వాలిపై బాణమును విడచుటయు నెఱింగి, శ్రీరాముని దూషించి, వాఁడును సంహృష్టాంతరంగుఁడై లంకానగరమునకుం బోయెను.

౧౩. ఆదినము మొదలు (హనుమంతుఁడు) రావణుని వనభంగముఁ జేయువఱకు రాముని ప్రవర్తనము తెలియఁబడలేదు.

దృష్ట్వా చ విమలం వ్యోమ గతవిద్యుద్వలాహకం,
కార్తికే పూర్ణిమాయాం తు రామో లక్ష్మణ మబ్రవీత్. ౧౪

[1] చత్వారో వార్షికా మాసా గతా వర్షశతోపమాః,
మమ శోకాభిభూతస్య సౌమ్య! సీతా మపశ్యతః. ౧౫
ఇయం సా ప్రథమా యాత్రా పార్థివానాం నృపాత్మజ. ౧౫½
న చ పశ్యామి సుగ్రీవ ముద్యోగం చ తథావిధం,
వ్యతీతాం శ్చతురో మాసా న్విహార న్నావబుధ్యతే. ౧౬½

ఉచ్యతాం గచ్ఛ సుగ్రీవ స్త్వయా వత్స మహాబల,
మమ రోషస్య య ద్రూపం బ్రూయా శ్చైన మిదం వచః. ౧౭½
న చ సంకుచితః పంథా యేన వాలీ హతో గతః. ౧౮
సమయే తిష్ఠ సుగ్రీవ! మా వాలిపథ మన్వగాః. ౧౮½

ఏక ఏవ రణే వాలీ శరేణ నిహతో మయా,
త్వాం తు సత్యా దతిక్రాంతం హనిష్యామి సబాంధవమ్. ౧౯½

[2] సైన్యస్య రక్షణార్థాయ ప్రచ్ఛన్నేన హతం హితమ్. ౨౦
లోకాన్ లోకేశ్వరాన్ హంతుం స్రష్టుం శక్తోస్మి వానర! ౨౦½
త చ్ఛ్రుత్వా లక్ష్మణః కోపా ద్రామ మాహ వినిశ్వసన్. ౨౧

---

1 వాల్మీకి రా: సర్గ 30.   2 శివరా:

౧౪. మెఱుపులుగాని మేఘములుగాని లేక నిర్మలముగనున్న యాకసముఁ జూచి (వర్షాకాలము గతించుటెఱింగి) కార్తికపూర్ణిమయందు రామచంద్రుఁడు లక్ష్మణునితో నిట్టులనియె.

౧౫. ఓ! సౌమ్యుఁడా! సీతావియోగదుఃఖితుఁడనగు నాకు వార్షికములగు నాల్గుమాసములును నూఱుసంవత్సరములట్లు గతించినవి.

౧౫½-౧౬½. రాకుమారా! ఇది ప్రథమయుద్ధ యాత్రాకాలము. కాని సుగ్రీవుని, వాని చేయు ప్రయత్నమునుగూడ నే నెఱుంగకున్నాను. వాఁడును రాజ్య మొంది యాభోగముల ననుభవించుచు, వార్షికములగు నాల్గుమాసములు గతించినయంశము గుర్తెఱుంగకున్నాఁడు.

౧౭½. వత్సా! లక్ష్మణా! బలశాలీ! వెంటనే నీవు వానివద్దకుఁ జని నారోషమున కనురూపముగ నీమాట పల్కుము.

౧౮½. ఓ! సుగ్రీవా! నాచేఁ జంపఁబడి వాలి యేమార్గము నంటిపోయినాఁడో, ఆమార్గ మింకను మూయఁబడలేదు. నీ వన్న ప్రతినకుఁ గట్టువడియుండుము. అంతియేకాని వాలిమార్గమునుమాత్ర మనుసరింపఁబోకుము.

౧౯½. యుద్ధమున నాబాణముచే వాలి యొక్కఁడే హతుఁ డయ్యెను. కాని, సత్యదూరుఁడ వగు నిన్ను బంధువులతోఁగూడ సంహరింతును.

౨౦-౨౦½. సైన్యముల రక్షించుకొఱకై వాలిని రహస్యముగా సంహరించితినే కాని (యసమర్థుండనై కాదు) లోకములను లోకేశులనుగూడ సంహరించుటకు, సృజించుటకుఁ దగినశక్తికలవాఁడను.

౨౧. అంత లక్ష్మణుఁడు మిగుల కోపముతో నిట్టూర్పుబుచ్చుచు రామునితో నిట్లనియె.

[1] న ధారయే కోప ముదీర్ణ వేగం నిహన్మి సుగ్రీవ మసత్య మద్య,
హరిప్రవీరై స్సహ వాలిపుత్రో నరేంద్రపత్న్యా విచయం కరోతు. ౨౨

త మాత్తబాణాసన ముత్పతంతం నివేదితార్థం రణచండకోపం,
ఉవాచ రామః పరవీరహంతా స్వవేక్షితం సానునయం చ వాక్యమ్. ౨౩

[2] న హంతవ్య స్త్వయా వత్స! సుగ్రీవో మే ప్రియ స్సఖా,
కిం తు భీషయ సుగ్రీవం వాలివ న్న హనిష్యసే. ౨౪

ఇత్యుక్త్వా శీఘ్ర మాదాయ సుగ్రీవప్రతిభాషితం,
ఆగచ్ఛ పశ్చా ద్య త్కార్యం త త్కరిష్యా మ్యసంశయమ్. ౨౫

[3] సోఽగ్రజేనానుశిష్టార్థో యథావ త్పురుషర్షభః,
ప్రభంజన ఇవాఽప్రీతః ప్రియయా లక్ష్మణ స్తదా. ౨౬
శిలాశ్చ శకలీకుర్వ న్పద్భ్యాం గజ ఇవాపరః. ౨౬½
[4] లక్ష్మణోఽపి తథా కృత్వా కిష్కింధానగరాంతికం,
జ్యాఘోష మకరో త్తీవ్రం భీషయ న్సర్వవానరాన్. ౨౭½
తం దృష్ట్వా ప్రాకృతా స్తత్ర వానరా వప్రమూర్ధని,
చక్రుః కిలకిలాశబ్దం ధృతపాషాణపాదపాః. ౨౮½

1 వాల్మీకి రా: ౩౧ స. 2 అధ్యాత్మ రా: ౫ స.
3 వాల్మీకిరా: ౩౧ స. 4 అధ్యాత్మ రా: ౫ సర్గ.

౨౨. రామా! అత్యంతవేగవంతమగు కోపమును ధరింపఁజాలను. సత్యదూరుఁడగు సుగ్రీవు నిపుడే వధింతును. వాలికుమారుఁడగు నంగదుఁడు వానరవీరులతోఁ గూడి సీతాదేవిని వెదకుఁగాక!

౨౩. ఇట్లని యమ్ములపొది నందుకొని ఎగయుచు యుద్ధసంబంధమగు కోపోద్రేకమును గల్గి తనయభిప్రాయమును నివేదించిన లక్ష్మణునితో శత్రుసంహారకుఁడగు శ్రీరామచంద్రుఁడు సాంత్వనపూర్వకముగా లెస్సగా నాలోచించిన యీవాక్యముఁ బల్కెను.

౨౪. వత్స! లక్ష్మణా! సుగ్రీవుఁడు నాకత్యంతప్రియుఁడగు చెలికాఁడు. నీ వాతని జంపఁదగదు, కాని భయపెట్టుము. వాలినివలె నాతని మాత్రము చంపఁబోకుము.

౨౫. (ఇట్లు సుగ్రీవునితోఁ జెప్పి) వానిసమాధానముఁ గొని తిరిగివచ్చిన వెనుక నేది కర్తవ్యమో నిశ్చయముగ నది చేయఁగలను.

౨౬½. పురుషశ్రేష్ఠుఁడగు నాలక్ష్మణుఁడు అన్నగారిచే నాజ్ఞాపింపఁబడినవాఁ డయ్యె, మహావాయువువలె వేగముగా తనపాదఘట్టనముచే మార్గమందలిశిలలను ఛిన్నభిన్నములుగా విరుగఁదన్నుచు ఏనుఁగువలె సుగ్రీవుపాలికిం జనెను.

౨౭½. లక్ష్మణుఁడు కిష్కింధానగరసమీపమున కరిగి వానరుల నందరను భయంపెట్టుచు తీవ్రముగా ధనుష్టంకార మొనర్చెను.

౨౮½. అనాగరకులగు వానరులు వానిఁ జూచి కోటపై నిలఁబడి వృక్షములను, శిలలను చేత ధరించి కిలకిలాశబ్ద మొనరించిరి.

తాన్దృష్ట్వా క్రోధతామ్రాక్షో వానరాన్ లక్ష్మణ స్తదా,
నిర్మూలా న్కర్తు ముద్యుక్తో ధను రాయమ్య వీర్యవాన్. ౨౯½

తత శ్శీఘ్రం సమాప్లుత్య జ్ఞాత్వా లక్ష్మణ మాగతం,
నివార్య వానరా న్సర్వా నంగదో మంత్రిస త్తమః. ౩౦½
గత్వా లక్ష్మణసామీప్యం ప్రణనామ స దండవత్, ౩౧
తతోఽంగదం పరిష్వజ్య లక్ష్మణః ప్రియవర్ధనమ్. ౩౧½
ఉవాచ వత్స! గచ్ఛ త్వం పితృవ్యాయ నివేదయ. ౩౨
మా మాగతం రాఘవేణ చోదితం రౌద్రమూర్తినా. ౩౨½

[1]సోఽపి సౌమిత్రిసహితః ప్రవిశ్యాభ్యంతరం గృహమ్,
అంతఃపురం స్వయం గత్వా సుగ్రీవాయ న్యవేదయత్. ౩౩½

[2]స నిద్రామదసంవీతో వానరో న విబుద్ధవాన్, ౩౪

బభూవ మదమత్తశ్చ మదనేన చ మోహితః. ౩౪½
[3]కష్టా ద్బుద్ధ్వాఽర్థదృష్ట్యా స సుగ్రీవో మదవిహ్వలః,
విస్మృత్య రామం కో నామ రామ ఇత్యబ్రవీ త్కపిః. ౩౫½
మంత్రిణో వానరేంద్రస్య లక్ష్మణం తౌ శశంసతుః. ౩౬
ప్రసాదయిత్వా సుగ్రీవం వచనై స్సామనిశ్చితైః. ౩౬½

1 శివరామాయణమ్. 2 వాల్మీకి రా: ౩౧ స. 3 మహారామాయణమ్.

౨౯½. అంత లక్ష్మణుఁ డా వానరులఁ జూచి మిగుల క్రోధముచే ఎఱుపెక్కిన కండ్లుగలవాఁడై ధనువు నెక్కిడి వానరుల నిర్మూలము చేయుట కుద్యమించెను.

౩౦½-౩౧. అంతట వేవేగ మంత్రిశ్రేష్ఠుండగు నంగదుఁడు, లక్ష్మణుఁడు వచ్చినాఁడని యెఱిఁగి వానరుల నందరను వారించి లక్ష్మణునిసన్నిధి కరిగి సాష్టాంగదండప్రణామ మాచరించెను.

౩౧½-౩౨½. ప్రియవర్ధనుఁడగు లక్ష్మణుఁడు అంగదునిఁ గౌఁగిలించుకొని ఇట్లనియె:—వత్సా! రౌద్రమూర్తియగు శ్రీరామచంద్రుఁడు ప్రేరేపింపఁగా నిటకు వచ్చిన నన్ను నీపినతండ్రియగు సుగ్రీవున కెఱింగింపుము, నడువుము.

౩౩½. అతఁడును సౌమిత్రితో అభ్యంతరగృహమునఁ బ్రవేశించి అంతఃపురమునకుఁ దాను స్వయముగాఁ బోయి సుగ్రీవుని కీ యంశమును నివేదించెను.

౩౪. ఆ సుగ్రీవుఁడు నిద్రామదముచేఁ గూడి మదించి కామమోహితుఁడై యుండి అంగదుఁడు చెప్పినయంశమును దెలిసికొనలేదు.

౩౪½-౩౫½. మత్తుఁడై సుగ్రీవుఁడు సగముచూపుతో మేల్కొని రాముని మఱచిపోయి, 'రాముఁడన నెవ్వఁడు?' అనెను.

౩౬-౩౬½. వానరరాజుమంత్రులు సామవచనములచే సుగ్రీవునిఁ బ్రసన్ననిఁజేసి, ఆ లక్ష్మణుని నాతని కెఱింగించిరి.

హనూమంతం స సంవీక్ష్య హ్యంగదం చ పురఃస్థితమ్,
[1]సచివా నబ్రవీ ద్వాక్యం నిశ్చిత్య గురులాఘవమ్. ౩౭

న మే దుర్వ్యాహృతం కించి న్నాపి మే దురనుష్ఠితం,
లక్ష్మణో రాఘవభ్రాతా క్రుద్ధః కిమితి చింతయే. ౩౮

భావస్య నిశ్చయ స్తావ ద్విజ్ఞేయో నిపుణం శనైః,
న ఖల్వస్తి మమ త్రాసో లక్ష్మణా న్నాపి రాఘవాత్. ౩౯

[2]తచ్ఛ్రుత్వా లక్ష్మణోఽప్యాహ ఝూంకృత్య చ విభీషయన్. ౪౦
ఆదౌ దారుణతాటకాం కృతవధో యజ్ఞస్య రక్షాకరః
సీతార్థే హరచాపభంగ మకరో చ్ఛిష్యో జిత శ్శూలినః
మారీచః ఖలు లీలయా వినిహతో వాలీ హత స్సాంప్రతం
సోఽయం సంప్రతి రాఘవః కపిపతే! పంచాననో గర్జతి. ౪౧

న చ సంకుచితః పంథా యేన వాలీ హతో గతః,
సమయే తిష్ఠ సుగ్రీవ మా వాలిపథ మన్వగాః, ౪౨

వాలిహంతా శరో దుష్ట! కరే మేఽద్యాపి తిష్ఠతి,
స్మృత్వైత దాచర కపే! రామవాక్యం హృతం తవ. ౪౩

1 వాల్మీకిరా: ౩౨ స. 2 హనుమద్రామాయణమ్.

౩౭. అంత సుగ్రీవుఁ డాంజనేయమూర్తిని, అంగదుని ఎదుటనుండఁ గని గురులాఘవమును నిశ్చయించి మంత్రులతో నీక్రిందిరీతి నీ వాక్యమును బల్కెను.

౩౮. నేను చెడ్డమాట పలికియుండలేదు. చెడుగు నొనరించినదియు లేదు. రామచంద్రునితమ్ముఁ డగు లక్ష్మణుఁడు కోపించుటకుఁ గారణమేమి యని చింతించుచున్నాను.

౩౯. ఆతనిభావ మేమియో నేర్పుతో మెల్లనఁ దెలిసికొనవలసియున్నది. నాకు లక్ష్మణునివలనఁగాని రామునివలనఁగాని భయము లేదు.

౪౦. అది విని లక్ష్మణుఁడు నారి మొరయించి భయపెట్టుచు నిట్లనియె.

౪౧. కఃరాజా! తొలుత ఘోరయగు తాటకఁ జంపి యజ్ఞముఁ గాపాడి సీతకొఱకు శివధనుర్భంగ మొనరించి పరమేశ్వరుని శిష్యుఁ డగు పరశురాముని జయించి లీలగా మారీచుని సంహరించి యిపుడు వాలినిగూర్చి రాఘవుఁ డీయెడ పంచాననమట్లు గర్జించుచున్నాఁడు.

౪౨. సుగ్రీవా! వాలి చంపఁబడి యేమార్గము నంటి పోయినాఁడో ఆ మార్గ మింకను మూయఁబడలేదు. నీ వన్న ప్రతినకుఁ గట్టువడి యుండుము. అంతియేకాని వాలిమార్గమును మాత్ర మనుసరింపఁ బోకుము.

౪౩. ఓదుర్మార్గుఁడా! వాలిని సంహరించిన బాణ మిప్పుడును నాచేత నున్నది యని జ్ఞప్తియం దుంచుకొని నీయెడకుఁ గొనివచ్చిన రామవాక్యప్రకారము చేయుము.

తచ్ఛ్రుత్వా ఽతీవ సంత్రస్త స్సుగ్రీవో మదనాశనమ్. ౪౩½

1 తేన చాపస్వనేనాఽథ సుగ్రీవః ప్లవగాధిపః,
విజ్ఞాయాగమనం త్రస్త స్సంచచాల వరాసనాత్. ౪౪½

2 ప్రేషయిత్వా హనూమంతం తారా మాహ కపీశ్వరః. ౪౫
త్వం గచ్ఛ సాంత్వయంతీ తం లక్ష్మణం మృదుభాషితైః,
శాంత మంతఃపురం నీత్వా పశ్చా ద్దర్శయ మేఽనఘే. ౪౬

3 త్వద్దర్శనవిశుద్ధాత్మా న స కోపం కరిష్యతి,
న హి స్త్రీషు మహాత్మానః క్వచి త్కుర్వంతి దారుణమ్. ౪౭

* సా ప్రస్ఖలంతీ మదవిహ్వలాక్షీ ప్రలంబకాంచీ
గుణహేమసూత్రా, సలక్షణా లక్ష్మణసన్నిధా
నం జగామ తారా నమితాంగయష్టిః. ౪౮

* 'సా ప్రస్ఖలంతీ' త్యాదిశ్లోకార్థవిచారణేన తారాం పున స్సుగ్రీవ స్స్వీకృతవా నితి ద్యోత్యతే. త దయుక్త మితి తాత్పర్యేణ ఉమాసంహితాయాం దశమాధ్యాయే పరమేశ్వరం ప్రతి పార్వతీవచనమ్:—శ్లో. పుత్రిభార్యా శిష్యభార్యా కనిష్ఠభ్రాతు రేవ చ, స్నుషా చాగ్రజభార్యా చ మాతులస్య కుటుంబినీ. మాతృకల్పా ఇతి ఖ్యాతాః కథం తారా

1 వాల్మీకిరా: 33 స. 2 అధ్యాత్మరా: ౫ స. 3 వాల్మీకిరా: 33 స.

౪౩½. మదమును బోకార్చు నావాక్యమును విని సుగ్రీవుఁడు మిగుల భయముచే వణఁకెను.

౪౪½. వానరేశ్వరుఁడగు సుగ్రీవుఁడు ధనుష్టంకారముచే, నాతనిరాక నెఱింగి సింహాసనమునుండి చలించెను.

౪౫-౪౬. ముందుఁగా నాంజనేయుని బంపి కపిరాజు తారను జూచి యిట్లనియె:— అనఘురాలా! నీవు వెడలి మృదుసంభాషణలచే లక్ష్మణుని బతిమాలి శాంతించినపిమ్మట, అంతఃపురమునకుఁ గొనివచ్చి నాకుఁ జూపుము.

౪౭. నిన్ను దర్శించుటవలన క్రోధమాలిన్యము పోయి పరిశుద్ధమనస్సు గలవాఁ డగును. మహాత్ములు స్త్రీలయెడ నెప్పుడును దారుణముఁ జూపరు.

౪౮. *అంతట తార తొట్రుపడుచు మదముచే విహ్వలములగు నేత్రములు కలదై జారిపోవునొడ్డాణము, కటిసూత్రమును గలదై వినయముచే నొదిగియున్న శరీరముతో నుత్తమ సౌందర్యాది లక్షణములు గల యామె లక్ష్మణునిసన్నిధానమునకుఁ జనియె.

* 'సా ప్రస్ఖలంతీ' అనునది మొదలగు శ్లోకముల విమర్శింపగాఁ దారను దిరిగి సుగ్రీవుఁడు స్వీకరించెనని తోఁచుచున్నది. అది తగదను భావముచే నుమాసంహితయందుఁ బదియవయధ్యాయమునఁ బరమేశ్వరునిగూర్చి పార్వతి యన్నమాట : "కోడలు, శిష్యునిభార్య, తమ్మునిభార్య, వరుసచేఁ గోఁడలు, అన్నభార్య, మామభార్య తల్లి వంటివా రని చెప్పఁబడిరి. అట్టిచో సుగ్రీవునకుఁ దారతోడి సమాగమ మెట్లుచెల్లును?" అందులకు సమాధానముగా శివుఁ డిట్లనియె: "దేవీ! తారయొక్క జన్మవృత్తాంతము వినుము. క్షీరసముద్రము

న తాం సమీక్ష్యైవ హరీశపత్నీం తస్థా వుదాసీనతయా మహాత్మా, అవాఙ్ముఖో ఒభూ న్మనుజేంద్ర పుత్రః స్త్రీసన్నికర్షా ద్వినివృత్తకోపః. ౪౯

ఉవాచ తారా ప్రణయప్రగల్భం వాక్యం మహార్థం పరిసాంత్వపూర్వం, జానామి రోషం హరివీర బంధో ర్జానామి కార్యస్య చ కాలసంగమ్. ౫౦

న కామతంత్రే తవ బుద్ధి రస్తి త్వం వై యథా మన్యు వశం ప్రపన్నః, న దేశకాలౌ హి న చార్థధర్మా వవేక్షతే కామరతి ర్మనుష్యః. ౫౧

సమాగమః. తత్సమాధాన ముక్తం శివేన:—"తారాయా స్సంభవం దేవి శృణు క్షీరాబ్ధిమంథనే, తారా లక్ష్మీ వశుశ్చైవ కల్పవృక్ష స్తథైవ చ. అహల్యాఽప్సరస శ్చైవ సముత్పన్నాస్తు సుందరి!, కరాగ్రం దక్షిణం వాలీ సుషేణో వామ మగ్రహీత్. మమేయ మితి నిశ్చిత్య కలహం చక్రతుః ప్రియే, దేవై స్సుషేణకలహే పుత్రీతి ప్రతిపాదితా. అయోనిజా స్త్వంగనాసు గమనే నైవ కిల్బిషమ్, శాపా త్పూర్వం న దోష స్స్యా చ్ఛ్వేతకేతో స్తథైవ హి. రుమాయా యోనిజాతాయా గమనం లోకగర్హితమ్, వానరాణా మయం ధర్మః సత్యో గుహ్య స్సనాతన"ఇతి.

౪౯. వానరరాజపత్నిఁ జూచి, మనుజేంద్రపుత్రుఁడును, మహాత్ముఁడును లక్ష్మణుఁ డుదాసీనుఁడై యుండెను. తల వంచుకొనెను. స్త్రీసామీప్యమువలన కోపము మరలించుకొన్నవాఁ డయ్యెను.

౫౦. పిమ్మట తార ప్రేమమునఁ బ్రగల్భమైనట్టియు, గొప్ప అర్థము గలట్టియు, ఓదార్పుగలట్టియు నీవాక్యమును బలికెను: 'కపిరాజ బంధుఁడవు రామచంద్రుని రోషము నెఱుంగుదును. కార్యాచరణమునకు సమయము చేకూరవనియు నెఱుంగుదును.

౫౧. నీవు కోపమునకు వశుఁడవైతి వన్న చింతమాత్రముచే నీబుద్ధి కామతంత్రమున నున్నదనుటకు వీలులేదు. కామాధీనుఁడగు మనుష్యుఁడు దేశకాలములను అర్థధర్మములనుగూడ లెక్కింపఁడు.

మథించినవేళ, తార, లక్ష్మి, కామధేనువు, కల్పవృక్షము, అహల్య అప్సరసలు బుట్టిరి. తార కుడిచేతిని వాలి, సుషేణుఁ డెడమ చేతిని గ్రహించిరి. 'ఈమె నాది, యీమె నాది'యని కలహము గావించిరి. అయ్యెడ దేవతలు తారను సుషేణునకుఁ గుమార్తెగను వాలికి భార్యగను నిర్దేశించిరి. అయోనిజయగు నంగనతోడి సంగమమున దోషము లేదు. శ్వేతకేతువునకు మున్ను దోషము లేకపోయెను. రుమ 'యోనిజ' యగుటవలన నామెను గ్రహించిన వాలి దోషయుక్తుఁ డయ్యెను. ఇది వానరులయొక్క నిజమును, గుహ్యమును, సనాతనము నగు ధర్మము."

మహర్షయో ధర్మతపోభికామాః కామాను
కామాః ప్రతిబద్ధమోహాః, అయం ప్రకృత్యా చపలః
కపి స్తు కథం న సజ్జేత సుఖేషు రాజా. ౫౨

1 రామప్రసాదా త్కీర్తిం చ కపిరాజ్యం చ శాశ్వతం,
ప్రాప్తవా నిహ సుగ్రీవో రుమాం మాం చ పరంతప. ౫౩
సుదుఃఖం శయితః పూర్వం ప్రాప్యేదం సుఖ ముత్తమం,
ప్రాప్తకాలం న జానీతే విశ్వామిత్రో యథా మునిః. ౫౪
ఘృతాచ్యాం కిల సంసక్తో దశ వర్షాణి లక్ష్మణ. ౫౪½
అహోఽమన్యత ధర్మాత్మా కిం పున ర్యః పృథగ్జనః. ౫౫

కృతా తు సంస్థా సౌమిత్రే సుగ్రీవేణ యథా పురా.
అద్య తై ర్వానరైః స్సర్వై రాగంతవ్యం మహాబలైః. ౫౬

శతకోటిసహస్రాణి లంకాయాం కిల రాక్షసాః,
అయుతాని చ షట్త్రింశ త్సహస్రాణి శతాని చ. ౫౭
అహత్వా తాంశ్చ దుర్ధర్షా న్రాక్షసా న్కామరూపిణః,
న శక్యో రావణో హంతుం యేన సా మైథిలీ హృతా. ౫౮
ఏవ మాఖ్యాతవా న్వాలీ స హ్యభిజ్ఞో హరీశ్వరః,
తేన శక్యా రణే హంతు మసహాయేన లక్ష్మణ. ౫౯

2 త దాగచ్ఛ మహాబాహో చారిత్రం రక్షితం త్వయా.
అచ్ఛలం మిత్రభావేన సతాం దారావలోకనమ్. ౬౦

1 వాల్మీకి రా: 35 స. 2 వాల్మీకి రా: 33 స.

౫౨. ధర్మతపోనిరతులగు మహర్షులుగూడ కామాసక్తులై మోహబద్ధులగుచున్నారు. అట్టిచో స్వభావము చేతనే చపలుఁడగు నీ కోతి రాజు, సుఖములందు ఏల సక్తుఁడు గాకుండును?

౫౩-౫౫. రాముననుగ్రహమువలన, శాశ్వతమగు కపిరాజ్యమును, కీర్తిని, రుమను, నన్నునుగూడ పొందియున్నాఁడు. మున్ను మిగుల దుఃఖములఁబడియుండి, ఇపు డత్యుత్తమములగు సుఖములఁ బొంది, విశ్వామిత్రుఁడు ఘృతాచియందు పదిసంవత్సరములు సక్తుఁడైనట్లె సమయము వచ్చినదని యెఱుంగకున్నాఁడు. ధర్మాత్ముఁడగు విశ్వామిత్రుఁడే అట్లుకాఁగా మిగిలినవానిసంగతి చెప్పనేల?

౫౬. లక్ష్మణా! మున్ను సుగ్రీవుఁడు చేసిననిర్ణయప్రకారము అన్ని దిక్కులనుండియు మహాబలవంతులగు వానరు లెల్లరు రావలసి యున్నారు.

౫౭-౫౮. లంకానగరమున, లెక్కించుట కశక్యులై కోట్లకొలఁది రాక్షసులు గలరు. దుర్ధర్షులును కామరూపులును అగు ఆ రాక్షసులఁ జంపకుండ సీతను హరించిన రావణుని జంపశక్యముగాదు.

౫౯. వాలి యిట్లు చెప్పియున్నాఁడు. ఆ కపిరాజు బాగుగా నెఱింగిన వాఁడు. (కనుక) లక్ష్మణా! యుద్ధమున సాహాయ్యములేనిదే రాక్షసుల సంహరింప శక్యముగాదు.

౬౦. మహాబాహూ! లోనికి రమ్ము, నీచే నీనడవడి కాపాడఁబడినది. మిత్రభావముచే పరభార్యాదర్శనము దోషములేదు.

[సర్గ

తారయా చాభ్యనుజ్ఞాత స్త్వరయా చాపి చోదితః,
ప్రవివేశ మహాబాహు రభ్యంతర మరిందమః. ౯

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
అష్టమ స్సర్గః,

నవమ స్సర్గః.

1 తత స్సుగ్రీవ మాసీనం కాంచనే పరమాసనే,
మహార్హాస్తరణోపేతే దదర్శాదిత్యసన్నిభమ్. ౧

2 సుగ్రీవో లక్ష్మణం దృష్ట్వా బభూవ వ్యధితేంద్రియః,
ఉత్పపాత హరిశ్రేష్ఠో హిత్వా సౌవర్ణ మాసనమ్. ౨

రుమాద్వితీయం సుగ్రీవం నారీమధ్యగతం స్థితం,
అబ్రవీ ల్లక్ష్మణః క్రుద్ధ స్సతారం శశినం యథా. 3

పూర్వం కృతార్థో మిత్రాణాం న త త్ప్రతికరోతి యః,
కృతఘ్న స్సర్వభూతానాం స వధ్యః ప్లవగేశ్వర!. ౪

గీతోఽయం బ్రహ్మణా శ్లోక స్సర్వలోకనమస్కృతః,
దృష్ట్వా కృతఘ్నం క్రుద్ధేన తం నిబోధ ప్లవంగమ!. ౫

---

1 వాల్మీకి. రా: 33 సర్గ. 2 వాల్మీకి రా: 3౪ సర్గ.

౯]

౯౧. తారచే ననుమతింపఁబడినవాఁడై తొందరగాఁ బ్రేరేపింపఁబడి మహాబాహుఁడును శత్రుసంహారకుండు నగు లక్ష్మణుఁడు లోనఁ బ్రవేశించెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
ఎనిమిదవసర్గము.

తొమ్మిదవసర్గము.

౧. లక్ష్మణుఁ డంతట గొప్పవిలువగల యాస్తరణములతోఁగూడిన బంగారపుసింహాసనమున నాసీనుఁడై, సూర్యునట్లు ప్రకాశించుచున్న సుగ్రీవునిం గాంచెను.

౨. సుగ్రీవుఁడును లక్ష్మణునిం గాంచి క్షోభించిన యింద్రియములు కలవాఁడై సువర్ణసింహాసనమును వదలిపైచి నిలువఁబడెను.

3. రుమతోఁ గూడి వానరస్త్రీలనడుమ నున్న సుగ్రీవుని, నక్షత్రముల నడుమనున్న చంద్రునట్లున్నవానిని జూచి, లక్ష్మణుఁడు క్రోధము నొంది యిట్లనియె.

౪. ఓ వానరేశ్వరా! ఎవ్వఁడు ముందుఁగాఁ దన ప్రయోజనమును జెల్లించుకొని, యట్లు చెల్లించిన మిత్రులకుఁ బ్రత్యుపకారము సేయకుండునో వాఁడు కృతఘ్నుఁ డనఁబడును. అట్టివాఁ డన్ని భూతములచేతను జంపఁదగినవాఁడు.

౫. కృతఘ్నుఁడగువాని నొకనిఁ జూచి క్రుద్ధుఁడైన బ్రహ్మచే నెల్లలోకములచేతను మ్రొక్కఁదగిన యీ క్రిందిశ్లోకము పాడఁబడినది. ఓ వానరా! అది తెలిసికొనుము.

బ్రహ్మఘ్నే చ సురాపే చ చోరే భగ్నవ్రతే తథా,
నిష్కృతి ర్విహితా సద్భిః కృతఘ్నే నాస్తి నిష్కృతిః. ౬

1 సుగ్రీవోఽప్యర్ఘ్యపాద్యాద్యై ర్లక్ష్మణం ప్రతిపూజ్య చ,
ఆలింగ్య ప్రాహ రామస్య దాసోఽహం తేన రక్షితః. ౭

2 యది కించి దతిక్రాంతం విశ్వాసా త్ప్రణయేన వా,
ప్రేష్యస్య క్షమితవ్యం మే న కశ్చి న్నాపరాధ్యతి. ౮

3 రామ స్స్వతేజసా లోకాన్ క్షణార్ధేనైవ జేష్యతి,
సహాయమాత్రి మేవాహం వానరై స్సహితః ప్రభో. ౯

సౌమిత్రిరపి సుగ్రీవం ప్రాహ కించి న్మయోదితం,
తత్ క్షమస్వ మహాభాగ! ప్రణయా ద్భాషితం మయా. ౧౦

4 ఏతస్మి న్నంతరే సర్వే యూథపా శ్శీఘ్రగామినః,
కిష్కింధాం త్వరయా ప్రాప్తా స్సుగ్రీవో యత్ర వానరః. ౧౧
తాన్ దృష్ట్వా విస్మితో భూత్వా సుగ్రీవం లక్ష్మణోఽబ్రవీత్,
5 గచ్ఛామోఽద్యైవ సుగ్రీవ! రామ స్తిష్ఠతి కాననే. ౧౩
ఏక ఏవాఽతిదుఃఖార్తో జానకీవిరహా త్ప్రభుః. ౧౪

1 అధ్యాత్మ రా: ౫ సర్గ. 2వాల్మీకి. రా: ౩౬ సర్గ.
3 అధ్యాత్మ రా: ౫ సర్గ. 4 శివరా: 3 సర్గ. 5 అధ్యాత్మ రా: ౫ సర్గ.

౬. బ్రహ్మహత్య చేసినవానికి, కల్లుత్రాగినవానికి, దొంగకు, వ్రతభ్రష్టునకుఁ బ్రాయశ్చిత్తము సజ్జనులచే విహితమై యున్నది. కాని కృతఘ్నుఁడగువాని కెట్టి ప్రాయశ్చిత్తమును లేదు.

౭. (అయ్యెడ) సుగ్రీవుఁ డర్ఘ్యపాద్యాదివిధులచే లక్ష్మణుని బూజించి కౌఁగిలించి యిట్లనియె. నేను రాముని దాసుఁడను. ఆతనిచే సంరక్షింపఁబడినాఁడను.

౮. ఈసేవకుఁడు (నేననుట) తనయెడఁగల విశ్వాసముచేఁ గాని, ప్రేమ చేతఁగాని యేదైన నించుక నేర మొనరించెనా దానిని క్షమింపఁ దగును. ఎవ్వఁడైన నించుక యపరాధము చేయకపోఁడు.

౯. ప్రభూ! శ్రీరామచంద్రుఁడు తన తేజము చేతనే యెల్లలోకముల నర్ధక్షణమున జయింపఁగలఁడు. నేను వానరులతోఁగూడ సహాయ మాత్రుఁడనే యగుదును.

౧౦. అంతట లక్ష్మణుఁడును సుగ్రీవునితో 'మహాభాగుఁడా! నే నించుక యాడినమాటలను సైరింపుము. ప్రేమచేతనే యిట్లు మాట్లాడితిని' అని పలికెను.

౧౧. ఇంతలో శీఘ్రగమనులగు వానరసేనాధిపతులెల్లరును సుగ్రీవుఁడున్న కిష్కింధానగరమునకుఁ ద్వరగా వచ్చిరి.

౧౨-౧౪. వారి నందరినిజూచి లక్ష్మణుఁ డాశ్చర్యపడి సుగ్రీవునితో నిట్లనియె. సుగ్రీవా! ఇప్పుడే మనము వెళ్లుదము. జానకీవియోగమువలన దుఃఖార్తుఁడై శ్రీరామచంద్రప్రభు వొంటరిగా నరణ్యమునం దున్నాఁడు.

తథేతి రథ మారుహ్య లక్ష్మణేన సమన్వితః,
వానరై స్సహితో రాజా రామ మేవాన్వపద్యత. ౧౩½

భేరీమృదంగై ర్బహుభిఋక్షవానరైః శ్వేతాతప
త్రై ర్వ్యజనైశ్చ శోభితః, నీలాంగదాద్యై
ర్హనుమత్ప్రధానై స్సమావృతో రాఘవ మభ్యగా ద్ధరిః. ౧౪½

1 దృష్ట్వా రామం సమాసీనం గుహాద్వారి శిలాతలే. ౧౫
చేలాజినధరం శ్యామం జటామాలివిరాజితం,
విశాలనయనం శాంతం స్మితచారుముఖాంబుజమ్. ౧౬
రథా ద్దూరా త్సముత్పత్య వేగా త్సుగ్రీవలక్ష్మణౌ,
రామస్య పాదయో రగ్రే పేతతు ర్భక్తిసంయుతౌ. ౧౭

గుహాస్థాశ్చ గిరిస్థాశ్చ వృక్షస్థాశ్చైవ వానరాః,
తై స్సార్థం పర్వతాకారై ర్వానరై ర్భీమవిక్రమైః. ౧౮
సుగ్రీవ శ్శీఘ్ర మాగత్య వవందే రాఘవం తదా,
లక్ష్మణోఽపి నమస్కృత్య రామం భ్రాతర మబ్రవీత్. ౧౯
ప్రసాదం కురు సుగ్రీవే వినీతే చాధునా నృప. ౧౯½

రామ స్సుగ్రీవ మాలింగ్య పృష్ట్వాఽనామయ మంతికే,
స్థాపయిత్వా యథాన్యాయం పూజయామాస ధర్మవిత్. ౨౦½

తతోఽబ్రవీ ద్రఘుశ్రేష్ఠం సుగ్రీవో భక్తినమ్రధీః. ౨౧

1 అధ్యాత్మ రా: ౬ సర్గ.

౧౩½. అట్లేయని సుగ్రీవుఁడు లక్ష్మణునితోఁగూడ తేరెక్కి వానరులందరితో శ్రీరామునిసన్నిధి కేగెను.

౧౪½. భేరులు, మృదంగములు మ్రోయ ఋక్ష వానర సంఘములు దన్ను గొలువ, శ్వేతచ్ఛత్రముతోడను, వింజామరలతోడను బ్రకాశించుచు, నీలుఁడు, అంగదుఁడు, హనుమంతుఁడు మొదలగు మంత్రివరులు కూడ రాఁగా శ్రీరామచంద్రునిసన్నిధికి సుగ్రీవుఁ డరిఁగెను.

౧౫-౧౭. గుహాద్వారమున నొకరాతిపలకపై నాసీనుఁడై, వల్కలములను, అజినమును ధరించి, శ్యామలగాత్రుఁడై, జటాకిరీటములతోఁ బ్రకాశించుచు, విశాలనయనుఁడై, శాంతుఁడై చిఱునగవుచే సుందరమైన ముఖకమలముచే నొప్పారుచున్న శ్రీరామచంద్రునిం జూచి, సుగ్రీవలక్ష్మణులు వేవేగ దూరమునుండి రథమునుండి దిగి, భక్తియుక్తులై రామభద్రునిపాదసన్నిధిని వ్రాలిరి.

౧౮-౧౯½. గుహల నుండువారును, పర్వతములయం దుండువారును, వృక్షములయందు వసించువారును పర్వతాకారులును భయంకర పరాక్రమసంపన్నులు నగు వానరులందరితోఁగూడి సుగ్రీవుఁడు శీఘ్రముగ వచ్చి శ్రీరామునకు నమస్కరించెను. లక్ష్మణుఁడు నన్నకు మ్రొక్కి 'ఇయ్యెడ వినీతుఁడగు సుగ్రీవునెడ ననుగ్రహము నెఱపుము' అని పలికెను.

౨౦½. శ్రీరాముఁ డంతట సుగ్రీవునిం గౌఁగిలించుకొని, యారోగ్యప్రశ్నము నొనరించి, సమీపమునఁ గూర్చుండ నియమించి, న్యాయానుసారముగ ధర్మవేత్తయగు నాతఁడు పూజించెను.

౨౧. సుగ్రీవుఁడంతట భక్తిచే వినమ్రమైన చిత్తముగలవాఁడై రఘునాయకునితో నిట్లనియె.

దేవ! పశ్య సమాయాంతీం వానరాణాం మహాచమూం,
సర్వే దేవాంశసంభూతా స్సర్వే యుద్ధవిశారదాః. ౨౨
1 దేవగంధర్వపుత్రాశ్చ వానరాః కామరూపిణః,
స్వైః స్వైః పరివృతా స్సైన్యై ర్వర్తంతే పథి రాఘవ. ౨౩

2 మహేంద్రహిమవద్వింధ్యకైలాసశిఖరేషు చ,
మందరే పాండుశిఖరే పంచశైలేషు యే స్థితాః. ౨౪

పర్వతేషు సముద్రాంతే పశ్చిమాయాం తు యే దిశి,
ఆదిత్యభవనే చైవ గిరౌ సంధ్యాభ్రసన్నిభే. ౨౫

పద్మతాళవనం భీమం సంశ్రితా హరిపుంగవాః,
అంజనే పర్వతే చైవ యే వసంతి ప్లవంగమాః. ౨౬

మనశ్శిలాగుహావాసా వానరాః కనకప్రభాః,
మేరుపార్శ్వగతా శ్చైవ యే ధూమ్రగిరిసంశ్రితాః. ౨౭

తరుణాదిత్యవర్ణాశ్చ పర్వతే చ మహారుణే,
వనేషు చ సురమ్యేషు సుగంధిషు మహాత్సు చ. ౨౮

తాపసానాం చ రమ్యేషు వనాంతేషు సమంతతః,
3 ఆగమిష్యంతి తే రాజన్ మహేంద్రసమవిక్రమాః. ౨౯

నిహత్య రావణం సంఖ్యే హ్యానయిష్యంతి మైథిలీమ్. ౨౯½

---

1 వాల్మీకి రా: ౩౮ సర్గ. 2 వాల్మీకి రా: ౩౭ సర్గ.
3 వాల్మీకి రా: ౩౮ సర్గ.

౨౨-౨౩ దేవా! చూడుము, వానరులసైన్య మిదే వచ్చుచున్నది. ఇందలి యోధులందరు దేవాంశసంభూతులు, అందరును యుద్ధవిశారదులు, దేవతలకు గంధర్వులకుఁ బుట్టినవారు, కామరూపులు. ఈవానరులు తమతమ సైన్యములతోఁగూడి యింకను మార్గమధ్యమున నున్నవారు. (ఇంకను గొందరిటకుఁ బ్రయాణమై దారిలో నున్నవారనుట)

౨౪-౨౯. మహేంద్రము, హిమవంతము, వింధ్యము మొదలగు పర్వతములందు, కైలాసశిఖరములందును, మందరమునందును, పాండుశిఖరమునను, పంచశైలములయందును నే వానరు లుండిరో; సముద్రాంతమునను, పర్వతములయందును, పడమటిదెసను, సంధ్యాకాలముననుండు మేఘమట్లుగఁ బ్రకాశించు నాదిత్యభవనమను పర్వతమునందును, పద్మతాళమను భయంకరవనమును నాశ్రయించియు, అంజనపర్వతమునందు నున్నవానరు లెవ్వరో వారును, మనశ్శిలా గుహలయందుండు స్వర్ణచ్ఛాయగల వానరులును, మేరుపర్వతపుచరియల నుండువారును, ధూమ్రపర్వతాశ్రితులును, మహారుణమను పర్వతమున నుదయసూర్యుని వర్ణమువంటి వర్ణముగలవారును, మిక్కిలిసుందరములును, సుగంధభూయిష్ఠములు నగు గొప్ప వనములయందును, తపస్విజను లుండు రమ్యములగు వనములయందును గల వానరు లెల్లరును, మహేంద్రసమవిక్రమముగలవారలు నీకొఱకు వచ్చుచున్నారు.

౨౯½. వీ రెల్లరును యుద్ధమున రావణుం బరిమార్చి జానకిం దేఁగలరు.

[1] ఇతి బ్రువాణం సుగ్రీవం రామో ధర్మభృతాం వరః,
బాహుభ్యాం సంపరిష్వజ్య ప్రత్యువాచ కృతాంజలిమ్. ౩౦½

జానా మ్యహం త్వాం సుగ్రీవ! సతతం ప్రియవాదినం,
త్వత్సనాథ స్సఖే సంఖ్యే జేతాస్మి సకలా నరీన్. ౩౧½
త్వమేవ మే సుహృ న్మిత్రసాహాయ్యం కర్తు మర్హసి. ౩౨

జహారాత్మవినాశాయ వైదేహీం రాక్షసాధమః,
వంచయిత్వా తు పౌలోమీ మనుహ్లాదో యథా శచీమ్. ౩౩
అచిరా త్తం వధిష్యామి రావణం నిశితై శ్శరైః,
పౌలోమ్యాః పితరం దృప్తం శతక్రతు రివాహవే. ౩౪

ఏతస్మి న్నంతరే చైవ రజ స్సమభివర్తత, ౩౪½
ఉష్ణాం తీవ్రాం సహస్రాంశో శ్ఛాదయ న్గగనే ప్రభామ్,
చచాల చ మహీ సర్వా సశైలవనకాననా. ౩౫½
తతో నగేంద్రసంకాశై స్తీక్ష్ణదంష్ట్రై ర్మహాబలైః,
కృతాన్న సంఛాదితా భూమి రసంఖ్యేయైః ప్లవంగమైః. ౩౬½

1 వాల్మీకి రా: ౫ సర్గ.

౩౦½. ధార్మికజనాగ్రణియగు శ్రీరాముఁ డిట్లు పలుకుచు దోసి లొగ్గియున్న సుగ్రీవుని, బాహువులు చాచి కౌఁగిలించుకొని యిట్లని బదులు వలికెను.

౩౧½-౩౨ సుగ్రీవా! ప్రియమునే యెల్లప్పుడు పలుకుదువని నిన్ను నే నెఱుంగుదును. మిత్రమా! నీతోఁగూడి యుద్ధమున నెల్లర శత్రువులను జయింపఁగలను. నీవే నాకు ప్రియమిత్రుఁడవు. మిత్రసాహాయ్య మొనరింపఁదగుదువు.

౩౩. అనుహ్లాదుఁడు శచీదేవిని వంచించి హరించినటుల రాక్షసాధముఁడగు రావణుఁడు తనవినాశముకొఱకు వైదేహిని హరించెను.

౩౪. యుద్ధమున దేవేంద్రుఁడు, గర్వితుండగు పౌలోమితండ్రిని సంహరించినటుల, వాఁడియగుబాణములచే శీఘ్రముగా నా రావణుని వధింపఁగలను. (ఇంద్రుఁడు కోరిన శచీదేవి నామెతండ్రియగు పులోముని యనుమతిచే ననుహ్లాదుఁ డనువాఁడు హరించెను. ఇంద్రు డప్పు డట్టి యకార్యమున కంగీకరించిన పులోముని జంపి శచిని బెండ్లియాడెనఁట).

౩౪½. ఇంతలో నాకసమునఁ బరాగము క్రమ్ముకొనెను.

౩౫½. వేఁడిగల్గి తీవ్రమగు సహస్రకిరణుని (సూర్యుని) కాంతినిగూడ కప్పివేసెను. పర్వతములు వనములతోఁగూడిన భూమియు సంచలించెను.

౩౬½. అనంతరము భూమి, పర్వతములవంటి శరీరములు గలవారును వాఁడియగు కోఱలు గలవారును మహాబలవంతులును లెక్కించుట కలవిగానివారు నగువానరులచే దట్టముగాఁ గప్పఁబడెను.

నాదేయైః పార్వతీయైశ్చ సాముద్రైశ్చ మహాబలైః,
హరిభి ర్మేఘనిర్హ్రాదై రన్యైశ్చ వనచారిభిః. ౩౪

నిమేషాంతరమాత్రేణ తత స్తై ర్హరియూథపైః,
కోటీశతపరీవారైః కామరూపిభి రావృతా. ౩౫

యూథపా స్సమనుప్రాప్తా స్తేషాం సంఖ్యా న విద్యతే,
శిరోభి ర్వానరేంద్రాయ సుగ్రీవాయ న్యవేదయన్. ౩౯

సుగ్రీవ స్త్వరితో రామే సర్వాం స్తా న్వానరర్షభాన్,
నివేదయిత్వా ధర్మజ్ఞః స్థితః ప్రాంజలి రబ్రవీత్. ౪౦

యథాసుఖం పర్వతనిర్ఝరేషు వనేషు సర్వేషు
చ వానరేంద్రాన్, నివేశయిత్వా విధివ ద్బలాని బలం
బలజ్ఞః ప్రతిపత్తు మీష్టే. ౪౧

[1] అథ రాజా సమృద్ధార్థ స్సుగ్రీవః ప్లవగేశ్వరః,
ఉవాచ నరశార్దూలం రామం పరబలార్దనమ్. ౪౨

ఆగతా వానరా ఘోరా దైత్యదానవసన్నిభాః,
త్వత్సైన్యం త్వద్వశే యుక్త మాజ్ఞాపయితు మర్హసి. ౪౩

---

1 వాల్మీకి రా: ౪౦ సర్గ.

౯]

౩౪-౩౫. నదీనదముల వసించువారును, పర్వతప్రాంతములం దుండువారును, సముద్రతీరవాసులును, మహాబలురును, మేఘములవంటి గర్జనలుఁగల వానరులతోను నింకను వనములందు సంచరించు నితర కపిసేనానాయకులును కామరూపులు నగు నూఱుకొలది కోట్లకొలఁది వానరవీరులతో నిమిషకాలములో (భూమి) యావరింపఁబడియుండెను.

౩౯. అనేకులు వానరసేనానాయకులు వచ్చియుండిరి. వారిని లెక్కించుట కలవిగాకుండెను. వారు శిరముల వంచి మ్రొక్కి తమ రాకఁ గూర్చి సుగ్రీవున కెఱిఁగించిరి.

౪౦. అంత సుగ్రీవుఁడు, ఆ వచ్చిన వానరవీరుల నందఱను రాముని కెఱుకపఱచి ధర్మరహస్యమును గుర్తెరింగినవాఁడై దోసిలొగ్గి నిలువఁబడి రామునితో నిట్లు పలికెను.

౪౧. సుగ్రీవుఁడు కొండవాగుల ప్రక్కప్రదేశములందును సమస్తవనములందును, వానరశ్రేష్ఠులను సుఖముగా విడియించి బలాభిజ్ఞుండగు నతఁడు యథావిధిగా సైన్యములను, బలమును తెలిసికొనఁగోరెను. (అనఁగా తన సైన్యపరిమాణమును గనిపెట్టఁగలవాఁడై యుండెడిని.)

౪౨. సమకూడిన యుద్ధసన్నాహములుగలట్టియు వానరరాజునగు సుగ్రీవుఁడు శత్రుసంహారకుండును నరశ్రేష్ఠుఁడు నగు శ్రీరామునిగూర్చి యిట్లు పలికెను.

౪౩. రామా! దేవరాక్షసులతో సమానులును ఘోరులునగు వానరులు వచ్చియున్నారు. నీ సైన్య మిది. నీవశమం దుండునది. నీ వాజ్ఞ నొసంగఁదగుదువు.

ఇతి బ్రువాణం సుగ్రీవం రామో దశరథాత్మజః,
బాహుభ్యాం సంపరిష్వజ్య ఇదం వచన మబ్రవీత్. ౪౪½

జ్ఞాయతాం మమ వైదేహీ యది జీవతి వా న వా,
స చ దేశో మహాప్రాజ్ఞ యస్మి న్వసతి రావణః. ౪౫½

నాఽహ మస్మి ప్రభుః కార్యే వానరేశ న లక్ష్మణః,
త్వమేవాజ్ఞాపయ విభో! మమ కార్యవినిశ్చయమ్. ౪౬½

ఏవ ముక్త స్తు సుగ్రీవో వినతం నామ యూథపం,
అబ్రవీ ద్రామసాన్నిధ్యే లక్ష్మణస్య చ ధీమతః. ౪౭½

సోమసూర్యాత్మజై స్సార్థం వానరై ర్వానరోత్తమ. ౪౮
వృత శ్శతసహస్రేణ వానరాణాం తరస్వినాం,
అధిగచ్ఛ దిశం పూర్వాం సశైలవనకాననామ్. ౪౯

తత్ర సీతాం చ వైదేహీం నిలయం రావణస్య చ,
మార్గధ్వం గిరిశృంగేషు వనేషు చ నదీషు చ. ౫౦

* నదీం భాగీరథీం రమ్యాం సరయూం కౌశికీం తథా,
కాళిందీం యమునాం రమ్యాం యామునం చ మహాగిరిమ్. ౫౧

* వ్యాః—అథ సీతాన్వేషణాయ పూర్వస్యాం దిశి సుగ్రీవేణ వినతాదివానర ప్రేషణమ్ — నదీ మిత్యాది. భవద్భిః భాగీరథ్యాదికం ప్రాప్య ఏత త్పూర్వోక్తసర్వం విచే

౯]

౪౪½. ఇట్లు పల్కుచున్న సుగ్రీవుని, దశరథకుమారుఁడగు రాముఁడు బాహువులతోఁ గౌఁగిలించుకొని యీవాక్యముఁ బలికెను.

౪౫½. మిగుల బుద్ధిశాలివగు నో సుగ్రీవా! తొల్లి నాసీత జీవించియున్నదో లేదో తెలిసికొనుము. పిదప రావణుఁడు నివసించు ప్రదేశముఁగూడ విచారింపుము.

౪౬½. ఓ వానరరాజా! ఈ జరుపఁబోవు కార్యవిధానమందు నేనుగాని లక్ష్మణుఁడుగాని సమర్థులము గాము. ఓ ప్రభూ! నా కార్యనిశ్చయముఁగూర్చి నీవే వీరి నాజ్ఞాపింపుము.

౪౭½. ఈరీతి రాముఁడు పల్కఁ, సుగ్రీవుఁడు రామలక్ష్మణుల యెదుట కపిసేనానాయకుఁడగు వినతునిఁ బిల్చి యిట్లనియె.

౪౮-౪౯. ఓ! వానరోత్తమా! చంద్రసూర్యకుమారులగు వానరులతోను, మహాబలవంతులగు నూర్లు వేలకొలఁది యితర వానరసైన్యములతోను గూడి, పర్వతారణ్యములతో నిండిన తూర్పుదిక్కునకేగుము.

౫౦. అచట వనములందును, పర్వత శిఖరములందును నదీప్రాంతములందును సీతను వెదకుఁడు. రావణుని నివాసస్థానమును గూడ గమనింపుఁడు.

౫౧-౫౨. *మనోహరమగు గంగానదిని, సరయూనదిని, కౌశికనదమును, కాళిందీనదిని, యమునానదిని యమునానదీతీరమం దుండు పెద్ద

*ఇటుపై సీతాన్వేషణముకొరకుఁ బూర్వదిశకు వినతాదివానరులను సుగ్రీవుఁడు బంపుట:- మీరు భాగీరథి మొదలగు నదులఁ జేరి యీ పూర్వోక్తములయిన ప్రదేశము లన్ని వెదకుఁడని సంబంధము. "యామున"మను మహాపర్వతము (అనఁగా) యమునానదీసన్ని

సరస్వతీం చ సింధుం చ శోణం మణినిభోదకం,
మహీం కాలమహీం చైవ శైలకాననశోభితామ్. ౨౨

బ్రహ్మమాలా న్విదేహాంశ్చ మాళవా న్కాశికోసలాన్,
మాగధాంశ్చ మహాగ్రామా న్పుండ్రా న్వంగాం స్తథైవ చ. ౨౩

పత్తనం కోశకారాణాం భూమిం చ రజతాకరామ్. ౨౩½

సర్వ మేత ద్విచేతవ్యం మార్గయద్భి స్తత స్తతః,
మందరస్య చ యే కోటిం సంశ్రితాః కేచి దాయతామ్. ౨౪½

కర్ణప్రావరణా శ్చైవ తథా చాప్యోష్ఠకర్ణకాః,
కిరాతాః కర్ణచూడాశ్చ హేమాంగాః ప్రియదర్శనాః. ౨౫½

ఆమమీనాశనా స్తత్ర కిరాతా ద్వీపవాసినః,
అంతర్జలచరా ఘోరా నరవ్యాఘ్రా ఇతి శ్రుతాః. ౨౬½

తవ్య మితి సంబంధః. యామునం మహాగిరిం = యమునాసంబంధినం పర్వతం, మహ్యాదయో దేశవిశేషాః, మహాగ్రామాన్ = మహాగ్రామయుక్తాన్, కోశకారాణాం = రాజవిశేషాణా మితి కేచిత్, కిరాతాః = అల్పతనవః ని. 'స్యాత్కిరాతస్తు భూనింబే మ్లేచ్ఛే చాల్పతనా వపీ'తి విశ్వః,. యవద్వీపసువర్ణరూప్యకా వపి = లంకాద్వీపవ ల్లవణసముద్రాంతర్వర్తినౌ ద్వీపవిశేషౌ, తతః ప్లక్షద్వీప ఇతి.

పర్వతమును, సరస్వతీనదిని, సింధువును, రత్నములవలె ఎఱ్ఱనినీరు గల (శోణ) యనెడి నదమును వెదకుఁడు.

౨౩½. పర్వతములతోడను వనములతోడను ప్రకాశించు మహీ, కాలమహీ యను నదులను, బ్రహ్మమాల దేశములను, విదేహము, మాళవములు, కాశి, కోసలదేశములను, మాగధములను,మగధ మహాగ్రామ పుండ్ర వంగాది దేశములను, పట్టుపురుఁగులు పెంపఁబడు పత్తనమును, వెండిగను లున్న ప్రదేశములను పూర్తిగా నెల్లయెడలను సీతాదేవిని వెదకుఁడు.

౨౪½-౨౬. విశాలమగు మందరపర్వతశిఖరము నాశ్రయించి చెవులు లేనివారు, పెదవులపైఁ జెవులుఁ గలవారు, చెవులపై జుట్టుగలవారు, బంగారమువంటి శరీరము గలవారును, సుందరులును నగు కిరాతులు గలరు. మరియు ద్వీపాంతరములందు వసించుచు నొకప్పుడు మందరమందుఁగూడ నివసించు పచ్చిచేపలఁ దినువట్టియు సగముమనుష్య శరీరము, సగము వ్యాఘ్రశరీరముఁ గలవారగుటచే (నరవ్యాఘ్రములని) పేరుఁ గలిగిన కిరాతులు గలరు. సముద్రజలమునడుమనున్న పర్వతములను పట్టనముల నాశ్రయించినవారు గలరు. ఆవనచరులనివాస

ధిని నున్నదని యర్థము. మహీ, కాలమహీ, యనునవి దేశ విశేషములనియు, మహాగ్రామాన్ =(అనఁగా) గొప్ప గ్రామములతోఁ గూడినవియనియు, కోశకారాణాం=(అనఁగా) రాజవిశేషుల యనియుఁ గొందఱు చెప్పుదురు. కిరాతులు (అనఁగా) అల్పతనులు, (కిరాత అను పదము నేలవేమునందును, మ్లేచ్ఛులందును అల్పతనులందును వర్తించును.) యవద్వీప సువర్ణరౌప్యక ద్వీపములు రెండును లంకాద్వీపమువలె లవణసముద్రమధ్యమం దున్నవి. లవణ సముద్రమునకావల ప్లక్షద్వీపము గలదు.

ఏతేషా మాలయా స్సర్వే విచేయాః కాననౌకసః! ౫౭

గిరిభి ర్యేన గమ్యంతే ప్లవనేన ప్లవేన చ,
రత్నవంతం యవద్వీపం సప్తరాజ్యోపశోభితమ్. ౫౮
సువర్ణరూప్యకం చైవ సువర్ణాకరమండితం,
యవద్వీప మతిక్రమ్య శిశిరో నామ పర్వతః. ౫౯
ఏతేషాం గిరిదుర్గేషు ప్రపాతేషు వనేషు చ,
మార్గధ్వం సహితా స్సర్వే రామపత్నీం యశస్వినీమ్. ౬౦

* తతో రక్తజలం శోణ మగాధం శీఘ్రగామినం,
గత్వా పారం సముద్రస్య సిద్ధచారణ సేవితమ్. ౬౧

---

* వ్యా:—తత ఇతి. ఏవం జంబూద్వీపం లవణసముద్రం చోక్త్వా ప్లక్షాదిద్వీపవిశేషా నాహ- తత ఇత్యాది తత్ర తత్రోక్రపజ మిత్యంతేన. తత ఇత్యత్ర ఇక్షుసముద్రం తత్తీరస్థ కుశద్వీపం చ. ఊర్మిమంత మిత్యత్ర- సురాసముద్రం తత్తీరస్థ క్రౌంచద్వీపం చ. దధి స్సర్పి రిత్యత్ర- తయో ర్మధ్యస్థశాక ద్వీపమధ్యాహర్తవ్యమ్. శాల్మలీద్వీపానంతరం క్షీరోదం నామ క్షీరసాగరం చోక్త్వా జలోదప్రసంగసంగత్యా తన్మధ్యస్థ పుష్కరద్వీపమ ప్యధ్యాహర్తవ్యమ్.

స్థానము లన్నియు వెదుకఁదగినవి.
(ఇంతవఱకు జంబూద్వీపాన్వేషణ మొనర్చి ద్వీపాంతరాన్వేషణము జేయుటఁగూర్చి చెప్పుచున్నాఁడు.)

౫౮-౬౦. ఏ ద్వీపములు పర్వతములతో నిండిన వగుటవలన కాలి బాటను పోవ వీలులేక ఎగిరికాని నౌకాయానములవలనఁగాని వెళ్లుటకు శక్యమయినవో అట్టి సప్తఖండములచే శోభిల్లు యవద్వీపమును సువర్ణద్వీపమును బంగారముఁ దయారుచేయు పనివారితోఁగూడిన సువర్ణరౌప్యక ద్వీపమునుగూర్చి వెళ్లుఁడు. యవద్వీపముదాఁటి దేవదానవులచే సేవింపఁబడునదై శిఖరముచే నాకసము నంటెడు శిశిర మను పర్వతము గలదు. ఆద్వీపములయు పర్వతములయు గుహలయందును వనములందును కొండవాగులందును అందఱును గలిసి కీర్తిమంతురాలగు రాముని భార్యను వెదకుఁడు.

౬౧-౬౨. *పిమ్మట సముద్రపుటొడ్డున నున్నదియు సిద్ధచారణులచే సేవింపఁబడునదియు నగాధమైనదియు నెఱ్ఱని యుదకములుగల

---

* ఇట్లు జంబూద్వీపమును లవణసముద్రమును చెల్పి, తత్రతత్రోక్రపజమ్=అచట ఔర్వకోపమువలనఁ బుట్టిన (శ్లో॥ ౬౯ అనునంతవఱకు) ప్లక్షాది ద్వీపవిశేషములఁ జెప్పుచున్నాఁడు. పిమ్మట = (అనఁగా) ఇక్షుసముద్రము, దానియొడ్డున కుశద్వీపమును; ఊర్మిమంతమ్ = తరంగములతోనిండి (అనుచో) కల్లుసముద్రము, దానితీరమున నున్న క్రౌంచద్వీపమును; "పెరుగు" "నెయ్యి" అనుచో) వానిమధ్య నున్న శాకద్వీపమును సమన్వయించుకొనునది. శాల్మలిద్వీపముతరువాత క్షీరసముద్రమును నీటిసముద్రము యొక్కప్రసంగ సంబంధమువలన దానిమధ్య నున్న పుష్కరద్వీపమునుగూడఁ గూర్చుకొనునది.

తస్య తీర్థేషు రమ్యేషు విచిత్రేషు వనేషు చ,
రావణ స్సహ వైదేహ్యా మార్గితవ్య స్తత స్తతః. ౬౨

ఊర్మిమంతం సముద్రం చ క్రోశంత మనిలోద్ధతం,
తత స్సముద్రద్వీపాంశ్చ సుభీమాన్ ద్రష్టు మర్హథ.
(సర్పి ర్దధిశ్చ ద్రష్టవ్యా సాగరా ద్వీపసంయుతా) ౬౩

గతా ద్రక్ష్యథ తాం చైవ బృహతీం కూటశాల్మలీమ్. ౬౪
గృహం చ వైనతేయస్య నానారత్నవిభూషితమ్. ౬౪½
తత్ర శైలనిభా భీమా మందేహా నామ రాక్షసాః. ౬౫
నిహంతా బ్రహ్మతేజోభి రహ న్యహని చోత్థితాః. ౬౫½
తతః పాండురమేఘాభం క్షీరోదం నామ సాగరం,
గత్వా ద్రక్ష్యథ దుర్ధర్షా! ముక్తాహార మివోర్మిభిః. ౬౬½

తస్య మధ్యే మహాన్ శ్వేత ఋషభో నామ పర్వతః. ౬౭
క్షీరోదం సమతిక్రమ్య తతో ద్రక్ష్యథ వానరాః!
జలోదం సాగరం శ్రేష్ఠం సర్వభూతభయావహమ్. ౬౮

తత్ర తత్కోపజం తేజః కృతం హాయముఖం మహత్,
అస్యాహు స్త న్మహావేగ మోదనం సచరాచరమ్. ౬౯

దియు వేగముగాఁ బ్రవహించునదియు నగు నదమున కరిగి సుందరములయిన దాని రేవులందును విచిత్రములగు వనములందును సీతాదేవిని, రావణుని వెదకుఁడు.

౬౩. తరంగములతో నిండి వాయువుచేఁ జిమ్మఁబడి ధ్వనిచేయుచున్న సముద్రమును భయంకరములగు నా సముద్రద్వీపములను జూడుఁడు. నెయ్యి పెరుగు సముద్రముల వానిద్వీపములతోఁగూడ వెదకుఁడు.

౬౪½. ఆ వెనుక విశాలమగు కూటశాల్మలీ ద్వీపమును జూడుఁడు. అచట వివిధరత్న భూషితమగు వైనతేయునిగృహమును జూడుఁడు.

౬౫½. అచటఁ బర్వతాకారులగు మందేహు లను రాక్షసులు గలరు. వారు బ్రహ్మతేజములచే దినదినమును కొట్టఁబడుదురు.

౬౬½. పిమ్మట తెల్లని మేఘమువంటి క్షీర సముద్రము గలదు. తరంగములచే ముక్తాహారమట్లు ప్రకాశించు నా సముద్రమును దుర్ధర్షులగు మీరు చూడుఁడు.

౬౭-౬౮. ఆ సముద్రముమధ్యనే తెల్లని "ఋషభ"మను గొప్ప పర్వతము గలదు. ఆ క్షీరసముద్రమును దాఁటినతర్వాత సమస్తభూతములకు భయము గల్గించు శ్రేష్ఠమగు జల సముద్రముఁ గాంచుఁడు.

౬౯: అచట ఔర్వకోపమువలనఁ బుట్టిన హాయముఖమను మహాతేజస్సు గలదు. చరాచరరూపమగు జగత్తు ఈ తేజస్సునకు (ప్రళయకాలమున) ఆహుతియగునని (జ్ఞానులు) చెప్పుదురు. (దీనినే బడబాగ్ని యందురు.)

తతః పరం హేమమయ శ్శ్రీమా నుదయపర్వతః,
తస్య కోటి ర్దివం స్పృష్ట్వా శతయోజన మాయతా. ౨౦
తత్ర యోజనవిస్తార ముచ్ఛ్రితం దశయోజనం,
శృంగం సౌమనసం నామ జాతరూపమయం ధ్రువమ్. ౨౧
* తత్ర పూర్వం పదం కృత్వా పురా విష్ణు స్త్రివిక్రమే,
ద్వితీయం శిఖరే మేరో శ్చకార పురుషోత్తమః. ౨౨

ఉత్తరేణ పరిక్రమ్య జంబూద్వీపం దివాకరః,
దృశ్యో భవతి భూయిష్ఠం శిఖరం త న్మహోచ్ఛ్రయమ్. ౨౩

---

*వ్యా:—తత్ర పూర్వమితి. విష్ణుః త్రివిక్రమే త్రివిక్రమప్రస్తావే తత్ర మానసాచల సౌమనసశృంగే పూర్వం పదం కృత్వా, ద్వితీయం పదం మేరోః పశ్చిమదిగవధిభూతస్య సావర్ణికమేరోరుపరికృతవాన్. బలేః కృత్స్న రాజ్యగ్రహణార్థం భూమధ్యస్థమేరౌ (ధియర్ వర్) పదవిన్యాసే కృత్స్నాక్రమణం న లభ్యేత (North Pole). వస్తుతస్తు మేరోరేవ శిఖరే ద్వితీయం పదం న్యస్తం, మేరుశిఖరస్య స్వర్గత్వాత్. భూమా వేకం, స్వర్గే ద్వితీయం, తృతీయం బ్రహ్మలోక ఇతి పౌరాణికీ గాథా. ఉత్తరేణేతి. దివాకరో జంబూద్వీప ముత్తరేణ జంబూద్వీపోత్తరభాగే పరిక్రమ్య మహోచ్ఛ్రయం తత్ సౌమనసశిఖరం, ప్రాప్యేతి శేషః, దృశ్యో భవతి. మేరోర్దక్షిణపార్శ్వవర్తినాం దృశ్యో భవతీ త్యర్థః.

౨౦-౨౧. దాని తర్వాత సువర్ణమయమును శ్రీమంతము నగు "నుదయ" పర్వతము కలదు. ఆపర్వత శిఖరము ఆకసము నంటుచు నూఱు యోజనములు పొడవును ఒక యోజనము వెడల్పును బదియోజనములు ఎత్తునుగలదై స్వర్ణమయమై "సౌమనస" మను పేర నొప్పును.

౨౨. * అటమున్ను మహావిష్ణువు త్రివిక్రమావతారమందు మొదటియడుగా శిఖరము పైనుంచి రెండవయడుగు మేరుశిఖరముపై నుంచెను.

౨౩. సూర్యుఁడు జంబూద్వీపముయొక్క ఉత్తరభాగముఁ జుట్టి మిగుల నున్నతమగు సౌమనసమను ఆశిఖరముఁ బొంది మేరువునకు దక్షిణపార్శ్వమందుండు జనులకుఁ గన్పట్టును.

---

* విష్ణువు త్రివిక్రమావతార సమయమున నట (అనఁగా) మానసాచలముయొక్క సౌమనస శిఖరమున మొదటియడుగుంచి రెండవయడుగు మేరువుయొక్క (అనఁగా) పశ్చిమదిక్కున కెల్లయగు సావర్ణిక మేరువుయొక్క శిఖరమున నుంచెను. బలియొక్క సమస్త రాజ్యవైభవమును హరించుటకు భూమధ్యమున నున్న మేరువుపైఁ బదము నుంచుటచే సమస్తప్రదేశము నాక్రమించుట పొసఁగదు. నిజమునకు మేరువుశిఖరమునందే రెండవ పాద ముంచఁబడినది. ఆశిఖరమే స్వర్గమగుటవలన భూమియం దొకపాదము, స్వర్గమం దొక పాదము, మూఁడవపాదము బ్రహ్మలోకమందని పౌరాణిక గాథ.

అయం సుదర్శనో ద్వీపః పురో యస్య ప్రకాశతే,
పూర్వమేత త్కృతం ద్వారం పృథివ్యా భువనస్య చ. ౨౪

తతః పర మగమ్యా స్యా ద్దిక్పూర్వా త్రిదశావృతా,
రహితా చంద్రసూర్యాభ్యా మదృశ్యా తిమిరావృతా. ౨౫

ఏతావ ద్వానరై శ్శక్యం గంతుం వానరపుంగవాః!,
అధిగమ్య తు వై దేహీం నిలయం రావణస్య చ. ౨౬
మాసే పూర్ణే నివ_ర్తధ్వ ముదయం ప్రాప్య పర్వతమ్. ౨౭

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
నవమ స్సర్గః.

దశమ స్సర్గః.

1 తతః ప్రస్థాప్య సుగ్రీవ _స్త న్మహా ద్వానరం బలం,
దక్షిణాం ప్రేషయామాస వానరా నభిలక్షి తాన్. ౧

నీల మగ్నిసుతం చైవ హనుమంతం చ వానరం,
పితామహసుతం చైవ జాంబవంతం మహాబలమ్. ౨
గజం గవాక్షం గవయం సుషేణ మృషభం తథా,
మైందం చ ద్వివిదం చైవ విజయం గంధమాదనమ్. ౩

1 వాల్మీకి రా: ౪౧ స.

౨౪. ఉదయపర్వత పార్శ్వభాగముననున్న యీ ద్వీపము "సుదర్శన" మను పేరు గలది. ఇది మున్ను భూమికిని బ్రహ్మలోకమునకును ప్రవేశద్వారముగా నొనర్పఁబడినది.

౨౫. దేవతలతో నావరింపఁబడి యిటుపైనున్న తూర్పుదిక్కు చంద్రసూర్యులు లేకపోవుటవలనఁ జీఁకటితోఁ గప్పఁబడి చూచుటకు శక్యము గాదు.

౨౬-౨౭ ఓ! వానరశ్రేష్ఠులారా! ఇంతవరకును వానరులగు మీరు వెళ్ళుటకు శక్యమగును. కనుక సీతజాడఁ దెలిసికొని రావణుని గృహము నెఱింగి యుదయపర్వతముఁ జూచి మాసము ముగియునంతలో మరలిరండు.

ఇది శ్రీ రామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమునఁ
దొమ్మిదవ సర్గము.

పదియవ సర్గము.

౧. తరువాత సుగ్రీవుఁడు గొప్ప వానరసైన్యమును బయలుదేరఁజేసి యందుఁ దాననుకొన్న వానరులను (ముఖ్యులగువారి ననుట) దక్షిణ దిశకుఁ బంపెను.

౨-౪. (వారెవరనిన) అగ్నికుమారుడగు నీలుని, హనుమంతుని, బ్రహ్మకుమారుఁడును మహాబలుఁడు నగు జాంబవంతుని, గజుని, గవాక్షుని, గవయుని, సుషేణుని, ఋషభుని, మైందుని, ద్వివిదుని, విజయుని, గంధమాదనుని, అంగదుని మొదలగు వీరులను, వేగము పరాక్రి

అంగదప్రముఖా న్వీరాన్ వీరః కపిగణేశ్వరః,
వేగవిక్రమసంపన్నాన్ సందిదేశ విశేషవిత్.
కపీశః కపిముఖ్యానాం స తేషాం తా నుదాహరత్. ౪

*సహస్రశిరసం వింధ్యం నానాద్రుమలతాయుతం, ౪౫
నర్మదాం చ నదీం దుర్గాం మహోరగనిషేవితామ్.
తతో గోదావరీం రమ్యాం కృష్ణవేణీం మహానదీం, ౫౫
వరదాం చ మహాభాగాం మహోరగనిషేవితామ్.
మేఖలా ముత్కలాం చైవ దశార్ణనగరా ణ్యపి, ౬౫
అశ్వవంతీ మవంతీం చ సర్వ మేవానుపశ్యత.
విదర్భా నృషికాం శ్చైవ రమ్యా న్మాహిషకా నపి, ౭౫
తథా వంగా న్కలింగాంశ్చ కౌశికాంశ్చ సమంతతః. ౮౫
అన్వీక్ష్య దండకారణ్యం సపర్వతనదీగుహాన్,
తథై వాంధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళా న్పాండ్యా న్స కేరళాన్.

అథ దక్షిణదిశి హనుమదాదివానరప్రేషణమ్ :

*వ్యా:—సహస్రశిరస మిత్యాది. మధ్యదేశాపేక్ష యా వింధ్యస్యదక్షిణత్వవ్యపదేశః. అత్ర సహస్రశిఖర మిత్యాది సర్వ మేవానుపశ్యత్యంతేన వింధ్యస్య పార్శ్వభాగస్థా ప్రదేశా నుపదిశతి. తతో విదర్భా నిత్యాదినా పూర్వదక్షిణ భాగయో ర్నిర్దేశః. గోదావరీ మితి దండకారణ్యావర్తిగోదావరీ ఖండ మిత్యర్థః. అయోముఖ ఇతి. అయోముఖః సహ్యపర్వతః.

మముగలవారిని కపిరాజును విశేషజ్ఞుఁడు నగు సుగ్రీవుఁ డాజ్ఞాపించెను.

౪౫. కపిరాజగు నాతఁడు కపిముఖ్యులలో పైనఁ జెప్పఁబడినవారినే (దక్షిణదిశ కరుగుటకై) యుదాహరించెను.

౫౫-౯౫. *నానావిధ తరులతాయుతంబగు వేయి శిఖరములుగల వింధ్యమును, పెద్ద సర్పములుకలది, దుర్గమమైనదియు నగు నర్మదానదిని, పిమ్మట సుందరమగు గోదావరినదిని, కృష్ణవేణిని, మహానదిని, మహాసర్పముల కావాసమైనవరదను, మహాభాగానదిని, మేఖలను, ఉత్కళను, దశార్ణనగరములను, అశ్వవంతి అవంతి యను పట్టణములను, విదర్భదేశములను, ఋషికములను, రమ్యములగు మాహిషికములను, వంగము కళింగము కౌశికములు అను దేశముల నెల్లెడల వెదకి, పర్వతములు నదులు గుహలు వీనితోడి దండకారణ్యము నన్వేషించి ఆంధ్రపుండ్రచోళపాండ్యకేరళ దేశములఁ గనుఁగొన నగును.

---

* పిమ్మట దక్షిణదిశకు హనుమంతుఁడు మొదలగు వానరులఁ బంపుట: "సహస్రశిరసమ్" అనుసందర్భమున భరతఖండమధ్యదేశమునకు వింధ్యపర్వతము దక్షిణపుదెసనున్నట్లు నిర్దేశింపఁబడెను. ఇచట "సహస్రశిరసమ్" అనునది మొదలు "సర్వమేవానుపశ్యత" అను వఱకుఁగల దానిచే వింధ్యపర్వతముయొక్క పార్శ్వభాగప్రదేశములు చెప్పఁబడినవి. 'విదర్భాన్' అనుటచేఁ దూర్పు దక్షిణభాగములయందని యెఱుంగునది. "నదీం గోదావరీమ్" అనుటచే, దండకారణ్యమందుండు గోదావరీఖండమని యర్థము. అయోముఖః(అనఁగా) సహ్యపర్వతము.

అయోముఖశ్చ గంతవ్యః సర్వతో ధాతుమండితః.
తతో ద్రక్ష్యథ కావేరీం విహితా మప్సరోగణైః. ౧౦
తామ్రపర్ణీం గ్రాహజుష్టాం తరిష్యథ మహానదీమ్. ౧౦½
౧౧

*తత స్సముద్ర మాసాద్య సంప్రధాయాఽర్థనిశ్చయం,
అగస్త్యేనాంతరే తత్ర సాగరే వినివేశితః. ౧౨
చిత్రనానానగ శ్శ్రీమా న్మహేంద్రః పర్వతోత్తమః,
త ముపైతి సహస్రాక్ష స్సదా పర్వసు పర్వసు. ౧౩

ద్వీప స్తస్యాపరే పారే శతయోజన మాయతః,
అగమ్యో మానుషై ర్దీప్త స్తం మార్గధ్వం సమంతతః. ౧౪
తత్ర సర్వాత్మనా సీతా మార్గితవ్యా విశేషతః. ౧౪½

---

*వ్యా:—తత ఇత్యాదినా మహేంద్రం వర్ణయతి. తత ఇత్యాది 'మార్గితవ్యా విశేషత' ఇత్యంత మేకవాక్యమ్. తతః పాండ్యనగరాత్ సముద్ర మాసాద్య అర్థనిశ్చయం కర్తవ్యసముద్ర లంఘనాద్యర్థనిశ్చయం, సంప్రధార్య కృత్వే త్యర్థః. అగస్త్యేన తత్ర సాగరే, అంతరే = అవకాశే నివేశితః శ్రీమాన్ మహేంద్రోఽస్తి. తస్యాపరే పారే అంతరాళికతీరే ద్వీపోఽస్తి తం మార్గధ్వమ్. తత్ర సర్వాత్మనా సర్వప్రయత్నేన విశేషత స్సీతా మార్గితవ్యే త్యర్థః.

౧౦-౧౧. మఱియు వివిధధాతువులతో నలంకరింపఁబడిన అయోముఖమను పర్వతముగూడ జేరఁదగినది. అచట నప్సరోగణముల చే సేవింపఁబడు కావేరీనదిని గాంచుఁడు. మొసళ్లుగల తరువాత తామ్రపర్ణీ మహానదిని దాటుఁడు.

౧౨-౧౩. *పిమ్మట సముద్రముంజేరి, కార్యంబు తెలుఁగు నిశ్చయించుకొని, అచట సముద్రమునడుమ నగస్త్యమహర్షి చే నుంపఁబడినదియుఁ జిత్రములగు నానావిధతరు యుతంబును, శ్రీమంతంబునగు పర్వతరాజ మొండు గలదు; అచటి కిందుఁడు ప్రతిపర్వమునందు నేతెంచుచుండును (అచటి కేగుఁడు).

౧౪½. ఆసముద్రమునవతలియొడ్డున నూరు యోజనములు విస్తీర్ణముగల యొకద్వీపము గలదు. మనుష్యమాత్రుల కది చేరరాక దీపించుచుండును. అద్దాని నంతట వెదకుఁడు. మిక్కిలి శ్రద్ధతో నచట సీత నన్వేషింపఁదగును.

---

* "తతః" అనుట చే మహేంద్రపర్వతమును వర్ణించుచున్నాఁడు. 'తతః' అని మొదలు "మార్గితవ్యా విశేషతః" అనువఱకునొకేవాక్యము. తరువాత పాండ్యపత్తనమునుండి సముద్రమును జేరి అర్థనిశ్చయం= సముద్రము దాటుట మొదలగు చేయవలసిన కార్యనిశ్చయమును, సంప్రధార్య =నిర్ణయించుకొని (చేసియని యర్థము), అగస్త్యుని చే, తత్ర = ఆ సముద్రమందు (అనఁగా)మధ్యయందలి అవకాశమందుఁ బ్రవేశపెట్టఁబడినదై శ్రీమంతమగు మహేంద్రపర్వతము గలదు. దాని కావలియొడ్డున నొక ద్వీపము గలదు. దానినిగూడ వెదకుఁడు. అచట తప్పక సర్వప్రయత్నముల చేతను విశేషముగా సీత వెదకఁదగియున్నదని యర్థము.

*స హి దేశస్తు వధ్యస్య రావణస్య దురాత్మనః. ౧౫
దక్షిణస్య సముద్రస్య మధ్యే తస్య తు రాక్షసీ,
అంగారకేతి విఖ్యాతా ఛాయా మాకృష్య భోజనీ. ౧౬
త మతిక్రమ్య లక్ష్మీవా౯ సముద్రే శతయోజనే,
గిరిః పుష్పితకో నామ సిద్ధచారణసేవితః. ౧౭

ప్రణమ్య శిరసా శైలం తం విమార్గత వానరాః. ౧౭½

త మతిక్రమ్య దుర్ధర్ష స్సూర్యవా న్నామ పర్వతః,
అధ్వనా దుర్విగాహేన యోజనాని చతుర్దశ. ౨౦½

తత స్త మప్యతిక్రమ్య వైద్యుతో నామ పర్వతః,
తతో నేత్రమనఃకాంతః కుంజరో నామ పర్వతః. ౨౧½

---

* సహీతి. ఏవం రావణాలయావగమేఽపి ఇతరదిక్షు వానరప్రేషణం; స్థానాంతరే సీతా మాదాయ రావణః కిం గచ్ఛేదితి శంకయేతి బోధ్యమ్. నను పూర్వం 'న జానే నిలయం తస్య సర్వదా పాపరక్షస' ఇత్యాదినా రావణనివాసాపరిజ్ఞానం ప్రకటీకృత మిదానీ మేత త్కథ ముచ్యత ఇతి చేత్, వాలివధా త్పూర్వమేవ రావణనివాసస్థాన ముక్తం చేత్ వాలివధ మకృత్వైవ స్వయమేవ శ్రీరామో రావణం హత్వా సీతా మానేష్యతి, తత స్స్వస్య సీతాన్వేషణం కరిష్యామీ త్యుక్తప్రతిజ్ఞాభంగో భవిష్యతీతి భియా తదానీం నోక్తమ్, ఇదానీం సర్వార్థపూర్ణత్వా దుక్తవా నిత్యవిరోధః.

౧౫. *వధార్హుఁడును దురాత్ముఁడునగు రావణుని దేశ మయ్యదియే కాదె!
౧౬. ఆ దక్షిణసముద్రమునడుమ నొక రక్కసి 'అంగారక' యని ప్రసిద్ధికెక్కినది, నీడ నాకర్షించి భక్షించునది కలదు.

౧౭. నూరుయోజనములవిస్తీర్ణముగల సముద్రమునం దది దాఁటినతరువాత నొక శోభానిలయమగు పర్వతము, సిద్ధచారణులకు సేవ్యమై పుష్పితకము అను పేర నొప్పారుచున్నది.

౧౭½. వానరులారా! మీ రాపర్వతమునకు శిరములవంచి మ్రొక్కి, యందు వెదకుఁడు.

౨౦½. అది దాఁటినపిమ్మట నప్రకంప్యమగు సూర్యవంతమను పర్వతము గలదు. అది చొరరానిమార్గముచే నొప్పుచుఁ బదునాల్గుయోజనములు విస్తీర్ణముఁ కలిగియుండును.

౨౧½. పిమ్మట నది దాఁటిన వైద్యుతమను పర్వతము గలదు. అటుపైఁజూపులకు మనసునకు నింపుగూర్చు కుంజరమను పర్వతము గలదు.

---

*ఈ తీరున రావణునినివాసము తెలిసినను సుగ్రీవుఁ డితరదిశలకు వానరులం బంపుట రావణుఁడు సీతను మరెచోటికైనను గొంపోవునేమో యను సంశయమువలన నని యెఱుంగునది. తొల్త "ఆ పాపాత్ముఁ డగు రక్కసుని నివాసము నే నెఱుంగను" అని సుగ్రీవుఁ డనుటచేఁ దనకు రావణునినివాసము తెలియదనుట ప్రకటింపఁబడినది. ఇపు డిట్లేల చెప్పఁబడెను? అన్నచో వాలివధకు ముందుఁగనే రావణుని నివాసముఁ జెప్పినచో శ్రీరాముఁడు వాలిం జంపకయే స్వయముగా రావణసంహార మొనర్చి సీతను దీసికొనిరాఁగలఁడు. అపుడు తాను (సుగ్రీవుండు "సతాన్వేషణముఁ దప్పక చేయుదును" అని చేసిన ప్రతిజ్ఞకు) భంగము కల్గును. ఆభయముతో తనకు రావణవృత్తాంతము తెలిసియున్నను అప్పుడు జెప్పలేదు. తనవాంఛితార్థము లన్నియు సమకూరుటచే సుగ్రీవుఁ డావిషయము నిప్పుడు చెప్పెనన్నచో విరోధము లేదు.

అగస్త్యభవనం యత్ర నిర్మితం విశ్వకర్మణా,
తత్ర భోగవతీ నామ సర్పాణా మాలయః పురీ. ౨౦½
సర్పరాజో మహాప్రాజ్ఞో యస్యాం వసతి వాసుకిః. ౨౧

తం చ దేశ మతిక్రమ్య మహా నృషభసంస్థితః,
రవిసోమాగ్నివపుషాం నివాసః పుణ్యకర్మణామ్. ౨౨

♦తతః పరం న వ స్సేవ్యః పితృలోక స్సుదారుణః,
రాజధానీయ మస్యైషా కష్టేన తమసా వృతా. ౨౩

ఏతావదేవ యుష్మాభి ర్వీరా వానరపుంగవాః!
శక్యం విచేతుం గంతుం వా నాఽతో గతిమతాం గతిః. ౨౪

యస్తు మాసా న్నివృత్తోఽగ్రే దృష్టా సీతేతి వక్ష్యతి,
మత్తుల్యవిభవో భోగై స్సుఖం స విహరిష్యతి. ౨౫
కృతాపరాధో బహుశో మమ బంధు ర్భవిష్యతి. ౨౫½

అథ ప్రస్థాప్య సుగ్రీవ స్తాన్ హరీ న్దక్షిణాం దిశం,
తారాయాః పితరం రాజా శ్వశురం భీమవిక్రమమ్. ౨౬½
అబ్రవీ త్ప్రాంజలి ర్వాక్యం సుషేణం నామ యూథపమ్. ౨౭

♦తతఃపర మిత్యాదినా సంయమనీపర్యంత మభిధానాత్-సప్తద్వీపసాగరగమన మర్థసిద్ధమ్. ఏవ ముత్తరత్రాపి బోధ్యమ్.

---

1 వాల్మీకిరా: ౪౨ స.

౨౦½-౨౧. విశ్వకర్మచే మున్నెచట నగస్త్యభవనము నిర్మింపఁబడెనో యచట భోగవతియను పట్టణము సర్పములకు నివాసస్థానము గలదు. అచట సర్పరాజును, మహాప్రాజ్ఞుఁడు నగు వాసుకి నివసించు చున్నాఁడు.

౨౨. ఆ దేశముంగూడ దాఁటినంత, వృషభమను పర్వత మున్నది. సూర్య చంద్రాగ్నులసారూప్యము నొందిన పుణ్యకర్మ లగువారి కది నివాసము.

౨౩. ♦అటుపైన కటికిచీఁకటిచే నావరింపఁబడినదియు, దారుణమును, యమునకు ముఖ్యపట్టణమును నైన పితృలోకము. అది మీకు చొర రానిది.

౨౪. వీరులగు నో వానరశ్రేష్ఠులారా! ఇంతవరకే మీరు సీత నన్వేషింప శక్యమగును. అటుపైన దారి లేదు.

౨౫½. ఏ వానరుఁ డొకమాసములో మరలివచ్చి సీత కనఁబడినదని చెప్పునో యాతఁడు నాతో సమానమైన వైభవము గలవాఁడై నానా విధ రాజభోగములతో సుఖముగా విహరింపఁగలఁడు. అతఁ డేదేని నేర మొనర్చినను నాకు సర్వవిధముల బంధువే యగును.

౨౬½-౨౭. అంతట నావానరులను దక్షిణఁపుదెసకుఁ బ్రయాణము చేసి, తనకు మామగారును, భయంకర పరాక్రమ సంపన్నుఁడును, తారా దేవితండ్రియును, కపిసేనానాయకుఁడునగు సుషేణుఁడను వానరునితో సుగ్రీవమహారాజు దోసిలొగ్గి యిట్లనియె.

♦ 'తతః పరమ్' మొదలగుదానిచే సంయమనీ పురపర్యంతము వానరుల గమనమును జెప్పుటవలన సప్తద్వీపసాగరగమనముకూడ వారలకు 'అర్థతః' సిద్ధించినది. ఇట్లే ముందును జూడనగును.

సుషేణప్రముఖా యూయం వై దేహీం పరిమార్గత. 28½
ద్వాభ్యాం శతసహస్రాభ్యాం కపీనాం కపిసత్తమాః!,
సురాష్ట్రాన్ సహబాహ్లీకాన్ శూరా న్భీమాం స్తథైవ చ. 29
స్ఫీతా న్జనపదా న్రమ్యా న్విపులాని పురాణి చ.
ప్రత్యక్స్రోతోగమా శ్చైవ నద్య శ్శీతజలా శ్శివాః,
తాపసానా మరణ్యాని కాంతారా గిరయశ్చ యే. 30
తతః స్థలీం మరుప్రాయా మత్యుచ్చశిరస శ్శిలాః,
గిరిజాలావృతాం దుర్గాం మార్గిత్వా పశ్చిమాం దిశమ్. 31
మురచీపత్తనం చైవ రమ్యం చైవ జటీపురం,
రాష్ట్రాణి చ విశాలాని పత్తనాని తత స్తతః. 32
తతః పశ్చిమ మాసాద్య సముద్రం ద్రష్టు మర్హథ. 32½
సింధుసాగరయో శ్చైవ సంగమే తత్ర పర్వతః,
మహాన్ హేమగిరి ర్నామ శతశృంగో మహాద్రుమః. 33½
సర్వ మాశు విచేతవ్యం కపిభిః కామరూపిభిః. 34

*కోటిం తత్ర సముద్రే తు కాంచనీం శతయోజనాం,
దుర్దర్శాం పారియాత్రస్య గతా ద్రక్ష్యథ వానరాః! 35
నానాద్రుమలతాకీర్ణో వజ్రో నామ మహాగిరిః,
గుహా స్తత్ర విచేతవ్యాః ప్రయత్నేన ప్లవంగమాః!. 36

*వ్యా—కోటి మిత్యత్ర. సముద్రే గతాం పారియాత్రస్య సులేమాన్ పర్వతస్య కోటి మిత్యర్థః.

28½-32½. ఓ కపినాయకులారా! రెండులక్షలకపిసైన్యముతో సుషేణ ప్రముఖులగు మీరు జానకిని వెదకుఁడు. సురాష్ట్రములను బాహ్లీకములను శూరములను భీమములను రమ్యములును సర్వ సమృద్ధములునగు జనపదములను విశాలములగు నగరములను పడమటిప్రవాహము గలవియు చల్లని యుదకములు గలవియు నగు శుభకరములగు నదులను తాపసావాసములగు నరణ్యములను దుర్గమమార్గములుగల పర్వతములను వెదకి పిమ్మట మిగుల నెత్తైన శిఖరములుగల శిలలను నిర్జలప్రదేశములను, పర్వతసమూహములతో నావరింపఁబడి దుర్గమమై యున్న పశ్చిమదిక్కును వెదకి మురచీపట్టణమును, రమ్యమగు జటీపురమును. అందందుఁగల విశాలరాష్ట్రములను, మఱి పెక్కు పట్టణములనుగూడ వెదకి, పిమ్మట పడమటిసముద్రమును జేరి కనుఁగొనుఁడు.

33½-34. అచట సింధుసముద్రములు సంగమించుచోట నూఱుశిఖరములు గలదియు పెద్దవృక్షములుగలదియు నగు గొప్పహేమగిరి యను పర్వతముగలదు. కామరూపులగు వానరు లందెల్లచోట్లను వెదకుఁడు.

35-36. *అటుపై నో వానరులారా! సముద్రమునడుమ నూఱుయోజనములపొడవుగలదై చూడశక్యముగానిదై యున్న "పారియాత్ర" మను పర్వతముయొక్క కాంచనవికారమగు శిఖరమును జూడుఁడు. ఓ కపులారా! నానావిధతరులతాజాలములతోఁగూడిన వజ్ర మను పర్వతము గలదు. అందున్న గుహలను ప్రయత్నముచే వెదకుఁడు.

* పారియాత్రమను పర్వతముయొక్క శిఖరము - అనఁగా సముద్రమునడుమనున్న పారియాత్ర మనఁబడు 'సులేమాన్' పర్వతముయొక్క శిఖరమని యర్థము.

♦చతుర్భాగే సముద్రస్య చక్రవాన్నామ పర్వతః,
తత్ర పంచజనం హత్వా హయగ్రీవం చ దానవమ్. ౩౨
ఆజహార తత శ్చక్రం శంఖం చ పురుషోత్తమః. ౩౨½

యోజనానాం తత షష్టి ర్వరాహో నామ పర్వతః,
తత్ర ప్రాగ్జ్యోతిషం నామ జాతరూపమయం పురమ్. ౩౫½
యస్మి న్వసతి దుష్టాత్మా నరకో నామ దానవః. ౩౯

త మతిక్రమ్య శైలేంద్రం కాంచనాంతరనిర్దరః, ౩౯½
పర్వత స్సర్వసౌవర్ణో ధారాప్రస్రవణాయుతః. ౪౦
త మతిక్రమ్య శైలేంద్రం మహేంద్రపరిపాలితం,
‡షష్టిం గిరిసహస్రాణి కాంచనాని గమిష్యథ. ౪౧

♦వ్యా—చతుర్భాగే = చతుర్థభాగే, సముద్రస్య = లవణసముద్రస్య, తత్ర = చక్రవత్పర్వతే, కస్మింశ్చి ద్దేవాసురయుద్ధే పురుషోత్తమో విష్ణుః చక్రరక్షకం హయగ్రీవాఖ్యం దానవం హత్వా చక్రం, పంచజనాఖ్యం దానవం హత్వా తదస్థిభూతపాంచజన్యాఖ్యం శంఖం చ జగ్రాహే త్యర్థః. శ్రీమద్భాగవతే శ్రీకృష్ణః పంచజనం హత్వా పాంచజన్యం జగ్రాహే త్యుచ్యతే. తద్వ త్పూర్వం విష్ణ్వవతారేఽప్య స్తీతి జ్ఞేయమ్.

‡వ్యా—షష్టి ర్గిరి రిత్యాదినా. అస్తగిరిసమీపస్థ సావర్ణిక మేరో రభిధానా త్సర్వేఽపి సముద్రద్వీపాదయో మార్గితవ్య త్వేనోక్తా ఇత్యవగంతవ్యమ్.

౩౨½. ♦పిమ్మట సముద్రముయొక్క నాలుగవభాగమున చక్రవంతమను పర్వతము గలదు. అందు విష్ణువు పంచజనుఁ డను రాక్షసుని జంపి పాంచజన్యమను శంఖమును, హయగ్రీవుఁడను రాక్షసుని జంపి చక్రమును గ్రహించెను.

౩౫½-౩౯. అటుపై అఱువదియోజనములు దాటినతరువాత "వరాహ" మను పర్వతము గలదు. అందు ప్రాగ్జ్యోతిషమను స్వర్ణమయమగు పురము గలదు. అచట దుర్మార్గుఁడగు నరకుఁడను దానవుఁడు నివసించువాఁడు.

౩౯½-౪౧½. ఆ పర్వతరాజమును దాటినతరువాత బంగారుఁపుఁదునుకనడుమనున్న కాంతివంటి కాంతిఁగల్గి స్వర్ణమయమగు బహిరంతర్భాగములు గల్గి ఊటలూరు కొండవాగులుఁగల పర్వత మొండు గలదు. మహేంద్ర పరిపాలితమగు నాపర్వతరాజమును దాటి స్వర్ణవికారములగు *అఱువదివేల పర్వతములనుగూర్చి వెళ్లుడు. ఆ పర్వతముల

♦ నాల్గవ భాగమందు– లవణసముద్రముయొక్క నాల్గవభాగమందని యర్థము. అచట చక్రవత్పర్వతమునందు ఒకానొక దేవాసుర యుద్ధమునఁ బురుషోత్తముఁడు శ్రీ మహావిష్ణువు, చక్రరక్షకుఁడగు హయగ్రీవుఁడను దానవుని జంపి చక్రమును, పంచజనుఁడను పేరుగల దానవుని జంపి వానియెముకయైన 'పాంచజన్యము' అను శంఖమును గూడ గ్రహించెనని యర్థము. శ్రీమద్భాగవతమున శ్రీకృష్ణుఁడు పంచజనుఁ డనువానిని జంపి పాంచజన్యమును గ్రహించెనని చెప్పఁబడెను.

* అఱువదివేలపర్వతములు అనుచో, అస్తాద్రికి సమీపమున నున్న సావర్ణిక మేరువును జెప్పుటవలన నన్ని సముద్రద్వీపములును వెదకవలసినవిగాఁ జెప్పఁబడినవని తెలియఁదగును.

తేషాం మధ్యే స్థితో రాజా మేరు రుత్తరపర్వతః. ౪౧½
*విశ్వే దేవాశ్చ మరుతో వసవశ్చ దివౌకసః,
ఆగమ్య పశ్చిమాం సంధ్యాం మేరు ముత్తరపర్వతమ్. ౪౨½
ఆదిత్య ముపతిష్ఠంతి తైశ్చ సూర్యోఽభిపూజితః,
అదృశ్య స్సర్వభూతానా మస్తం గచ్ఛతి పర్వతమ్. ౪౩½
అంతరా మేరు మస్తం చ తాలో దశశిరా మహాన్. ౪౪
తత్ర తిష్ఠతి ధర్మజ్ఞ స్తపసా స్వేన భావితః,
మేరుసావర్ణి రిత్యేవ ఖ్యాతో వై బ్రహ్మణా సమః. ౪౫
ప్రష్టవ్యో మేరుసావర్ణి ర్మహర్షి స్సూర్యసన్నిభః.
ప్రణమ్య శిరసా భూమౌ ప్రవృత్తిం మైథిలీం ప్రతి. ౪౬
ఏతావ ద్వానరై శ్శక్యం గంతుం వానరపుంగవాః!,
అభాస్కర మమర్యాదం న జానీమ స్తతః పరమ్. ౪౭

అస్తపర్వత మాసాద్య పూర్ణే మాసే నివర్తత. ౪౭½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
దశమ స్సర్గః.

---

*వ్యా—విశ్వే దేవాశ్చ వసవో మరుతశ్చ దివౌకసః పశ్చిమాం సంధ్యా మస్మదపేక్షయా పశ్చిమాయాం సంధ్యాయా ముత్తరపర్వతం సావర్ణికమేరు మాసాద్య వర్తమాన ముద్యంత మాదిత్య ముపతిష్ఠంతి, పూజయంతీ త్యర్థః.

నడుమ మేరువను ఉత్తరపర్వతము రాజై యొప్పుచున్నది.

౪౨½-౪౩½. ♦విశ్వదేవులు, మరుత్తులు, వసువులు, దేవతలును సాయంసంధ్యా కాలమున కచటికి వచ్చి సూర్యు నుపాసింతురు. వారిచే సూర్యుడు పూజింపఁబడి, సమస్త భూతములకు నదృశ్యుఁడై అస్తాద్రిని జేరుచున్నాఁడు.

౪౪. సావర్ణి మేరువునకును అస్తాద్రికిని నడుమ పది శిరస్సులు గల గొప్ప తాళవృక్షము గలదు.

౪౫. ఆచట ధర్మజ్ఞుఁడును తపోనిరతుఁడును బ్రహ్మతో సమానుఁడును "మేరుసావర్ణి" యను ప్రసిద్ధుఁడైన మహర్షి గలఁడు.

౪౬. సూర్యసముఁడగు నామహర్షికి శిరము వంచి మ్రొక్కి జానకీవృత్తాంతము నడుగుఁడు.

౪౭. ఓ! వానరశ్రేష్ఠులారా! ఇంతవఱకును వానరు లరుగుటకు శక్యమగును. అటుపై సూర్యుఁడులేక, హద్దులేక యున్న ప్రదేశము గలదు. దాని నెఱుంగము.

౪౭½. అస్తపర్వతమును జేరి మాసములో మరలిరండు.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
పదియవసర్గము.

♦ విశ్వదేవులు, వసువులు, మరుత్తులు, దేవతలు, పశ్చిమసంధ్యను అనఁగా మనకుఁ బశ్చిమసంధ్యాసమయమైనపుడు, వా రుత్తర పర్వతమును సావర్ణికమేరువును జేరి యప్పు డుదయించుచున్న సూర్యు నుపాసింతురని యర్థము. (వారి కప్పు డుదయకాల మగునని తెలియఁదగును.)

ఏకాదశ స్సర్గః.

[1] తత స్సందిశ్య సుగ్రీవ శ్శ్వశురం పశ్చిమాం దిశం,
వీరం శతవలిం నామ వానరం వానరర్షభః.
ఉవాచ రాజా ధర్మజ్ఞ స్సర్వవానరసత్తమమ్. ౧

౧½
వృత శ్శతసహస్రేణ త్వద్విధానాం వనౌకసామ్.
దిశం హ్యుదీచీం విక్రాంతాం హిమశైలావతంసకామ్. ౨
సర్వతః పరిమార్గధ్వం రామపత్నీ మనిందితామ్. ౩

ఇమాని వనదుర్గాణి నద్య శ్శైలాంతరాణి చ,
భవంతః పరిమార్గంతు బుద్ధివిక్రమసంపదా. ౪

తత్ర మ్లేచ్ఛా న్పులిందాంశ్చ శూరసేనాం స్తథైవ చ,
ప్రస్థరా న్భరతాం శ్చైవ కురూంశ్చ సహ మద్రకైః. ౫
కాంభోజా న్యవనాం శ్చైవ శకా నారట్టకా నపి,
బాహ్లీకా నృషికాం శ్చైవ పౌరవా నథ టంకణాన్. ౬
చీనా న్పరమచీనాంశ్చ నీహారాం శ్చ పునః పునః,
అన్వీక్ష్య దరదాం శ్చైవ హిమవంతం తథైవ చ. ౭
లోధ్రపద్మకషండేషు దేవదారువనేషు చ. ౭½
తత స్సోమాశ్రమం గత్వా దేవగంధర్వసేవితమ్.
కాళం నామ మహాసానుం పర్వతం తు గమిష్యథ. ౮½

1 వాల్మీకి రా: ౪౩ సర్గ.

పదునొకండవ సర్గము.

౧½. వానరశ్రేష్ఠుండును, ధర్మజ్ఞుఁడును, రాజు నగు సుగ్రీవుఁడు మామగారగు సుషేణుని పడమటిదెస కరుగ నియోగించి, వానరోత్తముఁడును, వీరుఁడునగు శతవలియను వానరునితో నిట్లనియె.

౨-౩. నీవంటి యొక లక్షమంది వానరులతోఁ గూడి హిమవత్పర్వతమవతంసముగా రాణించు నుత్తరదిశ కరిగి పవిత్రచరిత్రయగు రామభార్యనం దెల్లయెడల వెదకునది.

౪. ఈ వనదుర్గములను, నదులను, పర్వతమధ్యప్రదేశములను, బుద్ధి యొక్కయు పరాక్రమము యొక్కయు కలిమిచే మీర లన్వేషింపుఁడు.

౫-౭½ అడ మ్లేచ్ఛములు, పుళిందములు, శూరసెనములు ప్రస్థరములు, భరతములు, కురుమద్రకములు, కాంభోజములు, యవనములు, శకములు, ఆరట్టకములు, బాహ్లీకములు, ఋషికములు, పౌరవములు, టంకణములు, చీనములు, పరమచీనములు, నీహారములు నను దేశములను దిరిగితిరిగి వెదకి, మరియు, దరదములను, హిమవత్పర్వతమును జూచి, లొద్దుగవృక్షములయు, పద్మకములయు వనములందును, దేవదారువనములయందును వెదకుఁడు.

౮½. దేవగంధర్వసేవితమగు సోమాశ్రమమున కేగి గొప్ప చరియలుగల కాళమను పేరుగల పర్వతమున కరుగుఁడు.

త మతిక్రమ్య శైలేంద్రం హేమగర్భం మహాగిరిం,
తత స్సుదర్శనం నామ గంతు మర్హాథ పర్వతమ్.
తతో దేవసఖో నామ పర్వతః పతగాలయః, ౯½
త మతిక్రమ్య చాకాశం సర్వత శ్శత యోజనమ్. ౧౦
అపర్వతనదీవృక్షం సర్వసత్త్వవివర్జితం, ౧౦½
* కైలాసం పాండురం శైలం ప్రాప్య హృష్టా భవిష్యథ. ౧౧½
విశాలా నళినీ యత్ర ప్రభూతకమలోత్పలా,
క్రౌంచం తు గిరి మాసాద్య బిలం తస్య సుదుర్గమమ్. ౧౨
అప్రమత్తైః ప్రవేష్టవ్యం దుష్ప్రవేశం హి తత్ స్మృతమ్. ౧౨½
క్రౌంచం గిరి మతిక్రమ్య మైనాకో నామ పర్వతః. ౧౩
తం దేశం సమతిక్రమ్య ఆశ్రమం సిద్ధసేవితమ్, ౧౩½
సిద్ధా వైఖానసా స్తత్ర వాలఖిల్యాశ్చ తాపసాః. ౧౪½
వంద్యా స్తే తు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా చాపి సీతాయాః ప్రవృత్తి ర్వినయాన్వితైః. ౧౫½

*అథోత్తరదిశి శతవలిప్రభృతీనాం వానరాణాం ప్రేషణమ్: కైలాస మితి. యద్యపి కైలాసో హిమవదేకదేశ ఇతి పురాణాంతరోక్తం; తథాఽపి న విరుద్ధ మితి జ్ఞేయమ్. మధ్యే అపర్వతనదీ మిత్యుక్తశూన్యప్రదేశేఽపి తావత్పర్యంతం హిమవా నిత్యర్థః. విశాలాం నళినీ మిత్యత్ర - మానసాఖ్యం సర ఇత్యర్థః.

౯½. బంగారుఁ బ్రుగనులు గల యాపర్వతరాజమును దాఁటి, యంతట సుదర్శనమను పేరుగల మహాద్రికిఁ జనుఁడు.

౧౦-౧౧½. అటుపై దేవసఖమను పర్వతము పక్షుల కావాసమై యొప్పుచుండును. అది దాఁటి నూఱుయోజనముల మేర వట్టి బయలున, పర్వతములు, నదులు, చెట్లు, జంతువులు లేనిచోటఁ జని, తెల్లని *కైలాసశిఖరమును జేరి సంతుష్టు లగుదురుగాక!

౧౨-౧౩. సమృద్ధములగు కమలములు, కలువలుగల విశాలమగు సరస్సుతో నలరారు క్రౌంచమను పర్వతమును (జేరి), దానియందు దుర్గమమైన బిలమును జాగరూకులై ప్రవేశింపుఁడు. ఆబిల మెవ్వరికిని జొరరాని దని ప్రసిద్ధి కెక్కినది.

౧౩½. క్రౌంచపర్వతమును దాఁటి మైనాకమను పర్వతము గలదు.

౧౪½. ఆచోటును దాఁటి సిద్ధనిషేవితమగు నాశ్రమ మొకటి గలదు. సిద్ధులు, వైఖానసులు వాలఖిల్యులు, నను తాపసులు గలరు.

౧౫½. తపస్సిద్ధి గలవారును, తపోబలముచే నిర్ధూతాఖిలకల్మషులు నగు వారికి నమస్కరింపుఁడు. వినయయుక్తులగు మీచే సీతయొక్క వార్త వారి నడుగఁదగును.

*ఇఁక నుత్తరదిశకు శతవలి మొదలగువానరులను బంపుట: కైలాసముఁగూడ హిమవత్పర్వతమునం దొకభాగ మని పురాణాంతరములఁ జెప్పఁబడినను ఆవచనమున కిట విరోధము లేదని యెఱుంగునది. మధ్యభాగమున పర్వతములు, నదులుఁ లేని శూన్యప్రదేశ మున్నట్లు చెప్పిన నంతపర్యంతము హిమవంతము కలదని యర్థము. విశాలమగు సరస్సు కలదనఁగా నదియే మానససరోవర మని యర్థము.

హేమపుష్కరసంఛన్నం తస్మి న్వైఖానసం సరః. ౧౬
*తత్సర స్సమతిక్రమ్య నష్టచంద్రదివాకరం,
అనక్షత్రగణవ్యోమ నిష్పయోద మనాదితమ్. ౧౭
గభస్తిభి రివార్కస్య స తు దేశః ప్రకాశ్యతే. ౧౭½
తం తు దేశ మతిక్రమ్య శైలోదా నామ నిమ్నగా,
ఉభయో స్తీరయో స్తస్యాః కీచకా నామ వేణవః. ౧౮½
తే నయంతి పరం తీరం సిద్ధాన్ ప్రత్యానయంతి చ. ౧౯

ఉత్తరాః కురవ స్తత్ర కృతపుణ్యప్రతిశ్రయాః. ౧౯½
జాతరూపమయై శ్చాపి హుతాశనసమప్రభైః. ౨౦
నిత్యపుష్పఫలా స్తత్ర నగాః పత్రగథాకులాః. ౨౦½

---

* వ్యా:—త త్సర ఇత్యాదినా మేరువలయితేలావృత వర్షప్రదేశా నుపదిశతి. అత్ర మేరుకీర్తనప్రసక్తి రేవ నాస్తీతి న భ్రమితవ్యమ్. ఉత్తరత్ర - శ్లో. హిమవంతం చ మేరుం చ సముద్రం చ తథోత్తర - మితి వక్ష్యమాణత్వాత్. తత్ర వ్యోమ, అర్కస్య గభస్తిభి రివ వర్తతే, ప్రకాశత ఇతి భావః. నష్టచంద్రసూర్యనక్షత్రాదిత్వాత్. నష్టచంద్రదివాకరాదిత్వం నియతమార్గానువర్తినాం చంద్రసూర్యాదీనాం మేరునికటే కిరణసంచారాభావ ఇత్యుక్తి ర్విష్ణుపురాణే. శ్లో. యావ త్పురస్తా త్తపతి తావత్పృష్ఠే చ పార్శ్వయోః, ఋతే హేమగిరే ర్మేరో రుపరి బ్రహ్మణ స్సభా - మితి.

౧౬. స్వర్ణపద్మములతో నిండిన వైఖానసమను సరస్సచటఁ గలదు.

౧౭-౧౭½. *ఆసరస్సును దాఁటి, చంద్రుఁడు సూర్యుఁడు నక్షత్రసమితియు, మేఘములును, ఏధ్వనియు లేని యాకసము గన్పట్టును. సూర్యునికిరణముల చేతంబోలె నాప్రదేశము ప్రకాశించుచుండును.

౧౮. ఆప్రదేశము నతిక్రమించి శైలోదమను నది కలదు. ఆనది కిరుప్రక్కలఁ గీచకములను వెదుళ్లు కలవు. ఆవెదుళ్లు తెప్పలుగాఁ గట్టుకొని కాని, వానియాలంబనమునఁగాని యానదులను దాఁటుదురు. సిద్ధులను రావించెదరు కూడను.

౧౮½-౨౦½ పుణ్యము నాచరించినవారి కావాసములైన యుత్తర కురుభూము లచటఁ గలవు. అగ్నితో సమానమైన కాంతిగలట్టియు, స్వర్ణమయము లైనట్టియు, ఎల్లప్పుడు పూఁచి ఫలించుచు, పక్షిసంఘములచే నాకులములైయుండు వృక్షము లచ్చోటఁ గలవు.

---

* 'ఆసరస్సును దాఁటి' అనుట మొదలుగ మేరువుఁ జుట్టికొనియున్న యిలావృత వర్షమునందలి ప్రదేశముల నెఱిఁగించుచున్నాఁడు. ఇచట మేరుపర్వతప్రసంగమే లేదని భ్రమపెందఁదగదు. మున్ముందు "హిమవంతమును మేరువును, ఉత్తరసముద్రమును(జూడుఁడు)" అని చెప్పఁబడుటవలన అట నాకాశము సూర్యుని యొక్క కిరణము చేతంబోలె నుండును; ప్రకాశించుననుట. చంద్రసూర్యనక్షత్రములు లేకపోవుటవలన. సూర్యచంద్రాదు లుండకపోవుటయనఁగా, నియతమగుమార్గమున సంచరించు చంద్రసూర్యుల కిరణములు మేరుసన్నిధిని బ్రసరింపకపోవుటయే యని విష్ణుపురాణమునందు చెప్పఁబడెను.

తత్ర నాఽముదితః కశ్చి న్నాఽస్తి కశ్చి దసత్ప్రియః,
అహా న్యహాని వర్ధంతే గుణా స్తత్ర మనోరమాః. ౨౧౪

♦సమతిక్రమ్య తం దేశ ముత్తరః పయసాం నిధిః,
న కథంచన గంతవ్యం కురూణా ముత్తరేణ వః. ౨౨౪
*తత్ర సోమగిరి ర్నామ మధ్యే హేమమయో మహాన్.
దేవా స్తం సమవేక్షంతే గిరిరాజం దివం గతాః. ౨౩౪
స తు దేశో విసూర్యోఽపి తస్య భాసా ప్రకాశతే. ౨౪
‡భగవానపి విశ్వాత్మా శంభు రేకాదశాత్మకః.
బ్రహ్మా వసతి దేవేశో బ్రహ్మర్షిపరివారితః. ౨౫

♦ సమతిక్రమ్యేతి. ఉత్తరః పయసాం నిధిః ఉత్తరలవణసముద్రః, అస్తీతి శేషః.

* వ్యా:—తత్ర లవణసముద్రే, మధ్యే మధ్యప్రదేశే ఇత్యర్థః. స త్వితి. స దేశో విసూర్యోఽపి రాత్రౌ విగతసూర్యోఽపి, విగతసూర్యకిరణోఽపి వా, తస్య సోమగిరేః భాసా ప్రకాశతే.

‡ భగవానిత్యాది. భగవాన్నారాయణః విశ్వాత్మా బ్రహ్మర్షిపరివారిత స్తత్ర వసతి. ఏకాదశాత్మకః శంభుర్బ్రహ్మర్షిపరివారిత స్తత్ర వసతి. తథైవ దేవేశో బ్రహ్మా బ్రహ్మర్షిపరివారిత స్తత్ర వసతీతి యోజనా.

౨౧౪. అచట సంతోషశూన్యుఁ డొక్కరుఁడును లేఁడు. దుర్మార్గము దిష్టము గలవాఁ డెవ్వఁడు నటఁ గానరాఁడు. అచట మనోహరములగు లక్షణములు దినదినమును వృద్ధినొందును. (సౌందర్యాదిసాధకములగు నలంకారధారణాదిలక్షణములు తెలుచుగా మార్పుచెందుచుండు ననుట.)

౨౨౪. ♦ ఆప్రదేశమును దాఁటినంత నుత్తరలవణసముద్రము గలదు. ఉత్తరకురుదేశములందాపైన నెట్లయిన మీరు పోఁదగదు.

౨౩౪-౨౪. *ఆసముద్రము నడుమ స్వర్ణమయమగు సోమగిరి యను పెద్ద పర్వతము గలదు. దేవతలు దివమునుండి యాపర్వతరాజమును దిలకించుచుందురు. ఆప్రదేశమున సూర్యుఁడు లేకున్నను, ఆపర్వతముకాంతి చేతనే యది ప్రకాశించుచుండును.

౨౫-౨౫౪. ‡భగవానుఁడును విశ్వరూపుఁడగు నారాయణుఁడును, ఏకాదశరూపుఁడగు శంభువు, దేవేశుఁడగు బ్రహ్మయు, బ్రహ్మర్షిపరివారి

♦ ఉత్తరసముద్రము అనఁగా ఉత్తరమున లవణసముద్రమున్నదని యర్థము.

* ఆసముద్రమునడుమ ననఁగా లవణసముద్రమునడుమ నని యర్థము. ఆప్రదేశము సూర్యుఁడు లేకున్నను, అనఁగా రాత్రియందు సూర్యుఁడు లేకున్నను (సూర్యకిరణములు లేకున్ననుట); ఆసోమగిరి యొక్క కాంతిచేతనే ప్రకాశించును.

‡ భగవానుఁ డనఁగా శ్రీమన్నారాయణుఁడు. విశ్వరూపుఁడగు నాతఁడు బ్రహ్మర్షిపరివారితుఁడై యట వసించుచున్నాఁడు. ఏకాదశస్వరూపుఁడగు శంభువు బ్రహ్మర్షిపరివారితుఁడై యట నుండును. అట్లే దేవేశ్వరుఁడగు బ్రహ్మయును బ్రహ్మర్షిపరివారితుఁడై యచట నివసించునని యోజన.

న హి సోమగిరి ర్నామ దేవానా మపి దుర్లభః. ౨౫½

త మాలోక్య తతః క్షిప్ర ముపావర్తితు మర్హథ. ౨౬
*ఏతావ ద్వానరై శ్శక్యం గంతుం వానరపుంగవాః!
అభాస్కర మమర్యాదం న జానీమ స్తతః పరమ్. ౨౭
[1] సర్వ మేత ద్విచేతవ్యం య న్మయా పరికీర్తితం,
యదన్యదపి నోక్తం చ తత్రాపి క్రియతాం మతిః. ౨౮

[2] మాసా దర్వా జ్నివర్తధ్వం మచ్ఛాసనపురస్సరాః,
సీతామదృష్ట్వాయదివోమాసా దూర్ధ్వం దినం భవేత్. ౨౯
తదా ప్రాణాంతికం దండం మత్తః ప్రాప్స్యథ వానరాః!. ౨౯½
ఇతి ప్రస్థాప్య సుగ్రీవో వానరాన్ భీమవిక్రమాన్.
రామస్య పార్శ్వే శ్రీరామం నత్వా చోపవివేశ సః. ౩౦½
గచ్ఛంతం మారుతిం దృష్ట్వా రామో వచన మబ్రవీత్,
అభిజ్ఞానార్థ మేత న్మే హ్యంగుళీయక ముత్తమమ్. ౩౧½

* ఏతావ దితి. ఉత్తరకురు దేశపర్యంతమ్. తతః పరం సముద్రద్వీపాదిక మస్తి; అభాస్కర మమర్యాదం చ ప్రదేశం న జానీమ ఇత్యర్థః.

1 వాల్మీకి రా: ౪౩ స. 2 అధ్యాత్మ రా: ౬ స.

త్తులై యందు నివసింతురు. అది సోమగిరియను పర్వతము. దేవతలకుఁ గూడ నది దుర్లభము.

౨౬-౨౭. ఆపర్వతముంగని వేవేగ మఱలిరండు.ఓవానరులారా! *ఇంత వరకు వానరులు వెళ్లుటకు శక్యమైనది. సూర్యుఁడు లేక, హద్దు లేకయు న్నయాపైప్రదేశము నెఱుంగము.

౨౮. నేను దెల్పినంతవరకుఁగల యీప్రదేశ మంతయు వెదకునది. ఇంకను నేను జెప్పని ప్రదేశ మేదైన నున్న నచటఁగూడ మీబుద్ధిని నిలుపుఁడు.

౨౯-౨౯½. మాసములోపల నే నా శాసనము ననుసరించి మఱలి రండు. సీతను గనుఁగొనక మాసము దాఁటిన పిమ్మట నొక్క రోజు జరుగునేని యప్పుడు నావలన మరణదండనమును బొందెదరుగాక !

౩౦½. ఇట్లు సుగ్రీవుఁడు భయంకరవిక్రములగు వానరులను బంపి, శ్రీరాముని పజ్జ కేగి, యాతనికి మ్రొక్కి యచట నాసీనుఁ డయ్యెను.

౩౧-౩౩. వాయుసూనుని, సుగ్రీవాజ్ఞఁ గొని యరుగువానిని జూచి శ్రీరామచంద్రుఁ డిట్లనియె. వాయుకుమారా! కపిసత్తమా! ఇదే నాయంగుళీయక మత్యుత్తమమైనది. గుర్తుకొఱకని నా నామాక్షరముతోఁ

* ఇంతవరకు ననఁగా నుత్తరకురుదేశములదనుక ననుట. అటుపై సముద్రము, ద్వీపములు కలవనుట. సూర్యుడు లేనిదియు, హద్దులేనిదియునగు నాపైప్రదేశ మెఱుంగ మని యర్థము.

మన్నామాక్షరసంయుక్తం సీతాయై దీయతాం రహః,
అస్మిన్కార్యే ప్రమాణం హి త్వమేవ కపిసత్తమ!. ౩౨½
జానామి సత్త్వం తే సర్వం గచ్ఛ పంథాః శ్శుభ స్తవ. ౩౩

హనుమా నువాచ:—

[1] అష్టాంగుళమయః కాయః పుచ్ఛో మే ద్వాదశాంగులః,
బాహూ మే పశ్య భో నాథ! కథం రత్నాకరం తరే. ౩౪
[2] రఘునాథ! జగన్నాథ! దక్షిణస్యాం హి సాగరః,
బహవో రాక్షసా స్సంతి తత్ర శక్తిః కథం మమ. ౩౫

త చ్ఛ్రుత్వా తం సమాహూయ రామో రహసి సాదరం,
మారుతే ర్దక్షిణే కర్ణే శ్రీరామే త్యుపదిష్టవాన్. ౩౬

※ [3] అథాఽబ్రవీ త్కపిశ్రేష్ఠ స్తన్మంత్రా జ్జాతవిక్రమః. ౩౬½

కిం ప్రాకారవిశాలతోరణవతీం లంకా మిహైవానయే.
కిం వా సైన్య మణూకృతం చ సకలం తత్రైవ సంపాతయే
హేలోత్తూలితపర్వతోచ్చశిఖరై ర్బధ్నామి వా తోయధిం
దేవాజ్ఞాపయ కిం కరోమి సకలం దోర్దండసాధ్యం మమ. ౩౭½

* అథాబ్రవీ దిత్యత్ర- ఆనందరామాయణే మనోహర కాండే ౭ సర్గే శ్రీకృష్ణయుధిష్ఠిరసంవాదే హనుమంతం ప్రతి

1 హనుమద్రామాయణమ్. 2 ఆనంద రా: మనోహర కాం. 2 సర్గ. 3 హనుద్రామాయణమ్.

గూడినది, సీతకు రహస్యముగా నొసంగుము. ఈ కార్యమున నీవే ముఖ్యప్రమాణము. నీ బలమెల్ల నే నెఱుంగుదును. శ్రేష్ఠము. నీ మార్గము శుభమగుఁగాక!

హనుమంతుఁ డిట్లనియె:—

౩౪-౩౫. ఎనిమిదంగుళములశరీరము నాది. నాతోఁక పండ్రెండంగుళములది. ప్రభూ! నా బాహులం జూడుము. ఇట్టి నేను సముద్రము నెట్లు దాఁటుదును? రఘునాయకా! జగత్పతీ! దక్షిణఁపుదెసను సాగర మున్నది. అం దెందరో రక్కసు లున్నారు. అట్టియెడ నాకు శక్తి యెట్లుండును?

౩౬. అది విని శ్రీరామచంద్రుఁ డాతనిం బిలిచి, రహస్యముగా నాదరముతో నంజనాసుతునికుడిచెవిలో 'శ్రీరామ' యను మంత్రాక్షరముల నుపదేశించెను.

౩౬½. * అటుపై నామంత్రమువలన నెఱింగిన యాత్మవిక్రమము గలవాఁడై యా కపినాయకుఁ డిట్లనియె.

౩౭½. ప్రాకారములతోడను, విశాలములగు తోరణములతోడను గూడిన లంకానగరము నిచ్చటికే కొనివత్తునా? లేక యా నగరమందలి సైన్యము నెల్ల నణుప్రాయముగా నెంచి నాశనము చేయుదునా? విలాసముగా నెగురఁగొట్టఁబడిన పర్వతములశిఖరములచే సముద్రము నరికట్టుదునా? దేవా! శ్రీరామచంద్రా! ఏమిచేయుదును? నా బాహుదండములచే సాధింపఁదగినపని యేమో యాజ్ఞాపింపుము.

* ఈ విషయమున నానందరామాయణమున మనోహరకాండమున నేడవసర్గమున శ్రీకృష్ణయుధిష్ఠిరసంవాదమున హనుమంతునిం గూర్చి శ్రీరాముఁడు "రావణాది రాక్షసుల సులభముగ జయింపఁ

శ్రీరామ ఉవాచః—

ఏతై ర్మహత్త్వ ముద్ఘుష్టం మారుతే స్తవ తేజసః. ౩౮
వృథా పరిశ్రమః కార్యః సీతా జీవతి వా న వా. ౩౮½

1 తత స్సంబోధితా స్సర్వే వానరా హరియూథపాః,
ఆదౌ సాంకేతికం దేశం గత్వా సర్వే తతః పరమ్. ౩౯½
స్వాం స్వాం దిశ మభిప్రేత్య త్వరితా స్సంప్రతస్థిరే. ౪౦
2 సుగ్రీవేణ సమాఖ్యాతా న్సర్వే వానరయూథపాః.
ప్రదేశా న్ప్రవిచిన్వంతి సశైలవనకాననాన్. ౪౧

శ్రీరామః- శ్లో. కురు తే రావణాదీనాం రాక్షసానాం నివారకం, మంత్రం దదామి సుగమం తేన సర్వజయో భవేత్. ఇత్యుక్త్వా తం సమాహూయ రామో రహసి సాదరం, మారుతే ర్దక్షిణే కర్ణే శ్రీరామే త్యుపదిష్టవాన్. తన్మంత్రస్య ప్రభావేణ నానాజలచరాకులం, దుర్గమం సాగరం తీర్త్వా లంకామధ్యే సమాయయౌ. రామనామప్రభావోఽయం మహారాజ యుధిష్ఠిర. తస్మా త్త్వమపి రాజేంద్ర రామనామజపం కురు- ౯ సర్గే. సంసారార్ణవసంమగ్నం నరం య స్తారయే న్మనుః, స ఏవ తారక స్త్వత్ర రామమంత్రః ప్రకాశ్యతే. తారకాఖ్య స్త్వయం రామనామమంత్రో న చేతరః.

1 శివరామాయణమ్. 2 వాల్మీకిరా: ౪౭ సర్గ.

శ్రీరామచంద్రుఁ డిట్లనియె:—

౩౮-౩౮½. ఈమాటలచే వాయునూనుఁడవగు నీ తేజస్సుయొక్క మహత్త్వమేమో బాగుగ వెల్లడింపఁబడినది. కాని వృథాపరిశ్రమము చేయవలయును. సీత ప్రాణములతో నున్నదో లేదో! (ఆయంశ మెఱింగి కాని, నీ వెట్టిపరాక్రమము చూపినను బ్రయోజనము లేదనుట.)

౩౯½-౪౦ కపిసేనానాయకులగు నావానరు లెల్లరు నెఱుఁగఁ జెప్పఁబడినవారై పిమ్మట బయలుదేరి యెల్లరు తమగుర్తుపెట్టుకొన్న ప్రదేశముల కరిగి, యటనుండి తమతమకు నిర్దేశింపఁబడిన దిక్కులకుఁ బయనమైరి.

౪౧. ఆవానరయూథపు లెల్లరు సుగ్రీవుఁడు చెప్పిన పర్వతారణ్యములతో నిండిన ప్రదేశము లెల్ల వెదకిరి.

జేయు మంత్రమును నీ కిచ్చుచున్నాను.దీన నీకు సమస్తమైనవారిజయమగును" అని పలికి యాంజనేయుని బిలిచి శ్రీరాముఁడు రహస్యమున సాదరముగా నాతనికుడిచెవిలో 'శ్రీరామ' అను మంత్రమునుపదేశించెను. ఆ మంత్ర ప్రభావముచే వివిధజలచరములచే నాకులమై దుర్గమమై యున్న సముద్రమును దాఁటి లంకానగరమధ్యమునకుఁ బోయెను. 'ఓ యుధిష్ఠిరమహారాజా! ఇది శ్రీరామనామ ప్రభావము. కనుక నో సార్వభౌమా! నీవును శ్రీరామనామ జపము నొనర్పుము' అని తొమ్మిదవసర్గమునను; "సంసారసముద్రమున మునిఁగిన నరు నేమంత్ర ముద్ధరింపఁగలదో ఆ శ్రీరామతారక మంత్రము ప్రకాశింపఁబడుచున్నది. రామనామయంత్రము గల యీ మంత్రమే తారకము; వేరొండు కాదు" అని.

విచిత్య దివసం సర్వే సీతాధిగమనే ధృతాః,
సర్వర్తుకామా న్దేశేషు వానరా స్సఫలా న్ద్రుమాన్. ౪౨

ఆసాద్య రజనీం శయ్యాం చక్రు స్సర్వే ష్వహస్సు తే,
త దహః ప్రథమం కృత్వా మాసే ప్రస్రవణం గతాః. ౪౩

కపిరాజేన సంగమ్య నిరాశాః కపియూథపాః. ౪౩½

విచిత్య తు దిశం పూర్వాం యథోక్తాం సచివై స్సహ,
అదృష్ట్వా వినత స్సీతా మాజగామ మహాబలః. ౪౪½

ఉత్తరాం చ దిశం సర్వాం విచిత్య స మహాకపిః,
ఆగత స్సహ సైన్యేన వీర శ్శతవలి స్తదా. ౪౫½

సుషేణః పశ్చిమా మాశాం విచిత్య సహ వానరైః,
సమేత్య మాసే సంపూర్ణే సుగ్రీవ ముపచక్రమే. ౪౬½

తం ప్రస్రవణపృష్ఠస్థం సమాసాద్యాఽభివాద్య చ,
ఆసీనం సహ రామేణ సుగ్రీవ మిద మబ్రువన్. ౪౭½

విచితాః పర్వతా స్సర్వే వనాని గహనాని చ.
నిమ్నగా స్సాగరాంతాశ్చ సర్వే జనపదాశ్చ యే. ౪౮½

గుహాశ్చ విచితా స్సర్వా స్త్వయా యాః పరికీర్తితాః,
సత్త్వా న్యతిప్రమాణాని విచితాని హతాని చ. ౪౯½

౪౨-౪౩½. సీతజాడ నెఱుంగవలెనను పట్టుదలకలవారై వానరులందరును నాయాచోట్ల సర్వర్తుధర్మములనుగూడి ఫలించియున్న వృక్షములను వెదకి దినదినము రాత్రివేళల నిద్రించుచుండిరి. బయలుదేరిన రోజు మొదటిదిగా లెక్కించుకొని యొక్కమాసములో మఱల ప్రస్రవణపర్వతమునకుఁ జేరుకొనిరి. వారు సీత కనఁబడకపోవుటచే నిరాశులై సుగ్రీవుని గలిసికొనిరి.

౪౪½. వినతుఁడను మహాబలుఁడు, వానరశ్రేష్ఠుఁడు సుగ్రీవుఁ డెఱింగించినంతవరకుఁ దూర్పుదిక్కును దనమంత్రులతోఁగూడ వెదకి సీతను గనుఁగొనలేక మరలివచ్చెను.

౪౫½. వీరుఁడగు శతవలియు నట్లే యుత్తరదిశ నెల్ల వెదకి సైన్యముతోఁగూడ తిరిగివచ్చెను.

౪౬½. వానరులందరితోఁ గలిసి సుషేణుఁడు పడమటిదెస గాలించి మాసము ముగియునంత సుగ్రీవునిసన్నిధికి వచ్చెను.

౪౭½. వారు వచ్చి, ప్రస్రవణపర్వతాగ్రమున శ్రీరామచంద్రునితోఁగూడి యాసీనుఁడై యున్న సుగ్రీవుని జేరి, యాతనికి నమస్కరించి యిట్లనిరి.

౪౮-౪౯½. పర్వతములను వెదకితిమి; వనముల నన్వేషించితిమి; దుర్గముల గాలించితిమి; సముద్రగాములగు నదులను బరిశీలించితిమి; జనపదము లన్నిటిని దిరుగ వేసితిమి; గుహలం జొచ్చితిమి; నీవు వేని నెఱింగించితివో యాప్రదేశముల నన్నిటిని జూచితిమి. మహాప్రమాణవంతములగు జంతువుల వెదకితిమి. వానిం జంపితిమి కూడ.

ఉదారసత్త్వాభిజనో మహాత్మా స మైథిలీం ద్రక్ష్యతి
వానరేంద్రః, దిశం తు యామేవ గతా తు సీతా,
తా మాస్థితో వాయుసుతో హనూమాన్. ౫౦౭

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
ఏకాదశస్సర్గః.

ద్వాదశస్సర్గః.

¹సహ తారాంగదాభ్యాం తు గత్వా స హనుమాన్కపిః,
సుగ్రీవేణ యథోద్దిష్టం తం దేశ ముపచక్రమే. ౧

స తు దూర ముపాగమ్య సర్వై స్తైః కపిసత్తమైః,
విచినోతి స్మ వింధ్యస్య గుహా శ్చ గహనాని చ. ౨

స తు దేశో దురన్వేషో గుహాగహనవాన్మహాన్,
నిర్జలం నిర్జనం శూన్యం గహనం రోమహర్షణమ్. ౩

²భ్రమంతో వింధ్యగహనే దదృశుః పర్వతోపమం,
రాక్షసం భీషణాకారం భక్షయంతం మృగాన్గజాన్. ౪

రావణోఽయ మితి జ్ఞాత్వా కేచి ద్వానరపుంగవాః,
జఘ్నుః కిలకిలాశబ్దం ముంచన్తో ముష్టిభిః క్షణాత్. ౫

1 వాల్మీకి రా: ౪౮ సర్గ. 2 అధ్యాత్మ రా: ౬ సర్గ.

౫౦౭. అత్యధికసత్వమునకు నివాసస్థానమగు నామహాత్ముఁడు వాయుకుమారుఁడు, వానరశ్రేష్ఠుడు జానకిం జూడఁగలఁడు. మున్నే దిశకు సీత వెళ్లెనో యాదిక్కునందే వాయుసూనుఁడగు హనుమంతుఁడు ప్రయాణము సేయ వెడలియున్నాఁడు.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమునఁ
బదునొకండవ సర్గము.

పండ్రెండవ సర్గము.

౧. హనుమంతుఁడు తారుఁడు, అంగదుఁడు ననువారితోఁ గలిసి సుగ్రీవుఁడు చెల్పిన యాప్రదేశముల నన్వేషింపనరిగెను.

౨. ఆతఁడు కపిశ్రేష్ఠులగు వారందరితోఁగలిసి చాలదూరము పోయి వింధ్యపర్వతముయొక్క గుహలను, విపినములను వెదకెను.

౩. గుహాగహనములతోఁగూడి భయంకరమై గగుర్పాటు నొదవించుచు నీరు, జనముఁగూడ లేకుండ శూన్యమై యాప్రదేశము వెదకశక్యము గాకుండెను.

౪. అట్లు వింధ్యారణ్యమునఁ దిరుగాడుచు నావానరశ్రేష్ఠులు భయంకరాకారుఁడును, అడవిజంతువులను ఏనుఁగులను దినువాఁడును, పెద్దపర్వతమువలె నున్నవాఁడును నగు రాక్షసునిఁ జూచిరి.

౫. కొందఱు వానరపుంగవులు 'వీఁడు రావణుం' డనుకొని కిలకిలారావ మొనరించుచు నాక్షణంబున పిడికిళుల వానినిఁ గొట్టిరి.

[1]సోఽపి తాన్వానరాన్సర్వాన్నష్టాస్సే త్యబ్రవీద్బలీ,
అభ్యధావత సంక్రుద్ధో ముష్టి మద్యమ్య సంహితమ్. ౬

స వాలిపుత్రాభిహతో వక్త్రా చ్ఛోణిత ముద్వమన్,
అసురోఽభ్యపత ద్భూమౌ పర్యస్త ఇవ పర్వతః. ౭

[2]శాపా త్తథా వినష్టోఽసౌ నోచే త్తస్య మృతి ర్న హి. ౭౫

తేపి తస్మి న్నిరుచ్ఛ్వాసే వానరా జితకాశినః.
నాఽయం రావణ ఇత్యుక్త్వా యయు రన్యత్ర తత్ర వై. ౮౫
తృషార్తా స్సలిలం తత్ర నాఽవిందన్ హరిపుంగవాః. ౯

[3]కండు ర్నామ మహాభాగ స్సత్యవాదీ తపోధనః,
తస్య తస్మి న్వనే పుత్రో బాల ష్షోడశవార్షికః. ౧౦
ప్రణష్టో జీవితాంతాయ క్రుద్ధ స్తత్ర మహామునిః,
తేన ధర్మాత్మనా శప్తం కృత్స్నం తత్ర మహ ద్వనమ్. ౧౧
అశరణ్యం దురాధర్షం మృగపక్షివివర్జితమ్. ౧౧౫

[4]హనుమత్ప్రముఖా స్తే తు ప్రస్థితాః ప్లవగర్షభాః,
వింధ్య మేవాదిత స్తావ ద్విచేరు స్తే తత స్తతః. ౧౨౫

---

1 వాల్మీకి రా: ౪౮ సర్గ. 2 శివరామాయణమ్.

3 వాల్మీకి రా: ౪౮ సర్గ. 4 వాల్మీకి రా: ౪౯ సర్గ.

౬. బలవంతుఁడగు వాఁడును వానరుల నందఱను 'చచ్చియుండు'డని పలికెను. మఱియుఁ గూర్చఁబడినపిడికిలి యెత్తి క్రుద్ధుఁడై వారివంక పరుగెత్తెను.

౭. పిమ్మట వాఁ డంగదునిచేఁ గొట్టఁబడి ముఖమునుండి రక్తముఁ గ్రక్కుచు భూమిఁ బడిన పర్వతమట్లు భూమిపైఁ గూలెను.

౭౫. శాపముచే వాఁ డట్లు చనిపోయెనేగాని - లేనిచో వానికిఁ జావను నది లేదు.

౮౫-౯. ఆరాక్షసుఁడుసురులఁ బాసినంత వానరు లందఱు 'వీఁడు రావణుఁడుగాఁ'డనుకొని ఆవింధ్యారణ్యమున మఱొకచోటున కరిగిరి. దప్పికఁగొన్నవారై వానరశ్రేష్ఠు లచ్చట జలమును బొందలేక పోయిరి.

౧౦-౧౧-౧౧౫. సత్యవచనుఁడును తపోధనుఁడు నగు కండువను మహర్షి గలఁడు. ఆతనికుమారుఁడు పదునాఱు సంవత్సరములు వయస్సుగల బాలుఁ డావనమున జీవితము వాసెను. అంతట నామహాముని కుపితుఁడయ్యెను. మఱియు నా ధర్మాత్ముఁడు అయ్యరణ్యమునెల్ల మృగపక్షి శూన్యమై ఏరికిఁ జొరరాక శూన్యమై యగుఁగాక యని శపించెను.

౧౨౫. హనుమదాదివానరప్రముఖులు బయలుదేరి తొలుత నావింధ్యపర్వతముననే అందందు సీత నన్వేషించిరి.

1 *ఆసేదు స్తస్య శైలస్య కోటిం దక్షిణపశ్చిమాం,
తేషాం తత్రైవ వసతాం స కాలో వ్యత్యవర్తత.
స హి దేశో దురన్వేషో గుహాగహనవా న్మహాన్. ౧౩
౧౪

2తృషార్తా స్సలిలం తత్ర నావిన్దన్ హరిపుంగవాః,
విభ్రమంతో మహారణ్యే శుష్కకంఠోష్ఠతాలుకాః. ౧౫
దదృశు ర్గహ్వారం తత్ర తృణగుల్మావృతం మహత్,
3దుర్గ మృక్షబిలం నామ దానవేనాభిరక్షితమ్. ౧౬

* వ్యా:—ఆసేదు రితి. దక్షిణపశ్చిమాం దక్షిణపశ్చిమయో రంతరాళం నైర్‌ఋతి మాసేదు రిత్యర్థః. తేషా మితి. స కాలః సుగ్రీవకల్పితో మాసరూపః వ్యత్యవర్తత వ్యతీతప్రాయ ఇత్యర్థః. మాసః పూర్ణో బిలస్థానా మిత్యుత్తరత్రాఙ్గదవచనస్య బిలఏవాన్యో మాసో గత ఇత్యర్థో వక్ష్యతే. నను విచేతవ్యప్రదేశేషు బహుషు విద్యమానేషు కథ మత్రైవ మాసం క్షపితవంత ఇత్యాశంక్యాహ- స హి దేశో దురన్వేష ఇతి. అన్యచ్చ, బిలాంతస్థస్వయంప్రభావిముక్తయే పాపక్షయకాలపర్యంతం శ్రీరామచంద్ర ఏవ అంతర్యామిరూపేణ వానరాన్ భ్రామయామాసేతి జ్ఞాయతే. తర్హి పూర్వమేవ వానరప్రేషణం కిమర్థ మితి చేత్, వింధ్యాద్యారణ్య ప్రదేశేషు తత్ర తత్ర స్థితానాం రాక్షసానాం కాల ఆసన్న ఇతి జ్ఞాత్వా శ్రీరామ స్తథా ప్రేషితవా నితి ద్యోత్యతే.

1 వాల్మీ. రా: ౫౦ సర్గ. 2 అధ్యా. రా: ౬ సర్గ. 3 వాల్మీ. రా: సర్గ ౫౦.

౧౩-౧౪. *దక్షిణ పశ్చిమముగా వ్యాపించియున్న యాపర్వతముయొక్క శిఖరముఁ జేరిరి. వా రచ్చట నుండఁగనే సుగ్రీవుని చే నేర్పఱుపఁబడిన యవధిమాసము చాలవఱకుఁ గతించెను. గుహారణ్యములతోఁ గూడిన యాప్రదేశము వెదకశక్యముగానిది.

౧౫-౧౬. వారు దప్పికఁ గొని యచట నుదకము దొరకక తడియారిన కంఠములును పెదవులును తాలువులును గలవారై యా మహారణ్యమునఁ దిరుగాడుచు గడ్డిదుబ్బుల చే నావరింపఁబడియున్న యొక గొప్ప గుహను, దానవుల చే రక్షింపఁబడుచు దుర్గమునై "ఋక్షబిలము" అను పేర నొప్పుదానిని జూచిరి.

* దక్షిణ పశ్చిమదిశను 'అనఁగా దక్షిణపశ్చిమదిశలమధ్యభాగమును 'నైర్‌ఋతి' దిక్కును జేరిరని యర్థము. "ఆసమయము" అనఁగా సుగ్రీవుని చేఁ గల్పింపఁబడిన "ఒక్కమాసము" కాలము అతీతప్రాయము - అనఁగాఁ జాలవఱకు గతించెననుట. బిలముననే (స్వయంప్రభాగుహాయందే) యొక్క మాసము పూర్తి యయ్యెనని ముందున్న యంగదుని వచనమునకు బిలముననే యొక్కమాసము గతించిన ట్లర్థము చెప్పఁబడును: వెదకఁదగినప్రదేశములు చాల యుండఁగా నచ్చటనే యొక్కమాసమును బూర్తిగావెళ్ళించిరేల? యని యాశంకించి చెప్పుచున్నాఁడు: "ఆ ప్రదేశము వెదకుటకు శక్యమైనదికాదు" అని. మఱియు నా బిలముననున్న స్వయంప్రభము క్తినందుటకు, ఆమెపాపము పూర్తిగా నశించువరకు శ్రీరామచంద్రుఁడే యంతర్యామియై వానరులను ద్రిప్పెనని తెలియుచున్నది. అట్లయిన నంతకుముందే వానరుల నటకు బంపు టెందులకు? అన్నచో వింధ్యాద్యరణ్యభూములయం దచ్చటచ్చటనున్న రాక్షసులకుఁ గాల మాసన్న మయ్యెనని యెఱింగి శ్రీరాముఁడట్లు వానరులను బంపెనని తెలియుచున్నది.

తతః పర్వతకూటాభో హనుమా న్పవనాత్మజః,
అబ్రవీ ద్వానరా న్సర్వా న్కాంతారవనకోవిదః. ౧౭

అస్మా చ్చాపి బిలా ద్ధంసాః క్రౌంచాశ్చ సహ సారసైః,
జలార్ద్రా శ్చక్రవాకాశ్చ నిష్పతంతి స్మ సర్వతః. ౧౮

నూనం సలిలవా నత్ర కూపో వా యది వా హ్రదః,
ఇత్యుక్త్వా త ద్బిలం సర్వే వివిశు స్తిమిరావృతమ్. ౧౯

అన్యోన్యం సంపరిష్వజ్య జగ్ము ర్యోజన మంతరం,
పరిసేతు ర్బిలే తస్మి న్కంచి త్కాల మతంద్రితాః. ౨౦

[1]తస్యాంతా న్నచ్ఛత స్తూర్ణం దినా న్యష్టాదశైవ హి,
అతిక్రాంతాని తిమిరే బభ్రము స్త ఇత స్తతః. ౨౧

దదృశుః కాంచనా న్వృక్షా న్దీప్తవై శ్వానరప్రభా న్,
[2]నీలవైదూర్యవర్ణాశ్చ పద్మినీః పతగావృతాః. ౨౨

జాతరూపమయై ర్మత్స్యై ర్మహద్భిశ్చ సకచ్ఛపైః,
నళినీ స్తత్ర దదృశుః ప్రసన్నసలిలావృతాః. ౨౩

కాంచనాని విమానాని రాజతాని తథైవ చ,
దదృశు స్తత్ర హరయో గృహముఖ్యాని సర్వశః. ౨౪

1. అనందరా: సారే ౭ సర్గ. 2 వాల్మీకి రా: ౫౦ సర్గ.

౧౭. అంతట పర్వతశిఖరమువలె నున్నట్టియు దుర్గమములగు ఘోరారణ్యములందును సామాన్యవనములందును సంచరించు నైపుణ్యము గలట్టియు వాయుకుమారుండునగు హనుమంతుఁడు వానరు లెల్లరితో నిట్లనియె.

౧౮. ఈబిలమునుండి హంసములు క్రౌంచములు బెగ్గురుపక్షులుం నీటఁదడిసిన చక్రవాకములు నన్ని వైపులనుండి యెగురుచున్నవి.

౧౯. 'జలముఁగల నూపమో మడుఁగో యిందుఁ గలదు, నిశ్చయము' అనిపలికి వా రెల్లరు చీఁకటిచేఁ గప్పఁబడిన ఆబిలముఁ బ్రవేశించిరి.

౨౦. ఒకరి నొకరు గౌఁగిలించుకొని యొక్క యోజనము దూర మేగిరి. ఆబిలమున నేతొందరయు లేక కొంతకాలము పడియుండిరి.

౨౧. అందు వారలు వేవేగ నరుగుచుండ పదునెన్మిదిరోజులు గతించెను. వారా యంధకారమున నిట్టటుఁ దిరుగాడిరి.

౨౨. కొంతవడి నరుగ నగ్నితో తుల్యమగు కాంతిచేఁ దేజరిల్లుబంగారువృక్షములఁ జూచిరి. జలపక్షులతోఁగూడి నీలవైడూర్యమణుల రంగువంటి రంగుగల పద్మాకరములఁ (సరస్సులఁ) జూచిరి.

౨౩. మఱియు స్వర్ణమయములగు చేఁపలును గొప్పతాఁబేళ్లును గలవై స్వచ్ఛమగు నుదకముతోఁగూడియున్న సరస్సులఁ జూచిరి.

౨౪. స్వర్ణమయములును రజతమయములు నగు విమానములను, శ్రేష్ఠములగు గృహముల నాబిలమునం దెల్లెడల నావానరులు కనుఁగొనిరి.

పుష్పితా న్ఫలినో వృక్షా న్ప్రవాళమణిసన్నిభాన్,
కాంచనభ్రమరాంశ్చైవ మధూని చ సమంతతః. ౨౪

మణికాంచనచిత్రాణి శయనా న్యాసనాని చ,
మహార్హాణి చ యానాని దదృశు స్తే సమంతతః. ౨౫

[1]గృహా న్సర్వగుణోపేతా న్మణివస్త్రాదిపూరితాన్,
దివ్యభక్ష్యాన్నసహితా న్మానుషైః పరివర్జితాన్. ౨౬

విస్మితా స్తత్ర భవనే దివ్యే కనకవిష్టరే,
ప్రభయా దీప్యమానాం తు దదృశుః స్త్రియ మేకలామ్. ౨౭

ధ్యాయంతీం చీరవసనాం యోగినీం యోగ మాస్థితాం,
ప్రణేము స్తాం మహాభాగాం భక్త్యా భీత్యా చ వానరాః. ౨౮

దృష్ట్వా తా న్వానరా న్దేవీ ప్రాహ యూయం కిమాగతాః,
కుతో వా కస్య దూతా వా మత్ స్థానం కిం ప్రధర్షథ. ౩౦

త చ్ఛ్రుత్వా హనుమా నాహ శృణు వక్ష్యామి దేవి తే,
సుగ్రీవో మిత్రభావేన రామస్య ప్రియవల్లభామ్. ౩౧

మృగయధ్వ మితి ప్రాహ తతో వయ ముపాగతాః. ౩౧౪

1 అధ్యాత్మ రా: ౬ సర్గ.

౨౪. మఱియు పుష్పించి ఫలించియున్న పవడములయు మణులయు కాంతి వంటి కాంతిగల వృక్షములను, బంగారుఁదుమ్మెదలను తేనెపట్లను ఎల్లెడఁ జూచిరి.

౨౫. మణుల చేతను బంగారము చేతను చిత్రవిచిత్రములై యమూల్యములైన శయ్యలను ఆసనములను రథాదియానముల నంతటఁ జూచిరి.

౨౬. సర్వశుభలక్షణసహితములై మణులు వస్త్రములు మొదలగువానిచే సర్వసమృద్ధములై దివ్యములగు పిండివంటకములతోడను అన్నములతోడను గూడినవై మనుష్యసంచారశూన్యములై యున్న గుహలను జూచిరి.

౨౭. ఆదివ్యమగు భవనమున సువర్ణసింహాసనమున నద్భుతప్రభతోఁ దేజరిల్లుచున్న యొక స్త్రీని ఆశ్చర్యావిష్టులై కనుఁగొనిరి.

౨౮. నారచీరెల ధరించి మనోనిరోధముఁ గలదై ధ్యానము సేయుచున్న మహాభాగురాలగు నాయోగినికి భయభక్తులతో నావానరులు నమస్కరించిరి.

౩౦. ఆదేవియు నవ్వానరులఁ జూచి 'మీ రెందుండి యిటకేతెంచితిరి? ఎవరి దూతలు? నానివాసము నెట్లాక్రమించితిరి?' అనెను.

౩౧-౩౧౪. అది విని హనుమంతుఁ డిట్లనియె:—దేవీ! వినుము నీకుఁ దెల్పెదను. సుగ్రీవుఁడు చెలికారము వాటించి శ్రీరామునిప్రియభార్యయగు సీతను వెదకుఁడని మాతోఁ బలికెను. అందుచే మే మిట్లరుదెంచితిమి.

తతో వనం విచిన్వంతో జానకీం జలకాంక్షిణః,
ప్రవిష్టా గహ్వరం ఘోరం దైవా దత్ర సమాగతాః. ౩౨½
త్వం వా కిమర్థ మత్రాఽసి కా వా త్వం వద న శ్శుభే,
[1]ఆత్మాన మనుభావం చ కస్య చైత త్తపోబలమ్. ౩౩½
అజానతాం న స్సర్వేషాం సర్వ మాఖ్యాతు మర్హసి. ౩౪

[2]యోగినీ చ తదా దృష్ట్వా వానరా న్ప్రాహ హృష్టధీః,
యథేష్టం ఫలమూలాని జగ్ధ్వా పీత్వాఽమృతం పయః. ౩౫
ఆగచ్ఛత తతో వక్ష్యే మమ వృత్తాంత మాదితః. ౩౫½

తథేతి భుక్త్వా పీత్వా చ హృష్టా స్తే సర్వవానరాః,
దేవ్యా స్సమీపం గత్వా తే బద్ధాంజలిపుటాః స్థితాః. ౩౬½

తతః ప్రాహ హనూమంతం యోగినీ దివ్యదర్శనా. ౩౭

[3]*మయో నామ మహాతేజా మాయావీ దానవర్షభః,
పురా దానవముఖ్యానాం విశ్వకర్మా బభూవ హ. ౩౮
తేనేదం నిర్మితం సర్వం మాయయా కాంచనం వనమ్. ౩౮½

* వ్యా:—మయో నామేతి. మయో నామ త్రిపురాధిపతి స్త్రిపురే నష్టే స్వరక్షణార్థ మిదం కృతవా నితి మత్స్యపురాణే ౧౨౭ అధ్యాయే, త్రిపురదహనప్రస్తావే ఽభిహితమ్. మాయ

1 వాల్మీకి రా: ౫౧ స. 2 అధ్యాత్మరా: ౬ స. 3 వాల్మీకి రా: ౫౧ సర్గ.

౩౨½. పిమ్మట జానకింగూర్చి వనమున వెదకుచు, దప్పికం గొని యీఘోర మగు గుహం బ్రవేశించి భాగ్యవశమున నిచ్చట కరుదెంచితిమి.

౩౩½-౩౪. నీవైన నిచ్చ టేంనుల కున్నావు? నీ వెవ తెవు? కల్యాణీ! మా కెఱిగింపుము. తెలియని మా కందరకు నీవృత్తాంతము, నీప్రవర్తనము, ఈప్రదేశమున గోచరించుచున్న యిట్టితపశ్శక్తి కలవా డెవ్వఁడో యాతనిని వివరముగఁ దెలుపుము.

౩౫-౩౫½. అంతట నయ్యోగినియు వానరులం జూచి సంతుష్టస్వాంతయై మీయిచ్చవచ్చిన ట్లిందున్న ఫలములను మూలములను భక్షించి, అమృతోపమానమైన (యిచటి) యుదకమును ద్రావి రండు. పిమ్మట నా వృత్తాంత మంతయు మొదటినుండి వినిపించెదను.

౩౬½. అటుపై వానరు లందరు సరియేయని పోయి ఫలమూలాదుల భక్షించి మంచినీరుఁ ద్రావి యాస్వయంప్రభాదేవిసన్నిధి కేగి కృతాంజలులై యుండిరి.

౩౭. దివ్యదర్శనముగల స్వయంప్రభయను నయ్యోగిని హనుమంతునితో నిట్లయె.

౩౮-౩౮½. *మహాతేజస్సంపన్నుఁడును, మాయావియు, దానవశ్రేష్ఠుఁడును దానవముఖ్యులలోకెల్ల విశ్వకర్మయునగు మయుఁడనువాఁడుండెను. వానిచే నీసువర్ణమయమగు వన మెల్ల మాయచే నిర్మింపఁబడెను.

*మయుఁడను త్రిపురాధిపుఁడు త్రిపురము లీశ్వరునిచే భగ్నములు కాఁగాఁ దనను గాపాడుకొనుట కీబిలము నేర్పరుచుకొనెనని మత్స్యపురాణమున నూటయిరువదియేడవ యధ్యాయమునఁ ద్రిపురదహనప్రస్తావమునఁ జెప్పఁబడినది. మాయచే = విచిత్రశక్తిచేత. మాయావీ = మాయతోఁగూడినవాఁడు, 'దానవర్షభుఁడు' అనుటచే

స తు వర్షసహస్రాణి తప స్తప్త్వా మహావనే,
పితామహా ద్వరం లేభే సర్వ మౌశనసం ధనమ్. ౩౯½
1 త్రిపురం యేన త ద్దుర్గం కృతం పాండురగోపురమ్. ౪౦

2 త మప్సరసి హేమాయాం సక్తం దానవపుంగవం,
విక్రమ్యైవాశనిం గృహ్య జఘానేశః పురందరః. ౪౧
త దేత ద్బ్రహ్మణా దత్తం హేమాయై వన ముత్తమమ్. ౪౧½
దుహితా మేరుసావర్ణే రహం తస్య స్వయంప్రభా,
మమ ప్రియసఖీ హేమా నృత్యగీతవిశారదా. ౪౨½
తయా దత్తవరా చాఽస్మి రక్షామి భవనోత్తమమ్. ౪౩

3 ద్వారం హి కృత మింద్రేణ క్షిపతా హ్యశనిం పురా,
తత్సంగదోషయుక్తాం మాం వీక్ష్య హేమా కృపాన్వితా. ౪౪
4 గచ్ఛంతీ బ్రహ్మలోకం సా మా మాహేదం తప శ్చర,
అత్రైవ నివసంతీ త్వం సర్వప్రాణివివర్జితే. ౪౫

యో విచిత్రశక్త్యా మాయావీ మాయాయుక్తః, దానవర్షభ ఇత్యనేన నాఽయ మసురపక్షో మయ ఇతి సూచితమ్. పితామహా ద్వరం లేభే సర్వ మౌశనసం ధన మితి వక్ష్యతి. ఔశనసం ధన మిత్యత్ర విచిత్రకర్మనిర్మాణప్రతిపాదకశిల్పశాస్త్రజ్ఞానమ్. శిల్పస్యోశనసా ప్రణీతత్వా త్తద్ధనత్వవ్యపదేశః.

1 శివ రా. 2 వాల్మీకి రా: ౫౧ సర్గ.
3 వాల్మీకి రా: సర్గ ౫౪. 4 అధ్యాత్మ రా: సర్గ ౬.

౩౯½-౪౦. ఆ మయుఁ డనువాఁడు మహారణ్యమునఁ దప మాచరించి బ్రహ్మవలన ఔశనసమగు సంపదను (శిల్పశాస్త్రము ననుట) వరముగాఁ బొందెను. తెల్లని గోపురములు గలదియు దుర్గమము నగు త్రిపురముల నామయుఁడే నిర్మించెను.

౪౧-౪౧½. హేమ యను అప్సరసయందు సక్తుఁడగు నామయుఁడను దానవుని దేవేంద్రుఁడు వజ్రాయుధముచేఁ గొట్టెను. అప్పు డీ యుత్తమమైన వనమును బ్రహ్మ హేమ కిచ్చెను.

౪౨½-౪౩. నేను మేరుసావర్ణియొక్క కుమార్తెను. నాపేరు స్వయంప్రభ యందురు. నృత్యము చేయుటయందును గానమందును నైపుణ్యము గల ఆహేమ నాకు చెలికత్తియ. ఆమెచే వరములఁ బొంది యీ భవనమును కాపాడుచున్నాను.

౪౪-౪౫. పూర్వము వజ్రాయుధమును విసరిన యింద్రునిచే నీద్వారము చేయఁబడెను. ఆసాంగత్యదోషముతోఁ గూడిన నన్నుఁ జూచి హేమ కృపకలదై తాను బ్రహ్మలోకమున కేగుచు నాతో నిట్లు పలికెను: ఏప్రాణియు సంచరింపని యీప్రదేశముననే నీవు వసించి తపస్సు చేయుము.

ఈమయుఁ డసురులపక్షమున జేరినమయుఁడు కాఁడని సూచితమయినది. ముందు (మయుఁడు) పితామహునివలన నౌశనస మను సంపద నంతను బొందెను" అని చెప్పెను. 'ఔశనసధనము' అనుచో విచిత్రకర్మల నిర్మాణమును బ్రతిపాదించు. శిల్పశాస్త్రజ్ఞానము. శిల్ప ముశనసుఁడను వానిచే వ్రాయఁబడుటవలన నది యాతనిధనము (సొత్తు)గా నిరూపింపఁబడినది. ఇచట బ్రహ్మశబ్దము విచిత్రమగు నిర్మాణముఁ గావించు సామర్థ్యముయొక్క సంబంధమువలన దానవులలో నొకఁడగు విశ్వకర్మయగు మయునిం జెప్పును. 'మయబ్రహ్మ' 'విశ్వబ్రహ్మ' యనువాడుక దీనం గల్గెనని యెఱుంగునది.

త్రేతాయుగే దాశరథి ర్భూత్వా నారాయణోఽవ్యయః,
భూభారహరణార్థాయ విచరిష్యతి కాననే. ౪౬

మార్గంతో వానరా స్తస్య భార్యా మాయా న్తి తే గుహాం,
పూజయిత్వా తు తాన్ గత్వా రామం స్తుత్వా ప్రయత్నతః. ౪౭
యాతాసి భవనం విష్ణో ర్యోగిగమ్యం సనాతనమ్. ౪౭½

అతోఽహం గంతు మిచ్ఛామి రామం ద్రష్టుం త్వరాన్వితా,
అధునా బ్రూత యుష్మాకం సాహాయ్యం కింకరో మ్యహమ్.
౪౮½

[1] ఉవాచ హనుమా న్వాక్యం తా మనిందితచేష్టితామ్. ౪౯

యః కృత స్సమయోఽస్మాకం సుగ్రీవేణ మహాత్మనా,
స చ కాలో హ్యతిక్రాంతో బిలే చ పరివర్తతామ్. ౫౦
సా త్వ మస్మా ద్బిలా ద్ఘోరా దుత్తారయితు మర్హసి.
త్రాతు మర్హసి న స్సర్వాన్ సుగ్రీవభయకర్శితాన్. ౫౧

ఏవ ముక్తా హనుమతా తాపసీ వాక్య మబ్రవీత్,
జీవతా దుష్కరం మన్యే ప్రవిష్టేన నివర్తితుమ్. ౫౨
తపసస్తు ప్రభావేణ నియమోపార్జితేన చ,
సర్వానేవ బిలా దస్మా దుద్ధరిష్యామి వానరాన్. ౫౩

1 వాల్మీకి రా: సర్గ ౫.

౪౬. అవ్యయుఁడగు శ్రీమన్నారాయణుఁడు త్రేతాయుగమున దశరథుని కుమారుఁడై యవతరించి భూభారమును హరించుకొఱకు నరణ్యమున సంచరింపఁగలఁడు.

౪౭-౪౭½. ఆరాముని భార్యను వెదకుచు వానరులు నీగుహకు వత్తురు. వారిని బూజించి శ్రీరాముని దర్శించి స్తుతించి మహాయోగులచేఁ బొందఁదగి, సనాతనమగు విష్ణుభవనమును నీవు పొందఁగలవు.

౪౮½. అందువలన నో! వానరులారా! శ్రీరామచంద్రుని దర్శించుకొఱకు తొందరగా నే నేగుచున్నాను. నావలన మీ కేమి సాహాయ్యము గావలెనో ఇపుడే వచింపుఁడు.

౪౯. హనుమంతుఁ డంతట ననింద్యచరిత్రురాలగు నాస్వయంప్రభతో నిట్లనియె.

౫౦-౫౧. మహాత్ముఁడగు సుగ్రీవుఁడు మా కేసమయము నొనర్చెనో, ఆకాలము, నీయీబిలమున మేముసంచరించుచున్నంతనే దాఁటిపోయినది. ఈఘోరమగు బిలమునుండి మమ్ము నీ వుద్ధరింపఁదగుదువు. సుగ్రీవమహారాజువలనిభయమునఁ బీడితులమగు మమ్మెల్లర నీవు రక్షింపఁదగినదానవు.

౫౨-౫౩. ఇట్లు వాయుసూనుఁడు పల్కినంత నాతాపసి యీవాక్యమును బలికెను. ఈగుహం బ్రవేశించి ప్రాణములతో బయలుపడుట దుర్లభము. వానరులగు మిమ్మెల్లరఁగూడ నీబిలమునుండి నే నుద్ధరించెదను.

న హి నిష్క్రమితుం శక్య మనిమీలితలోచనైః,
నిమీలయత చక్షూంషి సర్వే వానరపుంగవాః!. ౫౪

తత స్సంమీలితా స్సర్వే సుకుమారాంగుళైః కరైః,
నిమేషాంతరమాత్రేణ బిలా దుత్తారితా స్తయా. ౫౫

తత స్తా న్వానరాన్ సర్వాం స్తాపసీ ధర్మచారిణీ,
నిస్సృతా న్విషమా త్తస్మా త్సమాశ్వాస్యేద మబ్రవీత్. ౫౬

ఏష వింధ్యో గిరి శ్శ్రీమా న్నానాద్రుమలతాకులః,
ఏష ప్రస్రవణ శ్శైల స్సాగరోఽయం మహోదధిః. ౫౭

స్వస్తి వోఽస్తు గమిష్యామి భవనం వానరర్షభాః!,
ఇత్యుక్త్వా త ద్బిలం శ్రీమత్ ప్రవివేశ స్వయంప్రభా. ౫౮

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
ద్వాదశ సర్గః.

త్రయోదశ స్సర్గః.

[1]సాఽపి త్యక్త్వా గుహాం శీఘ్రం యయౌ రాఘవసన్నిధిం,
తత్ర రామం ససుగ్రీవం లక్ష్మణం చ దదర్శ హ. ౧

కృత్వా ప్రదక్షిణం రామం ప్రణమ్య బహుశ స్సుధీః,
ఆహ గద్గదయా వాచా రోమాంచితతనూరుహా. ౨

1. అధ్యాత్మ రా: ౬ సర్గ.

౫౪. కండ్లు మూసికొనకుండ నీబిలమునుండి వెడలుటకు శక్యముకాదు. కనుక ఓ వానరశ్రేష్ఠులారా! మీ రెల్లరు మీనేత్రముల మూసికొనుఁడు.

౫౫. మృదువులగు నంగుళులుగల హస్తములచే నాకోతు లందరు కండ్లు మూసికొనినంత, వా రెల్లరు నిమిషమాత్రములో నాస్వయంప్రభచే నాబిలమునుండి వెలికి దాఁటింపఁబడిరి.

౫౬. ధర్మచారిణియగు నాతాపసి యావిషమగతినుండి విడివడిన యావానరుల నెల్లరఁ దేర్చి యిట్లనియె.

౫౭. ఇదే శ్రీమంతమును, నానావిధతరులతాకులమునగు వింధ్యపర్వతము. ఇది ప్రస్రవణమను పర్వతము. ఇదే మహాసముద్రము.

౫౮. ఓవానరశ్రేష్ఠులారా! మీకు శుభం బగుఁగాక! నాభవనమున కే నరుగుచున్నాను అని యిట్లు పలికి శ్రీమంతమగు నాబిలమును స్వయంప్రభ ప్రవేశించెను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
పండ్రెండవ సర్గము.

పదుమూడవ సర్గము.

౧. స్వయంప్రభయు నాగుహను వీడి శ్రీరామసన్నిధికి వేవేగ నరిగెను. అచ్చట శ్రీరామచంద్రుని, సుగ్రీవుని, లక్ష్మణునిం జూచెను.

౨. బుద్ధిసంపన్నురాలగు నా స్వయంప్రభ, శ్రీరామచంద్రునకుఁ బ్రదక్షిణ మాచరించి వేమారు మ్రొక్కి గగుర్పాటునొందిన శరీరము గలదై గద్గదికగదిరిన వాక్కుచే నిట్లనియె.

అద్య హి త్వాం నమస్యామి మాయాయాః పరతః స్థితం,
సర్వభూతేషు చాలక్ష్యం బహిరంతరవస్థితమ్. ౩

నివృత్తగుణమార్గాయ నిష్కించనధనాయ తే,
నమః స్వాత్మాభిరామాయ నిర్గుణాయ గుణాత్మనే. ౪

శృణ్వంతి గాయన్తి చ యే కథాస్తే రఘునందన,
పశ్యంతి తవ పాదాబ్జం భవార్ణవసుతారణమ్. ౫

యత్ర కుత్రాపి జాతాయా భక్తిం తే దేహి మే ప్రభో,
త్వద్భక్తేషు సదా సఙ్గో భూయాన్మే ప్రాకృతేషు న. ౬

జిహ్వా మే రామరామేతి భక్త్యా వదతు సర్వదా,
మానసం శ్యామలం రూపం సీతాలక్ష్మణసంయుతమ్. ౭
ధ్యాన్తం స్మరతు మే రామ! వరం నాన్యం వృణే ప్రభో. ౭½

శ్రీరామ ఉవాచః—
భవ త్వేవం మహాభాగే! గచ్ఛ త్వం బదరీవనం,
తత్రైవ మాం స్మరంతీ త్వం త్యక్త్వేదం భూతపంచకం,
మామేవ పరమాత్మాన మచిరా త్ప్రతిపద్యసే. ౯
శ్రుత్వా రఘూత్తమవచోఽమృతసారకల్పం గత్వా
తథైవ బదరీతరుషణ్డజుష్టం, తీర్థం సదా రఘుపతిం మనసా
స్మరంతీ త్యక్త్వా కలేబర మవాప పరం పదం సా. ౧౦

౩. మాయాతీతుఁడవై యుండి, సర్వభూతాంతర్యామివయ్యు నగోచరుఁడవై బహిరంతరముల నిండియున్న నిన్నిదే యిపుడు మ్రొక్కుచున్నాను.

౪. ఇంద్రియమార్గమున కతీతుండును విరాగులపాలిటి పెన్నిధియు తనయాత్మయందే రమించువాఁడును నిర్గుణుఁడును గుణస్వరూపుఁడును అగు నీకు నమస్కరించుచున్నాను.

౫. రఘుకుమారా! ఎవరు నీకథలను విందురో గానము చేయుదురో వారు సంసారసముద్రమును దాఁటించు నీపాదపద్మముల దర్శింపఁగలరు.

౬. ప్రభూ! ఎచ్చోటఁ బుట్టినను నాకు నీభక్తిని అనుగ్రహింపుము. ఎల్లపుడును నీభక్తులతో నెయ్యము నాకుఁ గలుగుఁ గాత! సామాన్యజనులతో సాంగత్యము నాకు వలదు.

౭.౭½. నాజిహ్వ యెల్లపుడును భక్తితో రామరామా! యని పలుకుఁగాక! మనసు సీతాలక్ష్మణ సంయుతమై, ప్రకాశించు నీశ్యామలరూపమునే స్మరించుఁగాక! స్వామీ! రామచంద్రా! వేఱు వరమును కోరను.

శ్రీరాముఁ డిట్లనియె;—

౮-౯. మహాభాగురాలా! అట్లేయగుఁగాక! నీవు బదరీవనమునకుఁ బొమ్ము. అచటనే నన్ను నీవు స్మరించుచు పంచభూతాత్మకమగు శరీరమును వీడి పరమాత్మనగు న న్నచిరకాలమునఁ బొందఁగలవు.

౧౦. అమృతసారముతోఁ దుల్యమగు రఘునాయకుని వాక్యమును విని యాస్వయంప్రభ యప్పుడే బదరీతరుషండమండితమగు తీర్థమున కరిగి ఎల్లపుడు శ్రీరామచంద్రుని మనసార స్మరించుచు దేహమును వీడి పరమపదముఁ బొందెను.

అథ తత్ర సమాసీనా వృక్షషండేషు వానరాః,
[1] సర్వే తే దదృశు ర్ఘోరం సాగరం వరుణాలయమ్.
అపార మభిగర్జంతం ఘోరై రూర్మిభి రావృతమ్. ౧౧
౧౧½
*వింధ్యస్య తు గిరేః పాదే సంప్రపుష్పితపాదపే,
ఉపవిశ్య మహాత్మాన శ్చింతా మాపేదిరే తదా. ౧౨½

తతః పుష్పాతిభారాగ్రా౯ లతాశతసమావృతా౯,
♦ ద్రుమా న్వాసంతికా న్దృష్ట్వా బభూవు ర్భయశంకితాః. ౧౩½

తే వసంత మనుప్రాప్తం ప్రతిబుద్ధ్వా పరస్పరం,
నష్టసందేశకాలార్థా నిపేతు ర్ధరణీతలే. ౧౪½

యువరాజో మహాప్రాజ్ఞ అంగదో వాక్య మబ్రవీత్. ౧౫

శాసనా త్కపిరాజస్య వయం సర్వే వినిర్గతాః,
మాసః పూర్ణో బిలస్థానాం హరయః! కి న్న బుధ్యతే. ౧౬

*వ్యా:—వింధ్యస్యేతి. పాదే దక్షిణపార్శ్వే ఇత్యర్థః. "హిమవద్వింధ్యశైలాభ్యాం ప్రాయో వ్యాప్తా వసుంధరేతి" భేషజకల్పోక్తిః.

♦ వ్యా:—ద్రుమానితి. ఫాల్గునచైత్రయో ర్వసంతోక్తేః.

1 వాల్మీకి రా: ౫౩ స.

౧౧, ౧౧½. (అది యట్లుండె) ఇచట వానరులు చెట్లగుబురులందుఁ గూర్చుండి వరుణునిభవనమున భయంకర తరంగములతోఁ గూడుకొని గర్జించుచున్న యపారమగు సముద్రమును జూచిరి.

౧౨½. చక్కగా పుష్పించిన వృక్షములుగల * వింధ్యపర్వతముయొక్క పాదమున నప్పు డామహాత్ము లందఱును గూర్చుండి చింతనుబొందిరి.

౧౩½. మరియుఁ బుష్పములచే బరువగు నగ్రములు గలవియు వందల కొలఁది లతలచే నావరింపఁబడినవియునగు ♦ వసంతఋతుశోభితములగు వృక్షములను జూచి వారెల్లరును భయశంకితులైరి.

౧౪½. వారు వసంతాగమమును ఒకరి కొకరు తెలిపికొని సుగ్రీవ సందేశ సమయమును, ప్రయోజనమును భగ్నము జేసికొన్నవారై భూతలమునఁ బడిపోయిరి.

౧౫. (అయ్యెడ) యువరాజును మహాప్రాజ్ఞుండు నగు నంగదుఁడీ వాక్యమును బలికెను.

౧౬. కపిరాజగు సుగ్రీవునియాజ్ఞ చొప్పున మనమెల్లరము బయలుదేరితిమి. ఓ! వానరులారా! స్వయంప్రభాగుహయందుండఁగనే మనము పెట్టుకొన్న గడువు, మాసముఁ బూర్తియైనది. ఆసంగతి మీకుఁ దెలియుటలేదా!

* వింధ్యపర్వతముయొక్క పాదమున (అనఁగా నాగిరియొక్క దక్షిణఁపుబ్రక్క నని యర్థము.) "హిమవత్పర్వతము, వింధ్యమునను పర్వతములచే భూమండలము చాలమేర యాక్రమింపఁబడినది" అని భేషజకల్పములోని వచనము.

♦ఫాల్గునచైత్రములు 'వసంతర్తువు' అనుటవలన.

* వయ మాశ్వయుజే మాసి కాలసంఖ్యావ్యవస్థితాః,
ప్రస్థితా స్సోఽపి చాతీతః కి మతః కార్య ముత్తరమ్. ౧౨

* వ్యా:—వయ మాశ్వయుజే మాసీతి. కాలసంఖ్యావ్యవస్థితాః కాలసంఖ్యయా నియమితాః, వయ మాశ్వయుజే మాసీ హనుమచ్చోదితేన సుగ్రీవేణ పంచదశరాత్రసంఖ్యయా నియమ్య సమాహూతాః. తదను కార్తికాపరపక్షే లక్ష్మణేన సుగ్రీవం ప్రతి అత్యాగ్రహః ప్రదర్శితః. మార్గశీర్షేఽఖిలవానరసేనాసంగ్రహః, తస్మిన్నేవ మాసి సీతాన్వేషణాయ పౌషమాస మవధిం కృత్వా తేన ప్రేషితాః. ఏవ మాశ్వయుజమాస మారభ్య కాలసంఖ్యావ్యవస్థితానా మస్మాకం కాలవిస్మరణం న యుక్త మిత్యర్థః. మార్గమాణావధిభూతపౌషమాసః - వాల్మీకిరా. ౩౦ సర్గే. శ్లో ఆసేదు స్తస్య శైలస్య కోటిం దక్షిణపశ్చిమాం, తేషాం తత్రైవ వసతాం స కాలో వ్యత్యవర్తతే - త్యుక్త్యా వింధ్యపర్వతదక్షిణపార్శ్వ ఏవ గతః. పున శ్చాత్రైత్య 'మాసః పూర్ణో బిలస్థానాం హరయః కి న్న బుధ్యతే,అపి,చే' త్యాభ్యాం పదాభ్యాం మాఘమాసోపి గత ఇతి ద్యోత్యతే. అతః ఫాల్గునఏవ ప్రాప్త ఇతి జ్ఞాయతే.

*మనము ఆశ్వయుజమాసమునందు కాలముయొక్క సంఖ్యచే నియమింపఁబడినారము (అనఁగా అదిమొదలు కాలపరిగణనము చేయఁబడినదని యర్థము. ఈ విషయము వ్యాఖ్యయందు స్పష్టపరుపఁబడును) అటుపై బయలుదేరితిమి. తుదిసమయముగూడ దాటిపోయినది. ఇకముందు మన మేమి చేయఁదగును? ౧౨.

*మన మాశ్వయుజ మాసమున, కాలసంఖ్యావ్యవస్థితాః = కాలపరిమాణముచే నియుక్తులమైతిమి. (అనఁగా) మన మాశ్వయుజమాసమున హనుమంతునిచేఁ బ్రేరేపింపఁబడిన సుగ్రీవునిచేఁ బదునేనురాత్రులలో (రావలెనని) నియమించి పిలువఁబడినారము. అటుపై కార్తికమాసమునఁ గృష్ణపక్షమున లక్ష్మణుఁడు సుగ్రీవునిపై మిగుల నాగ్రహముఁ జూపుట; మార్గశీర్ష మాసమున సమస్త వానరసైన్యమును సమకూర్చుకొనుట; ఆ మాసములోనే సీతను వెదకుటకొఱకు (ఒక నెల గడువు) పౌషమాసమును హద్దుగానొనర్చి మనలను బంపుట జరిగెను. ఇట్లాశ్వయుజము మొదలుగా కాలసంఖ్యయందున్న మనము సమయమును మఱచుట యుక్తముగాదని యర్థము. ఇఁక సీతను వెదకుటకు హద్దుగాఁగొన్న పుష్యమాసము, వాల్మీకిరామాయణమున ముప్పదియవ సర్గమున "దక్షిణపశ్చిమములుగా వ్యాపించిన (అనఁగా నిరృతిమూలముగా నున్నదనుట) ఆపర్వతముయొక్క శిఖరమును జేరిరి. ఆ వానరులట నుండఁగానే సుగ్రీవుఁడు పెట్టిన గడువు దాఁటిపోయెను" అను మాటచే వింధ్యపర్వతముయొక్క దక్షిణ పార్శ్వమున వానరు లున్నపుడే యొక మాసము గతించెను. మరియు నిటనున్న "వానరులారా! మీరు బిలమునం దుండఁగనే మఱల మాసముకూడ పూర్తియయ్యెను. తెలియలేదా!" అను మాటలోఁ గల "అపి" 'చ' అను పదములచే (మరొక్క మాసము) మాఘమాసముగూడ గతించెనని తెలియుచున్నది. కనుక ఫాల్గునమే యిపుడు వచ్చెనని తెలియవచ్చుచున్నది. ఇచటనే (ఈ పుణ్యమగు సముద్రతీరమునఁ) బ్రాయోపవేశ మొనర్చెదను.

కర్మ స్వప్రతిమా స్సర్వే దిక్షు విశ్రుతపౌరుషాః,
మాం పురస్కృత్య నిర్యాతాః పింగాక్షప్రతిచోదితాః. ౧౮

హరిరాజస్య సందేశ మకృత్వా కస్సుఖీ భవేత్,
ఇదానీ మకృతార్థానాం మర్తవ్యం నాత్ర సంశయః. ౧౯
తస్మాత్తస్మి మిహైవ ప్రాయోపవిశనం హి నః. ౧౯½

స పూర్వం బద్ధవైరో మాం రాజా దృష్ట్వా వ్యతిక్రమం,
ఘాతయిష్యతి దండేన తీక్ష్ణేన కృతనిశ్చయః. ౨౦½

న చాహం యౌవరాజ్యేన సుగ్రీవేణాభిషేచితః,
నరేంద్రేణాభిషిక్తోఽస్మి రామేణాక్లిష్టకర్మణా. ౨౧½
కిం మే సుహృద్భి ర్వ్యసనం పశ్యద్భి ర్జీవితాంతరే,
ఇహైవ ప్రాయ మాసిష్యే పుణ్యే సాగరరోధసి. ౨౨½
ఏత చ్ఛ్రుత్వా కుమారేణ యువరాజేన భాషితం,
సర్వే తే వానరశ్రేష్ఠాః కరుణం వాక్య మబ్రువన్. ౨౩½

తీక్ష్ణః ప్రకృత్యా సుగ్రీవః ప్రియాసక్తశ్చ రాఘవః,
అదృష్టాయాం తు వైదేహ్యాం దృష్ట్వా చైవ సమాగతాన్,
రాఘవప్రియకామార్థం ఘాతయిష్య త్యసంశయమ్. ౨౫

ప్లవంగమానాం తు భయార్దితానాం శ్రుత్వా
వచ స్తార ఇదం బభాషే, అలం విషాదేన బిలం
ప్రవిశ్య వసామ సర్వే యది రోచతే వః. ౨౬

౧౮. మీరెల్లరు కార్యనిర్వహణమునం దనుపమానశక్తిగలవారు. ఎల్లరును దిగంతవిశ్రాంతమగు పౌరుషముఁ గలవారు. మఱియు సుగ్రీవునిచేఁ బ్రేరేపింపఁబడి నన్ను ముందిడుకొని బయలుదేరినారు.

౧౯½. వానరరాజగు సుగ్రీవునియాజ్ఞను నిర్వహింపక ఎవ్వఁడు సుఖించును? ఇపుడు ప్రయోజనమును నిర్వహింపని మనము ప్రాణములఁ బాయవలసియున్నది. ఇందు సంశయము లేదు. కనుక ఇప్పుడే యిచ్చటనే ప్రాయోపవేశ మొనర్చుట మనకుఁ దగినపని.

౨౦½. ఆరాజగు సుగ్రీవుఁ డన్నతో యీవఱకే పగఁగొని యున్నవాఁడు. ఇపు డీ ప్రమాదమును జూచి తీవ్రదండనముచే నిశ్చయముఁగొని మనలఁ జంపఁగలడు.

౨౧½-౨౨½. నేను యౌవరాజ్యమున సుగ్రీవునిచే నభిషేకింపఁబడలేదు. నరేంద్రుఁడును అక్లిష్టకర్ముండునగు రామునిచే నభిషిక్తుఁడనైతిని. ప్రాణములతో నుండఁగా నాకు సంప్రాప్తమైన యీ వ్యసనమును జూచు మిత్రులతో నాకేమి పని? పవిత్రమగు నీ సముద్రఁపుటొడ్డు ననే ప్రాయోపవేశ మొనరించెదను.

౨౩½. యువరాజగు నంగదకుమారునిచేఁ బలుకఁబడిన యీ వాక్యమును విని ఆవానరశ్రేష్ఠులెల్లరు జాలిఁగురియు వాక్యము నిట్లు పలికిరి.

౨౪-౨౫. సుగ్రీవుఁడు స్వభావముచేఁ దీక్ష్ణుఁడు. రాముఁడన్నతో భార్యాసక్తుఁడై యున్నాఁడు. సీత కన్పడకపోఁగా వ్యర్థముగా వచ్చిన మనలఁజూచి రామునికిఁ బ్రియము సేయఁగోరి మనకు ఘాతయొనర్పక మానఁడు.

౨౬. అది విని భయపీడితులై యున్న వానరులవాక్యమును విని తారుఁడను వానరుఁడు "విచారము వలదు. మీ కిష్టమగుచో మన మందఱము స్వయంప్రభాబిలమును దూఱియుందము" అనెను.

[1] అథ మేనే హృతం రాజ్యం హనుమా నంగదేన తత్.

* బుద్ధ్యా హ్యష్టాంగయా యుక్తం చతుర్బలసమన్వితమ్.
చతుర్దశగుణం మేనే హనుమా న్వాలిన స్సుతమ్.
అభిసంధాతు మారేభే హనుమా నంగదం తతః.

స చతుర్ణా ముపాయానాం తృతీయ ముపవర్ణయన్,
భేదయామాస తాన్ సర్వా న్వానరా న్వాక్యసంపదా.
తేషు సర్వేషు భిన్నేషు తతోఽభీషయ దంగదమ్.

* వ్యా:—సామర్థ్యమేవ ప్రతిపాదయతి - బుద్ధ్యా హీత్యాదినా. అష్టాంగయా అష్టగుణయా, తే చ గుణాః- శ్లో. గ్రహణం ధారణం చైవ స్మరణం ప్రతిపాదనమ్, ఊహాఽపోహోఽర్థవిజ్ఞానం తత్త్వజ్ఞానం చ ధీగుణాః : ఇత్యుక్తాష్టాంగయుక్తయా, చతుర్బలసమన్వితం బాహుబలమనోబలోపాయబల బంధుబలయుక్తమ్. చతుర్దశగుణాః- శ్లో. దేశకాలజ్ఞతా దార్థ్యం సర్వక్లేశసహిష్ణుతా, సర్వవిజ్ఞానితా దాక్ష్య మూర్జ స్సంవృతమంత్రితా. అవిసంవాదితా శౌర్యం శక్తిజ్ఞత్వం కృతజ్ఞతా, శరణాగతవాత్సల్య మమర్షిత్వ మచాపల మిత్యుక్త చతుర్దశగుణయుక్త మిత్యర్థః.

1 వాల్మీకి రా.

అంతట హనుమంతుఁడు సుగ్రీవురాజ్యమెల్ల నంగదునిచే హరింపఁబడినట్లుగాఁ దలఁచెను.

* గ్రహణాద్యష్టాంగములతోఁ గూడినవానినిగను బాహుబలాది చతుర్విధబలసమన్వితునిగను దేశకాలవివేకాది చతుర్దశగుణములు కలవానినిగను వాలికుమారుఁడగు నంగదుని హనుమంతుఁడు తెలిసికొనెను. అటుపై నాతఁ డంగదుని (సుగ్రీవుని కనుకూలముగ) కుదురుపఱచుటకుఁ బ్రారంభించెను.

మఱియు నాతఁడు సామాదిచతుర్విధోపాయములలో మూఁడవదగు భేదోపాయము నుపవర్ణించుచు తన వాక్యసంపత్తిచే నా వానరుల నెల్లరను నంగదునుండి భేదింపఁజేసెను. వా రెల్లరు నాతనితో భేదింపఁగా పిమ్మట ఒంటరియగు నంగదుని దా నిట్లు భయపెట్టెను.

* వ్యా:— సామర్థ్యమును గూర్చి చెప్పుచున్నాఁడు: "బుద్ధ్యా హి" యనుటచే. అష్టాంగయా = ఎనిమిది గుణములు గల (బుద్ధిచే) దానిచే. ఆగుణము లేవియన:—గ్రహించుట, జ్ఞాపకముంచుకొనుట, స్మరింపఁగల్గుట, మఱల చెప్పఁగల్గుట, ఊహాపోహలు, అర్థమును గుర్తెఱుంగుట, యథార్థతత్త్వమును తెలిసికొనుట అనునివి బుద్ధిగుణములు. ఇట్లు చెప్పఁబడిన గుణములతోఁ గూడినవాఁడును, చతుర్బలసమన్వితమ్= (అనఁగా) బాహుబలము, మనోబలము, ఉపాయబలము, బంధుబలముఁ గల్గియుండుట, చతుర్దశగుణమ్ = (అనఁగా) దేశకాలములఁ దెలియుట, దృఢత్వము, అన్నికష్టములను సహించుట, సర్వముఁ దెలియుట, సమర్థత, రహస్యాలోచనము, వివాదము చేయకుండుట, శౌర్యము, శక్తిని గుర్తెఱుంగుట, చేసిన మేలును మఱువకుండుట, శరణు బొందినవారియందు దయ, క్రోధము లేకుండుట, చాంచల్యము లేకపోవుట యను నీ పదునాల్గు గుణములతోఁ గూడినవాఁ డని యర్థము.

త్వం సమర్థతరః పిత్రా యుద్ధే తారేయ! వై ధురమ్. ౩౦
దృఢం ధారయితుం శక్తః కపిరాజ్యం యథా పితా. ౩౧

నిత్య మస్థిరచిత్తా హి కపయో హరిపుంగవ,
నాజ్ఞాప్యం విషహిష్యంతి పుత్రదారాన్ వినా త్వయా. ౩౧
త్వాం నైతే హ్యనుయుంజేయుః ప్రత్యక్షం ప్రవదామి తే. ౩౨

న హ్యహం త ఇమే సర్వే సామదానాదిభి ర్గుణైః,
దండేన వా త్వయా శక్యా స్సుగ్రీవా దపకర్షితుమ్. ౩౩

యాం చేమాం మన్యసే ధాత్రీ మేత ద్బిల మితి శ్రుతమ్,
ఏత ల్లక్ష్మణబాణానా మీష త్కార్యం విదారణే. ౩౪

స్వల్పం హి కృత మింద్రేణ క్షిపతా హ్యశనిం పురా,
లక్ష్మణో నిశితై ర్బాణై ర్భింద్యా త్పత్రపుటం యథా. ౩౫

అస్మాభిస్తు గతం సార్థం వినీతవ దుపస్థితమ్,
ఆనుపూర్వ్యాత్తు సుగ్రీవో రాజ్యే త్వాం స్థాపయిష్యతి. ౩౬

ప్రియకామశ్చ తే మాతు స్తదర్థం చాస్య జీవితం,
తస్యాపత్యం చ నా స్త్యన్య త్తస్మా దంగద! గమ్యతామ్. ౩౭

30-31. ఓ! తారాకుమారా! నీవు మిగుల సమర్థుఁడవు. యుద్ధమున నీతండ్రితో సమానముగా కార్యభారమును దృఢముగా అతఁడు కపిరాజ్యమును భరించినటుల నీవును భరింపఁగలవాఁడవు.

31-32. ఓ! వానరపుంగవా! కోఁతు లెప్పుడును చలచిత్తులే గదా! భార్యాపుత్రులను వీడి నీచే నాజ్ఞాపింపఁబడిన విషయమును సహింపరు. వీరు నిన్ననుసరించువారుగారు. ప్రత్యక్షముగా నీకుఁ జెప్పుచున్నాను.

33. నేనుగాని యీ వానరు లందరుగాని సామదానాదులచేఁగాని గుణములచేఁగాని దండోపాయముచేఁగాని సుగ్రీవునుండి యెడసేయుటకు నీకు శక్యమగువారము కాము.

34. త్రవ్వఁబడిన బిలమును దాదివలె (అనఁగా పెంపుడుతల్లివలె రక్షించునదిగా) తలంచుచున్నావు, కాని లక్ష్మణునిబాణములకు దీనిని భేదించుట కొద్దిపని.

35. మున్ను వజ్రాయుధమును విసరి ఇంద్రుఁడు చేసిన కార్యము తక్కువది (కేవలము ద్వారముమాత్రమే యతఁడు చేయఁగలిగె ననుట). లక్ష్మణుఁ డట్లుగాక తీక్ష్ణములగు బాణములచే నీబిలమును ఆకుదొన్నెయట్లు (సులభముగా) బ్రద్దలుకొట్టఁగలఁడు.

36. మాతోఁగూడ వినయసంపన్నుఁడవై వచ్చిన నిన్ను రాజ్యమునఁ బూర్వధర్మము ననుసరించి నిలుపఁగలఁడు.

37. నీజననియగు తారాదేవియొక్క ప్రియమునే గోరువాఁడు సుగ్రీవుఁడు. అతనిబ్రతుకు నామెకొఱకే. అతనికి వేఱుసంతానమూ లేదు. కనుక నంగదా! ప్రాయోపవేశముఁ జేయక యెల్లైన నటకు మరలిపోవుటయే యుచితము.

అంగద ఉవాచః—

1 స్థైర్య మాత్మమనశ్శౌచ మానృశంస్య మథార్జవం,
విక్రమశ్చైవ ధైర్యం చ సుగ్రీవే నోపపద్యతే. ౩౮

భ్రాతు ర్జ్యేష్ఠస్య యో భార్యాం జీవతో మహిషీం ప్రియాం,
ధర్మేణ మాతరం యస్తు స్వీకరోతి జుగుప్సితమ్. ౩౯
సత్యా త్పాణిగృహీతశ్చ కృతకర్మా మహాయశాః,
విస్మృతో రాఘవో యేన స కస్య తు కృతం స్మరేత్. ౪౦

లక్ష్మణస్య భయా ద్యేన నాఽధర్మభయభీరుణా,
ఆదిష్టా మార్గితుం సీతాం ధర్మ మస్మి న్కథం భవేత్. ౪౧

రాజ్యే పుత్రః ప్రతిష్ఠాప్య స్సగుణో నిర్గుణోఽపి వా,
కథం శత్రుకులీనం మాం సుగ్రీవో జీవయిష్యతి. ౪౨

అనుజానీత మాం సర్వే; గృహం గచ్ఛంతు వానరాః!,
ఇహైవ ప్రాయ మాసిష్యే శ్రేయో మరణమేవ మే. ౪౩

---

1 వాల్మీకిరా: ౫౫ స.

నావిని యంగదుఁ డిట్లనియె:—

౩౮. స్థైర్యము శరీరమానసములశుచిత్వము నీచస్వభావము లేకుండుట. తిన్ననిప్రవర్తనము విక్రమము ధైర్యము సుగ్రీవునందుఁ గనపట్టవు.

౩౯-౪౦. అన్న జీవించియుండఁగనే అతనిప్రియభార్యను, అగ్రమహిషిని, ధర్మముచేఁ దల్లివంటిదానిని ఏ సుగ్రీవుఁడు నిందాకరముగా గ్రహించినాఁడో, సత్యబద్ధుఁడై చేయిఁ గలిపి మైత్రిఁ గూర్చుకొని యాతనికార్యమును నిర్వర్తించిన మహాయశస్వియగు రాఘవుఁడే ఏసుగ్రీవునిచే మఱవఁబడెనో అట్టి సుగ్రీవుఁడు ఎవఁడు చేసిన యుపకారమును స్మరించును?

౪౧. లక్ష్మణునిభయమువలననేగాని ధర్మభీతిచే సీతాదేవిని వెదకుటకు సుగ్రీవుఁ డాజ్ఞాపించియుండలేదు. ఈ విషయములో వానిది ధర్మ మెట్లగును?

౪౨. గుణవంతుఁడైనను గుణరహితుఁడైనను రాజుయొక్క కుమారుఁడే రాజ్యమునఁ బ్రతిష్ఠింపఁబడవలసినవాఁడు (వాలిరాజ్యమునకు అతని యౌరసపుత్రుఁడనగు నే నధికారినై యుండఁ దాను రాజ్యాధిపత్యమును వహించిన సుగ్రీవుఁడు ధర్మాత్ముఁడు గాఁడనుట యంగదుని హృదయము). శత్రువంశసంభవుఁడనగు నన్ను సుగ్రీవుఁ డెట్లు బ్రతుకనియ్యఁగలఁడు?

౪౩. ఓ! వానరులారా! మీ రెల్లరు గృహమునకుఁ బొండు. నాకు సెలవొసంగుడు. ఇచ్చటనే ప్రాయోపవేశ మొనరించెదను. నాకు మరణమే శ్రేయస్కర మైనది.

అభివాదనపూర్వం తు రాఘవౌ బలశాలినౌ,
వాచ్య స్తాతో యవీయా న్మే సుగ్రీవో వానరేశ్వరః. ౪౪
మాతరం చైవ మే తారా మాశ్వాసయితు మర్హథ, ౪౪౺

ఏతావ దుక్త్వా వచనం వృద్ధాం స్తా నభివాద్య చ,
వివేశ చాంగదో భూమౌ రుద ద్దర్భేషు దుర్మనాః. ౪౫౺

తస్య సంవిశత స్తత్ర రుదంతో వానరర్షభాః,
సుగ్రీవం చైవ నిందంతః ప్రశంసంతశ్చ వాలినం, ౪౬౺
పరివార్యాంగదం సర్వే వ్యవస న్ప్రాయ మాసితుమ్. ౪౭

ఉపస్పృశ్యోదకం తత్ర ప్రాఙ్ముఖా స్సముపావిశన్,
దక్షిణాగ్రేషు దర్భేషు ఉద క్తీరం సమాశ్రితాః. ౪౮

[1]తాన్ దృష్ట్వా మతిమా న్వీరో హనుమా న్మారుతాత్మజః,
అంగదస్య సమీపే తు న్యవస ద్దర్భవిష్టరే. ౪౯

[2]సంపాతి ర్నామ నామ్నా తు చిరంజీవీ విహంగమః,
భ్రాతా జటాయుష శ్శ్రీమాన్ ప్రఖ్యాతబలపౌరుషః. ౫౦
కందరా దభినిష్క్రమ్య స వింధ్యస్య మహాగిరేః,
ఉపవిష్టా న్హరీన్ దృష్ట్వా హృష్టాత్మా గిర మబ్రవీత్. ౫౧

విధిః కిల నరం లోకే విధానే నానువర్తతే,
యథాఽయం విహితో భక్ష్య శ్చిరా న్మహ్య ముపాగతః. ౫౨

1 శివరా. 2 వాల్మీకి రా: ౫౬ స.

౪౪-౪౪౺. నమస్కారపూర్వకముగా బలశాలురగు రామలక్ష్మణుల నడిగితినని చెప్పుడు. వానరాధిపతియు నాకుఁ బినతండ్రియునగు సుగ్రీవుని గూడ నమస్కారపూర్వకముగా నడిగితినని చెప్పుడు. మఱియు నాతల్లిఁ దారాదేవి నోదార్పుఁడు.

౪౫౺. ఇంతవఱకుఁ బలికి యచ్చటివానరవృద్ధులకు మ్రొక్కి యంగదుఁడు మనసు చెడి యేడ్చుచు దర్భలపై నాసీనుఁ డయ్యెను.

౪౬౺-౪౭. అట్లాతఁడు ప్రాయోపవిష్టుండు కాఁగా వానరశ్రేష్ఠులెల్లరు నేడ్చుచు సుగ్రీవుని నిందించుచు వాలిం గొనియాడుచు అంగదుని చుట్టును మూఁగి యెల్లరును ప్రాయోపవేశ మొనరింప సిద్ధపడిరి.

౪౮. ఉదకమును స్పృశించి యావానరు లచ్చటఁ దూర్పుమొగముగా అగ్రములు దక్షిణదిశగాఁ బరచిన దర్భలందు సముద్రమునుత్తర తీరము నాశ్రయించి (ప్రాయోపవేశ మొనరింప) ఆసీనులైరి.

౪౯. బుద్ధిమంతుఁడును మహావీరుఁడునగు వాయుకుమారుఁడు వారిం జూచి యంగదునికి దగ్గరగా దర్భాసనమునఁ గూర్చొనెను.

౫౦-౫౧. అంతట సంపాతి యనుపేరుగల చిరంజీవియు, జటాయువు సోదరుఁడును, శ్రీమంతుఁడును, ప్రసిద్ధమైన బలపౌరుషములుగల వాఁడును నగు నొకపక్షి వింధ్యమహాపర్వతముయొక్క లోయలో నుండి వచ్చి ప్రాయోపవిష్టులగు వానరులఁ జూచి సంతుష్టాత్ముఁడై యిట్లు పలికెను.

౫౨-౫౨౺. లోకమున మనుజుని విధి కర్మానుసారముగా ననుసరించుఁగదా! చిరకాలమునకు నాకు భక్ష్యము లభించినది. దినదినము

[1]ప్రైకైకశః క్రమా త్సర్వా న్భక్షయామి దినే దినే. ౫౨

శ్రుత్వా త ద్గృధ్రవచనం వానరా భీతమానసాః.
[2]అంగదః పర మాయస్తో హనుమంత మథాఽబ్రవీత్. ౫౩

పశ్య సీతాపదేశేన సాక్షా ద్వైవస్వతో యమః,
ఇమం దేశ మనుప్రాప్తో వానరాణాం విపత్తయే. ౫౪

రామస్య న కృతం కార్యం రాజ్ఞో న చ వచః కృతం,
[3]వృథాఽనేన వధం ప్రాప్తా గచ్ఛామో యమసాదనమ్. ౫౫

అహో జటాయు ర్ధర్మాత్మా రామస్యార్థే మృత స్సుధీః,
మోక్షం ప్రాప దురావాపం యోగినా మప్యరిందమః. ౫౬

[4]తత్తు శ్రుత్వా తదా వాక్య మంగదస్య ముఖోద్గతమ్,
అబ్రవీ ద్వచనం గృధ్ర స్తీక్ష్ణతుండో మహాస్వనః. ౫౭

కోఽయం గిరా ఘోషయతి ప్రాణైః ప్రియతమస్య మే,
జటాయుషో వధం భ్రాతుః కంపయన్నివ మే మనః. ౫౮

యస్య రామః ప్రియః పుత్రో జ్యేష్ఠో గురుజనప్రియః,
తస్యైవ చ మమ భ్రాతా సఖా దశరథస్య హి. ౫౯

---

1 అధ్యాత్మరా: ౭ స. 2 వాల్మీకిరా: ౫౬ స.

3 అధ్యాత్మరా: ౭ స. 4 వాల్మీకిరా: ౫౬.

నొక్కొక్కటిగా నీవానరముల నెల్ల భక్షించెదను.

౫౩-౫౪. ఆగృధ్రమాట విని వానరులు భయపడిరి. అంగదుఁ డంతట కలవళించి హనుమంతునితో నిట్లనియె: మారుతీ! చూడు, సీతావృత్తాంతము నెపమున వానరులచావుకొఱకు సూర్యకుమారుఁడగు యముఁడే ప్రత్యక్షముగా నిచ్చోటికి వచ్చినాఁడు.

౫౫. రామకార్యమా - చేయలేదు. రాజాజ్ఞయా - నిర్వర్తింపలేదు. వ్యర్థముగా వీనిచేతిలోఁ జావు పొంది యమమందిరమునకుఁ బోవుచున్నారము.

౫౬. ఆహా! జటాయువు ధర్మాత్ముఁడు, శత్రుసంహారకుఁడు, బుద్ధిమంతుఁడు. రామునికొఱకు ప్రాణములఁ బాసి యోగులకుఁగూడ పొందరాని మోక్షముఁ బొందినాఁడు.

౫౭. అంగదునినోట వెడలిన యావాక్యము నప్పుడు విని పదనైన ముక్కును, బ్రహ్మాండమగు ధ్వనియుఁ గల యాగృధ్రము ఈమాటఁ బలికెను.

౫౮. ఎవ్వఁ డీతఁడు? ప్రాణములతోఁ దుల్యముగ బ్రియతముఁడైయున్న నాసోదరునివధను, నామనస్సును గంపింపఁజేయుచు నుద్ఘోషించుచున్నాఁడు.

౫౯. ఎవ్వనికి పెద్దలను ప్రేమించు శ్రీరామచంద్రుఁడు జ్యేష్ఠకుమారుఁడై జనించెనో అట్టి దశరథునకు నాసోదరుఁడు, జటాయువు మిత్రుఁడు.

త దిచ్ఛేయ మహం శ్రోతుం వినాశం వానరర్షభాః!,
సూర్యాంశుదగ్ధపక్షత్వా న్న శక్నో మ్యుపసర్పితుమ్. ౬౦½

ఇచ్ఛేయం పర్వతా దస్మా దవత ర్తు మరిందమాః!,
[1] ఉచ్యతాం వో భయం మాఽస్తు మ త్తః ప్లవగస త్తమాః! ౬౧½
త మువాచాంగద శ్శ్రీమా నుత్థితో గృధ్రసన్నిధౌ. ౬౨

[2] హృత్వా సీతాం రామభార్యాం గచ్ఛంతం యోధ్య రావణం,
రావణేన హతో వీరో రాఘవార్థం మహాబలః. ౬౩

రామేణ దగ్ధో రామస్య సాయుజ్య మగమత్ క్షణాత్,
తదాది రామవృత్తాంత ముక్త్వా తం చాంగదోఽబ్రవీత్. ౬౪

[3] మర్త్యం ప్రాయోపవిష్టాః స్మ తీరే లవణవారిధేః.
యది జానాసి హే పక్షిన్ సీతాం కథయ న శ్శుభామ్. ౬౫
[4] సబాష్పో వానరా న్గృధ్రః ప్రత్యువాచ మహాస్వనః,
యవీయా న్మమ స భ్రాతా జటాయు ర్నామ వానరాః! ౬౬
య మాఖ్యాత హతం యుద్ధే రావణేన బలీయసా ౬౬½

వృద్ధభావా దపక్షత్వా చ్ఛృణ్వం స్తదపి మర్షయే,
న హి మే శక్తి ర స్త్యద్య భ్రాతు ర్వైరవిమోక్షణే. ౬౭½

1 అధ్యాత్మ రా: ౭ సర్గ. 2 శివరా. 3 అధ్యాత్మ రా: ౭ సర్గ.
4 వాల్మీకి రా: ౫౮ స.

౬౦½. వానరశ్రేష్ఠులారా! ఆ జటాయువుమరణవృత్తాంతమును వినఁగోరె దను. సూర్యకిరణములచే ఱెక్కలు దగ్ధము లగుటవలన కదల లేకున్నాను.

౬౧½. ఓ శత్రుసంహారకులారా! యీ పర్వతమునుండి దిగఁగోరెదను. మీకు నావలన నెట్టిభయమును లేదు. కనుక వృత్తాంత మెఱిఁగింపుడు.

౬౨. శ్రీమంతుఁడగు నంగదుఁడంతట లేచి, ఆపక్షిదాపున కరిగి యాతనితో నిట్లనియె.

౬౩. రాముభార్యయగు సీతను హరించుకొనిపోవు రావణునితోఁ బోరి మహాబలవంతుఁడును వీరుఁడును నగు జటాయువు రామునికొఱకై రావణునిచేఁ జంపఁబడెను.

౬౪. పిమ్మట నాతఁడు రామునిచే దహనాదిసంస్కారములు గావింపఁ బడి, క్షణములో రామసాయుజ్యముఁ బొందెను. అదిమొదలుగ రామవృత్తాంతము నంగదుఁడు చెప్పి మఱియు నిట్లనియె.

౬౫. ఈ లవణసముద్రముయొక్క తీరమునఁ జనిపోవఁ బ్రాయోపవిష్టుల మైతిమి. ఓపక్షీ! నీ వెఱుంగుదేని కల్యాణియగు సీతను దెల్పుము.

౬౬-౬౬½. కన్నీరు విడచుచు నాసంపాతి పేరెలుంగున వానరుల కిట్లు బదులుపలికెను: ఓ వానరులారా! జటాయు వనువాఁడు మాయన్న. బలవంతుఁడగు రావణునిచే యుద్ధమున సంహరింపఁబడె నని యాత నినే మీ రెఱింగించిరి.

౬౭½. వార్ధకమువలన ఱెక్కలు లేకపోవుటవలనను అది వినియును సహించి యూరకుంటిని. సోదరునివైరమును బాపుటలో నా కిప్పుడు శక్తిలేదు.

[1] భ్రాతు స్సలిలదానాయ నయధ్వం మాం జలాంతికం,
పశ్చా త్సర్వం శుభం వక్ష్యే భవతాం కార్యసిద్ధయే. ౯½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
త్రయోదశ స్సర్గః.

చతుర్దశ స్సర్గః.

[2] పురా వృత్రవధే వృత్తే పరస్పరజయైషిణౌ,
ఆదిత్య ముపయాతౌ స్వో జ్వలంతం రశ్మిమాలినమ్. ౧

మధ్యం ప్రాప్తే దినకరే జటాయు రవసీదతి,
పక్షాభ్యాం ఛాదయం ద్దృష్ట్వా స్నేహా త్పరమవిహ్వలః. ౨

నిర్దగ్ధపక్షః పతితో వింధ్యేఽహం వానరర్షభాః!,
అహ మస్మి న్వస న్భ్రాతుః ప్రవృత్తిం నోపలక్షయే. ౩

త్వాజ్ఞాపితో౽త్ర తు రామస్య కరిష్యే సాహ్య ముత్తమమ్. ౩½

జానామి వారుణా న్లోకా న్విష్ణో స్త్రైవిక్రమానపి,
మహాసురవిమర్దా న్వాఽప్యమృతస్య చ మంథనమ్. ౪½

---

1 అధ్యాత్మ. రా: ౭ స. 2 వాల్మీకి రా: ౫౮ స.

౯½. నా సోదరునికి నీళ్లు వదలుటకు నన్ను జలసమీపమునకుఁ గొనిపొండు. పిమ్మట మీ కార్యము సిద్ధించుటకు ననువగు శుభ మెల్లను దెలుపఁ గలను.

ఇది శ్రీరామాయణసారోద్ధారమునఁ గిష్కింధాకాండమునఁ
బదుమూఁడవ సర్గము.

పదునాల్గవ సర్గము.

౧. పూర్వము వృత్రాసురసంహార మయినపిమ్మట నేనును జటాయువు నొకరి నొకరు జయింపఁగోరి, ప్రకాశించుచున్నట్టియు, కిరణమాలా యుతుఁడునగు నాదిత్యుని జేరఁబోయితిమి.

౨. సూర్యుఁ డాకసముమధ్య నున్నంత జటాయువు చెన్నువాసెను. అపుడది చూచి సోదరునియందుఁగల ప్రేమముచే విహ్వలుఁడనై నా రెక్కలచే నాతనిం గప్పితిని.

౩. ఓ వానరశ్రేష్ఠులారా! అయ్యెడ (సూర్యతేజముచే నా రెక్కలు దగ్ధములు కాఁగా నేను వింధ్యాద్రిపైఁ బడిపోయితిని. నే నిందు వసించుచు నా సోదరునిజాడ నెఱుంగలేకపోయితిని.

౩½. నేను శ్రీరామునకు వాజ్మాత్రముగా నుత్తమసాహ్యము చేయఁ గలను.

౪½. నేను వరుణలోకముల నెఱుంగుదును. విష్ణువు వామనావతారమున ముల్లోకముల నాక్రమించుటయు నాకుఁ దెలియును. దేవాసుర యుద్ధముఁ జూచితిని. అమృతముకొఱకుఁ (సముద్రమును) దఱచుటయు నెఱుఁగుదును.

1తథేతి నిన్యు స్తే తీరం సముద్రస్య విహంగమం,
సోఽపి తత్సలిలే స్నాత్వా భ్రాతు ర్దత్త్వా జలాంజలిమ్. ౫౫
పున స్స్వస్థాన మాసాద్య స్థితో నీతో హరీశ్వరైః. ౬

సంపాతిః కథయామాస వానరా న్పరిహర్షయన్. ౬౫

లంకా నామ నగ ర్యాస్తే త్రికూటగిరిమూర్ధని. ౭
2తస్యాం వసతి వై దేహీ దీనా కౌశేయవాసినీ,
రావణాంతఃపురే రుద్ధా రాక్షసీభి స్సురక్షితా. ౮

ఇహస్థోఽహం ప్రపశ్యామి రావణం జానకీం తథా,
అస్మాకమపి సౌవర్ణం దివ్యం చక్షు ర్బలం తథా. ౯

*ఆద్యః పంథాః కులింగానాం యే చాన్యే ధాన్యజీవినః,
ద్వితీయో బలిభోజానాం యే చ వృక్షఫలాశినః. ౧౦
భాసా స్తృతీయం గచ్ఛంతి క్రౌంచాశ్చ కురరై స్సహ,
శ్యేనా శ్చతుర్థం గచ్ఛంతి గృధ్రా గచ్ఛంతి పంచమమ్. ౧౧
బలవీర్యోపపన్నానాం రూపయౌవనశాలినాం,
షష్ఠస్తు పంథా హంసానాం వైనతేయగతిః పరా. ౧౨

* ఆద్యఇతి. ఆకాశే సప్త పంథాన స్సంతి. తేష్వాద్యః పంథాః కులింగానాం భూమిప్రత్యాసన్నగగనచారిణాం కలవిం

1 అధ్యాత్మరా: ౭ స. 2 వాల్మీకిరా: ౫౮ స.

౫౫-౬. అంతట వానరులు సరియే యని యాపక్షిని సముద్రతీరముఁ జేర్చిరి. అతఁడు నాసముద్రోదకముల స్నాన మాచరించి, సోదరున కుదకాంజలి నొసంగి, వానరులచేఁ గొంపోఁబడి మఱల స్వస్థానమును జేరి యుండెను.

౬౫. పిమ్మట నాసంపాతి వానరుల నాహ్లాదపఱచుచు నిట్లు చెప్పఁదొడంగెను.

౭-౮. త్రికూటపర్వతశిఖరముపై 'లంక' యను నగరము కలదు. అందు విదేహరాజకుమారికయగు సీత దీనురాలై, పట్టువస్త్రముం దాల్చి రావణునంతఃపురమున బంధింపఁబడినదై రాక్షసాంగనలచే లెస్సగాఁ గాపాడఁబడుచున్నది.

౯. నేనిచ్చట నుండియే రావణుని, జానకి నావిధముగాఁ జూచుచున్నాను. మాకు సువర్ణమయమును దివ్యమునునగు కన్ను గలదు. మాబలము నట్లే దివ్యమైనది.

౧౦-౧౧-౧౨. * (ఆకసమున నేడు మార్గములు కలవు) ధాన్యములఁ దినిజీవించు ఊరఁబిచ్చికలమార్గము మొదటిది. రెండవది వృక్షముల, ఫలములఁ దిను కాకులమార్గము. మూఁడవమార్గము వెంబడి భాసములు (నీటికాకులు) సంచరించును. ఆదారినే పెన్నెడపులుఁగులును కొంగలును తిరుగును. నాల్గవమార్గమున డేగలు పోవును. అయిదవమార్గమున గ్రద్దలు తిరుగాడును. బలము, వీర్యము సమృద్ధిగాఁ గలిగి, రూపయౌవనములతో నలరారెడు హంసములయొక్క దారి యాఱవది. ఏడవమార్గము వైనతేయుని (గరుడుని)యొక్క సంచారస్థానము.

*ఆకసమున నేడు మార్గములు కలవు. అందు మొదటిదారి ఊరఁబిచ్చుకలది. భూమికి దగ్గరగా నున్న, యాకాశసంచారముకల యూరఁబిచ్చుకలు, అడవిపిచ్చుకలు మొదలగువాని మార్గ మనుట.

వైనతేయాచ్చ నో జన్మ సర్వేషాం వానరర్షభాః!. ౧౨

శ్రూయతా మిహ వైదేహ్యా యథా మే హరణం శ్రుతమ్. ౧౩

1మాం పురా ప్రాహ మత్పుత్ర స్సుపార్శ్వో నామ పక్షిరాట్,
2అహం తాత! యథా కాల మామిషార్థీ ఖ మాప్లుతః. ౧౪
మహేంద్రస్య గిరే ర్ద్వార మావృత్య చ సమాస్థితః,
పంథాన మేకోఽధ్యవసం సన్నిరోద్ధు మవాఙ్ముఖః. ౧౫

తత్ర కశ్చి న్మయా దృష్ట స్సూర్యోదయసమప్రభాం,
స్త్రియ మాదాయ గచ్ఛ న్వై భిన్నాంజనచయప్రభః. ౧౬

కాదీనా మిత్యర్థః. బలిభోజానాం కాకానాం ద్వితీయః పంథాః. భాసాః జలవాయసాః, తథైవ కురరై స్సహ క్రౌంచాశ్చ తృతీయం గచ్ఛంతీ త్యర్థః. గృధ్రాః పంచమమ్. షష్ఠస్తు హంసానామ్. వైనతేయానాం సప్తమ ఇత్యర్థః. నః అస్మాకం, జన్మ= ఉత్పత్తిః వైనతేయా ద్వినతాపత్యాత్. సైవ సప్తమగతి రస్మాక మిత్యర్థః. అత్ర-వైనతేయాచ్చ నో జన్మేత్యనేన దివ్యజ్ఞానహేతుత్వం ప్రతిపాదితమ్. అతఏవారణ్యకాండే జటాయుష ఉక్తిః - శ్లో. ద్వౌ పుత్రౌ వినతాయాస్తు గరుడోఽరుణఏవచ, తస్మాజ్జాతోఽహ మరుణా త్సంపాతిస్తు మమాగ్రజ ఇతి.

1 శివరా. 2 వాల్మీకిరా: ౫౯ స.

౧౨. ఓ వానరశ్రేష్ఠులారా! మాయందరిపుట్టుకయు వైనతేయునివలననే జరిగినది. (అతనివంశీయులమే మే మనుట.)

౧౩. వినుఁడు, జానకిని హరించిన వృత్తాంతము నా కెట్లు వినఁబడినదో (తెల్పెదను).

౧౪-౧౫. మున్నొకప్పుడు నాకుమారుఁడు సుపార్శ్వుఁడను పక్షిరాజు నాతో నిట్లు చెప్పెను: తండ్రీ! సమయము దాఁటిపోకుండ మాంసము తెచ్చుటకై నే నాకసమున కెగిరి, మహేంద్రపర్వతముయొక్క ద్వారము నావరించి నిలువఁబడినవాఁడనై, దారి నరికట్టి, క్రిందుగాఁ జూచుచుంటిని.

౧౬. అచట కాటుకకాంతిగల యొకఁడు, సూర్యోదయసమయమున నున్న కాంతివంటికాంతి గలిగిన యొకకాంతను గొంపోవుచుండెను.

బలిభోజినామ్ = కాకులయొక్క మార్గము రెండవది. 'భాసములు' అనఁగా నీటికాకులు. అట్లే కురరములతోఁగూడ(పెన్నెడపులుఁగులు) క్రౌంచములు (కొంగలు) మూఁడవమార్గము వెంటఁ బోవు నని యర్థము. గృధ్రము లైదవదారిని బోవును. హంసముల కారవ మార్గము. వైనతేయములకు సప్తమమార్గమని యర్థము. నః = మాకు, జన్మ = పుట్టుక, వైనతేయాత్ = వినతయొక్క సంతతియగు గరుడుని ననుసరించి. అనఁగా గరుడుఁడు మూలపురుషుఁడుగాఁ గల వంశములోనివార మనుట. మాకు నాతనిమార్గ మగు సప్తమమే మార్గ మని యర్థము.

ఇచట 'వైనతేయు ననుసరించి మాపుట్టువు' అనుటచే దివ్యజ్ఞానము కలుగుటకు హేతువు చెప్పఁబడెను. కనుకనే ఆరణ్యకాండమున జటాయువు పలికినమాట: "వినతకు గరుడుఁడు, అరుణుఁడు నను నిర్వురు కుమారులు గలరు. అందరుణుఁడనువానికి నేను బుట్టితిని. సంపాతి నాయన్న"అని.

సోఽహ మభ్యవహారార్థీ తౌ దృష్ట్వా కృతనిశ్చయః,
తేన సామ్నా వినీతేన పంథాన మభియాచితః. ౧౭

న హి సామోపపన్నానాం ప్రహర్తా విద్యతే క్వచిత్,
స యాత స్తేజసా వ్యోమ సంక్షిపన్నివ వేగతః. ౧౮

దిష్ట్యా జీవసి తాతేతి హ్యబ్రువ న్మాం మహర్షయః,
సచ మే రావణో రాజా రక్షసాం ప్రతివేదితః. ౧౯
హరన్ దాశరథే ర్భార్యాం రామస్య జనకాత్మజామ్. ౧౯½

ఏత మర్థం సమగ్రం మే సుపార్శ్వః ప్రత్యవేదయత్. ౨౦
కామం ఖలు దశగ్రీవ స్తేజోబలసమన్వితః,
భవతాం తు సమర్థానాం న కించిదపి దుష్కరమ్. ౨౧

[1] తత్త్వం సంకీర్తయిష్యామి యథా జానామి మైథిలీం,
సూర్యాతపపరీతాంగో నిర్దగ్ధ స్సూర్యరశ్మిభిః. ౨౨

అస్య వింధ్యస్య శిఖరే పతితోఽస్మి పురా వనే,
లబ్ధసంజ్ఞస్తు షడ్రాత్రా ద్వివశో విహ్వలన్నివ. ౨౩

వీక్షమాణో దిశ స్సర్వా నాభిజానామి కించన,
దక్షిణస్యోదధే స్తీరే వింధ్యోఽయ మితి నిశ్చితః. ౨౪

1 వాల్మీకి రా: ౬౦ సర్గ.

౧౭. నేను వారి నిర్వురను జూచి నిశ్చయించి పోరునకుఁ దలపడితిని. వాఁడు వినీతుఁడై సామోపాయము చే దారి నొసంగు మని యాచించెను.

౧౮. సామోపాయసంపన్నులను హింసించువాఁ డెందును గలుగఁడు గదా! వాఁడు నాచే దారి యీయఁబడి, తన తేజముచే, వేగము చేతను దిక్కుల నొక్కటిగాఁ గలియఁగూర్చువానియట్లు వెళ్లిపోయెను.

౧౯-౧౯½. "తండ్రీ! అదృష్టవశమున జీవించినావు!!" అని మహర్షు లెల్లరు నాతో ననిరి. వాఁడు రాక్షసులకు రాజగు రావణుఁ డనియు దశరథ కుమారుఁడగు రాముని భార్యను జానకిని హరించుచున్నాఁడనియు తరువాత నా కెఱుఁగవచ్చెను.

౨౦. ఈ యంశ మెల్ల మా సుపార్శ్వుఁడు తెల్పినాఁడు.

౨౧. ఓ వానరులారా! దశగ్రీవుఁడు మిగుల తేజము గలవాఁడును బలవంతుఁడును. సమర్థులగు మీ కించుకయు దుష్కరమగు కార్యము లేదు. (రావణునైనను మీరు పరిమార్పఁగల రనుట.)

౨౨-౨౪. జానకిని నే నెఱుంగఁగలయంతవఱకు యథార్థముగఁ జెలిపెదను మున్ను సూర్యుని వేఁడిమి శరీర మెల్లఁ గ్రమ్మ, నాతని కిరణముల చే దగ్ధుఁడనై యీ వింధ్యపర్వతశిఖరమున నడవిలోఁ బడిపోయితిని. ఆఱురాత్రిలు దాఁటినతరువాత తెలివి వచ్చియు, శరీరము స్వాధీనత తప్పి, విహ్వలుఁడనై దిక్కుదిక్కును జూచుచుంటిని. కాని యే మియుఁ గనఁబడలేదు. తుదకు దక్షిణసముద్రతీరమున నున్న దిది వింధ్య పర్వతమని నిశ్చయించితిని.

ఋషి ర్నిశాకరో నామ యస్మి న్నుగ్రతపా భవత్,
అష్టౌ వర్షసహస్రాణి తేనాఽస్మి న్నృషిణా వినా. ౨౪
వసతో మమ ధర్మజ్ఞా స్స్వర్గతే తు నిశాకరే,
[1]శనై శ్శనై రాశ్రమస్య సమీపం గతవా నహమ్. ౨౬
చంద్రమా నామ మునిరాట్ దృష్ట్వా మాం విస్మితోఽవదత్
సంపాతే! కిమిదం తేఽద్య విరూపం కేన వా కృతమ్. ౨౭

[2]గృధ్రౌ ద్వౌ దృష్టపూర్వౌ మే మాతరిశ్వసమౌ జవే,
గృధ్రాణాం చైవ రాజానౌ భ్రాతరౌ కామరూపిణౌ. ౨౮
జ్యేష్ఠో హి త్వం తు సంపాతే! జటాయు రనుజ స్తవ,
మానుషం రూప మాస్థాయ గృహ్ణీతాం చరణౌ మమ. ౨౯

[3]తత స్తద్దారుణం కర్మ దుష్కరం సాహసా త్కృతమ్. ౨౯½
ఆచచక్షే మునే స్సర్వం సూర్యానుగమనం తదా. 30
[4]అథ ధ్యాత్వా ముహూర్తం తు భగవా నిద మబ్రవీత్. 30½

పురాణే సుమహా త్కార్యం భవిష్యతి మయా శ్రుతమ్.
దృష్టం మే తపసా చైవ శ్రుత్వా చ విదితం మమ. 3౧½

రాజా దశరథో నామ కశ్చి దిక్ష్వాకునందనః,
తస్య పుత్రో మహాతేజా రామో నామ భవిష్యతి. 3౨½

---

1 అధ్యాత్మరా : ౮ సర్గ. 2 వాల్మీకిరా: ౬౦ సర్గ.
3 వాల్మీకిరా : ౬౧ సర్గ. 4 వాల్మీకిరా : ౬౨ సర్గ.

౨౪-౨౭. ఈపర్వతముపై నిశాకరుఁడను మహాతపస్సంపన్నుఁ డొకఁడుండువాఁడు. ఎనిమిదివేల సంవత్సరము లిందాతడు నివసించెను. ఓ ధర్మజ్ఞులారా! ఆ నిశాకరుఁడను ముని స్వర్గమున కేగఁగా నేను మెల్లన నా యాశ్రమముదాపున కేగితిని. అయ్యెడ చంద్రముఁడను మునికుల సార్వభౌముఁడు నన్ను జూచి యాశ్చరపడి యిట్లనియె:

ఓ సంపాతీ! ఎవఁడు నిన్నిట్లు విరూపునిజేసెను?

౨౮-౨౯. మున్ను వేగమున వాయుసమానులగు రెండుగృధ్రములు నాకుఁ గనఁబడినవి. ఆరెండును గృధ్రములన్నింటికి రాజులు, కామరూపములు, సోదరములును. సంపాతీ! (అందు) నీ వన్నవు. నీ తమ్ముఁడు జటాయువు, మనుష్యరూపములతో నాపాదముల గ్రహింపుఁడు.

౨౯½-30. అంతట సాహసమువలన మేము చేసినయా దారుణమగుపనిని సూర్యననుగమింపవలెనని చేసిన యత్నము నామునివరున కెఱింగించితిని.

30½. అటుపై భగవానుఁడగు నాచంద్రమసుఁడను మునివరుఁడు ముహూర్తమాత్రము ధ్యానించి యిట్లనియె.

30-3౧½. పురాణమునందు నేను వినియున్న యొక గొప్పకార్య మొకటి జరుగఁగలదు. నాతపోబలముచే దానిని జూచినాఁడను. వినికిడివలనను నా కాయంశము తెలియవచ్చినది.

3౨½. ఇక్ష్వాకువంశమున దశరథుఁడను నొకరాజు కలఁడు. అతనికి మహాతేజస్వియగు రాముఁ డను కుమారుఁడు గలుగును.

[సర్గః

నైరృతో రావణో నామ తస్య భార్యాం హరిష్యతి. ౩౩

సా చ కామైః ప్రలోభ్యంతీ భక్ష్యై ర్భోజ్యైశ్చ మైథిలీ,

న భోక్ష్యతి మహాభాగా దుఃఖే మగ్నా యశస్వినీ. ౩౪

పరమాన్నం తు వైదేహ్యై జ్ఞాత్వా దాస్యతి వాసవః.

త దన్నం మైథిలీ ప్రాప్య విజ్ఞాయేంద్రా దిదం త్వితి, ౩౫

అగ్ర ముద్ధృత్య రామాయ భూతలే నిర్వపిష్యతి.

యది జీవతి మే భర్తా లక్ష్మణేన సహ ప్రభుః, ౩౬

దేవత్వం గచ్ఛతో ర్వాపి తయో రన్న మిదం త్వితి. ౩౬½

ఏష్యం త్యన్వేషకా స్తస్యా రామదూతాః ప్లవంగమాః. ౩౭

ఆఖ్యేయా రామమహిషీ త్వయా తేభ్యో విహంగమ. ౩౭½

దేశకాలౌ ప్రతీక్షస్వ పక్షౌ తే ప్రతిపత్స్యసే. ౩౮

మహర్షి స్త్వబ్రవీ దేవం దృష్టతత్త్వార్థదర్శినః. ౩౮½

1 తస్య త్వేవం బ్రువాణస్య సంపాతే ర్వానరై స్సహ,

ఉత్పేతతు స్తదా పక్షౌ సమక్షం వనచారిణామ్. ౩౯½

స దృష్ట్వా స్వాం తనుం పక్షై రుద్గతై రరుణచ్ఛదైః,

ఉత్పపాత గిరే శ్శృంగా జ్జిజ్ఞాసుః ఖగమాం గతిమ్. ౪౦½

1. వాల్మీకిరా: ౬౩. సర్గ.

రావణుఁ డను రాక్షసుఁ డాతనిభార్యను హరించును.

౩౩. మిథిలారాజకుమారి యగు నామె భక్ష్యములను భోజ్యములు నగు పదా

౩౪. ర్థముల చేతను, నానావిధకామముల చేత నాసపెట్టఁబడియు, దుఃఖ మగ్నురాలై, పాతివ్రత్యాదిసద్గుణములచే నఖండకీర్తిఁగాంచిన యా దేవి యా భక్ష్యాదులను, ఆభోగముల ననుభవింపదు.

౩౪½-౩౬½. ఇంద్రుఁ డదియెఱింగి యా జానకికిఁ బరమాన్నమును బంపును. ఆమెయు నది గ్రహించి ఇది యింద్రుఁ డంపెనని యెఱింగి యామె యాపరమాన్నమున ముందుభాగమును గొని 'ఇది శ్రీరామునికొఱకు' అని పుడమిం బడవేయును. అట్లువేయుచు "మహాప్రభు వగు నాభర్త లక్ష్మణునితోఁగూడ జీవించియున్నను, లేక వారు (రామలక్ష్మణులు) దేవత్వమును బొందినను నీ యన్నము వారికి సమర్పితమగుఁగాక!" యని పలుకును.

౩౭-౩౮½. అటుపై రామదూత లగు వానరు లామెను వెదకుచు నిటకు వత్తురు. అప్పుడు రాముభార్యవృత్తాంతమును వారికి నీ వెఱింగింపుము. ఓ విహంగమా! దేశకాలముల కెదురుచూచుచుండుము. నీకు ఱెక్కలు వచ్చును అని యా మహర్షి పలికెను.

౩౯½. తత్త్వార్థమును జూచిన ఆమహర్షి యొక్క వాక్కులను వానరులతోఁ గూడ పలుకుచుండఁగనే యాసంపాతియొక్క ఱెక్కలు వానరులముం దప్పుడే మొలచినవి.

౪౦½. ఎఱ్ఱనియీఁకలుగల ఱెక్కలతోఁ గూడిన తనశరీరమును గనుఁగొని సంపాతి యాకాశసంచార మొనర్చు శక్తి యున్నదా, లేదా? యని యెఱుంగుటకప్పుడే యాపర్వతశిఖరమునుండి యెగిరెను.

సంపాతి రువాచ:—

²స్వస్తి వోఽస్తు గమిష్యామి సీతాం ద్రక్ష్యథ నిశ్చయం,
యత్నం కురుధ్వం దుర్లంఘ్యసముద్రస్య విలంఘనే ౪౧½

యన్నామస్మృతిమాత్రతోఽపరిమితం సంసారవారాన్నిధిం,
తీర్త్వా గచ్ఛతి దుర్జనోఽపి పరమం విష్ణోఃపదం శాశ్వతం,
తస్యైవ స్థితికారిణ స్త్రిజగతో రామస్య భక్తాః ప్రియా,
యూయం కిం న సముద్రమాత్రతరణే శక్తాః కథం
వానరాః ! ౪౨½

¹ఆఖ్యాతా గృధ్రరాజేన సముత్పత్య ప్లవంగమాః,
సంగతాః ప్రీతిసంయుక్తా వినేదు స్సింహవిక్రమాః. ౪౩½
హృష్టా స్సాగర మాజగ్ము స్సీతాదర్శనకాంక్షిణః, ౪౪

దక్షిణస్య సముద్రస్య సమాసాద్యోత్తరాం దిశం.
తస్యాం రాత్ర్యాం వ్యతీతాయా మంగదో వానరై స్సహ ౪౫
హరివృద్ధై స్సమాగమ్య పున ర్మంత్ర మమంత్రయత్. ౪౫½
²ఊచు స్సముద్రం పశ్యంతో నక్రచక్రభయంకరం,
తరంగాదిభి రున్నద్ధ మాకాశమివ దుర్గ్రహం, ౪౬½
*పరస్పర మూచు ర్నైవ కథ మేవం తరామహే. ౪౭

(మఱియు) సంపాతి యిట్లనియె:—

౪౧½. ఓవానరులారా! మీకు శుభమగుఁగాక! నేను వెళ్ళుచున్నాను. మీరు సీతను గనుఁగొందురుగాక! నిశ్చయము. దుస్తరమగు నీసముద్రమును దాఁటుటకు యత్నమొనర్పుఁడు.

౪౨½. ఏరామనామమును స్మరించినంతమాత్రమున నపరిమితమగు సంసారసముద్రము దాఁటి దుర్మార్గుఁడుకూడ శాశ్వతమగు విష్ణుపదము నందునో; యట్టి జగత్స్థితికారియగు శ్రీరామచంద్రునకుఁ బ్రియభక్తులగుమీరు సామాన్యమగు సముద్రమునుదాఁట శక్తులుకాకపోవు టెట్లు? (తప్పకమీరిద్దానిని శ్రీరామానుగ్రహము చేతనే తరింపఁగలరనుట.)

౪౩½-౪౪ ఇట్లు గృధ్రపతియగు సంపాతిచేఁ దెలుపఁబడిన వారై, ప్రీతితోఁ గూడి యొండొరుల గలిసి సింహవిక్రము లగు వానరులొక్కమారు గర్జించిరి. సీతాదర్శనాభిలాషులై, వా రానందముతో సముద్రము దగ్గరకు వచ్చిరి.

౪౪½-౪౭. దక్షిణసముద్రముయొక్క యుత్తరదిశను జేరి, యారాత్రి గడచిన తరువాత నంగదుఁడు వానరులతో వానరవృద్ధులతోఁ గలిసి తిరిగి (ముందు చేయవలసిన) కార్యముయొక్క యాలోచన మొనరించెను. మొసళ్లు మొదలగు జల జంతువుల చేతభయంకరమై యున్నతతరంగములనాకసమంటుచు, ననుకూలగ్రహ సమ్మర్దముననొప్పు నాకసమట్లున్న సముద్రమును జూచి యొకరితోనొకరు (ఈ సముద్రము నెట్లుదాఁటగఁలము) అనుకొనిరి.

---

* న హ్యమిత యోజన దేశలంఘనసమర్థ వానరాణా మసమర్థానామివ శత యోజనపరిమితసముద్రలంఘనప్రసంగే కథం

* పరిమితిలేని యోజనములుగల దేశమునుగూడ దాటసమర్థులైన వానరులు నూరుయోజనములుగల సముద్రమును దాఁటుటకేల యసమర్థులవలె నూరకుండిరి ? అనినచో సుగ్రీవుఁడు నియమించిన కాలము గడుచుట చేతను అధికమైన రావణాసురునిబలమును, వినుట చేతను

2. అధ్యాత్మరా: ౮ స. 1. వాల్మీకిరా: ౬౪ స. 2. అధ్యాత్మరా: ౯ స.

ఉవాచ చాంగద స్తత్ర శృణుధ్వం వానరోత్తమాః,
భవంతోఽత్యంతబలిన శ్శూరాశ్చ కృతవిక్రమాః. ౪౮
కో వాఽత్ర వారిధిం తీర్త్వా రాజకార్యం కరిష్యతి,
ఏతేషాం వానరాణాం స ప్రాణదాతా న సంశయః. ౪౯
ఉచ్యతాం వై బలం సర్వైః ప్రత్యేకం కార్యసిద్ధయే. ౪౯½
అంగదస్య వచ శ్శ్రుత్వా ప్రోచు ర్వీరా బలం పృథక్. ౫౦

[1] గజో గవాక్షో గవయ శ్శరభో గంధమాదనః,
మైందశ్చ ద్వివిదశ్చైవ సుషేణో జాంబవాం స్తథా. ౫౧
[2] * యోజనానాం దశారభ్య దశోత్తరగుణం జగుః. ౫౧½

తూష్ణీంభావ ఇతిచేత్ - అలంఘ్యశాసనసుగ్రీవనియమితకాలాతిక్రమేణ చ్యుతధైర్యత్వా దప్రమేయరావణబలపరిజ్ఞానాచ్చేత్యవగంతవ్యమ్. తథా చోక్తం స్కాందే శ్లో॥ నీలోఽంగదో హనూమాంశ్చ జాంబవా నథ కేసరీ, సముద్రతీర మాగమ్య న శేకు స్స్యందితుం పదం. రావణస్య బలం జ్ఞాత్వా తీరే నదనదీపతే రితి.

* యోజనానా మితి. గజాదీనాం దశయోజనమాత్రవిషయస్వసప్లవనశక్తికథనం న వాస్తవమ్. శ్లో. భూతలే సాగరే వాఽపి శైలేషూపవనేషు చ, పాతాళస్యాపి వా మధ్యే న

---

1 వాల్మీకి రా: ౬౫ స. 2 అధ్యాత్మ రా: ౯ స.

౪౮-౪౯½. అయ్యెడ నంగదుఁడిట్లనియె 'ఓ వానరపుంగలారా! వినుఁడు మీ రెల్లరు మిక్కుల బలవంతులు శూరులు. పరాక్రమమున వారితేరినవారు. ఇపు డీసముద్రమును దాఁటి యెవ్వఁడు రాజకార్యమును జేయఁగలఁడో, ఆతఁడీ వానరులకందఱకును బ్రాణదానము చేసినట్టివాఁడు, సంశయములేదు. కార్యముసిద్ధించుకొఱకు మీ రెల్లరు ప్రత్యేకముగ మీమీ బలముల నెఱింగింపుఁడు.

౫౦. అంగదునిమాటవిని వానరవీరులు తమబలములను వేరువేర నెఱింగించిరి.

౫౧. * గజుఁడు గవాక్షుఁడు గవయుఁడు శరభుఁడు గంధమాదనుఁడు మైందుఁడు ద్వివిదుఁడు సుషేణుఁడు జాంబవంతుఁడు ననువారు క్రమముగాఁ బదియోజనముల మొదలుగ నొకరికంటె నొకరు పదియోజనములు మించి (తమగమనదూరమును) దెల్పిరి.

అని తెలిసికొనవలెను. ఈవిషయమే? స్కాందపురాణమున చెప్పఁబడినది. తా. నీలుఁడు అంగదుఁడు.హనుమంతుఁడు జాంబవంతుఁడు కేసరిమొదలుగాఁగల వానరులు సముద్రతీరమునుజేరి రావణుని యొక్క బలమునువిని ముందడుగిడుటకు వెఱచిరని భావము.

* గజాది వానరులకు వరుసగా నొక్కొక్క యోజనము వంతున మించిన దూరమునకెగురుశక్తి కలదనుట యథార్థముగాదు. "భూతలమునఁగాని సముద్రమునఁగాని పర్వతములందుఁగాని ఉద్యానవనములందుఁ గాని పాతాళమధ్యమునఁ గాని నా గతికిభంగములేదు. అని సుగ్రీవునిసన్నిధిని వానరసేనాపతులు తమశక్తిని బ్రకటించుకొని

శతా దర్వా జ్జాంబవాంస్తు ప్రాహ మధ్యే వనౌకసామ్. ౨౧

పురా త్రివిక్రమే దేవే పాదం భూమానలక్షణం,
త్రిస్సప్తకృత్వోఽహమగాం ప్రదక్షిణవిధానతః. ౨౩
ఇదానీం వార్ధకగ్రస్తో న శక్నోమి విలంఘితుమ్. ౨౩½

అంగదోఽప్యాహ మే గన్తుం శక్యం పాదం మహోదధేః,
పునర్లఘనసామర్థ్యం న జానా మ్యస్తి వా న వా. ౨౪½

త మాహ జాంబవా న్వీర స్త్వం రాజా నో నియామకః,
న యుక్తం త్వాం నియోక్తుం మే త్వం సమర్థోఽసి యద్యపి.
౨౫½

మమాచ్ఛిద్యతే గతి రితి. సుగ్రీవసన్నిధౌ వానరయూథపైః స్వశక్తేః ప్రఖ్యాపితత్వాత్ ఇదానీ మంగదం ప్రతి ప్లవేయం దశయోజన మిత్యాదినా గజాదయః కిమర్థం స్వస్య ప్లవనశక్తిన్యూనతా ముక్తవంత ఇతి చేత్. సత్యమ్! అధికశక్తియుక్తా అప్యేతే రావణాధిష్ఠిత లంకాప్రవేశః సీతాన్వేషణం చ దుష్కర మితి మత్వా తాదృశకార్యసాధకస్య వీరస్య హనూమతః ప్రోత్సాహనార్థం జాంబవత్ప్రేరణేన తథోక్తవంత ఇతి సర్వం సమంజసమ్. అత ఏవ హనుమజ్జన్మకర్మాదిక ముక్త్వా ప్రోత్సాహయతి.

౨౧. వానరులందఱిలో జాంబవంతుఁడొక్కఁడు మాత్రము నూరుయోజనములకించుక తక్కువగాఁ బోఁగలననెను.

౨౧½-౨౩½. అతఁడిట్లుపలికినవాఁడు, శ్రీమహావిష్ణువు మున్ను త్రివిక్రమావతారుఁడు కాఁగా, భూమినిగొలుచు నాతనిపాదము నిరువదియొక్కమారు ప్రదక్షిణ విధానమునఁ జుట్టివచ్చితిని. ఇపుడు ముసలితనమావరించుటం బట్టి యంతదూరమేఁగుటకు శక్తుఁడనుగాను.

౨౪½. అంగదుఁడిట్లనియె. నాకుమహాసముద్రము నవతలియొడ్డున కరుగుటకు శక్తి గలదు. కాని యటనుండి తిరిగిదాఁటి రాఁగలశక్తి యున్నదో లేదో యెఱుంగను.

౨౫½. అట్లనుచున్న యంగదునితో వీరుఁడగు జాంబవంతుఁడిట్లనియె. అంగదా! నీవుమాకు రాజవు. మమ్మునడుపవలసినవాఁడవు. (నీవుసముద్రమునవతలియొడ్డున కేఁగిమరలిరాఁగలుగుదువు. సంశయములేదు.) నీవు సమర్థుఁడవైనను నిన్నీకార్యమునకు నియోగించుట యుక్తము గాదు.

యుండుటవలన ఇపుడంగదుని గూర్చి "పదియోజనములు దాటఁగలను" అని మొదలుగా గజాదులెందుకొఱకుఁ దమతమ యెగురు శక్తి తక్కువగా నేలచెప్పిన వారన్నచో నిజమే; వీరధికశక్తి కలవారయ్యు, రావణు నధికారముననున్న లంకానగరమును బ్రవేశించుట సీతను వెదకుటయు దుష్కరమనుకొని, అట్టి కార్యమును సాధింపఁగల వీరుఁడగు హనుమంతుని బ్రోత్సాహపఱచుకొఱకు జాంబవంతుని ప్రేరణముచే నట్లుపలికిరి." అనిన సర్వము సమంజసమగును. కనుకనే హనుమంతుని జన్మము కర్మము మొదలగునవెల్లఁజెప్పి (జాంబవంతుఁడు) ప్రోత్సాహపఱచును.

అంగద ఉవాచః—

ఏవంచే త్పూర్వవ త్సర్వే స్వప్స్యామో దర్భవిష్టరే,
కేనాపి న కృతం కార్యం జీవితుం చ న శక్యతే. ౫౬½

త మాహ జాంబవా న్వీరో దర్శయిష్యామి తే సుత,
యేనాస్మాకం కార్యసిద్ధి ర్భవిష్య త్యచిరేణ చ. ౫౭½

[1] అనేకశతసాహస్రీం విషణ్ణాం హరివాహినీం,
జాంబవా న్సముదీక్ష్యైవం హనుమంత మథాబ్రవీత్. ౫౮½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
చతుర్దశ స్సర్గః.

పంచదశస్సర్గః.

[2] హనుమ న్కిం రహ స్తూష్ణీం స్థీయతే కార్యగౌరవే,
ప్రాప్తేఽజ్ఞేనేవ సామర్థ్యం దర్శయాద్య మహాబల! ౧

త్వం సాక్షా ద్వాయుతనయో వాయుతుల్యపరాక్రమః
రామకార్యార్థమేవ త్వం జనితోఽసి మహాత్మనా. ౨
[3] శృణు వక్ష్యామి తే జన్మ గుహ్యాద్గుహ్యం సువిస్మయమ్. ౨½

---

1 వాల్మీకి రా: ౬౬ స. 2 అధ్యాత్మ రా: ౯ స.

3 పరాశరసంహితాయామ్ ౬ పటలమ్.

నావిని యంగదుఁడిట్లనియె:—

౫౬½. ఇట్లయినచో మునుపటియట్ల యందఱమును దర్భాసనములందుఁ బ్రాయోపవిష్టులమయ్యెదము. (మనలో) ఎవ్వఁడును గార్యము సాధింపకున్నచో (మనము) బ్రతికియుండుటకు శక్యముగాదు.

౫౭½. అంతట వీరుఁడగు జాంబవంతుఁడాతనితో నిట్లనియె. "కుమారా! అచిర కాలముననే మనకార్యసిద్ధి యెవ్వనిమూలముననగునో ఆతని నే నిదే నీకుఁజూపఁగలను,

౫౮½. (ఇట్లు పలికి) జాంబవంతుఁడు విషాదముచెందియున్న వేనకువేల వానరులు గలిగినసైన్యమును జూచి యంతట హనుమంతునితో నిట్లు పలికెను.

ఇది శ్రీరామాయణ సారోద్ధారమునఁ గిష్కింధాకాండమున
బదునాల్గవ సర్గము.

పదునైదవ సర్గము.

౧. హనుమంతుఁడా! గొప్పకార్యము సంప్రాప్తమైనతఱి ఏమది? రహస్యమున మాటాడక యేమియు నెఱుఁగని వాని యట్ల కూరుచుంటివి? మహాబలా! నీవు నీసామర్థ్యము నిప్పుడు చూపుము.

౨-౨½. నీవు సాక్షాద్వాయుకుమారుఁడవు. వాయువుతో సమానమగు పరాక్రమముగలవాఁడవు. మహాత్ముఁడగు వాయుదేవుఁడు రామకార్యముకొఱకే నిన్ను గనెను. వినుము. రహస్యము లన్నిఁటికంటె రహస్యమైనదియు నాశ్చర్యకరమైనదియు నగు నీ జన్మవృత్తాంతముం దెలుపుచున్నాను.

రాక్షసైః పీడితా దేవా బ్రహ్మాణం శరణం యయుః
బ్రహ్మాపి తా నువాచాఽథ వయం సర్వే త్వరాన్వితాః, ౩
శంకరం పరిపృచ్ఛామో గచ్ఛామో రజతాచలమ్.
తత్ర గత్వా మహాదేవ మూచు స్తే సపితామహాః. ౪

౪½

శంకరః:—

భవిష్యతి న సందేహో రాక్షసానాం వధ స్సురాః,
హనిష్యా మ్యసురా న్సర్వా న్గచ్ఛతేతి యథాసుఖమ్. ౫½
తతః కాలే మహాదేవః పర్యటన్ పృథివీ మిమాం,
శ్రీశైలే శివయా శంభు ర్విహర న్రతిలాలసః. ౬½
దృష్ట్వా చ వానరద్వంద్వం పార్వత్యాం వీర్య ముత్సృజత్. ౭
సా త ద్భర్తు మశక్తా చ త ద్దదా వగ్నయే స చ,
వాయవే చార్పయామాస వాయుదేవోఽపి చార్పయత్. ౮
అపత్యం ప్రీతి తప్యంత్యా అంజనాయాః కరే స హి. ౮½
[1] అప్సరా స్తపసా శ్రేష్ఠా విఖ్యాతా పుంజికస్థలా,
అభిశాపా దభూ త్తాత! వానరీ కామరూపిణీ. ౯½
దుహితా వానరేంద్రస్య కుంజరస్య మహాత్మనః, ౧౦
అంజనేతి పరిఖ్యాతా పత్నీ కేసరిణో హరేః. ౧౦½

[2] ప్రాంజలిం పర్వతస్యాగ్రే స్థితాం తాం వాయు రబ్రవీత్,
తవేప్సితవరం దాస్యే వరం వరయ సువ్రతే! ౧౧½

1 వాల్మీకి రా: ౬౬ స. 2 పరాశరసంహితాయామ్.

౩-౪½. రాక్షసులచేఁ బీడింపఁబడి దేవతలు బ్రహ్మను శరణుపొందిరి. బ్రహ్మయు వారితో "మన మెల్లరము త్వరగా (నీయంశము) శంకరుఁ బ్రశ్నింతము. కైలాసమునకుఁ బోవుదము." అనెను. వారెల్లరు బ్రహ్మతోఁగూడ కైలాసమున కేగి యీశ్వరునితో నాయంశము విన్నవించిరి.

శంకరుఁ డిట్లనియె:—

౫½. ఓ దేవతలారా! రాక్షసుల వధ జరుగఁగలదు. సందేహము లేదు. అసురుల నెల్లర సంహరింతును. సుఖముగా నెల్లరు నరుగుఁడు.

౬½-౮½. పిమ్మటఁ గొంతకాలమునకు మహేశ్వరుడు యీ భూమినెల్ల దిరుగుచు, శ్రీశైలమునఁ బార్వతితో విహరించు తతి రతిక్రీడా పేక్షచే వానరయుగ్మమును జూచుచుఁ బార్వతియందు వీర్యమును విడిచెను. ఆమె యద్దాని భరింపశక్తురాలు కాకపోవుటచే నగ్ని కొసంగెను. అతఁడు వాయువున కర్పించెను. ఆ వాయుదేవుఁడును, సంతానము కావలె నని కోరుచున్న యంజనాదేవి కొసంగెను.

౯½-౧౦. తపస్సుచేను త్తమురాలగు పుంజికస్థల యను నప్సరస శాపవశమున కామరూపిణియగు వానరస్త్రీయయ్యెను. ఆమె వానరాధిపుఁడును మహాత్ముఁడు నగు కుంజరునకుఁ గుమార్తె యై జనించెను.

౧౦½. ఆమెయే అంజనాదేవియని ప్రసిద్ధికెక్కినది. కేసరియను వానరునకు భార్యయయ్యెను.

౧౧½. ఒకప్పుడు పర్వతాగ్రమునఁ జరించుచున్న యా యంజనాదేవిని దోసిలొగ్గి యున్న దానిం జూచి, వాయువు "ఓ సువ్రతురాలా! నీవు కోరినవరము నిచ్చెదను. కోరుకొను"మనెను.

ఇతి తద్వచనం శ్రుత్వా తతః ప్రాహాఽంజనా సతీ,
పుత్రం దేహి మహాభాగ వాయుదేవ మహామతే. ౧౨½

స తథే త్యంజలా రుద్రవీర్యం క్షిప్త్వా గతశ్చ సా. ౧౩
పపా చాకాశవాణ్యాశ్చ నిదేశేన సుతం తదా. ౧౩½
సుషువే చాంజనా గర్భం ధృత్వా కేసరిణ స్సతీ. ౧౪

వైశాఖే మాసి కృష్ణాయాం దశమీ మందసంయుతా,
పూర్వప్రోష్ఠపదాయుక్తా తథా వైధృతిసంయుతా. ౧౫
తస్యాం మధ్యాహ్నవేళాయాం జనయామాస వై సుతమ్. ౧౫½
మహాబలం మహాసత్త్వం రామభక్తిపరాయణమ్. ౧౬
సర్వదేవమయం వీరం బ్రహ్మవిష్ణుశివాత్మకం,
వేదవేదాంగతత్త్వజ్ఞం సర్వవిద్యావిశారదమ్. ౧౭
సర్వబ్రహ్మవిదాం శ్రేష్ఠం సర్వదర్శనదర్శినం,
మాణిక్యకుండలధరం దివ్యపీతాంబరావృతమ్. ౧౮
కనకాచలసంకాశం పింగాక్షం హేమమాలినం,
స్వర్ణయజ్ఞోపవీతం చ మణినూపురభూషితమ్. ౧౯
దీర్ఘలాంగూలసహితం దీర్ఘకాయం మహాహనుం,
కౌపీనకటిసూత్రాభ్యాం విరాజంతం మహాభుజమ్. ౨౦
ఆశ్చర్యభూతం లోకానాం వజ్రసంహననం కపిమ్. ౨౦½

౧౨½. ఆ వాయుదేవుని యీ మాటను విని పతివ్రతయగు నంజనయు నంతట "అనుపమబుద్ధిసంపన్నుఁడవును, మహాభాగుఁడవు నగు నో వాయుదేవా! కుమారు నొక్కనినిమ్ము" అని పలికెను.

౧౩-౧౪. అతఁడు నట్లేయని యా రుద్రవీర్యమును (అగ్నినుండి తనకులభించిన దాని ననుట) యంజనాదేవి యొక్క దోసిటనుంచి వెళ్లిపోయెను. ఆమెయు నాకాశవాణి తెలియపఱచిన ట్లావీర్యమును ద్రాగెను. అయ్యెడ కేసరిభార్యయు మహాపతివ్రతయు నగు నంజన గర్భముం దాల్చి కుమారునిం గనెను.

౧౫-౧౫½. వైశాఖమాసమునఁ గృష్ణపక్షమునందు పూర్వాభాద్రానక్షత్రయుక్తమును, వైధృతియోగసహితము నగు దశమితిథియందు మధ్యాహ్నసమయమున అంజనాదేవి కుమారునిం గనెను.

౧౬-౨౦½. ఆబిడ్డఁడు, మహాబలుఁడు మహాసత్త్వుఁడు రామభక్తిపరాయణుఁడు సర్వదేవాంశసంభూతుఁడు వీరుఁడు బ్రహ్మవిష్ణుశివస్వరూపుఁడు వేదములయు వేదాంగములయు తత్త్వము నెఱిగినవాఁడు సర్వవిద్యలయం దారితేరినవాఁడు బ్రహ్మవేత్తలందరిలో శ్రేష్ఠుఁడు సర్వశాస్త్రపారంగతుఁడు మణిభూషితము లగు కుండలముల ధరించినవాఁడు దివ్యములగు పీతాంబరములఁ దాల్చువాఁడు సువర్ణపర్వతమట్లు (మేరువునట్లు) ప్రకాశించువాఁడు పసుపువన్నె నేత్రములుకలవాఁడు బంగరుమాల ధరించినవాఁడు బంగరు జందెముం దాల్చినవాఁడు మణిసహితము లగు నూపురముల (పాదాభరణముల)చే నలంకృతుఁడు పొడవైన తోఁకగలవాఁడు దీర్ఘశరీరుఁడు గొప్పదవడలుకలవాఁడు గోచియు మొలనూలు నను వానిచే రాజిల్లువాఁడు మహాభుజుఁడు లోకముల కచ్చెరువు కలిగించువాఁడు వజ్రమువంటి శరీరముకలవాఁడు వానరాకారుఁడు. (అట్టి బిడ్డనినంజనాదేవి గనెనని పూర్వశ్లోకముతో నన్వయము.)

పుష్పవృష్టిరభూ న్నేదు ర్దేవదుందుభయో దివి,
ననృతు ర్దేవగంధర్వా స్తుష్టువు స్సిద్ధచారణాః. ౨౧½

దుష్టానాం శిక్షణార్థాయ శిష్టానాం రక్షణాయచ. ౨౨
రామకార్యార్థసిద్ధ్యర్థం జాత శ్శ్రీహనుమా ఞ్ఛివః. ౨౨½
పూర్వాభాద్రాకుంభరాశౌ మధ్యాహ్నే కర్కటాంశకే. ౨౩
కౌండిన్యవంశే సంజాతో హనుమా నంజనోద్భవః. ౨౩½

ఆంజనేయః పూజితశ్చే త్పూజితా స్సర్వదేవతాః. ౨౪
హనుమన్మహిమా ఽశక్యో బ్రహ్మణా వాఽపి వర్ణితుమ్. ౨౪½
అథాన్య త్సంప్రవక్ష్యామి త్వత్కల్యాణం సుశోభనమ్. ౨౫
ఛాయా నామ మహాసాధ్వీ తనూజా విశ్వకర్మణః,
స తాం దదౌ భాస్కరాయ సా న సేహే రవిప్రభామ్. ౨౬
ఛాయామాతా తు తద్ జ్ఞాత్వా ప్రావద త్పతిం తదా,
భార్యాయా వచనం శ్రుత్వా విశ్వకర్మా ప్రభాకరమ్. ౨౬½
సోఽపి స్వల్పప్రభం చక్రే శకలీకృతదీధితిం,
భానో ర్భిన్నద్యుతిచ్ఛాయా త్కన్యా జాతా సువర్చలా. ౨౭
బ్రహ్మాదయో లోకపాలా స్తత్సౌందర్యా ద్విసిష్మిరే. ౨౭½

బ్రహ్మాణంప్రతిపప్రచ్ఛు ర్దేవా శ్చేంద్రపురోగమాః. ౨౮
ఏనాం ధర్తా పతిః కో వా భూయా ద్బ్రహ్మ న్వదస్వ నః. ౨౮½

౨౧½. పూలవాన గురిసెను. దేవదుందుభులు మ్రోగెను. దేవగంధర్వులు నాట్యమాడిరి. సిద్ధచారణులు సంతోషించిరి.

౨౨-౨౨½. దుష్టులను శిక్షించుటకును శిష్టుల రక్షించుటకును రామకార్యసిద్ధి కొఱకును శివుఁడు శ్రీ హనుమంతుఁడుగా జనించెను.

౨౩-౨౩½. అంజనాకుమారుఁడగు హనుమంతుఁడు పూర్వాభాద్రా నక్షత్రమునఁ గుంభరాశియందు మధ్యాహ్నము కర్కటాంశయందు గౌండిన్యవంశమున జన్మించెను.

౨౪-౨౪½. ఆంజనేయుఁడు పూజింపఁబడునేని యెల్లదేవతలు పూజింపఁబడి నట్లే. హనుమంతునిమహిమ బ్రహ్మచేనైన వర్ణింపశక్యపడదు.

౨౫. మఱియు నీ సుశోభనమగు కల్యాణమును గూడ విన్నవించుచున్నాను.

౨౬-౨౭. విశ్వకర్మకుమార్తె ఛాయ యను మహాపతివ్రత కలదు. అతఁ డాపుత్రికను భాస్కరున కిచ్చెను (వివాహముచేసె ననుట). ఆమె సూర్యకాంతిని సహింపలేకపోయెను. ఛాయతల్లి యది యెఱింగి యప్పు డావృత్తాంతమును భర్తతోఁజెప్పెను. భార్యమాట విని విశ్వకర్మ సూర్యుని ప్రభతగ్గినవానినిగను ఖండఖండము లైన కాంతులు గలవానినిగ నొనర్చెను. భిన్నమైన కాంతిగల సూర్యునివలన (ఛాయకు) సువర్చల యనుకన్య జనించెను.

౨౭½. ఆమెసౌందర్యమునకు బ్రహ్మాదిలోకపాలు రెల్లరు నచ్చెరు వొందిరి.

౨౮-౨౮½. ఇంద్రాదిదేవత లెల్లరు "ఈకన్యను బరిణయమాడువాఁ డెవఁడు! మా కెఱింగింపుము" అని బ్రహ్మనడిగిరి.

బ్రహ్మోవాచ:—

ఈశ్వరస్య మహా త్తేజో హనుమా న్దివి భాస్కరమ్. ౩౦

ఫలబుద్ధ్యాఽగ్రహీ ష్యతోఽయం తస్య భార్యా భవిష్యతి,

ఇత్యుక్త్వా తు గతో బ్రహ్మా దేవా జగ్ము ర్యథాగతమ్. ౩౧

తతః ప్రోవాచ హనుమా న్చతుష్పంచ దినాంతరే. ౩౧½

అమాయాం మాతరం దృష్ట్వా ఆహారం మే ప్రదీయతామ్.

ఇత్యుక్తా ప్రాహ తం దేవీ లాలయంతీ సుతం సతీ,

సుపక్వాని ఫలానీతి యత్ర కుత్రాపి భుజ్యతామ్. ౩౩

ఆంజనేయః ప్రహృష్టాత్మా దివ ముద్గత్య వేగతః, ౩౩½

శిశు రుద్యంత మాదిత్యం ఫలబుద్ధ్యా గృహీతవాన్. ౩౪

ముఖేన గిళితం భానుం దృష్ట్వా వజ్రం పురందరః. ౩౪½

హనౌ చిక్షేప వేగేన స పపాత శిలాతలే.

తత శ్శైలాగ్రశిఖరే వామో హను రభజ్యత,

తతో హి నామధేయం తే హనుమా నితి కీర్త్యతే. ౩౫

మూర్ఛితం బాలకం దృష్ట్వా వాయుః పరమకోపనః. ౩౫½

ప్రాణా న్సర్వశరీరేషు నిగృహ్యాసీ ద్గుహాంతరే. ౩౬

తతో దేవా స్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః. ౩౬½

వరై స్సంఛందయామాసు ర్వాయుం విబుధదుర్లభైః. ౩౭

బ్రహ్మ యిట్లనియె:—

౩౦-౩౧. ఈశ్వరునిమహాతేజస్స్వరూపుఁ డగు హనుమంతుడు మింటనున్న సూర్యునిఁ బండను భ్రాంతితోఁ బట్ట గమకించును. ఆతనికీమె భార్య కాఁగలదు. ఇట్లు పలికి బ్రహ్మ వెళ్లిపోయెను. దేవతలును వచ్చిన దారినే వెళ్లిపోయిరి.

౩౧½-౩౩. అట్లు జన్మించిన హనుమంతుఁడు నాల్గైదు రోజులకు అమావాస్య యందుఁ దల్లింజూచి 'అమ్మా! నాకాహారము పెట్టు'మని యడిగెను. ఆమెయు బిడ్డని లాలించుచు 'సుపక్వములగు ఫలము లెక్కడ దొరకిన నక్కడనే భక్షింపు'మనెను.

౩౩½-౩౪. ఆంజనేయుఁ డంత సంహృష్టాంతరంగుఁడై యెగిరి యుదయించు సూర్యునిఁ బండనుకొని పట్టుకొనెను.

౩౪½-౩౫. మ్రింగఁబడుచున్న సూర్యుని జూచి యింద్రుడు వజ్రాయుధము నాతని దౌడయందు విసరెను. అంతట నాంజనేయమూర్తి శిలాతలమునఁ బడెను. అంతటఁ బర్వతాగ్రమున శిఖరమునకుఁదగిలి యెడమదవుడ బ్రద్దలయ్యెను. అందుచే నీపేరు హనుమంతుఁడని కీర్తింపఁబడుచున్నది.

౩౫½-౩౬. మూర్ఛితుఁడగు తనబిడ్డనింజూచి వాయుదేవుఁడు మహాక్రోధియై జగత్తులయం దెల్లశరీరములయందునుగల ప్రాణములను బంధించి కొనిపోయి యొకగుహాయందుండెను.

౩౬½-౩౭. అంతట దేవతలు, గంధర్వులు, సిద్ధులు, పరమర్షులును దేవతలకుఁ గూడ దుర్లభములైనవరములిచ్చి వాయువును సంతోషపఱచిరి.

తత స్తుష్టా వాంజనేయం బ్రహ్మా లోకపితామహః. ౩౮౹
భవా నజేయ స్సర్వాస్త్రై స్తథాఽపి ప్రార్థనా న్మమ. ౩౯
అంగీకార్యం త్వయా వీర! క్షణం బ్రహ్మాస్త్రబంధనమ్.
ఇత్యుక్త్వా లోకనాథోఽపి తత్రై వాంతరధీయత. ౪౦

తతో హనూమా నేకం స్వం పాదం కృత్వోదయాచలే.
అస్తాద్రా వేకపాదం చ తిష్ఠ న్నభిముఖం రవేః. ౪౦౹
సాంగోపనిషదా న్వేదా నవాప్య కపిపుంగవః,
ఐంద్రం వ్యాకరణం సూర్యా ద్ధారయామాస బుద్ధిమాన్. ౪౨
*తస్య బుద్ధిం చ శౌర్యం చ విద్యాం దృష్ట్వా రవి స్తదా. ౪౨౹

---

*తదేవ ప్రతిపాదితం పరాశరసంహితాయాం ౨౦ పటలే, ౩౭ పటలే చ- శ్లో. సువర్చలాధిష్ఠితవామభాగం వీరాసనస్థం కపిబృందసేవ్యం, స్వపాదమూలం శరణం గతానా మభీష్టదం శ్రీహనుమంత మీళే- ఇతి. అపి చ, భక్తకల్పతరుం సౌమ్యం లోకోత్తరగుణాకరం, సువర్చలాపతిం వందే మారుతిం వరదం సదా-ఇతి. పునశ్చ సర్వదేవనుత హనుమద్గద్యే 'సువర్చలాకళత్రం సురమునివినుత' మితి. తత్రైవ ఆంజనేయ హృదయే, శ్లో. "సువర్చలాప్రాణనాథో రామమంత్రపరాయణ" ఇతి. అన్యచ్చ, కపిలనామక బ్రాహ్మణస్య శ్రీహనుమతో విశ్వ

౧౪]

౩౮౹-౩౯౹. పిమ్మట బ్రహ్మలోకాధిపుఁడగు పితామహుఁ డాంజనేయు నిట్లు పొగడెను.

౩౯-౪౦. నీ వేయస్త్రముచేతను జయింపఁబడువాఁడవు కావు. అయినను నా ప్రార్థనమున నో వీరుఁడా! నాయస్త్రమగు బ్రహ్మాస్త్రమునకుఁ గట్టువడి యొకక్షణముండుట కంగీకరింపఁదగును. ఇట్లుపలికి లోకనాథుఁ డచటనే యంతర్ధానమయ్యెను.

౪౦౹-౪౨. పిమ్మట హనుమంతుఁ డొకపాదము నుదయాద్రియందును (తూర్పుపర్వతమునందు), ఒకపాదము నస్తాద్రియందును (పడమటి కొండయందు) నుంచి, సూర్యునికెదురుగా నిలిచి, వేదములను, వేదాంగములను, ఉపనిషత్తులను బఠించి, బుద్ధిమంతుఁడగు నా వానరవరుఁడు సూర్యునుండియే ఐంద్రవ్యాకరణమును గూడఁ బఠించెను.

౪౨౹-౪౩౹. * ఆవాయుసూనుని బుద్ధిని, శౌర్యమును, విద్యను జూచి సూర్యుఁ

---

* అదే పరాశరసంహితయందు ౨౦ పటలమునను, ౩౭ పటలమున నిట్లు ప్రతిపాదింపఁబడెను. "సువర్చలాదేవి యెడమభాగమున నున్నట్టియు, వీరాసనమున నున్నట్టి, కోఁతులసమూహముచే సేవింపఁబడునట్టియు, శరణార్థులై తనపాదసన్నిధి కరుదెంచినవారి యభీష్టములఁ దీర్చునట్టియు శ్రీహనుమంతుని స్తుతించుచున్నాను." అని. మఱియు "భక్తులపాలిఁటి కల్పవృక్షమును, సౌమ్యుఁడును, అలోకసామాన్యగుణుఁడును, సువర్చలాపతియు, వాయుకుమారుఁడును, వరదుఁడునగు శ్రీహనుమంతుని మ్రొక్కుచున్నాను" అని. మఱొకచో సర్వదేవతలు నుతించు హనుమంతుని గూర్చిన గద్యయందు "సువర్చలాప్రియుని దేవమునివినుతు" అనియు, అట్లే ఆంజనేయ హృదయమున "సువర్చలాప్రాణనాయకుఁడును రామమంత్రజపపరాయణుఁడును" అనియు, మఱొకచోఁ గపిలుఁడను బ్రాహ్మణునకు శ్రీహనుమానులు విశ్వరూపసందర్శన సమయమున "అచ్చట

1 జ్యేష్ఠశుక్లదశమ్యాంతు భానువారే సువర్చలామ్,
హనూమతే దదౌ బాలాం స్వతనూజాం మహాత్మనే.
జ్యేష్ఠశుక్లదశమ్యాం తు భక్త్యా పూజాం కరోతి యః. ౪౩½
ఉపచారై ర్హనుమతే స లభేత మనోరథాన్. ౪౪
౪౪½

క్షుతే ద్యూతే వివాదే చ జృంభణే శుభకర్మణి.
దుర్దర్శనమహోత్పాతే గజాశ్వారోహణే తథా. ౪౫
భూతప్రేతపిశాచాదిసంకటే స్ఫోటకే తథా,
దుస్స్వప్నే చ మహావ్యాధౌ తాపశీతజ్వరేఽపి చ.

రూపప్రదర్శనావసరే-శ్లో. తతః ప్రాదురభూ త్తత్ర హనుమాన్ భక్తవత్సలః.

శ్లో. దైత్యానా మశనిర్ఘృణాంకపివరస్స్వ దంజనాయా శ్శిశుః, మృత్యూ రావణప్రాభవస్య నితరాం రామానుజప్రాణదః, సీతాహర్షధురంధరో రఘుపతేః కార్యప్రధానాగ్రణీ ర్యోగిధ్యేయసువర్చలాప్రియసఖ స్తన్మందిరం ప్రావిశ-దిత్యాది శ్లోకార్థపర్యాలోచనయా హనుమానపి గృహస్థ ఇత్యేవ ద్యోత్యతే. హనుమజ్జన్మవిషయే తావత్, సందిహానైః వక్ష్యమాణ విష్ణుపురాణే ౧-౧౫-౭౭ శ్లోకాః ప్రత్యక్షీక్రియంతామ్. తథాహి శ్లో. తతఃప్రభృతి మైత్రేయ ప్రజా మైథునసంభవాః సంకల్పా ద్దర్శనాత్ స్పర్శాత్ పూర్వేషా మభవన్ ప్రజా-ఇత్యాదినా కియత్కాల మేవం సృష్టి రభూ దితి జ్ఞాతవ్యమ్.

---

1 పరాశరసంహితాయాం ౨౪ పటలే ౭౭ శ్లో.

డప్పుడు జ్యేష్ఠశుద్ధదశమీ భానువారమున సువర్చలయనుతనకుమార్తె నామహాత్మునికిచ్చి కల్యాణ మొనర్చెను.

౪౪-౪౪½. ఎవ్వఁడు జ్యేష్ఠశుద్ధదశమియందు భక్తితో షోడశోపచారములచే హనుమంతునకుఁ బూజసేయునో యాతఁ డఖిలమనోరథములను బొందును.

౪౫-౪౬½. తుమ్మినపుడు, జూదమున, వివాదమున, ఆవలింతవచ్చినపుడు, శుభసమయముల, చూడకూడనివానిఁ జూచినపుడు, ఉత్పాతముల యందు, ఏనుఁగులను గుఱ్ఱముల నెక్కినపుడు, భూతప్రేత పిశాచాది బాధలు కలిగినపుడు, స్ఫోటకమున, చెడ్డకలలుఁవచ్చినపుడు, గొప్ప వ్యాధియందు, తాపజ్వరము శీతజ్వరము వచ్చినపుడు, పండ్రెండు

భక్తవత్సలుఁడగు నంజనాకుమారుఁడు ప్రత్యక్షమయ్యెను.

అంజనాశిశువగు హనుమంతుఁడు దైత్యులపాలిటికిఁ బిడుఁగు, సామాన్యజనులకుఁ గపిశ్రేష్ఠుఁడు, రావణవైభవమునకు మృత్యువు, లక్ష్మణ ప్రాణదాత, సీతకు సంతోషముఁజేకూర్చినవాఁడు, రఘునాయకునకు ముఖ్యమంత్రి, యోగులు ధ్యానింపఁదగిన సువర్చలాప్రాణనాయకుడు, ఆమందిరమును బ్రవేశించెను.” అను నీశ్లోకము యొక్క యర్థమును బర్యాలోచింపఁగా హనుమంతుఁడు గూడ గృహస్థుఅనియే తోఁచుచున్నది. ఆంజనేయజన్మవృత్తాంతవిషయమున సందేహముగలవారు తెలుపఁబోవు విష్ణుపురాణమునందలి ౧—౧౫—౭౭ శ్లోకమును జూడుఁడు. “మైత్రేయుఁడా! అది మొదలు ప్రజామైథునము చే సంకల్పమాత్రమునను, దర్శనమువలనను తాఁకుటవలనను పూర్వులకు సంతానము గలిగెను.” అనునది మొదలుగాఁ గల శ్లోకములచేఁ గొంతకాలమట్లు సృష్టిజరిగెనని యెఱుంగునది.

పవిత్రిహనుమన్నామ ద్వాదశావృత్తిమాత్రితః,
యే స్మరంతి జనా స్తేషా మిష్టసిద్ధి ర్భవే ద్ధ్రువమ్.

[1]తా ముద్వాహ్య మహాతేజా హనుమాన్మారుతాత్మజః. ౪౭½
భూయః కిలకిలాంకుర్వ న్పున రాయా న్మహాకపిః. ౪౮
హనుమా న్కల్పవృక్షో మే హనుమా న్సర్వకామదః. ౪౮½
చింతామణిస్తు హనుమా న్కో విచారః కుతో భయమ్. ౪౯
[2]ఏకదా వాలినం దృష్ట్వా హేమమాలాం దదౌ హరిః. ౪౯½
తథా సూర్యోపి సుగ్రీవం హనుమంత మథార్పయత్. ౫౦
మారుతిం బాలలీలాసు పర్వతా న్పర్వతోపరి. ౫౦½
విసృజంతం తతో దృష్ట్వా శశపు ర్మునిపుంగవాః. ౫౧
అనివార్యంతు త్వద్వీర్యం దృష్ట్వా శాపవిముక్తయే. ౫౧½
యదా రామ స్సంప్రసీద త్యతః ప్రాప్నుహి విక్రమమ్. ౫౨
ఇత్యూచు ర్మునయ స్సర్వే జ్ఞాత్వా భావ్య మిహైవ తు,
త్వం తు శాపవశా దేవ న వేత్సి బల మాత్మనః. ౫౩½
[3]త్వం హి వాయుసుతో వత్స ప్లవనే చాపి తత్సమః. ౫౪
వయ మద్య గతప్రాణా భవా న్న స్త్రాతు సాంప్రతమ్. ౫౪½
త్వద్వీర్యం ద్రష్టుకామేయం సర్వవానరవాహినీ. ౫౫
ఉత్తిష్ఠ హరిశార్దూల! లంఘయస్వ మహార్ణవమ్. ౫౫½

1 పరాశరసంహితా ౬ పటలే. 2 శివరా. 3 వాల్మీకి రా: ౬౬ సర్గ.

మాఱులు పవిత్రమగు హనుమన్నామము జపించినమాత్రమున
కోరినకార్యము సిద్ధించును. నిశ్చయము.

౪౮-౪౮½. ఇట్లు సూర్యకుమారికయగు సువర్చలను బరిణయమాడి, మహా
తేజస్వియగు మారుతసూనుఁడు కిలకిలారావమొనర్చుచుఁ దిరిగివచ్చెను.

౪౯-౪౯½. హనుమంతుఁడు నాపాలిఁటికిఁ గల్పవృక్షము. హనుమంతుఁడే
నాకు సర్వాభీష్టముల ననుగ్రహించువాఁడు. హనుమంతుఁడే
నాయెడఁజింతామణి. విచారమేమి? భయమెక్కడిది?

౫౦-౫౦½. విష్ణు వొకప్పుడు వాలింజూచి స్వర్ణమాలనిచ్చెను. సూర్యుఁడు
నట్లే సుగ్రీవునకు హనుమంతు ననుగ్రహించెను.

౫౧-౫౧½. బాలక్రీడలందుఁ బర్వతములనుబర్వతములమీఁద విలాసముగాఁ
బారవేయుచుండునంత మునివరులుచూచి వాయుసూనుని శపించిరి.

౫౨-౫౩½. (కాని) అతని పరాక్రమము ననివార్యమని యెఱింగి వారే
శాపమును గ్రమ్మరింపఁదలఁచి "ఎప్పుడు శ్రీరామచంద్రుఁడు నీయం
దనుగ్రహము జూపునో అపుడు నీ పరాక్రమము నెప్పటియట్లు
బొందెదవుగాక" అనియు నామును లెల్లరు బలికిరి. ఇయ్యెడ నది
యెఱింగి యూహించుకొనఁదగును. నీవు శాపవశముననే నీ బలము
నెఱుంగలేకున్నావు.

౫౪-౫౪½. నీవు వాయుకుమారుఁడవు. వత్సా! ఎగురుటలోఁగూడ నీవు
నీతండ్రితో సమానుఁడవు. మేము ప్రాణములుపోయినట్లున్నాము.
మమ్ము నీవే యిపుడు రక్షింపుము.

౫౫-౫౫½. ఈవానరసైన్యమెల్ల నీవీర్యమునుదర్శింపఁగుతూహలపడుచున్నది.
ఓ హరిశ్రేష్ఠుఁడా! లెమ్ము! ఈ మహాసముద్రమును దాఁటుము.

తతస్తు వై జాంబవతా ప్రచోదితః ప్రతీతవేగః
పవనాత్మజః కపిః, ప్రహర్షయం స్తాం హరివీరవా-
హినీం చకార రూపం మహ దాత్మన స్తదా. ౫౬½

[1] సంస్తూయమానో హనుమాన్ వ్యవర్ధత మహాబలః. ౫౭
సమావిధ్య చ లాంగూలం హర్షాచ్చ బల మేయివాన్.
హరీణా ముత్థితో మధ్యా త్సంప్రహృష్టతనూరుహః,
అభివాద్య హరీ న్వృద్ధాన్ హనుమా నిద మబ్రవీత్. ౫౮½
పర్వతాం శ్చూర్ణయిష్యామి ప్లవమానః ప్లవంగమాః! ౫౯
సాగరం శోషయిష్యామి దారయిష్యామి మేదినీమ్.
అహం ద్రక్ష్యామి వై దేహీం ప్రమోదధ్వం ప్లవంగమాః. ౬౦
మారుతస్య సమో వేగే గరుడస్య సమో జవే. ౬౦½
అయుతం యోజనానాం తు గమిష్యామీతి మే మతిః. ౬౧

[2] లంఘయిత్వా జలనిధిం కృత్వా లఙ్కాం చ భస్మసాత్. ౬౧½
రావణం సకులం హత్వా నేష్యే జనకనందినీమ్. ౬౨
యద్వా బద్ధ్వా గలే రజ్జ్వా రావణం వామపాణినా. ౬౨½
లంకాం సపర్వతాం ధృత్వా రామస్యాగ్రే క్షిపామ్యహమ్. ౬౩

శ్రుత్వా హనుమతో వాక్యం జాంబవా నిద మబ్రవీత్. ౬౩½

1 వాల్మీకి రా: ౬౭ స. 2 అధ్యాత్మ రా: ౯ స.

౫౬-౫౬½. అటుపై జాంబవంతుని చేఁ బ్రేరేపింపఁబడినవాఁడై, ప్రసిద్ధవేగము గల వాయుకుమారుఁడగు నాకపి యా వానరసైన్యము నెల్ల సంతోషపెట్టుచుఁ దన మహత్తమమగు రూపము నయ్యెడ ధరించెను.

౫౭-౫౮½. హనుమంతుఁడిట్లు స్తోత్రము చేయఁబడువాఁడై మహాబలుఁడగు నాతఁడు తోఁకనూపి, యానందమున నపూర్వబలమునొంది, వానరులనడుమనుండి, గగుర్పాటొంది, లేచి, వృద్ధులగు వానరులకు మ్రొక్కి యిట్లనియె.

౫౯-౬౦. ఎగురువాఁడనై యిదే పర్వతములఁ బిండిగొట్టెదను. ఓ వానరులారా! సముద్రము నింకింపఁజేయుదును. భూమిని బ్రద్దలు చేసెదను. నేను జానకిని దర్శింపఁగలను. మీరు ప్రమోదమును బొందుఁడు.

౬౦½-౬౧. వేగమున వాయుదేవునితో సమానుఁడను, జవమున గరుడునితోఁ దుల్యుఁడను. ఇయ్యెడ నేనొక్క లక్షయోజనములు పోఁగలనని నా నిశ్చయము.

౬౧½-౬౨. సముద్రమును లంఘించి, లంకను బూది చేసి, రావణుని పుత్రమిత్రాదికులముతోఁగూడ సంహరించి జనకరాజపుత్రికను గొని రాఁగలను.

౬౨½-౬౩. అటుగాక, పగ్గముచే రావణుని మెడకుఁగట్టుకొని, యెడమచేత పర్వతసహితమగులంకను గొనివచ్చి రామునిముందు నేను బారవేయఁగలను.

౬౩½-౬౫½. హనుమంతునివాక్యమును విని జాంబవంతుఁ డిట్లనియె. ఒక పాద మిచట మోపి నీవు వచ్చువరకు నిటనిలుతుము. వానరులెల్లర

1 స్థాస్యామ శ్చైకపాదేన యావ దాగమనం తవ.
త్వద్గతాని చ సర్వేషాం జీవితాని వనౌకసాం,
ఋషీణాం చ ప్రసాదేన కపివృద్ధమతేన చ.
గురూణాం చ ప్రసాదేన ప్లవ సత్వం మహార్ణవమ్. ౬౫½
2 శ్రుత్వా జాంబవతో వాక్యం హనుమా నతిహర్షితః. ౬౬
చకార నాదం సింహస్య బ్రహ్మాండం స్ఫోటయ న్నివ. ౬౬½
3 తత స్తం మారుతప్రఖ్య స్స హరి ర్మారుతాత్మజః. ౬౭
ఆరురోహ నగశ్రేష్ఠం మహేంద్ర మరిమర్దనః. ౬౭½
స వేగవా న్వేగసమాహితాత్మా హరిప్రవీరః పర
వీరహన్తా, మన స్సమాధాయ మహానుభావో
*జగామ లంకాం మనసా మనస్వీ. ౬౮½

—♦ రావణపాలిత లంకాప్రదేశ నిరూపణమ్ ♦—

రావణపాలితా లంకా ఇదానీం "ధనుష్కోటి" రితి వ్యవహ్రియమాణస్య ప్రదేశస్య ఏకవింశార్ధక్రోశే (Ceylon) (సిలోన్) సింహళద్వీపనామ్నా విరాజ తీతి కేచిత్; అన్యే తు ధనుష్కోట్యపేక్షయా విశిష్య నిరూపణం వినా ఇత స్తతో వర్తమానః (Maladive) (మాలడివ్) నామ కేషు ద్వీపే ష్వన్యతమేతి అభిప్రయంతి; అపరే సాగరే మగ్నేతి.

అంటార్కిటిక్ ద్వీపవ దితి చ వివదంతి. యథాతథాపి భవతు, రామాయణే నిర్దిష్టానాం దిగ్విభాగాదీనాం యది

1 వాల్మీకిరా: ౬౭ స. 2 అధ్యాత్మరా. 3 వాల్మీకిరా: ౬౭స.

జీవితములు నీయధీనములైయున్నవి. ఋషుల యనుగ్రహముచే, వానరవృద్ధుల యభిమతముచే, గురువుల యవ్యాజప్రసాదముచే నీ వీమహాసముద్రమును దాఁటుము.

౬౬-౬౬½. జాంబవంతుని వాక్యమును విని, హనుమంతుఁ డత్యంత హర్షితుఁడై బ్రహ్మాండము బ్రద్దలగునట్లు సింహనాద మొనరించెను.

౬౭-౬౭½. అటుపై వాయుతుల్యుఁడును, శత్రుసంహారకుఁడును వాయునూనుఁడునగు నా కపి మహేంద్రపర్వతశ్రేష్ఠము నధిరోహించెను.

౬౮-౬౮½. వేగమునందు నిలుపఁబడిన బుద్ధిగలవాఁడును, శత్రువీరులఁ గూల్చువాఁడును, మహానుభావుఁడును, అగు నా హరివీరుఁడు మనస్సునేకాగ్ర మొనర్చిమనస్సుచే లంకానగరమున కేఁగెను. (మనస్సు లంకలోఁ బ్రవేశించె ననుట. ఇతఁడు మనోవేగమున నట వ్రాలెననుట హృదయము.)

*రావణుఁడు పాలించిన లంకాప్రదేశముయొక్క నిర్ణయము.

రావణపాలితమగు లంక ఇప్పుడు "ధనుష్కోటి" అని వ్యవహరింపఁబడు ప్రదేశమునకు నిరువదియొకటిన్నర మైళ్ళదూరమున సింహళద్వీపము (Ceylon) అను పేర నున్నది అని కొందఱు. మరికొందఱు ధనుష్కోటిఁబట్టి వేఱునిరూపణము లేకయే చుట్టుప్రక్కల నున్న మాలదీవు (Maladive) అను ద్వీపములలో నొకటియని అభిప్రాయపడుచున్నారు. ఇంకను గొందఱు అంటార్కిటిక్ ద్వీపమువలె సముద్రములో మునిఁగినదని చెప్పుచున్నారు. ఏమైన నగుగాక:—రామాయణమునందుఁ దెలుపఁబడిన దిశావిభాగమునకు విరోధములేనియెడల ఆయామతము లంగీకరింపవచ్చును. ఈ విరోధమంతటను గాన్పించుచున్నది. కనుక పూర్వోక్తములం దీయభి

విరోధో న స్యాత్ తదా తత్తన్మత మంగీకార్యమేవ. ఏష విరోధ స్సర్వత్ర దృశ్యతే. అతః పూర్వోక్తేషు కతమో ప్యభిప్రాయః రావణపాలితలంకాప్రదేశనిర్ణయే నోపయుజ్యతే.

రామాయణే పర్యాలోచ్యమానే రామనాథపురమండలాంతర్గతాత దర్భశయన, నవపాషాణప్రదేశా చ్ఛతయోజన విప్రకృష్టా లంకే త్యవగమ్యతే. అతః ధనుష్కోటిప్రదేశాత్ సార్ధదశక్రోశపరిమితః సింహళద్వీపో న రావణపాలితా లంకేతి నిశ్చీయతే. మాలడివ్ ద్వీపే ష్వపి నాంతర్భూతా ప్రస్తుతా లంకేతి వక్ష్యమాణ లంకాప్రదేశనిరూపణేన స్పష్టీభవిష్యతి.

రామాయణం హీదం సర్వశాస్త్రాణాం సూత్రభూతమితి మహతా మాశయః. అత స్సర్వశాస్త్రాణా మపి తద్వ్యాఖ్యానరూపత్వ మంగీకృతం భవతి. తేష్వన్యతమం జ్యోతిశ్శాస్త్రమ్. తదేతద్ద్విధా విభక్తం ఖగోళభూగోళరూపేణ; తత్ర భూగోళే తావ ల్లంకా, జంబూద్వీపాత్ దక్షిణతో నిరక్ష ప్రదేశ ఇతి చ నిరూపితా. నిరక్షదేశో నామ అక్షాంశరహితః ప్రదేశః. ఏతమేవ నవీనాః (Equator) (యీక్వేటర్) భూమధ్యరేఖేతి వ్యవహరంతి. భూమధ్యరేఖేయం ప్రకృతే సింహళద్వీపసీమ్నః 7° (degrees 7) (7 డిగ్రీలు) అంశసప్తకా దూర్ధ్వం వరీవర్తి. అంశో నామ సార్ధనవషష్టిపాషాణ (మైలు) పరిమాణ మితి జ్యౌతిషికాణాం సమయః. అతః సింహళద్వీపాత్ సార్ధషడశీ

ప్రాయముగాని రావణపాలితమగు లంకాప్రదేశమునిర్ణయముపట్ల నుపయోగపడదు.

రామాయణమును విమర్శింపఁగా రామనాథపురముజిల్లాలోనున్న దర్భశయనము, నవపాషాణము అను ప్రదేశములకు నూరుయోజనము లెడమున లంకయున్నదని తెలియుచున్నది. కనుక ధనుష్కోటికి పదిన్నరక్రోసుల దూరముననున్న సింహళద్వీపము రావణుఁడు పాలించిన లంక కాదని నిశ్చయమగుచున్నది. మాలడివ్ ద్వీపములలోఁగూడ ప్రస్తుత లంకానగరము లేదని వ్రాయఁబోవులంకాప్రదేశనిరూపణమువలన స్పష్టముకాఁగలదు.

ఈ రామాయణము సర్వశాస్త్రములకు సూత్రప్రాయమని పెద్దల యభిప్రాయము. కనుక సర్వశాస్త్రములును దానికివ్యాఖ్యానరూపములు అనియంగీకరింపఁబడుచున్నది. అందులో నొకటిజ్యోతిశ్శాస్త్రము. అది: ఖగోళము భూగోళము అని రెండువిధముల విభజింపఁబడినది. అందుభూగోళములోలంకానగరముజంబూద్వీపమున దక్షిణపునిరక్షప్రదేశమనినిరూపింపఁబడినది. నిరక్షదేశమనఁగాఅక్షాంశములు లేని ప్రదేశము. దీనినే నవీనులు ఈక్వేటర్ (Equator) భూమధ్యరేఖయని వ్యవహరించుచున్నారు. ఈ భూమధ్యరేఖ ఇప్పటికి సింహళద్వీపమునకు ఏడుఅంశల (డిగ్రీల)కు (Degrees) పైననున్నది. అంశము (డిగ్రీ) అనఁగా అరువదితొమ్మిదిన్నర ($69\frac{1}{2}$) మైళ్ల పరిమాణమని జ్యౌతిషికులనిర్ణయము. కనుక సింహళద్వీపమునుండి నాల్గువందల యెనుబదియారున్నర ($486\frac{1}{2}$) మైళ్ళపైన ప్రసిద్ధమగు లంకాపట్టణముయొక్క స్థానమని తేలుచున్నది. ఈ సిద్ధాంతము సిద్ధాంతశిరోమణియందు గోళాధ్యాయమున భాస్కరాచార్యుఁడు అనుసరించెను. ఎట్లన? 'నిరక్షదేశమునకు లెక్కప్రకారము పదునారవ అక్షాంశయందు అవంతి (ఉజ్జయిని) యున్నది.

త్యుత్తరచతుశ్శతార్ధక్రోశాత్ పరతః ప్రసిద్ధలంకాయాః స్థాన మితి సిద్ధమ్. సైష సిద్ధాంతో భాస్కరాచార్యైః సిద్ధాంతశిరోమణౌ గోళాధ్యాయే అనుసృతః. తథా హి- శ్లో. నిరక్షదేశాత్తిథిషోడశాంశే భవే దవంతీ గణితేన యస్మాత్, తదంతరం షోడశసంగుణం స్యా ద్భూమాన మస్మా ద్బహు కిం తదుక్తమ్. అస్యార్థ ఏవం వర్ణ్యతే: లంకామారభ్య భూమానస్య షోడశాంశే అవంత్యా (Ujjain) (ఉజ్జయినీ) పరిస్థితి రితి గణిత రీత్యా జ్ఞాయతే. లంకావంత్యో ర్మధ్యే విద్యమానాక్షాంశానాం (degrees) షోడశసంఖ్యయా గుణనే భూమానస్య సిద్ధి రితి ప్రకృతే లంకావంత్యో ర్మధ్యప్రదేశః సార్ధద్వావింశత్యక్షాంశపరిమిత ఇతి భూగోళే ప్రతిపాదితః. తస్య షోడశావృత్త్యా భూమానస్య షష్ట్యుత్తర త్రిశతాక్షాంశపరిమితత్వం సిధ్యతి. (Maladive) (మాలడివ్) ద్వీపశ్చ లంకాయాః పంచాక్షాంశేభ్య ఉత్తరతో ఽస్తి. క్రీస్తునామ్నః పూర్వం చతుర్దశ శతాబ్దే (Ibun Batuta) (ఇబన్ బటూటా) నామకేన దేశసంచారిణా తద్ద్వీపసంబంధిచరిత్రం రచితమ్. సింహళద్వీపస్య భారతవర్షస్య చ సార్వకాలికస్సంబంధో ఽస్తి. తథాహి "క్రీస్తుశకే సం. 1022 ఆరభ్య 1063 పర్యంత మాంధ్రదేశం ప్రశాసితవతా రాజరాజనరేంద్రేణ 1053వర్షే సింహళం నిర్జిత్య తదధిపతిం మహీంద్రనామకం బద్ధ్వా స్వప్రతినిధి (Viceroy) స్తత్ర నివేశిత ఇతి నవీనచరిత్రముఖేన జ్ఞాయతే. అపి చ, పురాతనే మహావంశ ఇతి ప్రఖ్యాతే సింహళద్వీపచరిత్రే సింహళ

కనుక ఆనిరక్షదేశమునకును ఉజ్జయినికిని నడుమ పదునారురెట్లు పరిమాణము కలదు.' (అని శ్లోకార్థము.) దీనియర్థమే ఇంకను వివరముగా నిట్లు చెప్పఁబడుచున్నది: లంక మొదలు భూపరిమాణము యొక్క పదునాఱవ అక్షాంశయందు అవంతి (ఉజ్జయిని) కలదని గణితమునుబట్టి తెలియుచున్నది. లంకకు అవంతికి నడుమనున్న అక్షాంశలను (Degrees) పదునాఱవసంఖ్యచే గుణింపఁగా భూపరిమాణము తెలియును (అని). ప్రకృతమున లంకకు అవంతికి నడుమఁగల ప్రదేశ మిరువదిరెం డక్షాంశలపరిమితిగలదని భూగోళమందుఁ జెప్పఁబడినది. దానికిఁ బదునారురెట్లు చేయుటచే భూపరిమితి మూఁడు వందల అరువది (360) అక్షాంశలని తేలుచున్నది. మాలదివ్ ద్వీపము లంకకు ఐదుఅక్షాంశలదూరమున లంకకుత్తరముగనున్నది. క్రీస్తుపూర్వము పదునాల్గవశతాబ్దమున ఇబన్ బటూటా (IbunBatuta) అను యాత్రికుఁడు ఆద్వీపములకు సంబంధించిన చరిత్రమును వ్రాసెను. సింహళద్వీపమునకును భారతవర్షమునకును కలకాలము సంబంధము గలదు. ఎట్లన: క్రీస్తుశకము 1022 మొదలు 1063 వరకు ఆంధ్రదేశమును ఏలిన రాజరాజనరేంద్రుఁడు 1053వ సంవత్సరమున సింహళమును జయించి దానికి రాజయిన మహీంద్రుని గట్టి తనప్రతినిధిగ (Viceroy) నచ్చటనుంచెను. అని నవీనచరిత్రలందుఁ దెలియుచున్నది. మఱియుఁ బ్రాచీనమగు మహావంశమని ప్రఖ్యాతిగాంచిన సింహళద్వీపచరిత్రమున సింహళద్వీపాధిపతివిజయుఁడనువాఁడు క్రీస్తుపూర్వము 543వ సంవత్సరమున పాండ్యరాజుకూఁతును పెండ్లాడి ఏడువందల దాసులతోఁగూడి భార్యతోఁగూడ సింహళద్వీపమునకేఁగి నటుల తెలియుచున్నది. ఇట్లు సన్నికృష్టమైన సింహళద్వీపమును గూర్చి శ్రీమదాంజనేయమూర్తి చెప్పుటయు శ్రీరామచంద్రుఁడు

దేశాధిపో విజయనామకః క్రీ. పూ. 543వర్షే పాండ్యదేశాధిపస్య కన్యాం పరిణీయ సప్తశతదాసీభిస్సహ సభార్యస్సింహళమగచ్ఛదితి శ్రూయతే. ఏవం సన్నికృష్టం సింహళద్వీపం ప్రతి శ్రీమదాంజనేయస్య గమనం, శ్రీరామచంద్రస్య సాగరే సేతుబంధనం చామానుషసులభమతిశయం న ద్యోతయతి. అతివిప్రకృష్టస్య లంకాప్రదేశస్య గమనం శ్రీరామాదీనాం కథం సులభమాసీదితి నాత్ర సందేహః.

గతే ద్వాపరే రోమన్ దేశీయైః యుధిష్ఠిరాయ ఉపాయనాదీని సమర్పితానీతి మహాభారతేన దృఢం జ్ఞాయతే. అపి చ, క్రీ. పూ. 27ఆరభ్య క్రీ. అనం 14 పర్యంతం పాండ్యాన్ శాసితవతా పాండ్యరాజేన తాత్కాలిక(Augustus)(అగస్టసు) నామకం ప్రఖ్యాత రోమకచక్రవర్తినం ప్రతి దూతం ప్రేషితవానితి, (Strabo) (స్ట్రాబో) నామకేన తాత్కాలికేన పండితేన విలిఖితమ్. క్రీ. శ 1537 వర్షే (Tibelius) (టైబెలియస్) ఇతి ప్రసిద్ధా రోమకసువర్ణదీనారాః. తథా క్రీ.శ 393 తమే వర్షే (Thiadosbius) (థియడోషియస్) ఇతి ప్రఖ్యాతాః రోమకదీనారాశ్చ కియతః కాలాత్పూర్వం పాండ్యదేశే ఉపలబ్ధా ఇతి జ్ఞాయతే. కిం బహునా, (Greece) (గ్రీసు) రాజధాన్యాం (Athens) (అథేన్స్) పట్టణే క్రీ. పూ. 500 తమే వర్షే ఆర్యావర్తవాస్తవ్యా బ్రాహ్మణాః స్థితా ఇతి చ దేశచరిత్రాజ్ జ్ఞాయతే. అతో మానుషమాత్రసులభే అతిదూర

సముద్రమున సేతువు బంధించుటయు మనుష్యసులభముగాని అతిశయమును ద్యోతింపదు. మిగుల దూరమున నున్న లంకాప్రదేశమునకు వెళ్ళుట శ్రీరామాదుల కెట్లు సులభమయ్యెను? అని సందేహమే యిచ్చట లేదు. ద్వాపరాంతమున రోమన్ (Roman) దేశీయులు ధర్మరాజునకు కానుక లర్పించిరని మహాభారతమున స్పష్టముగాఁ దెలియుచున్నది. మరియు క్రీస్తుపూర్వ మిరువదియేడు మొదలు క్రీస్తు తర్వాత పదునాల్గు (14) వరకు పాండ్యదేశము నేలిన పాండరాజు కాలమున అగస్టస్ (Augustus) అను పేరుగల ప్రఖ్యాతుఁడగు రోమన్ చక్రవర్తికడకు దూతను బంపెనని స్ట్రాగో (Strago) అను పేరుగల అప్పటిపండితునిచే వ్రాయఁబడెను. క్రీస్తుశకము 1537 వ సంవత్సరము టైబెలియస్ (Tybelias) అని ప్రసిద్ధములైన బంగారు రోమక నాణెములును క్రీస్తుశకము 393 వ సంవత్సరమున థియడోషియస్ (Thiyadoshias) లను రోమక నాణెములును కొంతకాలమునకుఁ బూర్వము పాండ్యదేశమున లభించెనని తెలియుచున్నది. వేయేల? గ్రీస్ రాజధానియందు అథెన్స్ (Athens) పట్టణము క్రీస్తుపూర్వము 500 సంవత్సరమున ఆర్యావర్తవాసులగు బ్రాహ్మణు లుండిరనియు దేశచరిత్రమునఁ దెలియుచున్నది, కనుక మనుష్యమాత్రులకు సులభమైన మిగులదూరదేశమునకుఁ బోవుటలో సర్వశక్తిసమృద్ధుఁడును భగవానుఁడు శ్రీరామచంద్రున కేమి క్లేశము గలదు? "ఇచ్చట నీక్రింది సంశయము గలుగవచ్చును. అది సింహళద్వీపమనఁను ప్రసిద్ధమగు లంకకును పురాణములం దెచ్చటనైనను భేదము చెప్పఁబడెనా?" ఆశంకకు సమాధాన మిట్లు వివరింపఁబడుచున్నది. మున్ను ప్లక్షాదిసప్తద్వీపములలో నొకటియగు జంబూద్వీపము నాని మధ్యనున్నది. ఇది ఉప్పునీటిసముద్రము గన్పడువఱకును వ్యాపించి

దేశగమనే సర్వశక్తిసంపన్నస్య భగవత శ్రీరామచంద్రస్య కో వా క్లేశః?

అత్రేయం శంకా స్యాత్, సింహళద్వీపస్య ప్రసిద్ధలంకాయాశ్చ భేదః పురాణేషు యత్ర కుత్రాపి కిం నిరూపితః? ఇతి. నేత్థం సమాధీయతే: పురా ప్లక్షాదిసప్తమహాద్వీపేష్వన్యతమో జంబూమహాద్వీపః తేషు మధ్యే విలసతి. అస్యాభివ్యాప్తిః యావల్లవణసముద్రపర్యన్తమ్. ప్రసిద్ధలవణసముద్రస్య సింహళద్వీపాదిమార్గమధ్యవర్తిసాగరస్య చ భేదోఽస్తి. అయం సాగరః సగరపుత్రైః ఖనితః. సాగరా యజ్ఞీయాశ్వమన్విచ్ఛంతః జంబూద్వీపం యావత్ పరితోఽఖనన్నితి తత ఏవ సాగరోత్పత్తిః, అష్టవిధోపద్వీపానామావిర్భావశ్చేతి బహుభ్యో గ్రంథేభ్యో జ్ఞాయతే. తథాహి- శ్రీమద్భాగవతే పంచమస్కంధే గద్యం "జంబూద్వీపస్య రాజ న్నుపద్వీపా నష్టౌ విహైక ఉపదిశంతి, సగరాత్మజైరశ్వాన్వేషణ ఇమాం మహీం ఖనద్భి రుపకల్పితాః. తద్యథా (1) స్వర్ణప్రస్థః, (2) చంద్రశుక్లః, (3) ఆవర్తనో, (4) రమణకో, (5) మందేహారుణః, (6) పాంచజన్య, (7) స్సింహళో, (8) లంకేతి." ఏత ఏవ ద్వీపాః పురాణాంతరేషు ఇంద్రద్వీప కశేరు తామ్రగభస్తిమన్నాగద్వీపసౌమ్యగాంధర్వవారుణా ఇతి పర్యాయతయా ప్రతిపాద్యంతే. అత ఏవ జంబూద్వీపస్య ఉపద్వీపసహితస్య నవద్వీప మితి నామాపి సంగచ్ఛతే.

ఏత దనుసృత్యాఽద్యత్వే 1. (America North and South) (అమెరికా దక్షిణోత్తరే) 2. (British Isles) బ్రిటిషు

యున్నది. ప్రసిద్ధమగు లవణసముద్రమునకును సింహళద్వీపాదుల మార్గమధ్యమున్న సముద్రమునకును భేదమున్నది. ఇది సాగరము; సగరపుత్రులచేఁ ద్రవ్వఁబడినది. సగరకుమారులు యజ్ఞాశ్వమును వెదకుచు జంబూద్వీపమును ద్రవ్విరి. అందువలననే సాగరము బుట్టినది. అష్టవిధద్వీపములు నప్పుడే యేర్పడినవి. అని చాల గ్రంథముల వలనఁ దెలియుచున్నది. అట్లే శ్రీమద్భాగవత పంచమస్కంధమున "ఓ రాజా! జంబూద్వీపమున కెనిమిది యుపద్వీపములు సగరకుమారులశ్వమును వెదకుపట్లు ఈభూమినిఁ ద్రవ్వి కనిపెట్టిరి. అవెట్లన:- 1 స్వర్ణప్రస్థము 2 చంద్రశుక్లము 3 ఆవర్తనము 4 రమణకము 5 మందేహారుణము 6 పాంచజన్యము 7 సింహళము 8 లంక" అని. ఈద్వీపములే యితరపురాణములందు 1 ఇంద్రద్వీపము 2 కశేరువు 3 తామ్రము 4 గభస్తిమంతము 5 నాగద్వీపము 6 సౌమ్యము 7 గాంధర్వము 8 వారుణము అని పర్యాయములుగాఁ జెప్పఁబడుచున్నవి. కనుకనే జంబూద్వీపమున కుపద్వీపాదులతోఁ గూడి నవద్వీపమను పేరుగూడ సంగతమగుచున్నది.

దీనిననుసరించియే నేఁడు 1 దక్షిణోత్తర అమెరికాలు (South-and North Americas) 2 బ్రిటిష్‌ద్వీపములు స్కాట్‌లెండ్ (Scotland) ఐర్లెండ్ (Ireland) ఇంగ్లాండ్ (England) 3 యూరేషియా (Urasia) 4 ఆస్ట్రేలియా (Australia) 5 సిలోన్ (Ceylon) మొదలైనవి ఉపద్వీపములుగా ఆధునికులు గల్పించిరి. మిగిలిన నాల్గును ఇప్పటివరకుఁ దెలియలేదు. అందులో లంక యొకటి. ఆధునికులచేఁ గనిపెట్టఁబడి సముద్రమధ్యమున నొకద్వీపము కలదు. అది అంటార్కిటిక్ (Antarctic) అనుపేర వ్యవహ

ద్వీపాః (Scotland, England and Ireland) (స్కాట్లండు, ఇంగ్లాండు, ఐర్లండు) 3. (Eurasia) (యూరేషియా) (Europe Asia and Africa) (యూరప్, ఆసియా, ఆఫ్రికా) 4. (Australia) (ఆస్ట్రేలియా) 5. (Ceylon) (సిలోన్) ఇత్యాదయః ఉపద్వీపత్వేన ఆధునికైః కల్పితాః. అవశిష్టాశ్చత్వారః అద్యావధి న జ్ఞాయంతే. తేష్వేకతమా స్యాల్లంకా, పరమాధునికైః సముద్రమధ్యే కశ్చన ద్వీపః అద్యత్వే పరిదృష్ట (Antarctic) (అంటార్కిటిక్ నామ్నా వ్యవహ్రియతే చ. సోపి అవశిష్టేషు త్రిషు అంతర్భూతో న వేతి న విద్మః.

అపి చ, ఆంగ్లభాషాయాం సముద్రవాచకం (Ocean) (ఓషనితి), సాగరవాచకం (Sea, Bay) (సీ, బే ఇతిచ) వ్యవహ్రియతే. అయమపి సముద్రసాగరయోర్భేదే కించిదివ ఉపకరోతి. అతశ్చ లవణసముద్రావధి జంబూద్వీప ఏవేతి వ్యవవృతః ప్రదేశ ఇతి సిధ్యతి. ఏషు ద్వీపేషు (Eurasia) (యూరేషియా) ద్వీప ఏవ జంబూద్వీప ఇతి, అస్య పరిమాణం మేరునగపర్యంతం నాద్యావధి సమ్యగవగత మితి చ జ్ఞాయతే.

ఏవం చ పూర్వం ప్రసిద్ధలంకాత్వేన ప్రతిపాదితాః సింహళద్వీపాదయః రామాయణోక్తరావణపాలితలంకా న భవంతీతి సుస్థితమ్. లంకాప్రదేశవినిర్ణయే సూర్యసిద్ధాంతే భూగోళాధ్యాయే ఏవంప్రతిపాదితమ్-శ్లో. సమంతా దండమధ్యాత్తు తుల్యభాగేషు తోయధేః, ద్వీపేషు దిక్షు పూర్వాద్యా

రింపఁబడుచున్నది. అదియైనను మిగిలినమూఁడింటిలో నొకటి యగునో కాదో తెలియదు.

మరియు నాంగ్లభాషయందు సముద్రము ఓషన్ (Ocean) యనియు సాగరము (సీ) బే (Bay) అని వ్యవహరింపఁబడుచున్నది. ఈ సముద్రసాగరముల భేదముగూడఁ గొంతయుపకరించును. ఇందువలనలవణసముద్రపర్యంతముజంబూద్వీపమేయని వ్యవహరింపఁబడు ప్రదేశముగాఁ దేలుచున్నది. ఈ ద్వీపములలో యూరేషియా (Urasia) ద్వీపమే జంబూద్వీపమని మేరుపర్వత పర్యంతముగల దీని పరిమాణ మిప్పటివఱకు బాగుగాఁ దెలియుటలేదనియుఁ దెలియుచున్నది. కాఁగా, పూర్వము ప్రసిద్ధమైన లంకాపట్టణముగాఁ జెప్పఁబడిన సింహళాదిద్వీపములు రామాయణమునఁ దెలుపఁబడిన లంకగా నేరవు, స్పష్టము. ఇఁక లంకాప్రదేశనిర్ణయ విషయములో సూర్యసిద్ధాంతమున భూగోళాధ్యాయమున నీ క్రిందివిధముగాఁ దెలుపఁబడెను. "అండమధ్యమునుండి చుట్టును సముద్రముయొక్క సమభాగములగు ద్వీపములయందు పూర్వాదిదిశలయందు దేవనిర్మితములగు పట్టణములు గలవు. పూర్వదిశను భూవృత్తము మొదట యవకోటియను పేరుగల పట్టణము స్వర్ణప్రాకారతోరణములు గలదై యున్నది. దక్షిణమున భారతవర్షమున లంకయను మహానగరము గలదు. పడమట కేతుమాలవర్షమున రోమకములను ప్రసిద్ధములైన నగరములు గలవు. ఉత్తరమున కురువర్షమున సిద్ధపురి గలదు. శోకశూన్యులగు మహాత్ములగు సిద్ధు లందుఁగలరు అని. ఇట్లే సర్వపురాణేతిహాసాదులందును గలదు. రావణుఁడేలిన లంకగూడ ద్వీపమని రామాయణమున స్పష్టముగాఁ జెప్పఁబడినది. వాయుపురాణమందున్న గోసముద్రము ఉదధిద్వీపము అనుపదముల నిర్వచన

నగర్యో దేవనిర్మితాః. భూవృత్తపాదే పూర్వస్యాం యవకోటీతి విశ్రుతా, భద్రాశ్వవర్షే నగరీ స్వర్ణప్రాకారతోరణా. యామ్యాయాం భారతే వర్షే లంకా తద్వన్మహాపురీ, పశ్చిమే కేతుమాలాఖ్యే రోమకాఖ్యా ప్రకీర్తితా. ఉదక్సిద్ధపురీ నామ కురువర్షే ప్రతిష్ఠితా, తస్యాం సిద్ధా మహాత్మానో నివసంతి గతవ్యథాః. తా ఏవ మేవ సర్వపురాణేతిహాసాదిషు స్మర్యంతే. రావణాధిష్ఠితలంకాపి ద్వీపత్వేన శ్రీమద్రామాయణే సుస్పష్ట మభిహితా. వాయుపురాణే తావత్ సముద్ర ఉదధి ద్వీపానాం నిర్వచన మేవం నిరూపితమ్. తథా హి-శ్లో. అపాం చైవ సముద్రేకా త్సముద్ర ఇతి సంజ్ఞితః, ఉదస్య ధానం యస్మాచ్చ తస్మా దుదధి రుచ్యతే. ద్విరాపత్వా త్స్మృతా ద్వీపా స్సర్వతశ్చోదకాః స్మృతా ఇతి.

కిం చ, గర్గసంహితాయా మియ మాఖ్యాయికా:— శ్రీబలరామస్య అశ్వమేధీయాశ్వ మనుసృత్య ప్రద్యుమ్నో ఽగమత్. సో ఽశ్వః నానాదేశా న్పర్యటన్ ఏకం నగరం వివేశ. తత్రత్యశకునినామ్నా రాక్షసేనా యోధనసమయే తస్య ప్రాణా శ్చంద్రద్వీపే వర్తన్త ఇతి జ్ఞాత్వా తద్ద్వీపస్థితివిచారణాయ గరుత్మంతం ప్రాహిణోత్. స తు తద్ద్వీపాన్వేషణే ప్రథమతః దక్షిణసముద్రే కంచన ద్వీప మపశ్యత్. తత్తు సింహళమితి జ్ఞాత్వా తతో దక్షిణతో కించిద్దూరం గత్వా కంచన ద్వీపం దృష్ట్వా విమృశ్య తం లంకే త్యబుధ్యత ఇతి.

...ట్లు చేయఁబడినది. "ఉదకము లుద్రేకించును (అనఁగా) ఉప్పొంగును కనుక సముద్రము. ఉదకమున నిలుకడకలదియుదధి. (ద్విః ఆపత్వాత్) రెండుప్రక్కల నీరుగలవి గాన ద్వీపములు. కొన్ని అన్నిప్రక్కల నీరుగలవిగూడఁగలవి.

మఱియు గర్గసంహితయం దీక్రిందికథగలదు. "శ్రీబలరాముని ...యశ్వమేధాశ్వమును వెంబడించి ప్రద్యుమ్నుఁడరిగెను. ఆహయ ...మెల్ల దేశములఁ దిరిగి ఒక నగరమును బ్రవేశించెను. అచటనున్న శకునియను రాక్షసునితో యుద్ధమొనరించునపుడు వాని ప్రాణ ...ములు చంద్రద్వీపమున నున్నవని యెఱిఁగి ఆద్వీపమునునికి విచారించుటకు గరుత్మంతుని బంపెను. అతఁడా ద్వీపమును వెద ...కుటలో మొదట దక్షిణసముద్రమున నొక ద్వీపముఁ జూచెను. అదియే సింహళమని యెఱింగి అటుపై దక్షిణముగా నించుక దూర ...మరిగి అట నొక ద్వీపమును జూచి విమర్శించి అదియే లంకయని తెలిసికొనెను" అని. మఱియు గరుత్మంతుఁ డిట్లే పాంచజన్య ...మునకేఁగి అటనుండి హారిణమను ద్వీపమునకు వచ్చి యచ్చట నపాం ...తరుఁడనుమునినిజూచి ఆతనితలపై గరుత్మంతుని ఈఁకలను చాలఁ ...జూచెను. అవి జరిగిపోయిన కృష్ణావతారములెన్నియో లెక్కించుట ...కుపయోగించునవని సంప్రదాయము. ప్రత్యవతారమందును గరు ...త్మంతుఁ డటకేఁగి ఒక్క యీఁక యచ్చట నీయవలెను. అనియు ...నెఱింగి తన రెక్కలనుండి యొక యీఁక నచ్చట నొసంగి పిమ్మట ...రమణకద్వీపమునకేఁగెను. కాళియాదిసర్పములెన్నియో యచ్చటఁ గలవు.

అటుపిమ్మటఁ బశ్చిమముగా ఆనర్తకశుక్లద్వీపములఁ జూచి ఉత్త ...రముగా నరిగి చంద్రద్వీపమును గూడఁ గనుగొనెను. అది ఇపుడు

కిం చైవం గరుత్మాన్, పాంచజన్య మపి గత్వా తతో హారిణాఖ్యం ద్వీప ముపేత్య తత్రోపాన్తరనామానం మునిం నిరీక్ష్య తచ్ఛిరసి గరుత్మత్పక్షశలాకా ననేకా నపశ్యత్. తే చ, గతాన్ శ్రీకృష్ణావతారా ననేకాన్ సంఖ్యాతు ముపయుజ్యంత ఇతి సంప్రదాయః. ప్రత్యవతారం గరుత్మతా తత్ర గత్వా ఏకః పక్షశలాక స్తత్ర దేయ ఇతి చ విజ్ఞాయ స్వకీయపక్షయోరప్యేకం శలాకం తత్ర దత్త్వా తతో రమణక ద్వీప మగమత్. కాళియాదయో బహవ స్సర్పా స్తత్ర సంతి.

తతః పశ్చిమత ఆనర్తకశుక్లద్వీపావపి దృష్ట్వా ఉత్తరతో గత్వా చంద్రద్వీప మప్యపశ్యత్. స ఇదానీం నోవాజంబ్లా ఇత్యుచ్యతే తత్రత్యాన్ పూర్వోక్తశకునినామ్నో రాక్షసస్య ప్రాణా నాహృత్య ప్రద్యుమ్నాయ న్యవేదయత్. ప్రద్యుమ్నస్తు తం రాక్షసం నిహత్య అశ్వ మానీయ ద్వారకా మవిశత్. తతో ద్రవ్యసంపాదనాయ ఉత్తరకురుదేశా నగమత్. తే తు మేరో రుత్తరత స్సన్తి. తత్ర వారాహీ నామ నగర్యాస్తే. వరాహాకృతిః కశ్చన పర్వత శ్చాస్తి. అపి చాస్మాక మగోచరా బహవః ప్రదేశా స్తత్రోపవర్ణితాః.

అనేన లంకాద్వీపస్తు దక్షిణసముద్రేస్తీతి జ్ఞాయతే. సూర్యసిద్ధాంతేన పురాణవచనైశ్చ లంకా భూమధ్యసూత్రే దక్షిణసముద్రే త్వస్తీ త్యవగమ్యతే. కింతు తత్ర లంకాద్వీపో వా, తదన్యః కశ్చన ద్వీపో వా న దృశ్యత ఇతి కేచన వదంతి; న తావన్మాత్రేణాస్మదగోచర ప్రదేశా స్తత్ర సన్తీతి న

నోవాజంబ్లా అని చెప్పబడుచున్నది. అచటనున్న శకునిప్రాణములను తీసికొని ప్రద్యుమ్నున కర్పించెను. ప్రద్యుమ్నుఁడా రాక్షసుని సంహరించి గుఱ్ఱముఁగొని ద్వారకానగరమును బ్రవేశించెను. అటుపిమ్మట ద్రవ్యసంపాదనకొఱకు ఉత్తరకురుదేశముల కరిగెను. అవి మేరువున కుత్తరముగా నున్నవి. అచట వారాహియను నగరము గలదు. వరాహరూపమగు నొక పర్వతముగూడ నుండును. మఱియు మన కగోచరములగు పెక్కు ప్రదేశము లచ్చట వర్ణింపఁబడినవి. దీనిచే లంకాద్వీపము దక్షిణసముద్రమున నున్నటులఁ దెలియుచున్నది. సూర్యసిద్ధాంతము చేతను బురాణవచనముల చేతను లంక భూమధ్యసూత్రమున దక్షిణసముద్రమున నున్నదనియే తెలియుచున్నది. ఇదిగాక అది లంకాద్వీపముగాని వేరొక ద్వీపము గాని కనఁబడుటలేదని కొందఱందురు. అంతమాత్రముచే మనకుఁ గనఁబడని ప్రదేశములచ్చట లేవని యనుట యుక్తముగాదు. శాస్త్రసిద్ధములగు కొన్ని ద్వీపము లిప్పుడిప్పుడు బయల్పడుచున్నవి. విమానములు దూరశ్రవణ దూరదర్శనాది యంత్రములు నింతకుమున్నె యున్నవని శాస్త్రవిశ్వాసముగలమన కివి యెల్లను బ్రత్యక్షముగా నేఁడు కరతలామలకము లగుచున్నవి. అని యనుభవము. మఱియు లంకానగరము సిద్ధులు మొదలగువారికి కనఁబడునదనియు వారే నివసించుటకుఁ దగినదనియు సూర్యసిద్ధాంత పురాణాదులయందుఁ దెలుపఁబడినది. అట్టిది మనదృష్టి కెట్లు గోచరించును? శ్రీరామాదులన్ననో అజన్మసిద్ధులు. వానరులు దేవాంశసంభూతులు. కనుకనే వారు ప్రవేశించుటకు లంక వీలైనది. త్రేతాయుగాంతమున శ్రీరామకుమారుఁడు కుశుఁడును, ద్వాపరయుగాంతమున రాజసూయనిమిత్తముగా సహదేవుఁడును దక్షిణసముద్రమునున్న లంకాపట్టణమున దూరమునఁ

వక్తుంయుక్తమ్. శాస్త్రప్రసిద్ధాః కేచన ద్వీపాః అద్యతనకాలే
దృశ్యంతే. విమానాని, దూరశ్రవణదూరదర్శనాదియంత్రాణి
ఇతః పూర్వ మప్యాస న్నితి శాస్త్రవిశ్వాసవతా మస్మాకం
ప్రత్యక్షతః తాని సర్వాణి కరతలామలకాని భవ న్తీత్యనుభవః.

కిం చ, లంకానగరీ సిద్ధాదిమాత్రగోచరేతి, తేషామేవ
నివాసయోగ్యేతి చ సూర్యసిద్ధాంతపురాణాదిషూక్తమ్; సా
కథమస్మద్దృష్టిగోచరా? రామాదయ స్త్వాజన్మసిద్ధాః, వానరా
దేవాంశసంభూతాః. అత ఏవ తదనుప్రవేశయోగ్యా లంకా.
త్రేతాయుగాంతే శ్రీరామచంద్రస్య కుమారః కుశః, ద్వాపర
యుగాన్తే రాజసూయాధ్వరసమిత్తేన సహదేవశ్చ దక్షిణ
సముద్రస్థితలంకాయాం దూరపాతిభి ర్బాణైః విభీషణం ప్రత్య
భాషంతేతి ఖలు శ్రూయతే. తత్రైవ హిమవచ్ఛిఖరే ష్వన్యతమే
గంధమాదనే పర్వతే కదళీవనే హనుమా నద్యాపి వర్తత ఇతి
శాస్త్రవిశ్వాసః. కిం చ, భీమసేన స్త్వేక ఏవ తం ద్రష్టు
మశకత్. శ్రీకృష్ణమాహాత్మ్యేనార్జునరథధ్వజస్థితం తం భారత
యోద్ధారో దృష్ట్వా కృతార్థా ఆసన్. తత్రైవ భవిష్యన్మన్వం
తరాధిపతయః చిరజీవిన స్త్వశ్వత్థామాదయః న సన్తీత్యుక్తిః
కిముచితా? తద్దర్శనార్హాణా మేవ తే త్వవశ్యం గోచరీభవి
ష్యంతి. కాశీనగరే ప్రచ్ఛన్నచారిణం వ్యాసం విద్యారణ్య
స్త్వపశ్యత్ ఖలు! తత్రైవ దేశవిశేషా నప్యాదౌ శాస్త్రదృష్ట్యా
నిరీక్ష్య, తతశ్చర్మచక్షుశ్చద్రష్టుంప్రయత్యత తత్ప్రదేశా ద్రష్ట
వ్యా ఇతి శమ్.

బడు బాణములచే విభీషణునితో సంభాషించిరనికదా వినఁబడు
చున్నది. అట్లే హిమవచ్ఛిఖరములయం దొకటియగు గంధమాదన
పర్వతమం దరఁటితోఁటలో హనుమంతుఁడు నిపుడుఁగూడ నున్నాఁ
డని శాస్త్రవిశ్వాసము. కాని భీముఁడొక్కఁడే అతనినిఁ జూడఁగల్గెను.
శ్రీకృష్ణమాహాత్మ్యముచే అర్జునరథముపైనున్న జండాయందున్న
యాతని భారతయోధులు చూచి ధన్యులైరి. అట్లే కాఁబోవు
మన్వంతరాధిపతులు చిరజీవులగు అశ్వత్థామాదులు లేరనుమాట
యుచితమా? వారిని దర్శించుటకు యోగ్యులగువారికే వారు తప్పక
కనఁబడుదురు. కాశీనగరమున గూఢచారియైన వ్యాసుని విద్యార
ణ్యుఁడు చూచెనుగదా! అట్లే దేశవిశేషములను దొలుత శాస్త్ర
దృష్టితోఁ జూచి పిమ్మట చర్మచక్షువులచేఁ గనుఁగొనఁ బ్రయత్నించి
ఆయాప్రదేశములను జూచెదరుగాక!

మఱియు లంకాపట్టణ మార్గవిషయమున శ్రీరామునితో హనుమ
ద్వచనము యుద్ధకాండమున: "నావికామార్గముఁగూడ ఇచ్చట
లేదు." అనుటవలన మనవారు నౌకాయానమున లంకకు వెళ్లుటకెట్లు
శక్యమగును? ఆకాశయానముచేనైనను సిద్ధులు సంచరించు ప్రదేశ
ముల కెట్లు వెళ్ళఁగల్గుదురు. ప్రకృతసంగ్రామమున ఇటలీవారెంత
ప్రజ్ఞావంతులైనను అబిసీనియా (Abyssinia) దేశమునందలి కొన్ని
ప్రదేశములను విమానములందుండికూడఁ జూడలేకపోయిరి. అని
వార్తాపత్రికలలోఁ దెలియుటలేదా? మనవారు విదేశీయుల నిరం
తర సాంగత్యమున వారే సర్వసమర్థులని యనుటకు సంశయిం
పరు. వారు నయ్యది కాదనరు. అవార్తలయం దిది యొకటి. కుజ
చంద్రుల గోళములకు వార్తలనంపుటకై ప్రయాణ సౌకర్యార్థము

కిం చ, లంకాపట్టణ మార్గవిషయే శ్రీరామం ప్రతి హనుమదుక్తిః యుద్ధకాండే: "నాపథోపిచనాస్త్యత్ర" ఇత్యతోఽస్మదీయై ర్నౌకాయానేన లంకా గంతుం కథం శక్యతే? ఆకాశయానేనాఽపి సిద్ధసంచారార్హప్రదేశానపి గంతుం కథం శక్నుయుః? ప్రకృతసంగ్రామే ఇటలీనివాసిన స్తాదృశప్రజ్ఞావంతోఽపి అబిసీనియాదేశే కాంశ్చన భాగా న్విమానస్థాః ద్రష్టుం న శక్నువన్తీతి వార్తాపత్రికాదిభి ర్న జ్ఞాయతే కిమ్? అస్మదీయా విదేశీయై ర్నిరంతరపరిచయవశేన తే సర్వనిపుణా ఇతి ప్రలపితుం న శంకంతే, న తేపితన్నేతివదన్తి. తాసు వార్తాస్వియమేకా. అంగారకచంద్రగోళయో ర్వార్తాప్రేషణాయ ప్రయాణసౌకర్యాయ చ యత్నః క్రియత ఇతి ఇతస్సన్నిహితకాలే తత్ర గత్వా ఆగతా ఇత్యపి స్వయుక్తిభి స్తత్సమర్థయంతి కేచిత్. కిం తు, నవీనాః కేచన విదేశీయా ఏవ పత్రికాముఖేనేత్థం ప్రకటయంతి స్మ. తథా చ భూతలే ఆవరణత్వేన వాయుః, తదుపరి మేఘావరణం, తదనుసృత్య అగ్న్యావరణ మస్తి. అతో గ్రహపర్యంత మపి సంచరితు మశక్యం, కిముత వాయుపథాతివర్తనే? అగ్న్యావరణే తు సర్వం భస్మసా ద్భవతీతి నూతన సిద్ధాంత ఇతీత్థం పరస్పరవిరోధదర్శనస్య శాస్త్రప్రమాణరాహిత్యేన కేవల బుద్ధికల్పితవిషయత్వేన చ కిమపి న స్పష్టం జ్ఞాయతే. తదుక్తం భాస్కరాచార్యై స్సిద్ధాంతశిరోమణి గ్రంథే గోళాధ్యాయే పశ్యత- "భూమేః పిండ శ్శశాంకజ్ఞ కవికుజేజ్యార్కినక్షత్రకక్షావృత్తై ర్వృతో వృత స్సన్ మృ

ప్రయత్నము చేయఁబడుచున్నది అని. మొన్న మొన్న నచటికి వెళ్లి వచ్చిరనియు తమ యుక్తులచే నా విషయమును సమర్థించువారు కొందఱు. నవీనులగు విదేశీయులు కొందఱుమాత్రమే పత్రికలయందిట్లు ప్రకటించుచున్నారు. మఱియు భూతలమున ఆవరణముగా గాలియు దానిపై మేఘావరణమును దానిఁ జుట్టుకొని అగ్న్యావరణమును గలవు. అందుచే గ్రహములవఱకును సంచరించుటయే అశక్యము. అట్టిచో వాయుమార్గము నతిక్రమించుట యెట్లు సాధ్యమగును? అగ్న్యావరణమందన్నచో అంతయు భస్మమగును అని క్రొత్తసిద్ధాంతము. ఈవిధముగాఁ బరస్పర విరోధము గన్పట్టుటకు శాస్త్రప్రమాణము లేకపోవుటవలనఁ గేవలము బుద్ధికల్పిత మగు విషయ మగుటవలననే యేవిషయములును స్పష్టముగాఁ దెలియుటలేదు. భాస్కరాచార్యుల సిద్ధాంతశిరోమణి యను గ్రంథమున గోళాధ్యాయమున నిట్లే చెప్పఁబడినది. చూడుఁడు, "భూమండలము, చంద్రుఁడు బుధుఁడు శుక్రుఁడు కుజుఁడు శని నక్షత్రమండలముతోడఁ జుట్టుకొని మన్ను వాయువు నీరు ఆకాశము తేజస్సు మొదలగు వానితోఁ గూడుకొనియున్నది. అని వేదాంగజ్యోతిషమూలకమగు నీవాక్యముఁ జూచినవారికి శరీరము పులకించును. శాస్త్రప్రమాణమే ప్రత్యక్ష ప్రమాణముకంటె గొప్పది. కనుక శాస్త్రదృష్టిచేతనే తెలియని ప్రదేశముల నిర్ణయింపనగును. పిమ్మట ఆ తెలిసినవిషయమును బ్రత్యక్షముగా నిర్ణయింపవలెను. కనుక లంకానగరము దక్షిణసముద్రమున భూమధ్యరేఖయం దిప్పుడును గలదు. దానినిజూచుట కర్హులగు

దనిలసలిలవ్యోమతేజోమయోయమ్" ఇతి. వేదాంగజ్యోతిషమూలక మేత ద్వాక్యం పశ్యతాం శరీరం పులకితం భవతి. యత శ్శాస్త్రప్రమాణ మేవ ప్రత్యక్షప్రమాణా దధికమత శ్శాస్త్రదృష్ట్యైవ క్లిష్టప్రదేశనిర్ణయః కర్తవ్యః. తదను ప్రత్యక్షత స్సాధ్యనిర్ణయః.

అతో లంకానగరస్య దక్షిణసముద్రే భూమధ్యరేఖాయా మద్యాపి స్థితిః. తద్దర్శనార్హాఏవ తాం ద్రక్ష్యంతీతి జ్ఞాయతే. ప్రకృతే స ద్వీపస్తు సముద్రే న్యపత దితి న వాచ్యమ్. శ్రీమద్రామాయణే శ్రీరామోక్తిః "శ్లో. యావ చ్చంద్రశ్చ సూర్యశ్చ యావ త్తిష్ఠతి మేదినీ, యావచ్చ మత్కథా లోకే తావ ద్రాజ్యం తవాస్త్విహ" ఇతి, సప్తచిరజీవిప్రసంగే 'అశ్వత్థామా బలి ర్వ్యాసో హనుమాంశ్చ విభీషణః, కృపః పరశురామశ్చ సప్తైతే చిరజీవినః' ఇతి చ సర్వత్ర శ్రుతత్వాత్ పూర్వోక్తలంకాపట్టణ మవశ్య మస్త్యేవ. ప్రకృతే విదేశీయానాం తదభావప్రసంగస్తు న విశ్వసనీయః. తద్విజ్ఞాన మాధునికం క్రమవృద్ధ్యా అస్మచ్ఛాస్త్రీయవిషయా స్సత్యా ఇతి తేప్యంగీకుర్వంతి. ఇతః పూర్వమేవ పత్రికాసు నూత్నవిషయః కశ్చిత్ జ్ఞాతః ప్రకటితశ్చ. సచ- భూగోళఖగోళయో రుప ర్యధ్వాఽధోభాగేషు సర్వత్రావృతౌ ద్వౌ పుటౌ తత్పుటమధ్యఏవ గ్రహనక్షత్రాదిక మస్తి. తదేవ నీలగగనత్వేన దృశ్యత ఇతి పశ్యత-ఏతదేవ ద్విసహస్రవత్సరేభ్యః పూర్వం శ్రీశంకరభగవత్పాదాచార్యైః

వారే దానిం జూతురు అని తెలియుచున్నది. ప్రకృతమున ఆద్వీపము సముద్రమున రూపుమాసె ననరాదు. శ్రీమద్రామాయణమున శ్రీరాముని వచనము: "ఓ విభీషణా! చంద్రసూర్యు లెంతవఱకు నుందురో ఎంతకాలము పుడమియుండునో ఎంతకాలము నాకథ లోకమునం దుండునో అంతవఱకును నీ (లంకా) రాజ్య మిటనుండుంగాక" మఱియు సప్తచిరజీవులం జేర్కొనునెడ "అశ్వత్థామ, బలి, వ్యాసులు, హనుమంతుండు, విభీషణుండు, కృపుండు, పరశురాముండు అను వీ రేడుగురును చిరజీవులు" అని అంతటను వినంబడుటవలనం దొలుతనున్న లంకాపట్టణము తప్పక యుండియే తీరును. ప్రస్తుతము విదేశీయులు అది లేదనుట నమ్మందగినది కాదు. వారి విజ్ఞానము నవీనము. క్రమముగా అభివృద్ధిజెంది మనశాస్త్రీయవిషయములు సత్యములని వారును అంగీకరించుచున్నారు. ఇంతకుమున్నే పత్రికలందు ఒక క్రొత్తవిషయ మెఱింగి ప్రకటింపంబడినది. అది భూగోళఖగోళములకుం బైనను గ్రిందను అంతటను మూసెడు రెండుడిప్పలున్నవి. వాని మధ్యనే గ్రహనక్షత్రాదులున్నవి. అదియే నీలాకాశముగాం గన్పట్టుచున్నది అని. చూడుడు—ఈ విషయమే శ్రీశంకరభగవత్పాదాచార్యులు గీతాభాష్యరచనమున మంగళార్థముగా రెండువేల సంవత్సరములకుం బూర్వపు శ్లోకము నుదాహరించెను. "నారాయణుండు అవ్యక్తముకంటెం బరుండు. అవ్యక్తమునుండి అండము ఏర్పడినది. అండములోపలనే యీ లోకములు ఏడు ద్వీపములుగల భూమియు నున్నవి" అని.

ఇటుపైం గొన్నిదినములకు లంక కంటంబడవచ్చును. సిద్ధులుమాత్రమే సంచరింపందగిన ప్రదేశమగుటచేం గనుపడక పోవచ్చును గూడ.

గీతాభాష్యరచనే ప్రారంభమంగళార్థత్వేన అతిప్రాచీనశ్లోక ఉదాహృతః. స చ 'నారాయణః పరోఽవ్యక్తా దండ మవ్యక్త సంభవమ్, అండస్యాన్త స్త్విమే లోకా స్సప్తద్వీపా చ మేదినీ' ఇతి. అతః కతిపయదినై ర్లంకా దృష్టిగోచరా వాభవేత్, సిద్ధసంచారార్హప్రదేశత్వేన దృష్టిగోచరాపి న స్యాత్.

విదేశీయే ష్వన్యతమః (బ్రూస్‌నామా) కశ్చిత్ రోమన్ దేశీయః త్రిశతవత్సరేభ్యః పూర్వ మాకాశే త్వనేకే గోళా స్సంతీతి రూఢ మవాదీ దితికృత్వా తం జీవన్తమేవా దహన్నితి శ్రూయతే. ఈదృశా స్తే అనాదినాగరక మ్మన్యమానాః అస్మద్విజ్ఞానమేవ నూతన మిత్యధిక్షిపంతి. జగద్వర్త్తిం బోధయతః క్రీస్తోః దారుస్కంధే శూలారోపణం సర్వేషాం విదితమేవ. అతః పూర్వం సర్వే విజ్ఞానశూన్యా ఏవేతి స్పష్టమేవ ఖలు. విదేశీయభూగోళఖగోళశాస్త్రయో ర్విద్యమానా స్సర్వాంశా అపి అస్మదీయసిద్ధాంతశిరోమణి గ్రంథే నిరూపితా స్సన్త్యేవ.

కిం చ, విదేశీయై రజ్ఞాతవిషయా శ్చానేకే సంతి. కిం తు, రాజాదరణ పండితప్రోత్సాహ జనానుకూల్యవంతః ధనవంత స్తే సముచిత గ్రంథాదిసాధనసమగ్రాః శ్రమ మలక్షీకృత్య కాంశ్చిద్విశేషా నస్మదసాధ్యాన్ ప్రకటయంతి. అత స్తాన్, తత్కృషిం చ సర్వథా దేశదారిద్ర్యాత్సంతప్తన్తోఽస్మదీయా అవశ్యంప్రశంస న్త్యేవ. అస్మదీయా ఇక్ష్వాకుభగీరథకాలే యదా కదా వా మహోన్నతపదవీ మధి

విదేశీయులయందు నొకఁడగు రోమన్ దేశీయుఁడు "బ్రూస్" అనువాఁడు మున్ను ఆకాశమునం దనేకగోళము లున్నవని చెప్పినాఁడని బ్రతికియుండఁగనే తగులఁబెట్టిరి. అని వినఁబడుచున్నది. ఇట్టి వారనాదినాగరకులమని యనుకొనుచు మనవిజ్ఞానమే నూతనమని అధిక్షేపించుచున్నారు. జగద్విరాగమును బోధించుక్రీస్తును దారుస్కంధమున శూలముగ్రుచ్చుట అందఱకుఁ దెలిసినదే ఇంతకుమున్ను వారందఱును విజ్ఞానశూన్యులనియే స్పష్టమగుచున్నదిగదా! విదేశీయభూగోళఖగోళశాస్త్రములందున్న విషయములన్నియు మన సిద్ధాంతశిరోమణి గ్రంథమున నిరూపింపఁబడియేయున్నవి. కాక విదేశీయు లెఱుఁగని విషయములుఁగూడ చాల కలవు. కాని రాజాదరణము పండితప్రోత్సాహము జనానుకూల్యముగలిగి ధనవంతులైయుండి వారు అవసరములైన గ్రంథాదిసాధనములతోఁ దులదూఁగుచు శ్రమను లెక్కింపక మన కసాధ్యములైన కొన్నివిషయములను బ్రకటించిరి. ఇందువలన వారిని వారికృషిని అన్నివిధముల దేశదారిద్ర్యమునఁ దపించు మనవారు తప్పనిసరిగాఁ గొనియాడుచునే యున్నారు. మనవారు ఇక్ష్వాకు భగీరథకాలమున నెప్పుడో యొకప్పుడు కేవలశుష్కప్రియములగు వాక్యములచే గర్వించుట మనకును దగదు. శాస్త్రముఁ ద్రోసిపుచ్చి నేలవిడచి సాముజూపినట్లు కేవలపౌరుషము నవలంబించి ప్రసంగించుటయు స్వల్పజ్ఞానముచే మనము చెప్పిన శాస్త్రవిషయమును నిందించుటయు నేమాత్రము ఉచితముగాదు. విదేశీయులుగాని స్వదేశీయులుఁగాని కేవలశాస్త్రాధారముననే వర్తింతురుగాక అని శాస్త్రోక్తమగు లంకాప్రదేశము భూమధ్యరేఖయందు దక్షిణసముద్రమున నున్నదనియే నిర్ణయింపఁబడుఁగాక! ఇచట ఈ విషయ

ఇతి శ్రీరామాయణసారోద్ధారే కిష్కింధాకాండే
పంచదశ స్సర్గః.

ధ్యానమ్.

శ్లో. సుగ్రీవాదియుతం శ్రీశం భస్మాంగావృత మీశ్వరం,
మహేశ్వరసమం ధ్యాయే త్కిష్కింధాకాండ ఉత్తమే.

రూఢా ఇతి కేవలశుష్కప్రియై ర్వ్యాఖ్యే ర్గర్వా త్త్రిష్ట త్వమ్, నైవోచిత మస్మాక మపి శాస్త్ర మనాదృత్య భూతలత్యాగేన మల్లప్రదర్శన మివ కేవలపౌరుష మవలంబ్య ప్రసంగస్తు విదేశీయానామపి అల్పజ్ఞానేన అస్మదుక్తశాస్త్రవిషయనిందా చ యత్కించి దపి నోచితమ్. విదేశీయా వా స్వదేశీయా వా కేవల శాస్త్రాధారేణ వర్తన్త ఇతి. శాస్త్రోక్తలంకాప్రదేశస్తు భూమధ్య రేఖాయాం దక్షిణసముద్రేఽస్తీత్యేవ నిర్ణీయతామ్. అత్ర ఇతోఽధికం విచార్య దక్షిణసముద్రే భూమధ్యరేఖాయా మియం లంకే త్యుక్తసిద్ధాంతఏవ సముచిత ఇతి అవశిష్టవిమృష్టాంశ నిర్ణయభారం విమర్శకధురీణానాం శిరసి నిధాయ ప్రకృత విషయా ద్వయం విరమామ ఇతి శివ మస్తు.

ఇది శ్రీరామాయణ సారోద్ధారమునఁ
గిష్కింధాకాండమునఁ
పదునేనవ సర్గము.

ధ్యానశ్లోకము.

సుగ్రీవాదులతోఁ గూడినవాఁడును లక్ష్మీనాథుఁడును, భస్మావృతశరీరుఁడును, మహేశ్వర సముఁడునగు నీశ్వరుని శ్రీరామచంద్రు నుత్తమమగు కిష్కింధాకాండమున ధ్యానింపవలెను.

ములో నింతకంటె విమర్శించి దక్షిణ సముద్రమున భూమధ్యరేఖ యందు లంక కలదు. అని చెప్పిన సిద్ధాంతమే యుచితమైనదని కొంబడిన విమర్శాంశములను నిశ్చయించుభారమును విమర్శకాగ్రేసరుల శిరస్సున నుంచి ప్రకృతవిషయమునుండి మేము విరమించుచున్నాము.

ఇట్లు మంగళమగుఁగాక!

ఫలశ్రుతిః.

స్కాందే బ్రహ్మాండే చ:—

పాపా న్యపి చ యః కుర్యా దహన్యహని మానవః,
సర్వపాపైః ప్రముచ్యేత పాదమ ప్యస్య యః పఠేత్. ౧

సాంకేత్యం పరిహాస్యం వా క్షోభం హేళన మేవ వా,
వైకుంఠనామగ్రహణ మశేషాఘౌఘనాశనమ్. ౨

సుగ్రీవో మారుతిం తత్ర ప్రేషయామాస రాఘవం,
మారుతిప్రేషణం శ్రుత్వా సద్గురుం లభతే నరః. ౩
రామమారుతిసంవాద శ్రవణా ద్రాజ్య మాప్నుయాత్. ౩½

విద్యాబలం దైవబలం జ్ఞానబంధుబలం తథా. ౪
సేనాబలం భవే త్తస్య వాలినో బలకీర్తనాత్. ౪½

గిరీణాం భేదనం చైవ కిష్కింధాగమనం తథా. ౫
రామసుగ్రీవసల్లాపం శ్రుత్వా దుఃఖా ద్విముచ్యతే. ౫½
సుగ్రీవసఖ్య మారభ్య యావ ద్వాలినిషూదనమ్. ౬
శ్రుత్వా విజయ మాప్నోతి ముచ్యతే జారదోషతః. ౬½

వాలిసుగ్రీవయో ర్యుద్ధం శ్రుత్వా విజయపూర్వకమ్. ౭
యుద్ధే విజయ మాప్నోతి వాలినో విజయం యథా. ౭½

ఫలశ్రుతి.

స్కాందమునను — బ్రహ్మాండపురాణమునందును.

"ఎవఁడు దినదినము పాపములనుగూడ చేయునో, ఆ మానవుఁడు ఈ కాండమున నొక్క పాదమేని పఠించునేని సర్వపాపములనుండి విడివడును.

ఏదోవిధమగు సంకేతము చేఁగాని, పరిహాసముగాఁగాని, క్షోభచేఁగాని, హేళనముగాఁగాని శ్రీహరినామము గ్రహించుటచే సర్వపాతక సంఘములు నశించును.

సుగ్రీవుఁడిందు వాయుకుమారుని శ్రీరామునిదగ్గరకుఁ బంపును. ఆ హనుమత్ప్రేషణ కథను విన్న నరుఁడు సద్గురువును బొందును.

౩½. రామ మారుతుల సంవాదము విన్న, రాజ్యమును బొందును.

౪-౪½. వాలియొక్క బలమును గీర్తించుటవలన విద్యాబలము, దైవబలము, జ్ఞానబలము, బంధుబలము సైన్యబలము లభించును.

౫-౫½. రామలక్ష్మణులుచేసిన గిరిభేదనము, కిష్కింధ కరుగుట, రామ సుగ్రీవుల సంభాషణమును విని దుఃఖమునుండి విడివడును.

౬-౬½. శ్రీరాముఁడు సుగ్రీవునితో మైత్రిచేయుట మొదలు వాలివధ జరుగు వరకు విన్న యాతఁడు విజయముం బొందును. జారత్వదోషమునుండి విడివడును.

౭-౭½. వాలిసుగ్రీవులయుద్ధమును, విజయమును విని వాలి యుద్ధమున జయ మొందినట్లు యుద్ధమున జయముం బొందును.

దండా దన్యం న పశ్యామీ త్యత్రైకాదశ మక్షరమ్. ౮
శ్రుత్వామర్త్య స్స్వపత్నీకాశో లక్ష్మీలోకమవాప్నుయాత్. ౮½

తారాప్రలాప మాకర్ణ్య వాలినో నిధనం తథా. ౯
కపీంద్రసంస్కృతిం చైవ శ్రుత్వా స్త్రీ విధవా న హి,
దీర్ఘాయుష్యం భవే ద్భర్తుః పుత్రిణీ సా భవిష్యతి. ౧౦

హనుమత్ప్రముఖై ర్వీరై ర్లక్ష్మణప్రముఖై ర్ద్విజైః. ౧౦½
అభిషేకం చ రామేణ రుమాయాః ప్రాప్తిముత్తమామ్. ౧౧
సుగ్రీవస్య చ య శ్శ్రుత్వా రాజ్యలాభం స గచ్ఛతి. ౧౧½

శృణోతి యా స్త్రీ తారాయా స్సుగ్రీవేణ సమాగమమ్. ౧౨
అభిన్నప్రీతిసంయుక్తా రమతే నాయకేన సా. ౧౨½

అశుద్ధో వాఽప్యనాచారో మనసా పాప మాచరన్. ౧౩
శ్లోకం రామాయణే శ్రుత్వా సర్వపాపైః ప్రముచ్యతే. ౧౩½

వాక్య మాత్మహితం చైవే త్యత్ర ద్వాదశవర్ణకమ్. ౧౪
శ్రుత్వా రామప్రసాదేనసోఽమృతత్వ మవాప్నుయాత్. ౧౪½

కిష్కింధాకాండమాహాత్మ్యం పఠనా చ్ఛ్రవణాదపి. ౧౫
సర్వదా సర్వలోకేషు కామచారో భవే న్నరః. ౧౫½

కిష్కింధాఖ్య మిమం శ్రుత్వా పఠన్వాపి విధానతః. ౧౬
ఇహ సంపూజితా స్సర్వై రంతే బ్రహ్మణి లీయతే. ౧౬½

౮-౮½. 'దండాదన్యం నపశ్యామి' యనుచోఁగల గాయత్రీమంత్రమునందలి పదునొకొండవ యక్షరమును విని మనుజుఁడాత్మప్రకాశసంపన్నుఁడై లక్ష్మీలోకమును బొందును.

౯-౧౦. తార వాలికొఱకు విలపించుటయు, వాలిమరణకథను, వాలి సంస్కారమును విన్నయాఁడుది వైధవ్యమునుబొందదు. ఆమెభర్తకు దీర్ఘాయుర్దాయము కలుగును. ఆమె పుత్రవంతురాలుకూడ నగును.

౧౦½-౧౧½. హనుమంతుఁడు మొదలగు వీరులచేతను, లక్ష్మణుఁడు మొదలగువారచేతను, ద్విజులచేతను, రామునిచేతను సుగ్రీవునకొనర్పఁబడిన పట్టాభిషేకమును, సుగ్రీవుఁడు రుమాదేవిని బొందుటయు, నెవఁడువినునో యాతఁడు రాజ్యలాభము నొందును.

౧౨-౧౨½. ఏస్త్రీ తారాసుగ్రీవుల సమాగమమును వినునో, ఆమె యెడఁబాటులేని ప్రీతితోఁ గూడినదై నాయకునితోఁ గ్రీడించును.

౧౩-౧౩½. పరిశుద్ధిలేని వాఁడయ్యు, అనాచారవంతుఁడయ్యు, మానసికముగాఁ బాపములనాచరించువాఁడయ్యు రామాయణమునందలి యొక్క శ్లోకమునేని వినిన, సమస్తపాపములనుండి విడివడును.

౧౪-౧౪½. 'వాక్యమాత్మహితంచైవ' అనుచోఁగలపండ్రెండవ యక్షరమును విన్నవాడు శ్రీరామానుగ్రహమున నమృతత్వమును బొందును.

౧౫-౧౫½. కిష్కింధాకాండమాహాత్మ్యమును బఠించుటవలనను, వినుటవలనను గూడ మనుజుఁడెల్లపుడు నెల్లలోకములయందును గామసంచారముకలవాఁడగును. (తలఁచినయెడకుఁబోఁగలశక్తి లభించుననుట).

౧౬-౧౬½. ఈ కిష్కింధాకాండమును వినుచు, విధివిధానముగఁ జదువుచు నిహలోకమునసెల్లరచేఁ బూజింపఁబడి, తుదకుఁ బరమాత్మయందు లయించును అని కలదు.

మంగళశ్లోకాః.

సాదరం శబరీదత్త ఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్. ౧

హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాఽస్తు మహాధీరాయ మంగళమ్. ౨

వాలినం బలినం హత్వా సుగ్రీవ మభిషిచ్య చ,
వర్షారాత్రనివాసాయ రామభద్రాయ మంగళమ్. ౩

కాలాతిక్రమణా చ్చైవ కుపితాయ మహాత్మనే,
ఆగతే సతి సుగ్రీవే ప్రసన్నాయాస్తు మంగళమ్. ౪

ఋతవ స్సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే,
మంగళాని మహాబాహో దిశంతు తవ సర్వదా. ౫

సీతాన్వేషణకార్యార్థం వానరాన్ ప్రేషితాయ చ,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్. ౬

మంగళశ్లోకములభావము.

౧. సాదరముగా శబరిపెట్టిన ఫలములను కందమూలములను గోరిన సౌలభ్య పరిపూర్ణుఁడును సత్త్వగుణప్రధానుఁడు నగువానికి మంగళము.

౨. హనుమంతునితోఁ గూడినవానికి, కపిరాజగు సుగ్రీవుని యభిమతము నొనగూర్చినవానికి, వాలిసంహారకునకు, మహాధీరుఁడగువానికి మంగళమగుఁగాత!

౩. బలవంతుఁడగు వాలిని సంహరించి, సుగ్రీవుని బట్టాభిషిక్తుంజేసి వర్షారాత్రులందు ఋష్యమూకాద్రిని నివసించిన శ్రీరామభద్రునకు మంగళము.

౪. కాలాతిక్రమణమువలనఁ గోపించినట్టియు, సుగ్రీవుఁ డరుదెంచినంత ననుగ్రహమూర్తియైన మహాత్మునకు మంగళమగుఁగాక!

౫. ఋతువులు, సాగరములు, ద్వీపములు, వేదములు, లోకములు, దిక్కులు, నో మహాబాహు! నీ కెల్లపుడు మంగళములను గూర్చునుగాక!

౬. సీతాదేవిని వెదకుటకై వానరులను బంపిన రాజాధిరాజులకు రాజగు శ్రీరామభద్రునకు మంగళము.

గద్యమ్

ఇతి శ్రీ సీతారామచంద్ర కృపాకటాక్ష వీక్షాసమాసాదిత
విద్యాన్వితేన కాశ్యపగోత్రసంభూతేన ములుకుట్లవంశాం
బుధినిశాకరేణ బ్రహ్మశ్రీ లక్ష్మణావధాని లక్ష్మ్యం
బాగర్భశుక్తిముక్తాఫలస్య శ్రీ శంకరనారాయణా
వధానినః వేంకటసుబ్బమాంబాయాశ్చ ద్వితీయ
సూనునా పౌరాణికవిశారద రామాయణ
సుధాసాగర అభినవవాల్మీకి విమర్శకా
గ్రేసరేత్యాదిబిరుదాంకితేన పండిత
నరసింహావధానిశర్మణా సంకలితే
చతుర్వింశత్యక్షరరామా
యణసారభూతే శ్రీరా
మాయణసారోద్ధారే
కిష్కింధాకాండ
స్సమాప్తః.

ఏతత్సర్వం సర్వదేవాత్మకచిన్మయ శ్రీరామచంద్రార్పణ మస్తు.

నారసింహేన గ్రథితా రామపాదసమర్పితా,
శ్రీరామాయణసారస్య కిష్కింధాకాండసత్కథా.

శ్రీరామాయణసారోద్ధారమున
రామోత్సవకల్పలతయందు
ప్రథమగుచ్ఛములోని

తప్పొప్పుల పట్టిక

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
17	1	కాండేక్త	కాండోక్త
26	15	తిషేత్క్రియత్	తిష్ఠేత్క్రియత్
70	9	శ్చేత్ వాల్మీకి	శ్చేత్ అద్భుతరామాయణోత్తరకాండే వాల్మీకి
79	19	౪౦౦	౪౧౦
115	1	ఓర సర్వ	ఓం సర్వ
116	23	దృఢవతాయ	దృఢవ్రతాయ
117	10	వజన్రి	వజ్రిన
125	22	లోగల కుర్యాత్ తరువాత తతః మొదలు కుర్యాత్ వరకు చదువనక్కరలేదు	
139	18	రఘూత్తమః	రఘూత్తమః
149	21	పటాభి	పట్టాభి
155	13	ధారయతా	ధారయతాం
162	13	అష్టమీ	అష్టమే
166	20	నిషీవ	నిష్ఠీవ
	23	నూలికా	తూలికా
173	1	శ్రీరామా	శ్రీమా
177	2	పుష్టే	పృష్ఠే

కిష్కింధాకాండమున తప్పొప్పులు

21	17	ధేయముబుక్కలు	ధేయము అని బుక్కలు
23	13	పాతుర్యము	చాతుర్యము
26	1	అహింంచైవ	అహంంచైవ
27	13	భగవ	భవ
28	19	భిత్వా	ఛిత్వా
35	4	పిమ్మటదన	పిమ్మట సుగ్రీవుడు తన
48	4	గా శ్లోకముపోయినది	శ్లో॥ ఏవముక్త్వాతుమాంతత్ర వస్త్రైణైకేన వానరః। నిర్వాపయామాస తదా వాలీ విగతసాధ్వసః॥
50	11	సాలా	తాలా
51	14	సాల	తాల
53	4	ములలోనొక్కదానిని ఒక్క	ములను ఒక్క
	11	బారలు	మూరలు
54	9	ఇమంహి	2 ఇమంహి
	12	2 తథేతి	3 తథేతి
	17	2 ఆనందరా	2 వాల్మీకి రా: స. ౧౧ 3 ఆనంద రా.
55	11	రేడుసాల	రేడుతాల
57	2	సర్వమును	సర్పమును
	16	తాల	సాల
59	1	దెచ్చినాటబోయెను. అచటసర్ప	దెచ్చిఉంచెను. అంతట వాటిని గొనిపోవుచున్న
59	22	టకు రెండురామాయణముల నీశ్వరుండు గ్రహించెను	టకు కుశలవుల నిర్వచను వాల్మీకి గ్రహించెను
61	19	వలన చేతికి	వలన హస్తశాఖలని వ్రేళ్లకు పేరుగావున చేతికి

62	14	నిశ్చక్రామ	*నిశ్చక్రామ
	19		క చివరన* మేరోరుత్తరవాసినామధికృత్యేదముచ్యతే అని చేర్చి చదువవలెను
67	5	మీదియు	మీదికియు
	11	విపరీతము అనగా బగలురాత్రి	పరీతమనగా బగలు, విపరీతమనగా రాత్రి
70	1	వృక్షై	వృక్షై
	15	ఆహామా	తారోవాచ: ఆహ మా
77	20	ధనుస్సువలె	ధ్వజమువలె
85	4	చున్న శ్రీరామ	చున్నవాలినిగూర్చి శ్రీరామ
	19	అందునే	అందుచే
	25	నేకవస్త్రముతో వెడల	నేకవస్త్రముతో సుగ్రీవుని వెడల
90	12	మాయాంవినా	మాయావినా
91	15	మాయలేక	మాయావివలన
94	13	దృశ్యేన తరణే	దృశ్యేన తు రణే
105	8	పరబ్రహ్మచే	బ్రహ్మాదులచే
106	9	సంతత్య	సంత్యత్ర
107	4	౨-3-౪	౨-3-3౪
	9	నంగదునే భార్యలుగలవారును లేనివానరు	నంగదునే వానరు
	11	౪౪ రాజ్య	౪-౪౪ వారిచే నపహరింపబడిన భార్యలుగలవారును లేనివారును రాజ్య
110	11	1 వీక్షమాణస్తు	1 అథ వాలీ వీక్షమాణస్తు
115	16	అని ఈకార్య	అని నిశ్చయించిరి. ఈ కార్య
118	3	ననుభవ	నను పూర్వాంభవ
119	5	మీచే	ఇంతవపూర్వము మీచే

126	9	మ్లేచ్ఛాచారాశ్చ	మ్లేచ్ఛాచార్యాశ్చ
127	10	వసించుమ్లేచ్ఛ	వసించువారును మ్లేచ్ఛ
128	1	తత్తతోసూర్య	తత్త్వతస్సూర్య
	7	యద్వైక్ష్వాకవం	యద్వ్యైక్ష్వాకవం
131	24	క్షణము శ్రీమచే	క్షణము వేరువిధమున
133	7	అల్లైన	అల్లైన
135	13	సాక్షికొవచ్చును	సాక్షి ఒకడైనను కొవచ్చును
137	14	మునునట్లు	మున నట్లు
143	8	ఆత్మద్రోహము	ఆత్మహత్య
	19	సర్వోత్కృష్టమై	సర్వోత్కృష్టమైన
151	25	సంన్యాసుల	సంన్యాసులు
154	3	నిర్మంధనార్థం	నిర్బంధనార్థం
	7	నిర్భర్త్స్యాత్రి	నిర్భధ్యాత్రి
163	10	లేనివాపైయు	లేనివాడవైయు
169	9	ద్రోహము	హత్య
180	11	చాతర్వ్యమితి	చాతుర్వార్వ్యమితి
188	10	దేవతావాక్య	దేవతే వాక్య
189	13	దేవతయొక్క	దేవా! తమయొక్క
193	1	దర్భావీనిలోనేదానిచేసైన	దర్భావీటిని విలోమముగా
194	3	రావణాది	1 రావణాది
	10	1 సమీక్ష్య	2 సమీక్ష్య
	19	1 వాల్మీకి	1 శివరా 2 వాల్మీకిరా
195	2	శేషాంశ	శేషాంశ
203	16	మూర్ఛవడి	మోహితుడై
211	13	గూర్చిరాఘవుడీయొడ	గూర్చినరాఘవుడు నీయెడ
	20	నీయెడకు గొనివచ్చిన	నిన్నింతస్థితికి గొనివచ్చిన
215	8	వైతివన్న ఇంతమాత్రముచే నీ	శైతివి నీ
222	16	రామ సుగ్రీవ	రామస్సుగ్రీవ
226	10	ఏతస్మినంతరే	ఏతస్మిన్నంతరే

233	4	యనునదులను	యనుదేశములను
245	7	నగుపర్వత	నగు మహేంద్రమను పర్వత
248	13	అథప్రస్థాప్య	1 అథప్రస్థాప్య
257	11	అడమ్లేచ్ఛములు	అచటమ్లేచ్ఛములు
261	6	ఆవెదుళ్లు=కూడను	ఆవెదుళ్ళు సిద్ధాదుల రాకపోకలకు సహాయము చేయును
267	5	అరంగుళముల	ఎనిమిదంగుళముల
269	20	నామయంత్రము	నామమంత్రము
277	8	అక్షబిలము	ఋక్షబిలము
281	8	గుహలను	గృహములను
283	5	చున్న యిట్టితప	చున్న వీటిని సృష్టించిన తప
285	34	మయబ్రహ్మయనునది మొదలు	రెండుపంక్తులు వదలివేయవలెను.
295	27	ఇచట నే యనునది మొదలు	డిటో
309	17	మాయన్న	మాతమ్ముడు
	19	ఎరిగించిరి	ఎరింగించితిరి
315	17	యగుగరుడుని ననుసరించి అనగా గరుడుడుమూల	యగు అరుణునిమూల
319	2	వత్సరములిందాతడు	వత్సరములకు బూర్వమిం దాతడు
	3	స్వర్గమునకేగగా	స్వర్గమున కేగకమునుపే
	11	గ్రహింపుడు	గ్రహించుచుండెడివారలు గదా!
321	17	తత్వార్థమును	ఇట్లుతత్త్వార్థమును
326	5	శక్యంపాదం	శక్యంపారం
328	11	స్థీయతే	స్థీయతే
345	17	మెడకుగట్టికొని	మెడనుకట్టి కుడిచేతనిడికొని
348	5	లాంతర్గతాత	లాంతర్గత
349	25	పదునారవ అక్షాంశయందు	భూపరిధియందు పదునారవ భాగమున

350	4	తిలిపోడ	త్క్షితిపోడ
351	1	నడుమ పమనాయరెల్లు	నడుమ భూమానమున పదారవభాగమున
	4	అక్షాంశయందు	భాగమందు
	11	అక్షాంశలదూరముల లంక కుత్తరముగనున్నది	అక్షాంశలకు మించియున్నది
357	24	మందున్న గోసముద్రము	మందన్నో సముద్రము
365	3	మాత్రమే	మాత్రము
	9	క్రొత్తసిద్ధాంతము	నవీనులసిద్ధాంతము
367	18	బూర్వపుశ్లోకము	బూర్వపు బురాణశ్లోకము
369	16	యొకప్పుడు కేవల	యొకప్పుడు మహోన్నత పదవి నుంటిమిగదా యని ప్రస్తుతము కేవల
	19	టయుస్వల్ప	టయువిదేశీయులు తమకున్న స్వల్ప

N.B:— ఆరణ్యకిష్కింధాకాండములందు ఇట్లధికముగ సవరణ లేర్పడుటకు కారణము బెజవాడలోని కార్య నిర్వాహకులకును నాకునుగల పరస్పరాభిప్రాయానభిజ్ఞతయేయని ప్రాజ్ఞులకు సవినయముగ మనవి చేయుచున్నాడను. మిగతవిషయము లా శ్రీరామచంద్రమూర్తికే తెలియునుగాన వ్రాయదలంపలేదు.

ఈ గ్రంథకర్తగారి

శ్రీరామాయణసారోద్ధారము

బాల, అయోధ్యా, అరణ్య, కిష్కింధాకాండలు అచ్చుత్రీరి సిద్ధముగా నున్నవి. మిగతకాండలు ముద్రించుప్రయత్నములు జరుగుచున్నవి. త్వరలో వెలువడును.

ఏకాండమైనను ఆంధ్రతాత్పర్యముగలది	రు 2-8-0
కేవల సంస్కృతము	1-4-0
అరణ్యకాండయందలి భూగోళవిన్యాసము (ప్రత్యేకము) ఆంధ్రతాత్పర్యసహితము	0-8-0
కిష్కింధాకాండయందలి వాలివధవిషయసంశయ నివారణఘట్టము, ఆంధ్రతాత్పర్యసహితము	0-4-0
కిష్కింధాకాండయందలి శ్రీరామోత్సవ కల్పలత	0-12-0
శ్రీరామనామరామాయణము	0-1-0
శ్రీజయరామాష్టోత్తరశతనామభజన	0-0-6
శ్రీభగవద్గీతాసారసంగ్రహము	0-2-0

వలయువారు:— ఈక్రిందిచిరునామాలలో దేనికైన వ్రాయుడు.

1. ములుకుట్ల గోపాలకృష్ణశాస్త్రిలుగారు, చీరాల, గుంటూరుజిల్లా.
2. వావిళ్ల రామస్వామిశాస్త్రిలు అండ్ సన్సువారు, 292 ఎస్ప్లనేడ్, మద్రాస్ - బ్రాంచీలు.
3. వేంకట్రామ్ అండ్ కో, హెడ్డాఫీసు, ఏలూరు.

బ్రాంచీలు : బెజవాడ, తెనాలి, రాజమండ్రి, పాలకొల్లు, మద్రాసు.